25-3Pg1exHMNWJQE.qxd:25-3Pg1exHMNWJQE.qxd 1/1/02 6:53 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం : fb.com/vaartha
Published from Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
25-3-2024 సోమవారం సంపుటి: 30 సంచిక: 54 పేజీలు: 16 వెల: 6.50

విద్యుదాఘాతంతో పేలిన ఫోన్, చిన్నారుల మృతి

లోక్‌సభ ఎన్నికల బరిలో వీరప్పన్ కుమార్తె

5లో


పురందేశ్వరి


కిరణ్ కుమార్ రెడ్డి


సిఎం రమేష్


కొత్తపల్లి గీత

## బిజెపి ఎంపి, ఎమ్మెల్యే అభ్యర్థులు ఖరారు!

రాజమండ్రి: పురందేశ్వరి
రాజంపేట: కిరణ్ కుమార్ రెడ్డి
నరసాపురం: భూపతిరాజు శ్రీనివాస వర్మ
అనకాపల్లి: సిఎం రమేష్
అరకు : కొత్తపల్లి గీత

**విజయవాడ,మార్చి24,ప్రభాతవార్త:** ఎపిలో భారతీయ జనతాపార్టీ పోటీ చేసే లోక్‌సభ, శాసనసభా స్థానాల అభ్యర్థులు దాదాపు ఖరారయ్యారు. అసెంబ్లీ అభ్యర్థుల జాబితాలో స్వల్ప మార్పులు చేసి విడుదలచేసే అవకాశం ఉండగా ఎంపీ అభ్యర్థుల జాబితా సిద్ధమైంది.బిజెపి రాష్ట్ర కార్యాలయ వర్గాలు అందించిన కీలక సమాచారాన్ని అనుసరించి ఎపిలో 10 అసెంబ్లీ, 6 పార్లమెంటు స్థానాలకు బిజెపి పోటీ చేస్తోంది. ఈ సీట్ల నుంచి పార్టీ బలీయమైన అభ్యర్థులను నిలిపేందుకు నిర్ణయం తీసుకుంది. నరసాపురం నుంచి భూపతిరాజు శ్రీనివాసవర్మ, రాజమండ్రి పార్లమెంటుకు మాజీ కేంద్రమంత్రి పురందేశ్వరి,అనకాపల్లి నుంచి సిఎం >>2

# 'హోదా'కోసం ఆగని పోరాటం

- రాష్ట్రానికి రావలసిన నిధుల కోసం కేంద్రంపై మరింత ఒత్తిడి
- 15వ ఆర్థిక సంఘాన్ని ఒప్పించి రూ.30,497 కోట్ల రెవెన్యూ గ్రాంటు సాధించాం
- నిరంతరం అభివృద్ధికే ప్రాధాన్యం: సిఎం జగన్



**విజయవాడ, మార్చి24, ప్రభాతవార్త:** రాష్ట్ర అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని కేంద్రం నుంచి మనకు రావాల్సిన రెవెన్యూలోటు నిధులను మంజూరు చేయించుకోవడంలో గుణాత్మకంగా కృషి చేసినట్లు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు. ఎపికి కేంద్ర ప్రభుత్వం పలు విభజన హామీలను అమలు చేయాల్సి ఉందన్నారు. భారీగా రెవెన్యూ లోటును భర్తీ చేయాల్సి ఉందన్నారు. ప్రత్యేక హోదా సహా అనే అంశాలపై గత అయిదేళ్లలో తమ ప్రభుత్వం కృషిచేసిందన్నారు. రాష్ట్రానికి రావాల్సిన నిధులను మంజూరు చేయించుకోవడంలో చాలా వరకు విజయం సాధించామన్నారు.సార్వత్రిక ఎన్నికల్లో గత అయిదేళ్లలో ప్రభుత్వం నిధుల సాధనలో అమలు చేసిన కార్యచరణ ప్రణాళికపై ఆయన వైకాంగ్రెస్ పార్టీ నేతలకు,కార్యకర్తలను వివరిస్తూ ప్రత్యేక సమాచార పత్రాలు పంపారు. అయిదేళ్లలో తమ ప్రభుత్వం అభివృద్ధికే ప్రాధాన్యతను ఇచ్చిందన్నారు. కేంద్రం నుంచి రావాల్సిన నిధుల విషయంలో ఆయా శాఖలతో సమన్వయం చేసుకుంటూ అయిదేళ్లకాలంలో ప్రభుత్వం అడుగులు ముందుకు వేస్తోంది. 2014-15 రెవెన్యూ లోటు గ్రాంటు కింద రూ.10,460 కోట్లను మన రాష్ట్రానికి ఇవ్వాల్సి ఉంది.ఈ గ్రాంటును విడుదల చేయించడంలో ప్రభుత్వం సఫలీకృతమైందన్నారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా తెలంగాణా నుండి మన రాష్ట్రానికి రూ.6,756 కోట్లు విద్యుత్తు బకాయిలు చెల్లించాలని కేంద్రం ఆదేశించే విధంగాను.జారీ అయ్యేరీతిలో చర్యలు తీసుకున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థకు సంబంధించి మన రాష్ట్రం, తెలంగాణ రాష్ట్రాల మధ్య అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించడం జరిగిందన్నారు. వెనుకబడిన జిల్లాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నుండి రావలసిన రూ.1050కోట్లు గ్రాంటును రాబట్టగలిగామన్నారు.15వ ఆర్థిక సంఘంను ఒప్పించడంద్వారా రూ.30,497 కోట్లు గరిష్ట రెవెన్యూ గ్రాంటును సాధించుకోగలిగామన్నారు. పాల సముద్రంలో అత్యాధునిక వసతులతో నేషనల్ అకాడమీ ఆఫ్ కస్టమ్స్ ఇన్ డైరెక్ట్ టాక్సెస్ అండ్ నార్కోటిక్స్(నాసిన్)ని స్థాపించడానికి అవసరమైన మద్దతును మన ప్రభుత్వం కేంద్రానికి ఇచ్చిందన్నారు. 500ల ఎకరాల విస్తీర్ణంలో,ఈ ప్రధాన కార్యాలయంలో కేంద్రం,రాష్ట్ర భాగస్వామ్య దేశాలలోని రెవెన్యూ సర్వీస్ ఆఫీసర్ల సామర్థ్యం పెంపుకు శిక్షణను అందించడం జరిగిందన్నారు. తమ ప్రభుత్వ అలుపెరుగని పోరాటం ద్వారా, పోలవరం ప్రాజెక్టుకు సవరించిన అంచనాలను కేంద్ర ప్రభుత్వం అంగీకరించింది.మిగిలిన సమస్యల పరిష్కారానికి మనం కృషి చేసామన్నారు. మళ్లీ మనం అధికారంలోకి వస్తాం,ఈ పర్యాయం ప్రత్యేక హోదా,ఇతర విభజన హామీలను అమలు చేయించే దిశలో కేంద్రంపై మన పోరాటం మనం సాగిస్తామన్నారు. మనం రాష్ట్రంలో అమలు చేసిన ప్రతి పనిని అవినీతి రహితంగా. పారదర్శకంగా నిర్వహించామన్నారు. తెలంగాణా విడిపోయిన తరువాత మన రాష్ట్రంలో 2014 తరువాత మన రాష్ట్రం విపత్కర పరిస్థితులను చవి చూసింది. అప్పటి ప్రభుత్వం ఇవేమీ పట్టించుకోలేదు. అవసరమైన సమయంలో స్పందించలేదు. రాష్ట్రానికి సంబంధించిన హుక్కులు >>2

# 27 నుంచి 'ప్రజాగళం'

## చంద్రబాబు సభలు, రోడ్‌షోలకు శ్రీకారం

## రోజుకు 3 లేదా 4 నియోజకవర్గాలు

## చిత్తూరు జిల్లా నుచే ఆరంభం


ఆదివారం చంద్రబాబుతో భేటీ అయిన మంద కృష్ణమాదిగ, ఎమ్మార్పీఎస్ నేతలు

**అమరావతి, మార్చి 24, ప్రభాతవార్త ప్రతినిధి:** రానున్న ఎన్నికలకు సంబంధించి రాష్ట్రంలో టిడిపి-జనసేన-బిజెపి ఉమ్మడి కూటమి సమాయత్తమైంది.ముందుగా టిడిపి జాతీయ అధ్యక్షుడు నారాచంద్రబాబునాయుడు 'ప్రజాగళం' పేరుతో ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టబోతున్నారు. ఈనెల 27వ తేదీ నుంచి ప్రారంభమయ్యే చంద్రబాబు ఎన్నికల ప్రచారంలో సభలు, రోడ్‌షోలు ఉండేలా అధిష్ఠానం ప్రణాళిక సిద్ధం చేసింది. రోజుకు 3 నుంచి 4 నియోజవర్గాల్లో సభలు, రోడ్‌షోలు సాగేలా షెడ్యూల్‌ను తీర్చిదిద్దారు. 'ప్రజాగళం' పేరుతో ఈనెల 27నుంచి వరుసగా పర్యటనలు చేయనున్నారు. ఈనెల 31వ తేదీవరకు సాగే చంద్రబాబు పర్యటన షెడ్యూల్‌ను ఖరారుచేశారు. తొలిరోజు అంటే 27న పలమనేరు, నగిరి, నెల్లూరు రూరల్‌లో చంద్రబాబు ఎన్నికల ప్రచారం సభలు, రోడ్‌షోల్లోపాల్గొంటారు. 28న రాప్తాడు, సింగమనల, కదిరిలో చంద్రబాబు పర్యటిస్తారు. 29న శ్రీశైలం, నందికొట్కూరు, కర్నూలు, 30న మైదుకూరు,ప్రొద్దుటూరు, సూళ్లూరుపేట,శ్రీకాళహస్తిలో చంద్రబాబు ఎన్నికల ప్రచారంలోపాల్గొంటారు. 31వ తేదీన కావలి, మార్కాపురం, సంతనూతలపాడు, ఒంగోలులో జరిగే సభల్లో బాబు ప్రసంగిస్తారు.

**చంద్రబాబుతో మంద కృష్ణమాదిగ భేటీ**

టిడిపితో మాదిగలది శాశ్వత బంధం అని పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు అన్నారు. మాదికవర్గ ప్రజల అభ్యున్నతికి మొదటి నుంచీ పనిచేసిన పార్టీ తెలుగుదేశం అని బాబు పేర్కొన్నారు. తెలుగుదేశం విజయంలో మాదిగలు కీలకపాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ఆదివారం ఉండవల్లి చంద్రబాబుతో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిక, ఎమ్మార్పీఎస్ నేతలు భేటీలో అయ్యారు.అనంతరం పలు అంశాలపై చంద్రబాబుకు వినతిపత్రం అందజేశారు. నూతన ప్రభుత్వంఏర్పడిన తర్వాత మొట్టమొదటి సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్మానం చేయాలని మందకృష్ణ కోరారు. రాజ్యాంగబద్ధ సంస్థల్లో మాదిగ వర్గానికి తగు ప్రాధాన్యం ఇవ్వాలని, అలాగే అన్నికార్పొరేషన్లలో, >>2



## కాంగ్రెస్ వస్తే మూడు కొత్త పథకాలు

### పిసిసి మీడియా కమిటీ చైర్మన్ తులసి రెడ్డి

**కడప, మార్చి 24, ప్రభాతవార్త బ్యూరో :** మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు హస్తం గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని, ప్రస్తుతం ఉన్న పథకాలతో పాటు మరో మూడు కొత్త పథకాలు కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తుందని ఎపిసిసి మీడియా ఛైర్మన్ డాక్టర్ ఎన్. తులసిరెడ్డి అన్నారు. కడపలోని 46వ డివిజన్‌లో పీస్ స్కూల్ అధినేత, అంతర్జాతీయ అవార్డు గ్రహీత సయ్యద్‌గౌస్‌పీర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమానికి తులసిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రస్తుతంఉన్న పథకాలతో పాటు వంటగ్యాస్ సిలిండరు రూ.500కే ఇస్తామన్నారు. ప్రతి పేద కుటుంబానికి నెలకు రూ.5వేలు, మహాలక్ష్మి >>2


పవన్ కళ్యాణ్


కొణతాల రామకృష్ణ


నాదెండ్ల మనోహార్

# 18 మందితో జనసేన జాబితా

## పిఠాపురం: పవన్ కల్యాణ్; అనకాపల్లి: కొణతాల రామకృష్ణ; తెనాలి : నాదెండ్ల మనోహార్

**విజయవాడ,మార్చి24,ప్రభాతవార్త:** జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ కొణిదెల ఆదివారం రాష్ట్రంలో తమ పార్టీ పోటీ చేసే 18 అభ్యర్థుల జాబితాను అధికారికంగా ప్రకటించారు. అభ్యర్థులుగా పోటీ చేసే వారంతా క్షేత్రస్థాయిలో తమ ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించుకోవచ్చని ఆదేశించారు. టిడిపి, జనసేన,బీజెపి కూటమితో కలిసి పోటీ చేస్తున్న క్రమంలో జనసేనకు 21 సీట్లు కేటాయించారు. జనసేన ఈ పరిణామంపై పరోక్షంగా అసంతృప్తిని వ్యక్తం చేస్తూనే సిఎం జగన్‌ను గద్దె దించడమే లక్ష్యంగా ఇచ్చిన వాటితో సరిపెట్టుకుంటామన్నారు.మధ్యవర్తిత్వం చేస్తే నష్టాలు తప్పవని ఆయన అభిప్రాయపడుతున్న దశలో ఆయన ఏడుగురు అసెంబ్లీ అభ్యర్థులను ప్రకటించారు. అయితే తాజా పరిణామాల్లో ఈ సీట్లులో కొన్నింటిని మిత్రపక్షాలు అడుగుతుండటంతో అప్రమత్తమైన పవన్ కల్యాణ్ అవనిగడ్డ,పాలకొండ,విశాఖ దక్షణ స్థానాలను పెండింగ్‌లో పెట్టి 18 మంది అభ్యర్థులు పేర్లు పెట్టారు. వారు యుద్ధప్రతిపాదికన ప్రచారంలోకి దిగాలని ఆదేశించారు. జనసేన ప్రకటించిన 18 అభ్యర్థుల జాబితాను అనుసరించి ఫిఠాపురం నుంచి పవన్ కల్యాణ్ పోటీ చేస్తారు. నెల్లిమర నుంచి లోకం మాధవి, అనకాపల్లి నుంచి కొణతాల రామకృష్ణ, కాకినాడ రూరల్‌నుంచి పంతం నానాజీ, రాజానగరం నుంచి బత్తుల బలరామకృష్ణ, >>2

## డ్రగ్స్ సూత్రధారులు త్వరలో తెలుస్తుంది..

### చంద్రబాబుది ఊసరవెల్లి స్వభావం: విజయసాయి


ఆదివారం నెల్లూరులో మీడియాతో విజయసాయి

**నెల్లూరు రూరల్,మార్చి 24,ప్రభాతవార్త:** విశాఖ పోర్ట్‌కు మాదకద్రవ్యాలు కలిగిన కంటైనర్ వస్తే.దానిని వైఎస్సార్సీకి అపాదిస్తూ చంద్రబాబు వ్యాఖ్యాలు చేయడం సరికాదని నెల్లూరు పార్లమెంట్ వైఎస్సార్సీ అభ్యర్థి విజయసాయిరెడ్డి అన్నారు. సదరు సంధ్య ఆక్వా కంపెనీ చంద్రబాబు సామాజిక వర్గానికి చెందిన వారిదేనని వారికి టిడిపి నేతలతో మంచి సంబంధాలు ఉన్నాయన్నారు.మాదకద్రవ్యాల దిగుమతిపై సిబిఐ విచారణ జరుగుతోందని త్వరలోనే వాస్తవాలు వెలుగులోకి విస్తాయన్నారు. ఇటీవల బ్రెజిల్ అధ్యక్ష ఎన్నికల్లో గెలిచిన నేతను అభినందిస్తూ తాను ట్వీట్ పెట్టడంతో ఈ వ్యవహారాన్ని తనపై రుద్దుతూ చంద్రబాబు ఆరోపణలు చేస్తున్నారన్నారు. బ్రెజిల్‌తో భారత్‌కు సత్సంబంధాలు ఉన్నాయని ప్రస్తుతం కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపికి మద్దతు ఇస్తున్నది చంద్రబాబేనని గుర్తుచేశారు. ఊసరవెల్లి స్వభావం కలిగిన చంద్రబాబు అవసరమైతే పొత్తు లేకుంటే విమర్శలు చేయడం పరిపాటి అన్నారు.1999లో హైదరబాద్‌లో దొంగనోట్ల వ్యవహారంలో రామకృష్ణ గౌడ్ అనే వ్యక్తి పేరు బయటకు వచ్చిందని ఆయన చంద్రబాబుతో ఉన్న ఫోటోను నాడు పత్రికలు ప్రచురించాయని గుర్తు చేశారు. తనతో ఎందరో ఫోటోలు దిగుతారని దొంగ నోట్ల వ్యవహారంలో తనకు ఎలాంటి సంబంధం లేదని నాడు చంద్రబాబు అనలేదా అని గుర్తుచేశారు. బ్రెజిల్ రాయబారిగా సురేష్ కె.రెడ్డి ఉన్నందుకే ఆయన సామాజిక వర్గం చూసి డ్రగ్స్ వ్యవహారాన్ని వైఎస్సార్సీకి అపాదిస్తున్నారన్నారు. ఇక చట్ట సభల్లో అడుగు పెట్టడానికే ఆ పార్టీ టిడిపి బిజెపి లతో పొత్తు పెట్టుకుందన్నారు.తన సొంత ప్రాంతం నెల్లూరునుంచి పోటి చేయడం సంతోషంగా ఉందని తనకున్న అనుభవంతో నెల్లూరు లోక్ సభ ప్రాంతాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తానని విజయసాయిరెడ్డి హామీ ఇచ్చారు. వైస్సార్సీ నుంచి అన్నీ పొందిన కోటంరెడ్డి.. వేమిరెడ్డిలతో పాటు ఇతర నేతలు నైతిక విలువలు పక్కనపెట్టి మాట్లాడడం హాస్యాస్పదంగా ఉంటూ.. మరో సభకు ఎన్నికైతే ఎప్పుడు రాజీనామా చేయాలో రాజ్యాంగంలో స్పష్టంగా ఉందన్న విషయం చంద్రబాబు తెలుసుకోవాలన్నారు. విద్యను వ్యాపారంగా మార్చినవ్యక్తి నారాయణను నెల్లూరుప్రజలుఆమోదించారన్నారు.నెల్లూరు సిటీలో కూడా వైఎస్సార్సీ గెలుస్తోందని విజయసాయిరెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

# మాజీ సైనికుల సంక్షేమానికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తాం

- టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి లోకేష్ హామీ
- ఎపిని దేశంలో నం.1 చేస్తాం

**అమరావతి, మార్చి 24, ప్రభాతవార్త ప్రతినిధి:** అడ్డగోలు సంపాదనకు అలవాటుపడిన జె-గ్యాంగ్ ఇప్పటికే రాష్ట్రాన్ని డ్రగ్స్, గంజాయి మయం చేశారని, గ్యాంబ్లింగ్‌నుకూడ చట్టబద్ధం చేయాలని ప్రయత్నించారని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ, 2020లో రాష్ట్రానికి గ్యాంబ్లింగ్ తేవాలని ప్రయత్నించారని అన్నారు. ఇందులో భాగంగానే ఒక లాటరీ అండ్ గేమింగ్ కంపెనీ వైఎస్సార్సీకి రూ.160కోట్ల ఎలక్టోరల్ బాండ్లు అందాయని అన్నారు. ఇలాంటి వారికి అధికారమిస్తే రాష్ట్రం ఏమవుతుందో ప్రజలంతా ఆలోచించాలని కోరారు. ప్రజలంతా చైతన్యవంతులై 'మై ఓట్ నాట్ ఫర్ సేల్' అని గట్టిగా చెప్పాలన్నారు. ఎపిని నెం.1గా తయారుచేయాలన్నది టిడిపి ఎజెండా అని తెలిపారు. తెలుగువారు ప్రపంచ వ్యాప్తంగా వివిధ వ్యాపార, వాణిజ్య రంగాల్లో ఉన్నారని, వారిని రాష్ట్రానికి రప్పించాలంటేనమ్మకం కల్గించాలన్నారు. మరోమారు రాష్ట్రంలో వైఎస్సార్సీ రాదనేలా ఆపార్టీని ఓడిస్తేనే పారిశ్రామికవేత్తల్లో నమ్మకం కలుగుతుందని చెప్పారు. జగన్ అధికారంలోకి వచ్చాక జె-ట్యాక్స్ విధానాలతో పిపిఎంలు రద్దుచేశారని, కియాకు ప్రోత్సాహకాలు ఇవ్వకుండా ఇబ్బంది పెట్టారని లోకేష్ అన్నారు. సిఎం స్వయంగా దావోస్ వెళితే ఒక్క పరిశ్రమ కూడ ఇక్కడకు రాలేదన్నారు. పరిశ్రమదారుల్లో దెబ్బతిన్న నమ్మకాన్ని పునరుద్ధరించి, మళ్లీ రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు చంద్రబాబు నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం కృషిచేస్తుందని అన్నారు. ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ మా విధానమని, ఇందులో భాగంగానే గతంలో అనంతపురానికి ఆటోమొబైల్స్, చిత్తూరుకుఎలక్ట్రానిక్స్, కర్నూలుకు సోలార్, గోదావరి జిల్లాలకు ఆక్వా పరిశ్రమలు, విశాఖకు ఐటి తెచ్చామన్నారు.

చంద్రబాబు అరెస్టు తర్వాత ఆయనచేసిన అభివృద్ధి బయటకు వచ్చిందన్నారు. జగన్ జైలుకెళితే ఆయన చేసిన వేలకోట్ల కుంభకోణాలు బయటపడ్డాయన్నారు. రెండునెలల్లో అధికారంలోకి వచ్చాక



రాష్ట్రానికి పరిశ్రమలు తెచ్చి, 20లక్షల ఉద్యోగాలు కల్పించే అవకాశాన్ని ఛాలెంజ్‌గా స్వీకరిస్తామని అన్నారు. రాష్ట్రాభివృద్ధే లక్ష్యంగా టిడిపి-జనసేన-బిజెపి పొత్తుపెట్టుకున్నాయని లోకేష్ తెలిపారు. ప్రజాప్రభుత్వం అధికారంలోకి రాగానే, మహిళలను గౌరవిస్తూ సామాజిక బాధ్యత పెంచేలా విద్యావిధానంలో సమూల మార్పులు తెస్తామని, మాజీ సైనికులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుచేసి వారి సంక్షేమానికి కృషిచేస్తామని అన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన చింతలపూడి ఎంఎల్‌ఎ ఎలీజా

2లో




# 31న 'ఇండియా' మహార్యాలీ

## కేజ్రీవాల్ అరెస్టుకు నిరసన

**న్యూఢిల్లీ, మార్చి 24:** ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ అరెస్టుకు నిరసనగా విపక్ష ఇండియా కూటమి ఈనెల 31వ తేదీ ఢిల్లీలోని రామ్‌లీలా మైదాన్‌లో మహార్యాలీని నిర్వహించినున్నట్లు ప్రకటించింది. దేశంలోప్రజాస్వామ్య పరిరక్షణకే ఈ ర్యాలీ నిర్వహిస్తామని విపక్ష కూటమి నాయకులు వెల్లడించారు. అరవింద్ కేజ్రీవాల్‌ను ఇడి అధికారులు ఆయన నివాసంలోనే అరెస్టుచేసి తరలించిన అనంతరం మహాకూటమి అత్యవసర భేటీ నిర్వహించింది. కూటమి మిత్రపక్షం కాంగ్రెస్, ఆప్‌నేతలతో కలిసి మహార్యాలీ నిర్వహిస్తున్నట్లు ప్రకటించింది. దేశంలో ఏం జరుగుతుందన్నది ప్రజలకు తెలియాలని అందుకోసమే ఈ ర్యాలీని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇండియాకూటమి మొత్తం ఈ ర్యాలీలో పాల్గొంటుందని ఆప్ ఢిల్లీకన్వీనర్ రాయ్ తెలిపారు. ప్రస్తుతం దేశం, ప్రజాస్వామ్యం రెండూప్రమాదంలో ఉన్నాయని, దేశప్రయోజనాలను పరిరక్షించేందుకే ఈర్యాలీని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ఢిల్లీయూనిట్ చీఫ్ అరవింద్ సింగ్ లవ్లీ ప్రతిపక్షాలను >>2



ఆదివారం న్యూఢిల్లీలో హోలీ సంబరాల్లో పాల్గొన్న కేంద్రమంత్రి స్మృతి ఇరానీ, బిజెపి నేతలు హర్షవర్ధన్ తదితరులు

# 27 నుంచి 'ప్రజాగళం'

>> నామినేటెడ్ పదవుల్లో మాదిగ వర్గానికి పెద్ద ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. వైసిపి ప్రభుత్వం ఎస్సీలకు రద్దుచేసిన అన్ని పథకాలను తిరిగి ప్రారంభించాలని విన్నవించారు.. ఎన్డీయేకు తమ మద్దతు ఉంటుందని మందకృష్ణ తెలిపారు. ఈసందర్భంగా చంద్రబాబు మాట్లాడారు.. 40 ఏళ్లుగా పార్టీని మాదిగ సామాజికవర్గం ఆదరిస్తోందని అన్నారు.. అలాంటి మాదిగవర్గాన్ని పైకి తెచ్చేందుకు తాను ఎపుడూ ప్రాధాన్యం ఇస్తానని చెప్పారు. తెలుగుదేశం గెలుపు మాదిగల గెలుపు అవుతుందని చెప్పారు. ప్రభుత్వంపై తెలుగుదేశం ఎంతగట్టిగా పోరాడుతుందో.. అంతకంటే గట్టిగా ఎమ్మార్పీఎస్ పోరాటంచేస్తోందని అన్నారు. మాదిగ సామాజిక వర్గాన్ని అధికారంలో భాగస్వాములను చేస్తానని హామీనిచ్చారు. ఈసందర్భంగా మాదిగ సమస్యలపై చంద్రబాబుతో మందకృష్ణ ప్రత్యేకంగా చర్చించారు. అధికారంలోకి వచ్చిన మూర్తైతే మాదిగ వర్గానికి న్యాయం చేయాలని కోరారు. దళితులపై వైఎస్సార్సీపీ ప్రభుత్వ దమనకాండను ఎదుర్కోవటంలో మందకృష్ణ పోరాటం చేస్తున్నారంటూ ఈ సందర్భంగా చంద్రబాబు ప్రత్యేకంగా అభినందించారు.

# నేడు కుప్పంలో చంద్రబాబు పర్యటన

**కుప్పం, మార్చి 24, ప్రభాతవార్త:** టిడిపి అధినేత, ప్రతిపక్ష నేత నారా చంద్రబాబు సోమ, మంగళ వారాల్లో తాను ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గంలో పర్యటించనున్నారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా ఆయన సోమ వారం కుప్పంలో ప్రజాగళం బహిరంగసభలో పాల్గొని ప్రసంగిస్తారు. సోమవారం ఉదయం 9 గంటలకు చంద్రబాబు హైదరాబాదునుంచి బెంగళూరుకు విమానంలో బయలుదేరుతారు. 10.40గంటలకు బెంగళూరు చేరుకుని అక్కడ నుంచి హెలికాప్టర్లో కుప్పంకు 11.15గంటలకు చేరుకుంటారు. 11.40 గంటలకు కుప్పం కొత్తపేట చేరుకుని శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయాన్ని సందర్శిస్తారు. మధ్యాహ్నం 12గంటలనుంచి కుప్పం టిడిపి కార్యాలయం వద్ద పార్టీ శ్రేణులతో సమావేశమవుతారు. 3.30గంటలనుంచి 5.30గంటల దాకా కుప్పం బస్టాండులో జరిగే ప్రజాగళం బహిరంగసభలో ప్రసంగిస్తారు. సాయంత్రం 6గంటలకు లక్ష్మీపురం కెవిఆర్ కళ్యాణమండపం చేరుకుని అక్కడ ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందుఇస్తారు. రాత్రి 7.30-8.30గంటల వరకు కుప్పం పార్టీ కార్యాలయంలో పార్టీ శ్రేణులతో సమావేశమవుతారు. 26వతేది ఉదయం 11గంటలకు లక్ష్మీపురం కెవిఆర్ కళ్యాణ మండపంకు చేరుకుంటారు. మధ్యాహ్నం 1గంటల నుంచి బాబు నగరంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ఇంటింటి ప్రచారం చేపడతారు. 1.40గంటలకు కుప్పం టిడిపి కార్యాలయం చేరుకుంటారు. మధ్యాహ్నం 2.30-3.30గంటల దాకా పార్టీ శ్రేణులతో సమావేశ మవుతారు. సాయంత్రం 4.30గంటలకు రామకుప్పం మండలం రాజుపేటకు చేరుకుని అక్కడ హంద్రీ-నీవా కాలువలను పరిశీలిస్తారు. అక్కడనుంచి మరలా కుప్పం చేరుకుని పార్టీ శ్రేణులతో సమావేశమవుతారు. రాత్రి మరలా కుప్పం ఆర్అండ్బి అతిథిగృహం చేరుకుని బసచేస్తారు. 27న ఉదయం 9.30గంటలకు కుప్పం నుంచి బయలుదేరి పలమనేరు చేరుకుని అక్కడ ప్రజా గళం బహిరంగసభలో పాల్గొంటారు.

# 'హోదా'కోసం ఆగని పోరాటం

>> పొందేందుకు ఎటువంటి ముఖ్యమైన చర్యలు తీసుకోలేదన్నారు. రాష్ట్రవిభజన తరువాత అపరిష్కృతంగా ఉన్న ఎన్నో సమస్యలు వారసత్వంగా రావడం.పోరుకు రాష్ట్రంలో ఉన్న విభేదాలు వలన మన రాష్ట్ర ప్రజల హక్కుల కోసం అపరిష్కృతంగా పోరాడాల్సి వచ్చిందన్నారు.విశాఖలో బహిరంగ సభలో ప్రధాని నరేంద్రమోదీ సమక్షంలో మన ప్రభుత్వం రాష్ట్రానికి రావాల్సిన ప్రత్యేక హోదా, విశాఖ స్టీల్‌ప్లాంట్ పబ్లిక్ రంగంలోనే కొనసాగింపు, పోలవరం ప్రాజెక్టు సవరించిన అంచనాలను ఆమోదించి నిధుల కేటాయింపు తదితరంశాలపై ప్రస్తావించామన్నారు.ప్రత్యేక హోదా రావడం వలన రాష్ట్రానికి ప్రయోజనం జరుగుతుంది. పారిశ్రామీకరణ పెరుగుతుంది.ఉపాధి అవకాశాలు వస్తాయి.వీటన్నింటిని దృష్టిలో ఉంచుకుని మనం కేంద్రంపై అయిదేళ్లలో వత్తిడి తీసుకుని వచ్చామన్నారు.వచ్చే ఎన్నికలలో మనం మహత్తర విజయాలు సాధిస్తామన్నారు. వచ్చే ఎన్నికల తరువాత కేంద్రంలో మనది కీలక పాత్ర అవుతుందన్నారు. రాష్ట్రంలో టిడిపి, జనసేన, బిజెపిలు పొత్తులో కూటమిగా మనంపై యుద్దానికి వస్తున్నాయన్నారు. వీటిని మనం సమర్థవంతంగా ఎదుర్కోగలమన్నారు. మనం అనుకున్న లక్ష్యాలకు అనుగుణంగా వచ్చే ఎన్నికల్లో విజయం సాధిస్తామన్నారు. మనం ప్రజలను నమ్ముకున్నాం,వారితో మమేకమై ఉంటామన్నారు.ఈ విషయంలో ప్రతి వైకాంగ్రెస్ కార్యకర్త మనం చేస్తున్నది మంచి లక్ష్యంతో అభివృద్ధి కార్యచరణ అనే విషయం ప్రజలకు నేరుగా చెప్పడమన్నారు. మనం ఎక్కడా రాజీపడకూడదన్నారు. క్షేత్ర స్థాయి నుంచి ఇప్పటికే మనకు నిర్దేశించిన ప్రచార కార్యచరణను అమలు చేయాలన్నారు.దేవుని దయ,ప్రజల వల్లని దీవెనతో మనం గెలుస్తున్నామన్నారు.

# మూడు కొత్త పథకాలు

>> పథకం కింద ప్రతి మహిళ ఖాతాలో ఏడాదికి రూ.లక్ష అకౌంట్లో జమ చేస్తారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిళ దివంగత వైఎస్ఆర్ కుమార్తె అన్నారు. ఆయనను దృష్టిలో ఉంచుకుని అందరు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని కోరారు. కడపలో ఈనెల 28వ తేదీన సాయంత్రం నిర్వహించనున్న ఇఫ్తార్ విందుకు పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిళ హాజరు కానున్నారని, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరు హాజరు కావాలని తులసిరెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు గుండ్లకుంట శ్రీరాములు, పిసిసి ఉపాధ్యక్షుడు నజీర్ అహమ్మద్, సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు విష్ణుప్రీతంరెడ్డి, పిసిసి మైనార్టీ ఉపాధ్యక్షుడు పఠాన్ మహమ్మద్ అలీఖాన్, పిసిసి డెలిగేట్ పొట్టిపాటి చంద్రశేఖర్‌రెడ్డి, పీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి పూల నజీర్ అహమ్మద్, మూలారెడ్డి ధ్రువకుమార్‌రెడ్డి, ఉత్తన్న, అమర్, తదితరులు పాల్గొన్నారు.

# అభ్యర్థులు ఖరారు!

>> రమేష్‌ను, రాజమండ్రి పార్లమెంటుకు మాజీ కేంద్రమంత్రి దగ్గుబాటి పురందేశ్వరి, అనకాపల్లి నుంచి సీఎం రమేష్‌ను బరిలోకి దింపుతుంది, అదే విధంగా ఈ రోజే బిజెపిలో చేరిన గుడూరు ఎంఎల్ఎని తిరుపతి అభ్యర్థిగా పోటీలో దింపుతుంది, బిజెని అధిష్టానం సుదీర్ఘ కసరత్తు అనంతరం నరసాపురం పార్లమెంటు స్థానానికి బిజెపి రాష్ట్ర కార్యదర్శిని పోటీకి దింపుతుంది, రాజంపేట పార్లమెంటు స్థానాన్నుంచి మాజీ ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డిని, అరకు నుంచి కొత్తపల్లి గీతను రంగంలోకి దింపుతుంది. పార్లమెంటు అభ్యర్థుల ఎంపికను బిజెపి అధిష్టానం ఖరారు చేసినట్లే, అభ్యర్థుల జాబితాను అధికారికంగా ఆదివారం రాత్రికి, లేని పక్షంలో సోమవారం ఉదయానికి ప్రకటించే అవకాశం ఉంది. ఇక అసెంబ్లీ అభ్యర్థులకు సంబంధించి ఎచ్చెర్లకు నడికుదిటి ఈశ్వర్‌రావు, బద్వేలుకు పనతుల సురేష్, ఆదోనికి పార్థసారథి, పాడేరుకు ఉమామహేశ్వరరావు, ధర్మవరం నుంచి వరదాపురం సూరి లేని పక్షంలో సత్యకుమార్, జమ్మలమడుగు నుంచి ఆదినారాయణరెడ్డి, కైకలూరు నుంచి కామినేని శ్రీనివాస్ లేదా తపన చౌదరి ,విశాఖ తూర్పు నుంచి విష్ణుకుమార్‌రాజును దింపుతుంది. కైకలూరు స్థానానికి సోము వీర్రాజు అభ్యర్థిత్వాన్ని పార్టీ పరిశీలిస్తుందన్నారు. మొత్తం మీద బిజెపి అభ్యర్థుల జాబితా తుది దశకు చేరుకుంది. ఇంకా అధికారికంగా ప్రకటించడమే తరవాయి అని ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. రాష్ట్రంలో బిజెపి పోటీ చేసే ఎంపీ, ఎంఎల్ఏ సీట్లుకు సంబంధించిన పూర్తి పర్యవేక్షణ బాధ్యతను యలమంచిలి సత్యనారాయణకు బిజెపి అధిష్టానం అప్పగించిందంటున్నారు. ఈ క్రమంలో ముందుగా బిజెపి ఎంపి అభ్యర్థులకు సంబంధించి ఇప్పటికే సిద్ధంచేసిన జాబితాను ఖరారు చేస్తూ ఆ పార్టీ అధిష్టానం జాబితాను విడుదల చేసింది.



ఆదివారం మండిలో జరిగిన హోలీ సంబరాల దృశ్యం

# జనసేన జాబితా

>> తెనాలి నుంచి నాదెండ్ల మనోహర్, నిడవోలు నుంచి కందుల దుర్గేష్, నిడదవోలు నుంచి కందుల దుర్గేష్, పెందుర్తి నుంచి పంచకర్ల రమేష్‌బాబు, యలమంచిలి నుంచి సుందర విజయకుమార్, పి.గన్నవరం నుంచి గిడ్డి సత్యనారాయణ రాజోలు నుంచి దేవ ప్రసాద్, తాడేపల్లిగూడెం నుంచి బొలిశెట్టి శ్రీనివాస్, భీమవరం పులపర్తి ఆంజనేయులు, నరసాపురం నుంచి బొమ్మిడి నాయకర్, ఉంగుటూరు నుంచి పత్సమట్ల ధర్మరాజు, పోలవరం చిర్రి బాలరాజు, తిరుపతి నుంచి ఆరణి శ్రీనివాసులు, రైల్వే కొడూరునుంచి డాక్టర్ యనమల భాస్కరరావును జనసేన అభ్యర్థులుగా ప్రకటించింది. జనసేనకు పొత్తులో బందరు. కాకినాడ పార్లమెంటు స్థానాలు దక్కాయి. వీటిలో వల్లభనేని శౌరిని. కాకినాడ నుంచి ఉదయ్‌ను పోటీలో నిలిపేందుకు అదిష్టానం ఆలోచన చేస్తోంది.

# విద్యుత్ బకాయిలు రూ.49,452 కోట్లు

## తెలంగాణ డిస్కంలు చెల్లించాల్సింది రూ.1,235.75 కోట్లు

## ఎపి పంపిణీ సంస్థల బకాయిలు రూ.476.57 కోట్లు

**హైదరాబాద్, మార్చి 24, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా విద్యుత్ బకాయిల వసూళ్లలో గణనీయమైన మెరుగుదల చోటు చేసుకుంది. లైట్నింగ్ ప్రొటెక్షన్ సిస్టమ్ (ఎల్‌పిఎస్) సంబంధిత అంశాలకు సంబంధించి విద్యుత్ రూల్స్, 2022 అమలు తర్వాత విద్యుత్ పంపిణీ సంస్థల మొత్తం బకాయిలు దాదాపు 50 వేల కోట్ల రూపాయల వరకూ తగ్గాయి. జూన్ 2022 నాటికి దేశం మొత్తం మీద వివిధ రాష్ట్రాల విద్యుత్ పంపిణీ సంస్థలైన డిస్కంల నుండి పవర్ ఉత్పత్తి సంస్థలకు మొత్తం బకాయిలు 1,39,947 కోట్ల రూపాయలు ఉండగా, వాటి వసూళ్లకై కేంద్రం కల్పించిన వెసులుబాటుతో 18 నెలవారీ వాయిదాలను సకాలంలో చెల్లించన తర్వాత ఈ ఏడాది ఫిబ్రవరి 1వ తేదీ నాటికి అవి 49,452 కోట్ల రూపాయలకు తగ్గాయి. ఇందులో 45 రోజుల కంటే ఎక్కువ రోజులు బకాయిలు ఉన్నవి అసలు, అందుకు అయ్యే సర్‌ఛార్జ్‌ల కింద మొత్తం 18,142.81 కోట్ల రూపాయల మేర వివిధ విద్యుత్ ఉత్పత్తి కంపెనీలకు పంపిణీ సంస్థలు చెల్లించాల్సి ఉంది. ఇక పలుఉత్పత్తి కంపెనీలకు తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థల నుండి 1,235.75 కోట్ల రూపాయలు, ఆంధ్రప్రదేశ్ డిస్కంల నుండి 476.57 కోట్ల రూపాయలు చొప్పున బకాయిలు చెల్లించాల్సి ఉంది. తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థల నుండి నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్‌కు (ఎన్టీపీసీ) 510 కోట్ల రూపాయలు, పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (పిజిసిఐఎల్)కు 135.90 కోట్ల రూపాయలు అసలు, సకాలంలో చెల్లించనందుకు గాను సర్ ఛార్జి కింద మరో 22.40 కోట్ల రూపాయలు, న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు (ఎన్‌పిసిఐఎల్) 150.85 కోట్ల రూపాయలు అసలు, సర్ ఛార్జి కింద 21.14 కోట్ల రూపాయలు, నైవేలీ లిగ్నైట్ కార్పొరేషన్‌కు (ఎన్ఎల్‌సి) 161.78 కోట్ల రూపాయలు, ఎన్ఎల్‌సి తమిళనాడు పవర్ లిమిటెడ్ (ఎన్‌టిపిఎల్)కు 233.68 కోట్ల రూపాయలు చొప్పున మొత్తం 1,235.75 కోట్ల రూపాయల మేర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలైన ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్ బకాయిలు ఉన్నాయి. అలాగే ఆంధ్రప్రదేశ్ విషయానికి వస్తే నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్‌కు 233 కోట్ల రూపాయలు, పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు 83.20 కోట్ల రూపాయలు, సకాలంలో చెల్లించకపోవడంతో దీనికిగాను సర్‌ఛార్జి కింద మరో 3.50 కోట్ల రూపాయలు, న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు 17.79 కోట్ల రూపాయలు, సర్‌ఛార్జిగా 15.24 కోట్ల రూపాయలు, నైవేలి లిగ్నైట్ కార్పొరేషన్‌కు 76.56 కోట్ల రూపాయలు, ఎన్ఎల్‌సి తమిళనాడు పవర్ లిమిటెడ్‌కు 47.28కోట్ల రూపాయలు చొప్పున మొత్తం 476.57 కోట్ల రూపాయల విద్యుత్ బకాయిలను చెల్లించాల్సి ఉంది.

# కాంగ్రెస్‌లో చేరిన చింతలపూడి ఎంఎల్ఎ ఎలీజా

**విజయవాడ,మార్చి24,ప్రభాతవార్త:** చింతలపూడి నియోజకవర్గానికి చెందిన వైఎస్సార్సీ ఎంఎల్ఎ ఎలీజా కాంగ్రెస్ పార్టీలో చేసారు. సిట్టింగ్ ఎంఎల్ఏగా ఎలీజాకు ఈ పర్యాయం వైకాంగ్రెస్ పార్టీ అధిష్టానం టిక్కెట్లు ఇవ్వలేదు. ఆయనకు బదులుగా కంభం విజయరాజును నియోజక వర్గం అభ్యర్థిగా సిఎం జగన్ ప్రకటించారు. ఎలీజాకు ప్రత్యామ్నాయ పదవిని కల్పిస్తామని వెల్లడించారు. ఈ నిర్ణయాన్ని తీవ్రంగా ఎలీజా వ్యతిరేకిస్తూ వచ్చారు. తనను టిక్కెట్టు ఇవ్వకుండా పక్కన పెట్టడం పట్ల ఆయన అసంతృప్తిగా ఉన్నారు. ఈ క్రమంలో ఆయన కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. తన పట్ల వైకాంగ్రెస్ తీవ్ర అన్యాయంగా వ్యవహరించిందని ఈ సందర్భంగా ఎలీజా మీడియాతో వ్యవహరించారు. తాను కాంగ్రెస్ వాదిగానే రాజకీయాల్లోకి అడుగుపెట్టానన్నారు. తిరిగి మాతృసంస్థలో చేరుతున్నానన్నారు. గత అయిదేళ్లుగా ప్రభుత్వ కార్యకలపాలను అమలు చేసామన్నారు, ఇంత చేసినా పవన్ తనను గుర్తించకుండా అవమాన పరిచారన్నారు. కాంగ్రెస్ పార్టీలో తనకు తగిన న్యాయం జరుగుతుందన్నారు, రాష్ట్రంలో కాంగ్రెస్‌కు మంచి జనాదరణ ఉందన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదాను కాంగ్రెస్ మాత్రమే ఉందన్నారు.



ఆదివారం చింతలపూడి ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలిజా వైఎస్ షర్మిల సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన దృశ్యం

# మహార్యాలీ

>> కట్టడిచేసేందుకే ఎన్డీయే బిజెపిలు దర్యాప్తు సంస్థలనుప్రయోగిస్తున్నాయని, కాంగ్రెస్ పార్టీ ఖాతాలను స్తంభింప చేయడం, ఆప్ అదినేత కేజ్రీవాల్‌ను అరెస్టుచేయడం ఈకోవలోనివేనని దుయ్యబట్టారు. మహార్యాలీ రాజకీయ ర్యాలీ మాత్రమే కాకుండా దేశ ప్రజాస్వామ్య వ్యవస్థను పరిరక్షించి బిజెపి ఆధ్వర్యంలోని కేంద్రం వైఖరికి నిరసనగా కూడా ర్యాలీ నిర్వహిస్తున్నట్లు లవ్లిసింగ్ తెలిపారు.

# మత్తు పదార్థాల ఆరోపణలు నిజమేనా?

## కొత్తమూలపేటలో సంధ్య ఆక్వా ఎక్స్‌పోర్టు బస్సు 3 రోజులుగా నిలిపివేత

## బస్సులో పోలీసులు తనిఖీలు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మార్చి 24, ప్రభాతవార్త :** సంధ్య ఆక్వా ఎక్స్‌పోర్ట్ సంస్థ మత్తు పదార్థాల కంటైనర్ ఆరోపణల నేపథ్యంలో ఆదివారం మరో కలకలం రేగింది. మండలంలోని కొత్త మూలపేట కెఎస్ ఈజెడ్ కాలనీలో సంధ్య ఆక్వా ఎక్స్ పోర్ట్ సంస్థకు సంబంధించిన బస్సు మూడు రోజులుగా నిలిపి ఉందని, బస్సులో వివిధ అట్ట పెట్టెలు ఉన్నాయని అవి మత్తు పదార్థాలేమోనని గ్రామంలో జోరుగా ప్రసారం సాగింది. దీంతో పోలీసులకు సమాచారం రావడంతో ఎస్సై స్వామి నాయుడు ఆధ్వర్యంలో సిబ్బంది బస్సు డ్రైవర్ సమక్షంలో తనిఖీలు చేశారు. అయితే బస్సులో సంస్థకు సంబంధించిన వివిధ పేపర్లు, కంప్యూటర్ సామాగ్రి ఉన్నాయి. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మత్తు పదార్థాలకు ఎటువంటి ఆనవాళ్లు ఆధారాలు లేవన్నారు. సంబంధిత బస్సు డ్రైవర్‌ను విచారించగా బస్సు బ్రేక్ డౌన్ కావడం వలనే ఇక్కడ నిలిపి ఉంచామని సమాధానం చెప్పినట్లు వివరించారు. సిబిఐ విచారణ జరుగుతున్న నేపథ్యంలో బస్సుపై నిఘా ఉంచుతామన్నారు. ఇప్పటికే మత్తు పదార్థాల కంటైనర్ విషయం తీవ్ర స్థాయిలో చర్చ జరుగుతున్న సమయంలో మూడు రోజులుగా నిలిపి ఉంచడం పలు అనుమానాలకు తావిస్తోంది. మత్తు పదార్థాల ఆరోపణలు నిజమేనా? అన్న చర్చ సర్వత్ర జరుగుతుంది.

## వారం - వర్జ్యం

తేది: 25-03-2024,సోమవారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
ఫాల్గుణ మాసం, ఉత్తరాయనం
శిశిర ఋతువు, శుక్ల పక్షం
పౌర్ణమి మ 12:31 , ఉత్తర ఉ 10:37
వ,రా 08:02 -9:50,
దు:మ12:46 - 01:35,2)మ. 03:12-4:01
శుభసమయం ఉ.6:00-6:30,
రాహుకాలం - ఉ . 07:30-9:00 వరకు

## వార్తాఫలం

**మేషం:**ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వున్నా అవసరానికి డబ్బు అందుతుంది.

**వృషభ:**పనులలో ఆటంకాలు ఎదురైనా సన్నిహితుల సహాయం అందుతుంది.

**మిథునం:**సంతానం నుంచి విలువైన సమాచారం అందుతుంది. కాంట్రాక్టులు లభిస్తాయి .

**కర్కాటకం**: కుటుంబ సమస్యలు ఎదురైనా అధిగమించి ముందుకు సాగుతారు.

**సింహం**: వృత్తి, వ్యాపారాలు ఆశాజనకంగా ఉంటాయి. ఆర్థిక పరిస్థితి మెరుగు పడుతుంది.

**కన్య:** దూరప్రాంతాల నుంచి వచ్చిన సమాచారం మిమ్మల్ని ఆకట్టుకుంటుంది.

**తుల :** అనుకోని అవకాశాలు ఆశ్చర్యపరుస్తాయి.కాంట్రాక్టులు దక్కుతాయి.

**వృశ్చికం:**ప్రయాణాలలో ఆటంకాలు ఎదురైనా అధిగమిస్తారు.

**ధనుస్సు:** వృత్తి, వ్యాపారాలలో స్వల్పలాభాలు పొందుతారు. కళల పట్ల ఆకర్షణ కలుగుతుంది.

**మకరం** :సోదరుల సలహాతో నూతన కార్యక్రమాలు చేపడతారు. ఓర్పు అవసరం.

**కుంభం:**ప్రయాణాలలో ఆటంకాలు ఎదురైనా అధిగమిస్తారు. వీసా ప్రయత్నాలు కలిసి వస్తాయి.

**మీనం:** ఆర్థిక పరిస్థితి సంతృప్తికరంగా వుండును. కాంట్రాక్టులు దక్కుతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:24/03/24

DAY - SINGAM SERIES Dr No:231
1st Prize Rs.100000/- 155803
2nd Prize Rs.7000/- 45075
3rd Prize Rs.3500/-
19132 28916 30655 34496 49966
55447 68463 68879 80854 89069
4th Prize Rs.200/-
0650 2452 2473 3091 4045 4687 5094
6221 6778 7560
5th Prize Rs.100/-
0163 1223 1636 2534 2946 4089 5511
5855 6475 7203
6th Prize Rs.50/-
0253 1585 3469 5364 6595 8245 9343
0356 1613 3543 5440 6930 8295 9370
0591 1720 3580 5599 7049 8314 9420
0752 1917 3856 5654 7131 8536 9609
0763 1974 3873 5717 7139 8565 9636
0813 2343 4156 6179 7142 8609 9835
0933 2422 4190 6338 7164 8612 9837
0985 2626 4393 6359 7209 8634 9929
1033 2638 4587 6363 7262 8668 9984
1096 2911 4592 6382 7352 8672 9996
1229 2928 4624 6387 7388 8734
1348 3093 4955 6400 7979 8913
1355 3338 4967 6490 8089 9176
1360 3352 5072 6556 8161 9223
1489 3427 5268 6559 8215 9280

DAY - KUIL SERIES Dr No:231
1st Prize Rs.100000/- 434139
2nd Prize Rs.7000/- 85174
3rd Prize Rs.3500/-
01602 11642 13227 26477 42718
43735 81043 81367 89862 94840
4th Prize Rs.200/-
0329 0908 1317 3543 4518 4617 4866
7330 7431 8001
5th Prize Rs.100/-
1451 4363 5937 5980 6285 8803 8850
9611 9839 9891
6th Prize Rs.50/-
0280 1801 3233 4358 6143 7764 9203
0285 1899 3260 4513 6162 7915 9267
0946 1908 3456 4546 6373 8033 9289
1128 2124 3476 4788 6449 8126 9380
1156 2173 3498 4876 6510 8191 9524
1212 2227 3504 4887 6538 8244 9552
1328 2338 3515 4888 6654 8434 9578
1338 2549 3652 5224 6707 8647 9605
1358 2813 3704 5257 6781 8720 9630
1534 2856 3811 5303 6793 8731 9863
1638 2926 3852 5319 6879 8890
1680 3057 3902 5384 7335 8918
1695 3067 4015 5508 7406 8955
1703 3106 4196 5513 7697 8984
1757 3172 4308 5964 7704 9004

## ROSA DEAR SILVER SUNDAY
DrawDate on:24/03/24

DAY - ROSA SERIES Dr No:231
1st Prize Rs.100000/- 265235
2nd Prize Rs.7000/- 78609
3rd Prize Rs.3500/-
00232 01391 03270 38341 55989
57909 70138 80299 84288 96027
4th Prize Rs.200/-
2332 2442 3705 5024 6329 6768 7090
7999 8036 8230
5th Prize Rs.100/-
0174 0475 0662 0795 1573 2826 4978
7752 8638 9200
6th Prize Rs.50/-
0043 1628 3058 4318 5481 6849 8446
0158 1720 3208 4452 5484 6955 8533
0473 1792 3273 4532 5487 7010 8918
0562 1908 3410 4631 5662 7301 9017
0811 2067 3531 4657 5698 7331 9080
0891 2093 3585 4750 5822 7542 9248
1057 2167 3653 4836 5934 7738 9438
1067 2202 3847 4900 5980 7747 9717
1120 2350 3916 4968 6003 7799 9930
1133 2457 4015 4971 6065 7911 9998
1238 2662 4045 5066 6095 7986
1368 2690 4080 5147 6283 7998
1392 2716 4209 5296 6315 8223
1412 2935 4227 5374 6553 8235
1559 2983 4279 5401 6572 8274

DAY - DEAR SERIES Dr No:231
1st Prize Rs.100000/- 689399
2nd Prize Rs.7000/- 09758
3rd Prize Rs.3500/-
20244 21595 25786 32465 36461
40078 49858 49955 72475 82919
4th Prize Rs.200/-
0805 2378 2573 2738 3963 4465 5796
6081 6893 6935
5th Prize Rs.100/-
0686 2022 5538 5744 5858 7577 8221
9472 9530 9936
6th Prize Rs.50/-
0086 1502 2987 4649 6133 7567 8977
0253 1531 3118 4747 6267 7610 9067
0334 1614 3297 4862 6392 7654 9220
0378 1743 3324 4969 6511 8144 9294
0539 1834 3519 5232 6638 8340 9394
0612 2215 3757 5398 6657 8356 9414
0772 2240 3815 5452 6749 8366 9460
0789 2266 3861 5544 6762 8485 9578
0832 2318 3916 5612 6827 8521 9698
0838 2319 3924 5723 6981 8545 9824
0840 2595 3954 5766 7070 8637
0878 2628 4130 5866 7071 8737
0934 2819 4163 5895 7149 8744
0959 2825 4339 6036 7274 8835
1390 2954 4526 6046 7284 8896

## THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:24/03/24

DAY - THANGAM SERIES Dr No:231
1st Prize Rs.100000/- 795764
2nd Prize Rs.7000/- 48998
3rd Prize Rs.3500/-
21345 37748 58829 69931 73537
80311 83858 85932 98226 98773
4th Prize Rs.200/-
1851 2279 3412 4441 4962 6113 6600
7980 8988 8995
5th Prize Rs.100/-
1444 1922 3025 5562 5861 6032 6408
7384 9177 9636
6th Prize Rs.50/-
0057 1378 2933 4669 5617 6850 8615
0158 1456 3117 4680 5794 6897 8617
0239 1475 3380 4755 5801 6960 8834
0253 1478 3480 4757 5949 6977 9182
0444 1571 3651 4761 6140 7220 9320
0874 1625 3724 4932 6142 7329 9480
1057 1732 4014 4940 6168 7404 9686
1087 1739 4017 5040 6188 7579 9730
1106 1740 4031 5058 6313 7661 9943
1212 1782 4179 5161 6314 7739 9990
1219 1791 4183 5218 6470 7774
1261 2109 4349 5394 6607 7988
1301 2501 4446 5410 6712 8060
1348 2615 4489 5444 6754 8294
1349 2811 4617 5483 6758 8320

DAY - VAIRAM SERIES Dr No:90
1st Prize Rs.50000/- 836651
2nd Prize Rs.7000/- 06994
3rd Prize Rs.3500/-
01732 38163 54913 56406 57478
59644 64304 68581 93850 97065
4th Prize Rs.200/-
0785 4027 4979 6089 7086 7542 8118
8867 8905 9661
5th Prize Rs.100/-
0178 1704 2730 3029 4424 5976 6860
6880 6990 8239
6th Prize Rs.50/-
0407 1643 2914 4194 5448 6908 9044
0410 1726 2965 4252 5500 7002 9107
0425 1776 2966 4290 5624 7095 9209
0527 1786 3096 4368 5913 7239 9212
0625 1960 3150 4441 6068 7532 9671
0799 2004 3184 4629 6348 7758 9700
0852 2025 3561 4637 6494 7892 9721
0936 2032 3652 4869 6500 8188 9853
0973 2089 3757 5051 6529 8418 9873
1019 2111 3772 5078 6539 8430 9932
1027 2194 3780 5083 6564 8709
1071 2197 3791 5123 6584 8752
1077 2331 3837 5321 6643 8811
1082 2654 4028 5344 6694 8830
1402 2817 4041 5447 6817 8924

## NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:24/03/24

DAY - NALLANERAM SERIES Dr No:231
1st Prize Rs.50000/- 528268
2nd Prize Rs.7000/- 73021
3rd Prize Rs.3500/-
06172 06320 41187 50027 51310
59369 62951 66695 76950 95891
4th Prize Rs.200/-
1007 1043 4060 4072 6331 6460 6570
7664 9667 9944
5th Prize Rs.100/-
1485 1828 1887 1922 3334 3384 4101
8320 9474 9715
6th Prize Rs.50/-
0033 1979 3450 4664 6326 7435 9082
0095 2036 3493 4755 6398 7444 9204
0145 2148 3584 4756 6403 7573 9205
0406 2275 3593 4989 6532 7583 9227
0491 2344 3830 5043 6604 7608 9242
0540 2372 3955 5212 6719 7787 9446
0660 2381 3960 5357 6793 7788 9447
0878 2450 4009 5574 6807 7817 9606
1001 2938 4155 5737 6845 7895 9621
1066 2947 4168 6071 6907 8124 9825
1119 3062 4223 6087 7022 8211
1377 3124 4422 6116 7146 8457
1438 3135 4502 6164 7306 8534
1630 3261 4585 6290 7321 8806
1713 3262 4614 6311 7344 8897

DAY - MANI SERIES Dr No:90
1st Prize Rs.50000/- 347542
2nd Prize Rs.7000/- 67752
3rd Prize Rs.3500/-
15643 26547 45316 50218 53040
59482 72582 79798 84643 95998
4th Prize Rs.200/-
0425 0585 0673 1794 2694 3236 3399
5376 6447 7418
5th Prize Rs.100/-
0153 1569 1929 2134 2344 2357 4264
4986 6232 9008
6th Prize Rs.50/-
0050 1951 3793 5060 6124 7879 8704
0204 2260 3867 5180 6161 7924 8857
0375 2303 3890 5402 6467 8045 8944
0473 2330 3894 5458 6471 8056 9164
0534 2375 3907 5504 6627 8065 9324
0808 2413 4069 5539 6674 8100 9331
1052 2839 4262 5573 6747 8166 9364
1122 2938 4478 5720 6797 8224 9515
1145 3026 4480 5749 6912 8251 9795
1212 3149 4562 5814 6966 8327 9841
1284 3222 4623 5835 7451 8427
1319 3434 4670 5959 7479 8468
1722 3544 4871 5962 7633 8549
1733 3621 4998 5979 7689 8655
1813 3721 5054 6017 7718 8658

## KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:24/03/24

DAY - KUMARAN SERIES Dr No:231
1st Prize Rs.50000/- 968747
2nd Prize Rs.7000/- 34148
3rd Prize Rs.3500/-
01103 03572 03912 23975 29698
63306 67076 68711 73910 79456
4th Prize Rs.200/-
0735 1240 3024 3255 3328 3499 4652
4975 6794 8849
5th Prize Rs.100/-
2846 3951 5507 7170 7901 7923 8318
8954 9569 9998
6th Prize Rs.50/-
0032 1427 3275 5224 7253 8442 9406
0133 1484 3302 5227 7320 8452 9480
0225 1506 3331 5274 7378 8506 9708
0267 1676 3352 5339 7466 8607 9728
0442 2008 3354 5380 7470 8717 9742
0449 2154 4320 5394 7550 8792 9755
0529 2187 4372 5539 7647 8840 9787
0741 2572 4491 5594 7659 8851 9809
0769 2626 4567 5689 7702 8903 9816
0914 2632 4754 5711 7832 9002 9935
0993 2813 4813 5916 7892 9164
1009 2883 4877 6311 7983 9181
1078 3018 5006 6441 8093 9224
1143 3032 5119 6564 8127 9225
1299 3080 5201 6954 8368 9326

DAY - VISHNU SERIES Dr No:231
1st Prize Rs.50000/- 573807
2nd Prize Rs.7000/- 53589
3rd Prize Rs.3500/-
07023 25105 39143 41367 44532
49145 52713 80406 88393 90874
4th Prize Rs.200/-
0348 0602 1154 3061 3154 5773 5817
6703 7320 8881
5th Prize Rs.100/-
0000 1351 2520 3397 3856 4863 5502
7274 7482 7856
6th Prize Rs.50/-
0005 1440 2583 4282 6036 7642 9369
0127 1567 2661 4505 6043 7683 9426
0327 1568 2751 4838 6195 7727 9474
0429 1641 2972 4861 6296 8064 9498
0533 1749 3059 4901 6379 8128 9506
0547 1793 3141 5059 6457 8150 9520
0599 1858 3180 5161 6517 8650 9610
0664 1988 3218 5267 6583 8801 9787
0712 2162 3439 5362 6592 8911 9869
0818 2232 3735 5470 6717 8933 9871
0823 2275 3753 5512 6882 9060
0906 2290 3766 5870 6938 9102
1149 2334 3899 5918 7007 9218
1225 2551 3909 5960 7304 9247
1375 2564 4130 6032 7468 9336

## SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:24/03/24

SWARNALAXMI SERIES Dr No:231
1st Prize Rs.50000/- 315416
2nd Prize Rs.7000/- 83233
3rd Prize Rs.3500/-
15728 26430 37484 48376 59215
61496 61882 72415 83831 94190
4th Prize Rs.200/-
0038 0277 0846 2953 3701 5320 5780
5992 8249 9558
5th Prize Rs.100/-
0796 1742 2509 3049 3611 4952 6405
6423 9144 9902
6th Prize Rs.50/-
0036 1669 2932 4764 6000 7589 9234
0045 1784 3104 4996 6077 7711 9295
0199 1982 3241 5333 6176 7865 9339
0254 2072 3539 5373 6215 8020 9531
0489 2120 3620 5415 6271 8161 9604
0669 2132 3624 5479 6433 8168 9626
0839 2154 3869 5508 6510 8230 9669
0944 2187 4057 5543 6558 8370 9734
1055 2326 4119 5544 6571 8438 9795
1157 2726 4143 5705 6691 8550 9862
1207 2739 4174 5729 6838 8593
1363 2772 4364 5739 6896 8930
1511 2773 4419 5753 7106 8979
1631 2815 4517 5794 7147 8986
1651 2828 4636 5829 7467 8995

DAY - LION SERIES Dr No:90
1st Prize Rs.50000/- 214540
2nd Prize Rs.7000/- 36995
3rd Prize Rs.3500/-
14722 25603 36516 47553 58363
58879 69211 71709 82724 93931
4th Prize Rs.200/-
0117 0787 1683 5027 5560 7073 8006
8529 9284 9967
5th Prize Rs.100/-
0093 2689 3516 3763 3992 5272 6202
8511 8740 9794
6th Prize Rs.50/-
0073 1298 2922 4835 6022 7116 8682
0118 1507 3266 4863 6031 7164 9006
0168 1520 3300 5111 6070 7168 9107
0205 1669 3436 5143 6073 7253 9260
0285 1694 3458 5170 6082 7274 9343
0408 1777 3495 5173 6196 7394 9653
0454 1848 3604 5306 6274 7588 9672
0503 1864 3721 5370 6312 7756 9712
0576 1872 3790 5372 6446 7954 9823
0626 2249 3984 5454 6447 7964 9895
0632 2285 4026 5513 6484 7995
0650 2317 4082 5538 6701 8042
1064 2483 4212 5693 6768 8092
1068 2500 4346 5726 6845 8193
1168 2870 4792 5750 7016 8377

# తిరుమల కొండను అవినీతికి అడ్డాగా మార్చిన జగన్

### టిటిడి ఇఒ ధర్మారెడ్డి డెప్యుటేషన్ పొడిగించాలని కేంద్రానికి సిఎం లేఖ వెనుక ఆంతర్యం ఏంటి?

### కొండపై అభివృద్ధి పనుల పేరుతో రూ.కోట్ల కమీషన్లు దండుకుంది వాస్తవం కాదా?

### ఇఒ పదవికి ధర్మారెడ్డి అనర్హుడు: వెంటనే విధుల నుంచి తొలగించాలి

### రేపల్లె టిడిపి ఎమ్మెల్యే 'అనగాని' ధ్వజం



**అమరావతి, మార్చి 24, ప్రభాతవార్త ప్రతినిధి:** కలియుగ దైవం తిరుమల వెంకటేశ్వరస్వామిని సిఎం జగన్‌రెడ్డి తన అవినీతికి పావుగా వాడుకోవటం దుర్మార్గం అని, టిటిడిలో ఈవో ధర్మారెడ్డి లేకపోతే సిఎం జగన్‌కు కాళ్లు, చేతులు ఆడుతున్నట్టు లేవని బాపట్ల జిల్లా రేపల్లె టిడిపి ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ వ్యాఖ్యానించారు. శ్రీవారి కొండను నిలువుదోపిడీ చేయటానికి పూర్తిగా సహకరించిన ధర్మారెడ్డి డిప్యుటేషన్ పెంచాలని జగన్‌రెడ్డి స్వయంగా కేంద్రానికి లేఖ రాశారని ఆయన పేర్కొన్నారు. క్రిమినల్ కేసు ఉన్న ధర్మారెడ్డే కొండపై దిక్కు అని జగన్‌రెడ్డి భావించటం వెనుక కారణమేంటి? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో నిజాయితీ, అపార అనుభవం ఉన్న ఐఎఎస్‌లు జగన్‌రెడ్డికి కన్పించలేదా? అని నిలదీశారు. ఇప్పటికే ధర్మారెడ్డికి కేంద్రం రెండేళ్లు డిప్యుటేషన్ పొడిగించిందని తెలిపారు. రూల్స్ ప్రకారం మే 14న ఆయన కేంద్ర సర్వీసులకు వెళ్లాలని, కానీ సిఎం జూన్ నెలాఖరువరకు పొడిగించమని లేఖ రాయడటం వెనుక కొండకు గుండు కొట్టించటం మినహా మరే కారణం కన్పించటం లేదన్నారు. పరమ పవిత్రమైన తిరుమల కొండను ధర్మారెడ్డి అవినీతికి అడ్డాగా మార్చేశారని, దర్శన టిక్కెట్లు మొదలు అభివృద్ధి పనుల వరకూ అందిన కాడికి దోచేసి తాడేపల్లి ప్యాలెస్‌కు పంపుతున్నారని ధ్వజమెత్తారు. కొండపైన డ్రైనేజీ, లింకు రోడ్లు, చెక్‌డ్యామ్ వంటి అభివృద్ధి పనులు ఇప్పటికే పూర్తయినప్పటికీ మరోసారి రూ.1750 కోట్ల టెండర్లు పిలవటం వెనుక ఆంతర్యం ఏంటి? అని ప్రశ్నించారు. ఎన్నికల కోడ్‌కు ముందు ఆఘమేఘాలపై టెండర్లు పిలవటం వెనుక ధర్మారెడ్డి పాత్ర లేదా? అని ప్రశ్నించారు. ఈ టెండర్ల ప్రక్రియలో 10శాతం కమీషన్లు ఎవరి చేతుల్లోకి వెళ్లింది? అని అన్నారు. ఎన్నికల కోడ్‌కు ముందు ఆకాశగంగ, జపాలి, తుంబుతీర్ధం వెళ్లే దారుల్లో వైసిపి నేతల అనుచరులకు షాపులు పెట్టుకోవటానికి అనుమతి ఇవ్వటం వెనుక ధర్మారెడ్డి హస్తం లేదా? అని ప్రశ్నించారు. వైసిపి ఎంపి వైవీ సుబ్బారెడ్డి, టిటిడి చైర్మన్ భూమనకు చెందిన అనుచరుల ఏజెన్సీలకు అడ్వాన్స్‌గా బిల్లులు చెల్లించటం అధికార దుర్వినియోగం కాదా? అని ప్రశ్నించారు. టిటిడి అన్న ప్రసాదాలకు సంబంధించి అవసరానికి మించి కొనుగోళ్లు చేయటం కమీషన్లు దండుకోవటానికి కాదా? అని నిలదీశారు. కోడ్ రాకు ముందే మీ అవినీతి భాగోతాలు చక్కబెట్టుకున్నారని అన్నారు. కోడ్ వచ్చాక కూడ ధర్మారెడ్డిని అడ్డుపెట్టుకుని కమీషన్లు దండుకుంటున్నారని ధ్వజమెత్తారు. ప్రోటోకాల్‌ను తుంగలో తొక్కి మరీ వైసిపి నేతలకే దర్శనాలు చేయించే ధర్మారెడ్డి టిటిడి ఈవో పదవికి అనర్హుడు అని అన్నారు. కొండపై అపచారాలకు పాల్పడుతున్న ధర్మారెడ్డిని విధుల నుంచి తొలగించాలని 'అనగాని' విజ్ఞప్తి చేశారు.

## చేనేతల మరణాలు ప్రభుత్వ హత్యలే

### జగన్‌రెడ్డి భూదాహానికి ఆ కుటుంబం బలి

### టిడిపి ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ ఆగ్రహం




**అమరావతి, మార్చి 24, ప్రభాతవార్త ప్రతినిధి:** సిఎం జగన్ రెడ్డి భూదాహానికి చేనేత కుటుంబం బలైపోయిందని టిడిపి ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ ఆవేదన వ్యక్తం చేశారు. కడపజిల్లా రాజంపేట నియోజకవర్గం ఒంటిమిట్ట మండలం కొత్త మాధవరం గ్రామానికి చెందిన పాల సుబ్బారావు, భార్య పద్మావతి, చిన్నకుమార్తె వినయ బలవన్మరణం బాధాకరమని వ్యాఖ్యానించారు. వైసిపి నేతలు వ్యవస్థలను చేతుల్లోకి తీసుకుని పేట్రోగి పోతున్నారని ధ్వజమెత్తారు. కొందరు అధికారుల అండతో భూముల రికార్డులు తారుమారుచేస్తున్నారని అన్నారు. వైసిపి రౌడీమూక వేధింపులను ఆ కుటుంబం తట్టుకోలేకపోయిందన్నారు. సూసైడ్‌లేఖ కూడ రాశారని, సొంత భూమిని కోల్పోయామని, ప్రభుత్వం న్యాయంచేయదనే ఆవేదనతో పాల సుబ్బారావు కుటుంబం ఆత్మహత్యకు పాల్పడిందని అన్నారు. ఇవి ప్రభుత్వ హత్యలే అని అనురాధ పేర్కొన్నారు. ఆ కుటుంబాలకు న్యాయం జరిగేదాకా పోరాటం చేసామని అన్నారు.

## ప్రజల మనసు గెలిచేందుకే మంగళగిరిలో పోటీ

### ఆశీర్వదిస్తే అభివృద్ధికి కేరాఫ్‌గా తీర్చిదిద్దుతా

### సిఎం ఇంటి సమీపంలోనే గంజాయి ముఠాలు

### తాడేపల్లి సమావేశంలో నారా లోకేష్

**అమరావతి, మార్చి 24, ప్రభాతవార్త ప్రతినిధి:** గత ఎన్నికల సమయంలో 21 రోజుల ముందు మంగళగిరిలో పోటీ చేసి ఓడిపోయా. ఇక్కడి ప్రజల మనసులను గెలవాలనే ఉద్దేశ్యంతోనే నేను ఓడినా నియోజకవర్గాన్ని అంటిపెట్టుకుని సేవలందిస్తున్నానని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. ఆదివారం మంగళగిరి నియోజకవర్గం తాడేపల్లి వజ్ర రెసిడెన్సీ వాసులతో ఆయన సమావేశమయ్యారు. ఈసందర్భంగా లోకేష్ మాట్లాడారు. అయిదేళ్లుగా సొంతగా 29 సంక్షేమ కార్యక్రమాలు అమలుచేస్తున్నానని చెప్పారు. తనను గెలిపిస్తే మంగళగిరిని అభివృద్ధి, సంక్షేమం పేరు చెబితే మంగళగిరి గుర్తుకొచ్చేలా పనిచేస్తానని అన్నారు. అవాంతరాలు సృష్టించటం ద్వారా పోలింగ్ ప్రక్రియను జాప్యం చేసేందుకు కుట్ర పన్నుతున్నారని అన్నారు. మంగళగిరి ప్రజలు అప్రమత్తంగా ఉండి ఈ ఎన్నికల్లో ఓర్పు,సహనంతో తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని సూచించారు..

**వందరోజుల్లో గంజాయి ముఠాలకు చెక్:** సిఎం ఇంటి సమీపంలో గంజాయి ముఠాలు పేట్రేగిపోతున్నా... స్పందన లేదన్నారు. ఒక వ్యక్తి హత్యకు కూడా గురయ్యాడని అన్నారు. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో గంజాయిని సమూలంగా నిర్మూలించాలని నిర్ణయించినట్టు తెలిపారు.



ఆదివారం ప్రజలతో మాట్లాడుతున్న లోకేష్, హాజరైన ప్రజలు

**సినీహీరోలను మించిపోయిన కరకట్ట కమల్‌హాసన్:** మంగళగిరి ఎమ్మెల్యే ఆర్కే నటిచడంలో సినీహీరోలు బాలయ్య, పవన్‌లను మించిపోయారన్నారు.అందుకే ఆయనకు కరకట్ట కమల్‌హాసన్ అని పెరుపెట్టానని లోకేష్ తెలిపారు.6 నెలల క్రితం జగన్ మంగళగిరి అభివృద్ధికి నిధులు ఇవ్వలేదు, ఇళ్లు కట్టలేదు.. అందుకే రాజీనామా చేస్తున్నానని చెప్పారని, ప్యాకేజీ కుదరగానే మళ్లీ నటన మొదలుపెట్టారన్నారు.

**డబ్బుకోసమైతే రాజకీయాలు అవసరంలేదు:** కేవలం డబ్బు కోసమే అయితే తనకు రాజకీయాల్లోకి రావాల్సిన అవసరం లేదని లోకేష్ వ్యాఖ్యానించారు. స్టాన్‌ఫోర్డ్‌లో చదివిన నేను వరల్డ్ బ్యాంకులో ఉద్యోగం చేశానని తెలిపారు. హెరిటేజ్ ఈడీగా వ్యవహరించిన సమయంలో 600కోట్ల ఉన్న టర్నోవర్‌ను 1500 కోట్లకు పెంచానని అన్నారు. అనునిత్యం రాష్ట్రం కోసం తపనపడే తన తండ్రి చంద్రబాబును తప్పుడు ఆరోపణలపై 53 రోజులు జైలులో పెట్టారని, రాష్ట్రానికి పరిశ్రమలు, ఉద్యోగాలు తేవటమే ఆయన చేసిన తప్పా? అని ప్రశ్నించారు. ఆసమయంలో మనకు రాజకీయాలు అవసరమా? అని బ్రాహ్మణి అడిగిందని, అయితే చంద్రబాబు అరెస్టు తర్వాత ప్రపంచ వ్యాప్తంగా వచ్చిన స్పందన చూశాక ప్రజలు మావెంటనే ఉన్నారని అర్ధమైందన్నారు.

**రాక్షసపాలన వల్లే మంగళగిరి ప్రాంతం నాశనం:** వైసిపి రాక్షస పాలన వల్లే మంగళగిరి ప్రాంతం నాశనమైందని మంగళగిరి నియోజకవర్గ జనసేన సమన్వయ కర్త చిల్లపల్లి శ్రీనివాసరావు ఆవేదనవ్యక్తం చేశారు. విధ్వంసకర పాలనతో ఒక తరం దెబ్బతిందని అన్నారు. బిడ్డల భవిష్యత్ ఛిద్రమైందన్నారు. అనంతరం పలు సమస్యలపై స్థానిక అపార్ట్‌మెంట్ వాసులు లోకేష్‌కు విన్నవించారు. రెండు నెలల్లో అధికారంలోకి వచ్చాక అన్ని సమస్యలను పరిష్కరిస్తానని, తనను అత్యధిక మెజారిటీతో గెలిపించి ఆశీర్వదించాలని లోకేష్ కోరారు.

## అధినేత ఆదేశాలతో నేడు కడప జిల్లాకు టిడిపి కమిటీ పయనం

### బలవన్మరణం పొందిన చేనేత కుటుంబానికి పరామర్శ



**అమరావతి, మార్చి 24, ప్రభాతవార్త ప్రతినిధి:** కడపజిల్లా ఒంటిమిట్ట మండలం, కొత్తమాధవరంలో బలవన్మరణానికి పాల్పడిన చేనేత కుటుంబానికి చెందిన కుటుంబ సభ్యులను పరామర్శించేందుకు సోమవారం టిడిపి కమిటీ సభ్యులు పయనమవుతున్నారు. టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు ఆదేశానుసారం ఈ కమిటీ పర్యటించనుంది. ఈ కమిటీలో మాజీ మంత్రి కొల్లు రవీంద్ర, మాజీ ఎంపి నిమ్మల కిష్టప్ప, మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్, రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షుడుశ్రీరామ్ చినబాబు, రాష్ట్ర తోగాట సాధికార కన్వీనర్ మడక చక్రధర్ సభ్యులుగా ఉన్నారు.

# చేనేతల ఉసురుపోసుకుంటున్న జగన్‌రెడ్డి

### ఎన్నికల కోడ్ వచ్చినా ఆగని వైఎస్సార్సీ నేతల ఆగడాలు

### మీడియా సమావేశంలో టిడిపి నేతలు వ్యాఖ్య

**అమరాతి, మార్చి 24, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో అధికార వైసిపి నేతలు నరరూప రాక్షసుల్లా వ్యవహరిస్తున్నారని, ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినా వైసిపినేతల ఆగడాలకు అడ్డుకట్ట పడటం లేదని టిడిపి నేతలు ధ్వజమెత్తారు. ఆదివారం పార్టీ కేంద్రకార్యాలయంలో వారుమీడియాతో మాట్లాడారు. ఈసందర్భంగా మంగళగిరి టిడిపి సమన్వయకర్త నందం అబద్దయ్య మాట్లాడారు. వైసిపి నేతల దురాగతాలకు బడుగు, బలహీనవర్గాలు ప్రజలు బలవుతున్నారని అన్నారు. కడపజిల్లా ఒంమిట్ట మండలం కొత్త మాధవరంలో చేనేత సామాజిక వర్గానికిచెందిన పాల సుబ్బారావు, పద్మావతి, కుమార్తె వినయ వైసిపి అరాచకాలకు బలవటం బాధాకరమని అన్నారు. రాష్ట్రంలో బడుగు, బలహీనవర్గాల ఆస్తులకు రక్షణ లేదన్న విషయం మరోసారి బట్టబయలైందని అన్నారు.. నిరుపేద అయిన పాల సుబ్బారావు మూడెకరాల భూమిని అక్రమంగా రికార్డులు మార్పించి చేజిక్కించుకున్న వైసిపి ఎమ్మెల్యే, అనుచరులు, నేతలతో పోరాడలేక నిండు కుటుంబం ఆత్మహత్యకు పాల్పడటం జరిగిందని తెలిపారు. ఇది ముమ్మాటికీ వైపిసి ప్రభుత్వం చేసిన హత్యే అని అన్నారు. ఈ సంఘటన జరిగిన 24 గంటలు గడుస్తున్నా ఇంతవరకు సిఎం స్పందించకపోవటం దేనికి సంకేతం? అని నిలదీశారు.. వైసిపి నేతల ఆగడాలకు ఎదురొడ్డి పోరాడలేక సామూహిక ఆత్మహత్యకు పాల్పడుతున్నామని సుబ్బారావు రాసిన సూసైడ్ నోటుకు ఏం సమాధానం చెబుతారు? అని ప్రశ్నించారు.. ఒంటిమిట్ల రెవెన్యూ పరిధిలోని 3.10 ఎకరాల భూమిని రికార్డులు తారుమారు చేయటం వెనుక వైసిపి నేతల ప్రమేయంతో మార్చిన రికార్డులనుతిరిగి పునరుద్ధరించమని కాళ్లరిగేలా తిరిగినా గానీ కనికరించకుండా వేధింపులకు గురిచేశారని అన్నారు. అదేవిధంగా కర్నూలు జిల్లా నంద్యాలలో అబ్దుల్ సలాం కుటుంబం ఆత్మహత్య చేసుకున్న సంఘటన మరువముందే మరో బిసి కుటుంబం , వైసిపి నేతల ఆగడాలకు బలైందని అన్నారు. దీనికి సిఎం జగన్‌రెడ్డి ఏం సమాధానంచెబుతారని అన్నారు. రెవెన్యూ ల్యాండ్ టైటిలింగ్ చట్టం పేరుతో ప్రజల స్థిరాస్థులను లాగేసుకుంటున్న జగన్‌రెడ్డికి ప్రజలు బుద్ధిచెప్పటానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు.

సిఎం జగన్‌రెడ్డి సొంత జిల్లాలో చేనేత కుటుంబం బలవన్మరణం బాధాకరమని బాపట్ల పార్లమెంట్ 'ఉమ్మడి' అభ్యర్థి టి.కృష్ణప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశంలో మంగళగిరి పట్టణ టిడిపి అధ్యక్షుడు దామర్ల రాజు, నియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షుడు కారంపూడి అంకమ్మరావు తదితరులు మాట్లాడారు



ఆదివారం మీడియా సమావేశంలో మంగళగిరి టిడిపి సమన్వయకర్త నందం అబద్ధయ్య, బాపట్ల లోక్‌సభ ఉమ్మడి అభ్యర్థి తెన్నేటి కృష్ణప్రసాద్ తదితరులు



ఆదివారం లోకేష్ విడుదల చేసిన వీడియో క్లిప్పింగ్

## తనకి తానే సవాల్ విసురుకున్న ఆర్కే!

### 'తాడేపల్లి ప్యాలెస్ ముందు జగన్‌రెడ్డికి ఈ ఛాలెంజ్ విసరాలి' అంటూ లోకేష్ స్పందన

**అమరావతి, మార్చి 24, ప్రభాతవార్త ప్రతినిధి:** మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి మాట తప్పుడు తీవ్రమై.. మడమ తిప్పుడుఎక్కువై.. తనకు తానే సవాల్ విసురుకున్నారని పేర్కొంటూ టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ వినూత్నంగా కౌంటర్ ఇస్తూ ఓ వీడియోను విడుదల చేశారు.'ఎమ్మెల్యేగా ఎలాంటి అభివృద్ధి చేయలేకపోయానని, రూ.1200 కోట్లు అభివృద్ధికి తెస్తానని, రూ.12కోట్లు కూడ తేలేకపోయానని, ఏముఖం పెట్టుకుని ఓట్లు అడిగేందుకు ప్రజల్లోకి వెళ్లాలనే సిగ్గుతో వైసిపికి, ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తున్నా' అని ఇటీవలే ప్రకటించిన మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి మాటలు.. నేడు అభివృద్ధిపై చర్చకు రమ్మంటూ టిడిపికి విసిరిన సవాల్‌ను ఒక వీడియోగా లోకేష్ విడుదల చేశారు. మంగళగిరి నియోజకవర్గ అభివృద్ధిని ఎవరు చేశారో?ప్రజలను అడిగి తేల్చుకుందాం అంటూ.. సవాల్ విసిరిన ఆర్కే.. ఇదే సవాల్ తాడేపల్లి ప్యాలెస్ ముందు జగన్‌రెడ్డికి విసరాలని లోకేష్ సూచించారు. జగన్‌రెడ్డి మంగళగిరి నియోజకవర్గానికి తీవ్ర అన్యాయం చేశారని, జనానికి ముఖంకూడా చూపించలేనని ప్రకటించిన ఆర్కే... అదే నోటితోనే అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ అయిన టిడిపికి సవాల్ విసరటం హాస్యాస్పదంగా ఉందని లోకేష్ ఎద్దేవా చేశారు. 'ఇదే సవాల్‌ను మీకు మీరు విసురుకోవాలని, ఇంకా ధైర్యం ఉంటే తాడేపల్లి సిఎం ఇంటిముందుకెళ్లి ఇదే ఛాలెంజ్ చేయాలి' అంటూ లోకేష్ ఘాటుగా స్పందించారు.

## పెదకూరపాడులో రౌడీరాజ్యం

### టిడిపి నేతలకు బెదిరింపులు, పార్టీ మారాలంటూ ఒత్తిళ్లు

### మీడియా సమావేశంలో 'ఉమ్మడి' కూటమి టిడిపి అభ్యర్థి భాష్యం ప్రవీణ్



**అమరావతి, మార్చి 24, ప్రభాతవార్త ప్రతినిధి:** ఉమ్మడి గుంటూరు జిల్లా పెద కూరపాడు నియోజకవర్గంలో రౌడీరాజ్యం నడుస్తోందని , పెదకూరపాడు అసెంబ్లీ నియోకవర్గ టిడిపి-జనసేన-బిజెపి కూటమి ఉమ్మడి అభ్యర్థి భాష్యం ప్రవీణ్ పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రంఆయన మీడియాతో మాట్లాడారు. టిడిపినేతలను బెదిరిస్తున్నారని, పార్టీ మారాలంటూ ఒత్తిడి చేస్తున్నారని ధ్వజమెత్తారు. వైసిపి కార్యాలయానికి నిప్పుపెట్టిన కేసులో కంచేటి సాయి, దండ నాగేంద్ర, జానీలపై అక్రమ కేసులు పెట్టి ఆదివారం కంచేటి సాయి బాబును ముంబైలో అరెస్టు చేసి, సహారా పోలీసుస్టేషన్‌కు తరలించారని అన్నారు. అంతేకాకుండా తప్పుడు కేసులు పెట్టి వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక వైసిపి ఎమ్మెల్యే నంబూరి శంకరరావు,అతని కుటుంబ సభ్యుల నుంచి సాయికి ప్రాణహాని ఉందన్నారు. గతంలోసాయి ఇంటిపైకి ఎమ్మెల్యే తనయుడు నంబూరి కళ్యాణ్ రౌడీలను వెం టబెట్టుకుని దాడికి వెళ్లారని చెప్పారు. గతంలో సాయి ఎమ్మెల్యే అనుచరుడే అని, పార్టీ మారినందుకు అతన్ని ఇబ్బంది పెడుతున్నారని ప్రవీణ్ తెలిపారు.

## తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి నృత్య నీరాజనం



**జగ్గయ్యపేట, మార్చి 24, ప్రభాతవార్త:** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని శ్రీత్రినేత్ర ఆర్ట్స్ అకాడమి కళాకారిణులు తిరుమల తిరుపతి దేవస్థానంలో జరిగిన నాద నీరాజనం కార్యక్ర మంలో పాల్గొని నృత్య నీరాజనంతో స్వామి వారిని సేవించారు. నిత్యం తిరుమల తిరుపతి దేవస్థానంలో జరుగే నాద నీరాజనంలో సాంస్కృతిక కార్యక్రమాలను సంప్రదాయసిద్ధంగా కొనసాగిస్తున్నారు. ఈక్రమంలో శ్రీత్రినేత్ర ఆర్ట్స్ అకాడమి వ్యవస్థాపకురాలు, నాట్యకళాకారిణి, నృత్య దర్శకురాలు వి భారతిదేవి ఆధ్వర్యంలో అకాడమి కళాకారిణులు కూచిపూడి నాట్యాన్ని ప్రదర్శించి మన్ననలు పొందారు. ఈసం దర్భంగా టిటిడి అధికారులు వీరికి స్వామివారి తీర్థప్రసాదాలు అందించి సత్కరించారు. భారతిదేవి బృందం శివరాత్రి పర్వదినం పురస్కరించుకుని శ్రీకాళహస్తి, అహోబిళం సుప్రసిద్ధ క్షేత్రాల్లో కూడా తమ శిష్య బృందంతో పలు సాంస్కృతిక, నృత్య ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు.

## 'తాడేపల్లి' ఆదేశాలతో మంగళగిరి పోలీసుల ఓవరాక్షన్!

### 3రోజుల్లో నాలుగుసార్లు లోకేష్ కాన్వాయ్ తనిఖీ

### ఇది ముమ్మాటికీ కక్షసాధింపే-ఎన్నికల 'కోడ్' అమలులో ఉన్నా జగన్‌రెడ్డి బొమ్మలు ఎందుకు తొలగించలేదు?

### రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెనాయుడు సూటిప్రశ్న



**అమరావతి, మార్చి 24, ప్రభాతవార్త ప్రతినిధి:** ఎన్నికల తనిఖీల పేరుతో మంగళగిరి పోలీసులు నారా లోకేష్ కాన్వాయ్‌ను ప్రత్యేకంగా టార్గెట్ చేసి ఎన్నికల ప్రచారాన్ని ఆడుకుంటున్నారని రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు మండిపడ్డారు. ఒక్క రోజులోనే రెండుసార్లు , మూడు రోజుల్లో నాలుగుసార్లు లోకేష్ కాన్వాయ్‌ను ఆపి మంగళగిరి పోలీసులు చెక్ చేశారని అన్నారు.. మార్చి 20న ఉదయం 8 గంటలకు, మార్చి 23న ఉదయం 8 గంటలకు, తాజాగా ఆదివారం ఉండవల్లి కరకట్ట వద్ద ఉదయం 8.10 గంటలకు, మళ్లీ సాయంత్రం 5 గంటలకు లోకేష్ కాన్వాయ్‌ను ఆపి తనిఖీలు చేశారన్నారు.. ఎన్నికల కోడ్ అమలులో భాగంగా తనిఖీ చేస్తున్నామని చెబుతున్నారని, కేవలం లోకేష్ వాహనాలను మాత్రమే ఆపాలని పోలీసులకు ఏమైనా ఆదేశాలు ఉన్నాయా? అని ప్రశ్నించారు.. వైసిపి నేతల కార్లు ఎందుకు ఆపి చెక్ చేయటం లేదు? లోకేష్ కాన్వాయ్‌ను ఆపిన మాదిరి వైసిపి నేతల వాహనాలు ఆపి తనిఖీలు చేసి ఉంటే పోలీసులు ఆధారాలు చూపించాలని అన్నారు. మంగళగిరి పోలీసులు తాడేపల్లి ఆదేశాలతోపనిచేస్తున్నారో, లేక, ఎన్నికల సంఘం ఆదేశాలతో పనిచేస్తున్నారో? చెప్పాలని అన్నారు..నియోజకవర్గంలో వివిధ గ్రామాల్లో లోకేష్ నిర్వహిస్తున్న రచ్చబండ కార్యక్రమాలు ఆపాలని, జగన్‌రెడ్డి ఏమైనా ఆదేశాలు ఉన్నాయా? టిడిపి నాయకులు, వైసిపి నాయకుల మాదిరి కోడ్ ఉల్లంఘనలకు పాల్పడరు అని అన్నారు. కాన్వాయ్‌లో ఉన్న కార్లను పోలీసులు తనిఖీ చేసినా లోకేష్ ఎంతో సహనంతో పోలీసులకు సహకరించారని అన్నారు. కాన్వాయ్‌లో కోడ్‌కు విరుద్ధంగా ఏమీ లేదని, ఎన్నికల నిబంధనలకు అనుగుణంగానే ప్రచారం సాగుతోందని పోలీసులు నిర్ధారించారని తెలిపారు. మంగళగిరి పోలీసులు తాడేపల్లి ఆదేశాల పరంగా నడుచుకోవటం మానుకోవాలని అచ్చెన్నాయుడు పేర్కొనానరు.. ఇకపై కావాలని, ఇష్టానుసారంగా లోకేష్ కాన్వాయ్‌ను ఆపి ఇబ్బందులకు గురిచేస్తే, ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తామని అన్నారు.. లోకేష్ ప్రచారాన్ని అడ్డుకుంటున్న మంగళగిరి పోలీసులు ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా ఉన్న జగన్‌రెడ్డి బొమ్మలను ఎందుకు తొలగించటం లేదని అచ్చెన్నాయుడు ప్రశ్నించారు.

## తిరుమల సమాచారం



### ఏడుచుట్లు తెప్పపై మలయప్ప విహారం

**తిరుమల,మార్చి 24ప్రభాతవార్తప్రతినిధి:**కలియుగవైకుంఠం తిరుమలలోని పవిత్ర పుష్కరిణిలో ఐదురోజులపాటు జరిగిన స్వామివారి సాలకట్ల తెప్పోత్సవాలు ఆదివారం రాత్రి శాస్త్రోక్తంగా ముగిశాయి. తెప్పోత్సవాల్లో చివరగా ఆదివారం రాత్రి శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామి తెప్పపై పుష్కరిణిలో ఏడుచుట్లు ప్రదక్షణచేసి...లాహిరి లాహిరిలో అని ఆనందపరవశులయ్యారు. ఉభయదేవేరులతో కలసి మలయప్ప భక్తులకు దర్శనమిచ్చారు.భక్తుల గోవిందనామస్మరణల మధ్య పుష్కరిణి పులకించింది. ఈ తెప్పోత్సవాల్లో టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, టిటిడి పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఒలోకనాథం, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి, విఎస్ఒలు నందకిశోర్, గిరిధర్, తిరుమల 1టౌన్ సిఐ విజయకుమార్, 2 టౌన్ సిఐ సత్యనారాయణ. ఆలయ అర్చకులు ,భక్తులు పాల్గొన్నారు.



### ప్రజలు ఆనందంగా ఉండాలి: సినీనటుడు బ్రహ్మానందం

**తిరుమల,మార్చి 24ప్రభాతవార్తప్రతినిధి:**శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలకు శుభాలు కలగాలని స్వామివారిని ప్రార్థించినట్లు సినీ హాస్య నటుడు బ్రహ్మానందంతెలిపారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఆదివారం ఉదయం తిరుమలకు చేరుకుని విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో బ్రహ్మానందం వెంకన్ననుదర్శించుకుని తీర్థప్రసాదాలు అందుకున్నారు.



### పూర్తి భద్రత నడుమ సాఫీగా సాగిన తుంబురుతీర్థ ముక్కోటి

#### ఉదయం నుండే భక్తులను అనుమతించిన టిటిడి

**తిరుమల,మార్చి 24ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలంకొండల్లోని పవిత్రపుణ్యతీర్థాలలో ఒక్కటైన తుంబురుతీర్థముక్కోటికి చేరుకున్న భక్తులను పూర్తి భద్రత నడుమ అనుమతించారు. ఉదయం 5గంటలకే పాపవినాశనం మార్గంలోని ప్రవేశద్వారం వద్ద టిటిడి విజిలెన్స్ విఎస్ఒ నందకిశోర్, తిరుమల పోలీసులు నిశితంగా భక్తులను తనిఖీ చేసి అనంతరం తీర్థానికి పంపారు. ఫాల్గుణి మాసం ఉత్తర ఫల్గుణీ నక్షత్రం పౌర్ణమి సందర్భంగా ఆదివారం, సోమవారాల్లో తిరుమలలో తుంబురుతీర్థ ముక్కోటి వేడుకలు జరుగుతున్నాయి. ఈ తీర్థంలో తొలిరోజు ఆదివారం పవిత్రస్నానాలాచరించేందుకు వేలాదిమంది భక్తులు రావటంతో అవసరమైన సకల సౌకర్యాలు కల్పించారు. పక్కాగా తాగునీటి సదుపాయం. అల్పాహారం, అన్నప్రసాదాలు ,వైద్యసదుపాయాలు ముందస్తుగా సిద్దంచేసి భక్తులకు అందేలా శ్రీవారి సేవకులను నియమించారు. తుంబురుతీర్థ ముక్కోటి పుణ్యస్నానాలు భక్తులు ప్రశాంతంగా చేసుకునేలా టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, సివిఎస్ఒ నరసింహకిశోర్, విఎస్ఒ నందకిశోర్, తిరుమల 1టౌన్ సిఐ విజయకుమార్,2టౌన్ సిఐ సత్యనారాయణ పక్కాగా ప్రణాళికలు అమలుచేశారు. ఆదివారం తుంబురుతీర్థ ముక్కోటితీర్థంకు దాదాపు ఐదువేల మంది భక్తులు వెళ్ళారు. ఉదయం 5గంటల నుండి మధ్యాహ్నం 3గంటల వరకు భక్తులను అనుమతించి తీర్థంలో పుణ్యస్నానాలాచరించేలా చూశారు. తీర్థానికి అటవీప్రాంతంలో ఎక్కువ దూరం నడవాల్సి వస్తుండటంతో గుండె,శ్వాసకోశ సమస్యలు, స్థూలకాయం ఉన్నవారికి అనుమతించలేదు. భక్తులు వంటసామగ్రి, కర్పూరం, అగ్గిపెట్టెలు తీసుకురాకుండా తనిఖీలు చేశారు.

### ఏప్రిల్ 1న మొగలిచెర్ల దత్త దీక్ష మాలధారణ



**తిరుపతి,మార్చి 24ప్రభాతవార్తప్రతినిధి:** నెల్లూరుజిల్లా మొగలిచర్లలో కొలువైన దత్తాత్రేయ మందిరంలో ఏప్రిల్ 1వతేదీ నుండి 3వతేదీ వరకు దత్తదీక్ష మాల ధారణ మహోత్సవం జరుగుతుందని మందిరం ధర్మకర్త పవని నాగేంద్రప్రసాద్ తెలిపారు. మండలరోజులు దీక్ష బూనిన భక్తులు మందిరంలోనే తమ దైనందిన కార్యక్రమాలు, పూజలు నిర్వహించుకునేలా ఏర్పాట్లు జరుగుతాయన్నారు. భక్తులకు ఉచిత అన్నప్రసాద వితరణ ఉంటుందన్నారు. రానున్న మేనెలలో 18వతేదీ శనివారం మందిరంలో కలశ మహోత్సవం, 19వతేదీ ఆదివారం దత్తాత్రేయస్వామి తిరునాళ్ళ మహోత్సవం నిర్వహించడం జరుగుతుందని ప్రసాద్ తెలిపారు. భక్తులు మొగలిచర్ల దత్తాత్రేయస్వామి మందిరంను సందర్శించి. ఈ అవకాశాన్ని భక్తితో వినియోగించుకుని దత్తకృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు.



బిజెపిలో చేరుతున్న గూడూరు వైఎస్సార్సీ ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాద్ రావు

### బిజెపిలో చేరిన గూడూరు ఎమ్మెల్యే వెలగపల్లి

**గూడూరు, మార్చి 24, ప్రభాతవార్త:** గూడూరు వైసిపి ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాద్ రావు ఢిల్లీలో కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ ఆధ్వర్యంలో బీజేపి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వెలగపల్లి వరప్రసాద్ రావుకి పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాద్ రావు మాట్లాడుతూ వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఎన్‌డిఏ కూటమి ఘన విజయం సాధిస్తుందని పేర్కొన్నారు. బిజెపి పార్టీ విజయానికి తమ వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.

నీ అంతరాత్మ ప్రబోధం నీవు పాటిస్తే
నీకు స్వయం క్రమశిక్షణ ఉన్నట్టు లెక్క.

-రోజర్

# రూటు మార్చిన మొయిజ్జు!

ఆసియాలో అగ్రరాజ్యం మద్దతిస్తోంది కదా అని భారత్‌పై అవాకులు చవాకులు పేలడంతోపాటు తమ దేశంలో ఉన్న సైనికదళాలు తక్షణమే వీడివెళ్లిపోవాలంటూ హుకుం జారీచేసిన మాల్దీవుల అధ్యక్షుడు మహ్మద్ మొయిజ్జు ఒక్కసారిగా కాళ్ల బేరానికి వచ్చేసారు. తమ దేశం భారత్‌కు చెల్లించాల్సిన రుణం పెరిగిపోతున్నందున ఈ రుణచెల్లింపులకు మినహాయింపులు కావాలని రుణుపశమనం కల్పించాలంటూ ప్రాధేయపడ్డారు. అధికారంలోకి వచ్చినప్పటినుంచి భారత్ అంటేనే ఉప్పునిప్పుగా మెలిగిన మొయిజ్జు తమ దేశంలో గడచిన రెండుదశాబ్దాలుగా స్థావరం ఏర్పాటుచేసుకుని అటు మాల్దీవులకు ఇటుభారత్‌కు ఉభయతారకంగా సేవలందిస్తున్న మిలిటరీ దళాలన్నింటినీ వెళ్లిపోవాలని భారత్‌కు స్పష్టంచేసారు. అంతేకాకుండా సివిల్‌డ్రెస్‌ల్లో ఉన్నా అంగీకరించబోమని, మాల్దీవుల గడ్డపై ఇతర దేశాల స్థావరాలను ఎప్పటికీ సహించబోమని ప్రకటించి భారత్‌పై అక్కసును సైతం వెళ్లగక్కారు. తొందరపాటు వద్దని, భారత్‌తో స్నేహసంబంధాలే మన దేశానికి మంచి బలం అని విపక్షాలు, రాజకీయ నిపుణులు, మేధావిరంగం పేర్కొంటున్నప్పటికీ చైనాఇస్తున్న ప్రోత్సాహం మద్దతుతో మొయిజ్జు మరింతగా మొండిగా తయారయ్యారు. సైనికదళాలు ఉపసంహరించుకోవడం ప్రారంభించిన వెంటనే చైనానౌక హిందూ మహాసముద్రంలో కనిపించడం విశేషం. పైగా మాల్దీవులు అధ్యక్షుడికి ఆసియా అగ్రరాజ్యం వత్తాసు పలకడం చూస్తుంటే చైనా అండచూసుకునే మొయిజ్జు మరింతగా దుందుడుకుతనం ప్రదర్శించారని తెలుస్తోంది. 90వేల చదరపు కిలోమీటర్ల వైశాల్యంతో 1100 చిన్నచిన్న దీవుల సమూహంతో ఏర్పడిన మాల్దీవులు కేవలం పర్యాటకం మీదనే ప్రధాన ఆదాయవనరుగా నిలుస్తోంది. భారత్‌తో సంబంధాలు దెబ్బతినప్పటి నుంచి ఆదేశంలో పర్యాటకరంగం కుదేలైపోయింది. భారత్ ఇతర ఆసియా దేశాలనుంచి రాకతగ్గిపోయింది. దీనితో చైనాను తమ దేశ పర్యాటకరంగాన్ని ప్రోత్సహించాలంటూ అభ్యర్థనలు చేసారు. మరోపక్క శ్రీలంకను కూడా అభ్యర్థించారు. అయినా అవేమీ ఆచరణలో మంచి ఫలితాలను రాబట్టలేకపోయాయి. ఇవన్నీ ఒక ఎత్తయితే అవసరం వచ్చినపుడల్లా భారత్‌వద్ద ఎల్‌ఒసి రూపంలోను, రుణాల రూపంలోను, గ్రాంట్లరూపంలోను ఆర్థికంగా సాయం పొందుతూనే ఉంది. గత ఆర్థిక సంవత్సరం చివరినాటికి మాల్దీవులు భారత్‌కు 400.9 మిలియన్ డాలర్లు రుణంరూపంలో చెల్లించాల్సి ఉంది. ఈ రుణ మొత్తం నుంచి మాకు ఉపశమనం కల్పించాలని, భారత్ అమలుచేస్తున్న ప్రాజెక్టులు కొనసాగించాలంటూ అభ్యర్థించడం చూస్తే మొయిజ్జు అవకాశవాదానికి ప్రతిరూపంగా కనిపిస్తున్నట్లు స్పష్టం అవుతోంది. మాల్దీవుల్లో అనేక గొప్పప్రాజెక్టులను భారత్ చేపట్టిందని, భారత్‌కు అత్యంత ఆప్తమిత్రునిగా కొనసాగేందుకే మాల్దీవులు కట్టుబడి ఉందని ఇదే మైత్రీబంధం నిరంతరం కొనసాగుతుందనికూడా స్పష్టంచేసారు. లక్షద్వీప్‌లోని మినికోయ్ దీవికి కేవలం 300 నాటికల్ మైళ్లదూరంలోనే ఉన్నమాల్దీవులు ఇటీవలి కాలంలో తరచూ భారత్‌పై నోరుపారేసుకుంటున్నది. మాల్దీవులకు చెందిన ఇద్దరు మంత్రులు ఒక ఎంపి కూడా భారత్‌పైనా, ప్రధానిమోడీ లక్షద్వీప్ పర్యటనపైనా నోరు పారేసుకున్న సంగతి తెలిసిందే. ఇక అప్పటినుంచి ఈ విభేదాలు తారాస్థాయికే మారాయి. అసలు పాలనాపగ్గాలు చేపడుతూనే భారత్ అంటేనే గిట్టని చందంగా వ్యవహరిస్తూ మాల్దీవుల కొత్త అధ్యక్షుడు మహ్మద్‌మొయిజ్జు చైనా సానుకూల విధానాలను అనుసరిస్తూవచ్చారు. ఈద్వీప కల్ప దేశానికి అండగా ఉంటామని డ్రాగన్‌కూడా ప్రకటించింది. భారత్‌కు ఏ దేశం నిరసనవాణిని వినిపించినా అక్కున చేర్చుకోవడం చైనాకు అలవాటే. ఇప్పుడు మాల్దీవులను కూడా అక్కున చేర్చుకోవడంద్వారా భారత్ మిలిటరీ స్థావరాలను అక్కడినుంచి పంపించేయడం, ఆస్థానంలో చైనా తన శాశ్వత స్థావరాలను ఏర్పాటుచేసుకోవడం అందుకోసం ఈ చిన్నదేశానికి అంగబలంపరంగా అర్థబలంపరంగా వెన్నంటి నిలవడం చేస్తూ వస్తోంది. ఆ తర్వాత తామిచ్చిన రుణాన్ని ముక్కుపిండి వడ్డీతోసహా వసూలు చేసుకుంటుందన్నది కూడా తెలియందికాదు. చైనా ధోరణిని అతితొందరగానే అర్థంచేసుకున్న మొయిజ్జు ఇప్పుడు భారత్ పట్ల సానుకూల రాగం వినిపిస్తున్నారు. మొత్తం 400మిలియన్ డాలర్ల రుణుపశమనం కోసం అహరహం పరితపిస్తున్నారు. ఇందుకోసం ఇప్పుడు అత్యవసరంగా భారత్ పర్యటనకు వచ్చినా ఆశ్చర్యంలేదు. భారత్‌మిలిటరీ దళాలే కాదు ఏదేశం మిలిటరీ స్థావరాలున్నా తాము అదే విధంగా స్పష్టంచేసేవారమని, అదేమీ తనకు వ్యక్తిగతం కాదని, దేశభద్రతకు సంబంధించి ఆనిర్ణయంతీసుకోవాల్సి వచ్చిందని ఇప్పుడు సన్నాయి నొక్కులు నొక్కుతున్నారు. తమ దేశంలో భారత్ చేపట్టే ఏప్రాజెక్టుకు కూడా అడ్డంకులుసృష్టించబోమని కూడా భరోసా ఇచ్చారు. ప్రాజెక్టులన్నింటినీ సత్వరమే పూర్తిచేసేందుకు సహకరిస్తామని ఇదే అంశాన్ని దుబాయిలో జరిగిన కాప్28 సదస్సులో కూడా భారతప్రధానికి స్పష్టంచేసామన్నారు. మొత్తంగా చూస్తే ఆర్థికవనరులు దెబ్బతినడం, తీసుకున్న రుణాలు భారీ మొత్తంలో చెల్లించాల్సి రావడంతో భారత్‌పట్ల ఇప్పుడు తన ప్రేమానురాగాలు చూపించడం ప్రారంభించారని స్పష్టం అవుతోంది. పర్యాటకరంగంపై ఆధారపడినఇలాంటి దేశాలు ఇరుగుపొరుగుదేశాలతో స్నేహసంబంధాలు కొనసాగిస్తే ఆదేశ సార్వభౌమత్వానికి ఎలాంటి ముప్పురాబోదని మొయిజ్జు ధోరణి ఇప్పుడు మరికొన్ని చిన్న దేశాలకు గుణపాఠం అవుతుందని నిస్సందేహంగా చెప్పవచ్చు.

# 'న్యాయా'నికి నత్తనడక న్యాయమా?

**న్యాయస్థానాలలో ఖాళీలు భర్తీకాకపోవడం పెండింగు కేసులు పెరిగిపోవడానికి కారణమవుతోంది. జిల్లా, సబార్డినేట్ కోర్టులకు మంజూరు చేసిన జడ్జీల పదవుల్లో 20 శాతం (5,338) ఖాళీగా ఉన్నాయని కేంద్ర ప్రభుత్వం 2023 జులై 27న రాజ్యసభకు తెలిపింది. హైకోర్టులకు 1,114 న్యాయమూర్తి పదవులను మంజూరు చేయగా, వాస్తవంలో 767 మందినే నియమించారని నిరుడు నవంబరులో మరో నివేదిక వెల్లడించింది. ఇది సుమారు 25శాతం కొరత, ఇలాంటి పరిస్థితుల్లో పనిభారం పెరిగి కేసులు సత్వర పరిష్కారానికి నోచుకోలేకపోతున్నాయి. ఇక న్యాయం ఆలస్యమైతే న్యాయం చేయనట్టే. ఇదీ న్యాయవ్యవస్థ సూత్రం.**



మన్నారం నాగరాజు

మన భారత ఉపఖండాన్ని బ్రిటిష్ వారు ఆక్రమించుకుంటున్న తరుణంలో ప్రజల న్యాయపరమైన సవాళ్లను పరిష్కరించడానికి న్యాయవ్యవస్థను ప్రవేశపెట్టారు. న్యాయ వ్యవస్థను 'లార్డ్ బ్రెయిన్' అనే రాజనీతి విశ్లేషకుడు న్యాయశాఖ సామర్థ్యం కంటే ప్రజాస్వామ్యానికి మరో గీటురాయి లేదని వ్యాఖ్యానించారు. బ్రిటిష్‌వారు మొదటగా ఆక్రమించిన బెంగాల్ ప్రావిన్స్‌లో రెగ్యులేటింగ్ చట్టం 1773 ద్వారా 1774లో కలకత్తాలోని పోర్ట్ విలియమ్స్ సుప్రీం కోర్టును ఏర్పాటు చేయగా దీనిపరిధిలో బీహార్, ఒడిశా, బెంగాల్ ప్రావిన్సులు ఉండేవి. కింగ్ జార్జ్ 3వ కాలం 1800 సంవత్సరంలో మద్రాస్ ప్రెసిడెన్సీలో రెండవ సుప్రీం కోర్టు, 1823 సంవత్సరంలో బాంబే ప్రెసిడెన్సీలో 3వ, సుప్రీం కోర్టులను ఏర్పాటు చేసి ప్రజలకు న్యాయాన్ని అందించారు. బ్రిటిష్ పరిధిలోని ప్రావిన్సులు పెరిగిన తర్వాత ఇండియన్ హైకోర్టు చట్టం 1861ని తీసుకువచ్చి పైన పేర్కొన్న మూడు సుప్రీం కోర్టులను రద్దు చేసి అన్ని ప్రావిన్స్‌లో హైకోర్టులను ఏర్పాటు చేశారు. మొట్టమొదటి హైకోర్టుని జులై 2, 1862న కలకత్తాలో ఏర్పాటు చేయగా బ్రిటిష్ పరిపాలనలో హైకోర్టుతీర్పులే అంతిమమైనవిగా ఉండేవి. ఈ తీర్పులపై ఆవశ్యకమైన అంశాలకే లండన్లో ఉన్న ప్రివ్యూ కౌన్సిల్ అప్పీలికి వెళ్లేది 'భారత ప్రభుత్వ చట్టం 1935 ప్రకారం 'ఫెడరల్ కోర్టు ఆఫ్ ఇండియాని ముగ్గురు జడ్జీలతోఢిల్లీలో ఏర్పాటుచేయగా ఇందులో ప్రధాని న్యాయమూర్తిగా బ్రిటీష్ (క్రిష్టియన్) మిగతా ఇద్దరిలో ఒకరు ముస్లిం,మరొకరు హిందువుగా ఉన్న న్యాయమూర్తులు లౌకిక భావంతో నియమించడం జరిగింది. ఈఫెడరల్ కోర్టు అక్టోబర్ 1, 1937నుండి భారత రాజ్యాంగం అమలులోకి వచ్చినప్పటి (తేదీ 26జనవరి 1950 వరకు దాదాపుగా 12 సంవత్సరాల 4నెలలు పనిచేయగా 135 రాజ్యాంగపరమైన తీర్పులను ఇచ్చింది. ఇది సంవత్సరాలకాలంలో కేవలం 30రోజులు మాత్రమే పనిచేస్తూ రాజ్యాంగపరమైన అంశాల తీర్పులను వెలువరిస్తూ అత్యున్నత న్యాయస్థానంగా నడిచేది. భారతదేశానికి స్వాతంత్ర్యానంతరం భారత రాజ్యాంగం 1950 అమలులోకి వచ్చాక ఆర్టికల్ 131 ఒరిజినల్ జ్యూరిషిక్షన్ ప్రాథమిక విచారణ అధికార పరిధి), ఆర్టికల్ 143 అడ్వైజర్ జ్యూరిస్ డిక్షన్ (సలహా పూర్వక విచారణ పరిధి) ఆర్టికల్స్ భారత ప్రభుత్వం చట్టం 1935 నుండి ఫెడరల్ కోర్టు ఆఫ్ ఇండియాకు ఉన్నట్లు సుప్రీం కోర్టుకు ఆపాదించి అదనంగా ఆర్టికల్ 132, 133, 134 అప్పీలేట్ జ్యూరిష్ డిక్షన్(సివిల్,క్రిమినల్ అప్పీల్స్ విచారణ అధికార పరిధి)ఆర్టికల్ 136స్పెషల్ లీవ్ పిటిషన్స్ (సుప్రీం కోర్టు ప్రత్యేక అనుమతితో అప్పీల్స్ స్వీకరించే విచక్షణాధికారం)అధికరణలను అదనంగా రాజ్యాంగంలోచేర్చారు. సుప్రీం కోర్టు ఒరిజినల్ జ్యూరిష్ డిక్షన్ ద్వారా కేంద్రం, రాష్ట్రాలు, అంతరాష్ట్ర వివాదాలు, ప్రాథమిక హక్కుల పరిరక్షణ, రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి ఎన్నికల వివాదాలు పరిష్కరించాలి. కానీ అప్పీలేట్ జ్యూరిష్ డిక్షన్ కలిగి ఉండటం ద్వారా హైకోర్టులు ఇచ్చినటువంటి సివిల్ భార్యభర్తల గొడవలైన ఫ్యామిలీ, వివిధ రాష్ట్రాలలో ఆయా రాష్ట్రాలకు తగ్గట్టుగా ఉన్నటువంటి భూ చట్టాలు, భూ వివాదాలు, ఆర్థిక సంబంధమైన విషయాలు, కార్పొరేట్ విషయాలు, విద్యాసంబంధమైన వివాదాల తీర్పులు, క్రిమినల్ తగాదాలపైన మర్డర్, దొంగతనాలు,మానభంగాలు, ఫోర్జరీ, చీటింగ్, బెదిరింపులలో కేసుల తీర్పులను అప్పీల్ కేసులుగా స్వీకరిచటంతో జీఎస్టీ,ఆర్టికల్ 370,ఎన్ఆర్,సిఎఎ, ఆయా రాష్ట్రాల మధ్య గల నీటి పంపకాలు లాంటి అత్యంత కీలకమైన రాజ్యాంగపరమైన కేసుల విషయంలో జాప్యం జరిగి ఈ కేసులు కొలిక్కిరావటంలేదు. ఆయా రాష్ట్రాలు ఇచ్చిన హైకోర్టు తీర్పులను స్వీకరించడం వలన, దీపావళికి టపాకాయలు కాల్చాలా వద్దా లాంటి అనవసర విషయాలను అప్పీల్గా స్వీకరించటంతో అసలైన కేసులు, రాజ్యాంగపరమైన కేసులు పెం



డింగ్‌లో పడి విచారణకు నోచుకోవటం లేదు. ఆర్టికల్ 136 స్పెషల్ లీవ్ పిటిషన్ అదనంగా కేసులు స్వీకరిచడంతో సుప్రీం కోర్టులో కేసులన్నీకొకొల్లలుగా పెండింగ్‌లో పడుతూ అసలైన రాజ్యాంగపరమైన కేసులు కాకుండా, 90 శాతం క్రిమినల్, సివిల్ అప్పీల్స్, ఎస్ఎల్పి కేసుల పరిష్కారమే ప్రధాన ఎజెండాగా మారడంతో ప్రధాన న్యాయమూర్తి, న్యాయమూర్తులకు కేటాయించే కేసులు విషయంలో రోస్టర్ సమస్యలు తలెత్తుతున్నాయి. దేశంలో సుప్రీంకోర్టు, హైకోర్టు, ట్రయల్ కోర్టులలో 2012లెక్కల ప్రకారం పెండింగ్ కేసుల వివరాలు చూస్తే ట్రయల్ కోర్టులతో సుమారు 2కోట్ల70 లక్షల కేసులు పెండింగ్‌లో ఉండగా, పనిచేసే జడ్జీల సంఖ్య 21వేల పైగా ఉంది. అనగా సగటునఒక్కొక్క జడ్జికి 1200 నుంచి 1300 మధ్య కేసుల భారాన్ని కలిగిఉన్నాడు. దేశవ్యాప్తంగా 25హైకోర్టులు ఉండగా 700మంది జడ్జీలు పనిచేస్తూ 42 లక్షల పైగా కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ప్రారంభంలోఎనిమిది మంది న్యాయమూర్తులతో మొదలై 2019 సవరణ ప్రకారం ఒక ప్రధాన న్యాయమూర్తిని 33మంది న్యాయమూర్తులను కేటాయించగా ప్రస్తుతం 20పైగా న్యామూర్తులు పనిచేస్తున్నారు. సుప్రీం కోర్టులో దాదాపు 60వేల పైగా పెండింగ్ కేసులుండగా, ఒక్కొక్క న్యాయమూర్తికి 2000 కేసులను పరిష్కారం చూపు బాధ్యతను కలిగి ఉండటంతో సగటున సుప్రీంకోర్టు జడ్జీలకి జిల్లాకోర్టు జడ్జీలకంటే పెండింగ్ కేసులు ఎక్కువ. అదే విధంగా హైకోర్టులలో పెండింగ్ కేసులు అన్నింటిలో దాదాపుగా 8లక్షలపై కేసులు పది సంవత్సరాల పైబడి పెండింగ్‌లో ఉండి విచారణకు నోచుకోవటంలేదు. 1946 సంవత్సరంలో ఫెడరల్ కోర్ట్ ఆఫ్ ఇండియా పని తీరుచూస్తే సంవత్సర కాలంలో 26 రోజులు పనిచేసి రాజ్యాంగపరమైన అంశాలకు సంబంధించి 14 కేసులను విని 11 కేసులలో తీర్పులు ఇచ్చింది. అంటే దాదాపుగా 90శాతం కేసులు తీర్పులు ఇవ్వబడ్డాయి. ప్రస్తుత సుప్రీం కోర్టు ప్రారంభంలో 176 రోజులు పనిదినాలతోమొదలై193 రోజులుగా, 222రోజుల పనిదినాలుగా సంవత్సరానికి పని చేస్తూ,రాజ్యాంగపరమైన అంశాలు, హైకోర్టు అప్పీల్స్, సివిల్, క్రిమినల్, స్పెషల్ లీవ్‌పిటిషన్ కేసులను స్వీకరించటంతో 75 సంవత్సరాలుగా 60-70వేల కేసులు పెండింగ్‌లో ఉండగా, సగటున సంవత్సరానికి 1000 కేసులు పెండింగ్ పడుతున్నాయి. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే రాబోయే రోజులు కేసుల రెట్టింపుపై న్యాయమూర్తుల పనిభారం పెరిగి ప్రజలకు సత్వర న్యాయం అనేది దూరపు కొండలు నునుపు లాగా న్యాయం అనేది కనుమరుగయ్యే పరిస్థితి ఉంది. ఇక న్యాయం ఆలస్యమైతే న్యాయం చేయనట్టే. ఇదీ న్యాయవ్యవస్థ సూత్రం. కానీ మనదేశంలో మాత్రం ఇదేవీ పట్టదు. ఏండ్లకు ఏండ్లు కోర్టులచుట్టూ తిరగాల్సిందే. దేశవ్యాప్తంగా ఉన్న జిల్లాకోర్టుల్లో ఏకంగా4కోట్లకు పైగా కేసులు పెండింగ్‌లోఉన్నాయి. వీటిలో 1.04కోట్ల కేసులు ఏడేండ్లుగా కోర్టుల్లో మూలన పడిఉన్నాయి. ఆరు లక్షలకు పైగా కేసులు 20ఏండ్లుగా పెండిగ్లో ఉన్నాయి. ఇంకా దారుణమైన విషయం ఏంటంటే 30 ఏండ్లకు పైబడి పెండింగ్‌లో ఉన్న కేసులు దాదాపు లక్షకావడం గమనార్హం. గత సంవత్సరంలోనే 1.41 కోట్ల కేసుల కొత్తగా నమోదయ్యాయి. అంటే న్యాయవ్యవస్థపై ఏమేరకు ఒత్తిడి ఉందో అర్థంచేసుకోవచ్చు. ఈ వివరాలు నేషనల్ జ్యుడిషియల్ డాటాగ్రిడ్‌లోఉన్నాయి. యూపీలో అత్యధిక ఖాళీలు సాధారణంగా కిందిస్థాయి కోర్టుల్లో 24,631 మంది సిబ్బందిఉండాలి. కానీ 19,288 మందితోనే కోర్టులను నడిపిస్తున్నారు. జిల్లా కోర్టులు, సబ్ ఆర్డినేట్ కోర్టుల్లో కనీసం 5,343 పోస్టులు ఖాళీ ఉన్నాయి. బిజెపి పాలిత ఉత్తరప్రదేశ్‌లో అత్యధిక ఖాళీలు ఉన్నాయి. దేశంమొత్తం వెకెన్సీల్లో 1,126(21శాతం) పోస్టులు భర్తీకి నోచుకోలేదు. అక్కడ 2,508 మంది సిబ్బందితోనే కోర్టులను నడిపిస్తుండటం గమనార్హం. మంజూరైన పోస్టులు 3,634. యూపీలో ఎక్కువ వృద్ధులు, మహిళా బాధితులే ఎక్కువగా న్యాయం కోసం కోర్టుమెట్లు ఎక్కుతున్నారు. గణాంకాల ప్రకారం గత నెలలలో 18.58లక్షల కేసులు పరిష్కరించగా,అదే సమయంలో కొత్తగా 19.16లక్షల కేసులు నమోదయ్యాయి. న్యాయస్థానాలలో ఖాళీలు భర్తీకాకపోవడం పెండింగు కేసులు పెరిగిపోవడానికి కారణమవుతోంది. జిల్లా, సబార్డినేట్ కోర్టులకు మంజూరు చేసిన జడ్జీల పదవుల్లో 20 శాతం (5,338)ఖాళీగా ఉన్నాయని కేంద్ర ప్రభుత్వం 2023 జులై 27న రాజ్యసభకు తెలిపింది. హైకోర్టులకు 1,114 న్యాయమూర్తి పదవులను మంజూరు చేయగా, వాస్తవంలో 767 మందినే నియమించారని నిరుడు నవంబరులో మరో నివేదిక వెల్లడించింది. ఇది సుమారు 25శాతం కొరత,ఇలాంటి పరిస్థితుల్లో పనిభారం పెరిగికేసులు సత్వర పరిష్కారానికి నోచుకోలేకపోతున్నాయి. ఇక న్యాయం ఆలస్యమైతే న్యాయం చేయనట్టే ఇదీ న్యాయవ్యవస్థ సూత్రం. ●

మనకున్న దానితో సంతృప్తిపడడం సబబే అయినా మన స్వభావాన్ని మాత్రం సంస్కరించుకోవాలి.



షేక్స్పియర్

మనిషి జీవితంలో ధైర్యం పాత్ర అమోఘమైనది. ధైర్యమున్న చోటికి రావడానికి భయానికే భయం.



మహాత్మాగాంధీ

# ప్రజావాక్కు



### గ్రహ శకలానికి భారతీయుని పేరు

**బెంగళూరుకు** చెందిన ఇండియన్ ఇన్స్టిట్యూట్ఆఫ్ ఆస్ట్రోఫిజిక్స్ సంస్థ గౌరవ ఆచార్యులు జయంత్ మూర్తికి అరుదైన గౌరవందక్కింది. అమెరికాలోని అరిజోనాలో కిట్‌పీక్ నేషనల్ అబ్జర్వేటరీ శాస్త్రవేత్త ఎం.డబ్ల్యూ. బాయ్ కనుగొని2005ఎక్స్ 296గా పిలవబడుతున్న గ్రహ శకలానికి ఆచార్య జయంత్ మూర్తిగా నామకరణం చేస్తున్నట్లు అంతర్జాతీయ ఖగోళ సమాఖ్య ప్రకటించింది. నామకరణ తర్వాత ఈ గ్రహశకలాన్ని 215884 జయంత్ మూర్తిగా పిలుస్తారు. విశ్వంలోని అతినీలలోహిత రేడియో ధార్మిక నేపథ్యాలపై జయంత్ మూర్తి చేపట్టిన పరిశోధనలకు గుర్తుగా ఈగౌరవం దక్కినట్లు నాసాబృందం వెల్లడించింది. యువ పరిశోధకులకు ఈ గుర్తింపు ఎంతో స్ఫూర్తినిచ్చింది. ఖగోళశాస్త్రంలో మరిన్నిఅధ్యయనాలకు దోహదం చేస్తుంది. ఇది భారతీయునికి దక్కిన అరుదైన గౌరవం.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### కొనసాగుతున్న భూ కబ్జాలు

**తెలంగాణ** రాష్ట్రంలో రోజురోజుకు పెరుగుతున్న భూముల విలువలతో భూ కబ్జాదారులుకూడా ఎక్కువ అవుతున్నారు. మండల కేంద్రాలలో ఎంతోవిలువైన ఇళ్లస్థలాలు, కాలనీలలోని స్థలాలు కబ్జాదారులకు గురిఅవుతున్నాయి. గత సంవత్సర కాలంనుండి ఇంటిస్థలాలయజమానులు భూకబ్జాలపై పోలీసు అధికారులకు, రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినకూడా ఏమాత్రం పట్టించుకోవడం లేదు. దరఖాస్తులు ఇచ్చి ఇటు పోలీసు స్టేషన్ అటు రెవెన్యూ అధికారుల చుట్టూ ఆఫీసుల చుట్టూ తిరిగి బాధితులు నష్టపోతున్నారు. భూ కబ్జాల గురించి పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి బాధితులకు తగిన న్యాయం చేయాలి.

- రాపాక రవీందర్, జనగామ

### ప్రభుత్వాలూ- ప్రథమ పౌరులూ

**తమిళనాడు** గవర్నర్‌ని సుప్రీంకోర్టు నేరుగా మందలించడం తాజాపరిణామం. అవినీతి కేసులో హైకోర్టు తీర్పు ద్వారా శిక్షపడిన నేపథ్యంలో తొలగించబడ్డమంత్రి పొన్ముడిని, ఆ తీర్పుపై సుప్రీంకోర్టు స్టే విధించిన కారణంగా తిరిగిమంత్రిగా ప్రమాణస్వీకారం చేయించాలని కోరినప్పుడు గవర్నర్ తిరస్కరించారు. గవర్నర్ రాజ్యాంగ ధర్మం పాటించకపోవడం, సుప్రీం ఆగ్రహానికి కారణమైంది.

-డా.డి.వి.జి. శంకరరావు, విజయనగరం

### సహజ రంగులతో హోలీ

**మనసుకు** ఆహ్లాదాన్ని పంచే వసంత రుతువు ఆగమాన్ని పురస్కరించుకొనిఆనందోత్సావాలతో జరుపుకొనేరంగులకేళి హోళీ. పిల్లలు,పెద్దలు అనేతేడా లేకుండా, కులమతాలనే బేధం లేకుండా అందరూ ఆనందంగా జరుపుకునే పండుగ. గతంలో హోళి సందర్భంగా ప్రకృతిలో లభించే రకరకాల పూలతో, పసుపు, కుంకుమ కలిపిన నీటిని ఒకరిపైన ఒకరు చల్లుకుంటూ ఆనందించేవారు. ఇలా చేయడం వల్ల చర్మవ్యాధులు ప్రబలకుండా ఉండేవి. నేడు వాటి స్థానంలో కృత్రిమ రసాయనిక రంగులు మార్కెట్‌లోకి రావడంతో ప్రజలు వాటి మీద మోజు పెంచుకొని లేనిపోని అనర్థాలు కొని తెచ్చుకుంటున్నారు. ఈ రసాయనిక రంగులు ప్రజారోగ్యానికి సవాలుగా మారి చర్మ రోగాలకు కారణమవుతున్నాయి. హానికర రసాయనాలు కలిపిన నీళ్ల కళ్లలో పడితే కంటిచూపు పోయే ప్రమాదం ఉంది.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

### క్షయను నిర్మూలించాలి

**రెండువందల** నాలుగు దేశాల్లో జరిగిన సాంక్రమిత వ్యాధుల అధ్యయనం సారాంశాన్ని లాన్సెట్‌జర్నల్ తాజాగా ప్రచురించింది. ఈ నివేదిక ప్రకారం ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను భారత్‌సహా చాలా దేశాలు సాధించలేకపోయాయని పేర్కొనడం చూస్తుంటే ఈ వ్యాధి నిర్మూలనకు ప్రభుత్వాలుఏ మేరకుచిత్తశుద్ధితోపనిచేస్తున్నాయో ఇట్టేఅర్థమవుతోంది. 2035 నాటికి క్షయను నిర్మూలించాలనేది డబ్ల్యుహెచ్ఓ లక్ష్యం. అయితే 2015 సంవత్సరంలో నిర్దేశించుకున్న ఈ మైలురాయికి అనుగుణంగా మన జాతీయ క్షయ నియంత్రణా పథకం 2017లో ఒక ప్రణాళికను రూపొందించింది. అయితే పథకం అమలుకు తగినన్ని నిధులు సమకూర్చకపోవడం వలన లక్ష్య సాధనకు దూరంగా నిలిచిపోయాయి.

-సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

### ఏకపార్టీ పాలన

**దేశంలో**పేదరికం,నిరుద్యోగం, ద్రవ్యోల్బణం,మహిళలపై అత్యాచారాలు, అపజయాలు, హింస, అసమానతలను నిర్మూలించటంలో బిజెపి పాలకులు విఫలమయ్యారు. తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకునే ప్రయత్నంలో భాగంగా ప్రతిపక్ష నాయకులపై దర్యాప్తు సంస్థలతో దాడులు చేయిస్తున్నారు. ప్రతిపక్ష పార్టీల ఆధీనంలో ఉన్న రాష్ట్రాలన్నింటిని స్వాధీనపరుచుకుని దేశంలో ఏక పార్టీ పాలన కిందకి వచ్చే పనులు చేస్తున్నారు.

-ఎమ్.ఎస్.శర్మ, హైదరాబాద్

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# వలస ప్రయాణంలో మృతులెందరో..

ఐ.ప్రసాదరావు

ప్రపంచవ్యాప్తంగా అనాదిగా మానవులు వారివారి జీవనోపాధి కోసం, బతుకు తెరువు కోసం, మెరుగైన జీవితం కోసం ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి వలసలు వెళ్లడం సర్వసాధారణమైన విషయం. వీటిలో అంతర్గత, అంతర్జాతీయ వలసలు ఉంటాయి. ముఖ్యంగా అంతర్జాతీయ వలసలు జరిగే సమయంలో కొన్నిప్రాంతాల్లో ఎక్కువగా మృత్యువాతపడటం గమనించిన ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్‌ఫర్ మైగ్రేషన్ (ఐ.ఓ.యం)2014లో మిస్సింగ్‌మైగ్రేంట్స్ ప్రాజెక్టు ద్వారా వివరాలు సేకరణకు శ్రీకారం చుట్టింది. ఈ ప్రాజెక్టు సర్వేద్వారా 2014నుంచి నేటి 2024వరకూ వలసల ప్రయాణంలో మరణించిన, అదృశ్యమైన వారు మొత్తం 64,084 మంది అని తెలిపారు. ఐ.ఓ.ఎం డిప్యూటీ డైరెక్టర్ యు.డేనియల్ మాట్లాడుతూ 'తమ జీవితాలను బాగు చేసుకోవడం కోసం వలసలు వెళుతున్న వారు మార్గమధ్యలోనే వివిధ కారణాలవల్ల మరణించడం పట్ల తీవ్రఆందోళన చెందారు. ప్రపంచ దేశాలుఅన్ని వలస ప్రజలను రక్షించడానికి సమిష్టిగా కృషి చేయాలి అని తెలిపారు. 2014నుంచి నేటివరకూ మరణించిన అదృశ్యమైన 64.084 మందిని రీజినల్ వారిపరిశీలిస్తే అమెరికా ప్రాంతంలో 9238 మంది, యూరప్ 1125, మెడిటరేనియన్ ప్రాంతంలో ఎక్కువగా 29,228,పశ్చిమ ఆసియా 2701, ఆఫ్రికా 14,525, ఆసియా ప్రాంతంలో 7,267 మంది ఉన్నారు. ముఖ్యంగా మెడిటరేనియన్ క్రాసింగ్‌లో గత సంవత్సరం ఒక్క 2023లోనే 3129 మంది మరణించుట విస్మయం కలిగిస్తోంది. ఆఫ్రికా సహారా ఎడారి సముద్ర మార్గంలో 1866 మంది, ఆసియా ప్రాంతంలో 2138 ఎక్కువగా అఫ్ఘానిస్థాన్, రోహ్యాంగీలు వారి స్వస్థలాలు విడిచే క్రమంలో మరణించారు.



గత పదిసంవత్సరాల సర్వేలో ఎక్కువగా 2016 8084 మంది మరణించగా గత 2023లో అత్యధికంగా 8565 మంది మరణించుల మరింత ఆందోళనకరమైన అంశం. మొత్తం ఈ దశాబ్దికాలంలో వలస ప్రజల మరణానికి కారణాలు ఈ విధంగా ఉన్నాయి. యాక్సిడెంట్స్‌లో 917 మంది, మునుగుపోవడం వల్ల37,426, అన్‌నోన్ మరణాలు 9239, వెహికల్ ప్రమాదాల ద్వారా 5831,వయోలెన్స్ వలన4382, కనీస అవసరాలు తిండి,షెల్టర్ వంటివి లేక 4230,వైద్యసేవలు అందక 2059 మంది మరణించినట్లు, ఇక ఆచూకీ తెలియనివారు 26,624 మంది ఉన్నట్లు, మిస్సింగ్ మైగ్రెంట్స్ ప్రాజెక్టు తెలిపింది. ఇక రిమోట్ ఏరియాలో పెనామా డేరియన్ నేషనల్ పార్క్ ప్రాంతం,వివిధ సముద్ర మార్గాల్లో మరణించిన వారి సంఖ్య నేటికీ అందుబాటులో లేదు. ఏదిఏమైనా ప్రతి సంవత్సరం వలస బాటలో ప్రపంచవ్యాప్తంగా అనేక మంది అకాలమరణం పొందుతున్నారు. దీనికి ప్రధాన కారణంఆయా రాష్ట్రాల్లో, దేశాల్లో ప్రభుత్వాలు సరైనపరిపాలన అందించకపోవడమే. ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేకపోవడం, సాంఘిక, రాజకీయ, లింగ,వర్ణ వివక్షతలు, ప్రకృతివిపత్తులు, కరవులు, యుద్ధాలు, ఉగ్రవాదదాడులు. ఇటువంటి పరిస్థితుల్లో ప్రజలు ఇతర ప్రాంతాలకు వలసపోతున్నారు. కావున దేశ స్థాయిలో అంతర్జాతీయ స్థాయిలో వలసలు అరికట్టేందుకు చర్యలు చేపట్టాలి. వలస ప్రజలకు భద్రత కల్పించాలి. సరైన చట్టాలు చేయాలి. సక్రమంగా అమలు చేయాలి. ముఖ్యంగా ఏ ప్రాంత ప్రజలు ఆ ప్రాంతాల్లో జీవించడానికి కావలసిన మౌలిక సదుపాయాలు, జీవనోపాధి సౌకర్యాలు ప్రభుత్వాలు అందించడం ద్వారానే ఈ వలసలు అరికట్టగలం. సమాజంలో శాంతియుత వాతావరణం, భద్రత కల్పించాలి. ●

# సహ పాఠ్యాంశాలతోనే సమగ్రాభివృద్ధి

పాకాల శంకర్ గౌడ్

మనిషి భౌతికవాదం, ధనవాదం, నిరంకుశత్వం, స్వార్థం, స్వాభిమానం, ప్రాంతీయత వాదం, కుల,మత, వాదం వంటివాటికి బలై తన ఉనికి కోల్పోయి మానవత్వానికి నైతిక విలువలకు దూరమయ్యాడు. ఈ పరిణామ లక్షణాలే నేటి సమాజంలో మనకు స్పష్టంగా కనిపిస్తున్నాయి. సామాజికస్పృహ లోపించడం, నేరప్రవృత్తి పెరగడం, నైతిక విలువలు క్షీణించడం, మానసిక కుంగుబాటుతనం, శ్రమ విలువ తెలియకపోవడం,సామాజిక సమన్వయలోపం, శారీరక దృఢత్వం లోపించడం, జీవన నైపుణ్యాలు లేకపోవడం వంటివి. గడచిన 30ఏళ్లలో విద్యారంగంలో అనేక మార్పులు వచ్చాయి. గతంలో విద్య వ్యక్తి పరిపూర్ణత సిద్ధించేలా ఉండేది. నేడు జ్ఞానసముపార్జనపై మాత్రమే దృష్టి పెడుతూ సహ పాఠ్యాంశాలు,జీవన నైపుణ్యాలు నేర్పించడంలో వెనుకబడ్డాయి. సమాజంలో అనేక రుగ్మతలకు మనమే కారకులం అవుతున్నాం. విద్యఅనగా జ్ఞానముపార్జన, నైపుణ్యాలను అభివృద్ధి చేసే ప్రక్రియ. వ్యక్తి తనకు తెలియని విషయాలను తెలుసుకునే ప్రక్రియ. విద్యవ్యక్తులను శక్తివంతంగా తయారు చేసి, సమాజానికి మేలు చేసేలా చేస్తుంది. అలాగే డబ్బు సంపాదించేలా చేసి స్వతంత్రంగా, స్వేచ్ఛగా బతకడానికి వీలు కల్పిస్తుంది. వ్యక్తి పుట్టుకతోనే విద్య నేర్చుకోవడం ఆరంభిస్తాడు. ఎరుకలేని విషయాలను ఎరుక చేసేదే విద్య. వ్యక్తులు పరిపూర్ణమైన వ్యక్తులుగా తీర్చిదిద్దబడాలంటే ఉత్తమమైన పౌరులుగా ఎదుగాలంటే విద్యార్థి దశలో పాఠ్యాంశాలతో పాటు సహ పాఠ్యాంశాలను విధిగా నేర్పాలి. శారీరక, ఆరోగ్య విద్యకళలు,సాంస్కృతిక విద్య, పని విద్య, కంప్యూటర్, విలువ విద్య, జీవిత నైపుణ్యాలు మొదలైనవి సహపాఠ్యాంశాలు సమర్థవంతంగా సమాచారాన్ని ఇవ్వడం, సమస్యలను గుర్తించి పరిష్కారాన్ని కనుగొనడం, విమర్శనాత్మకంగా, సృజనాత్మకంగా ఆలోచించడం, ఆరోగ్యకరమైన సంబంధాలను ఏర్పాటు చేసుకోవడం, ఇతరులతో సానుభూతి కలిగి ఉండడం వంటివి జీవన నైపుణ్యాలు. జీవన నైపుణ్యాల ఆధారిత విద్యఅనేది స్వీయ ప్రతిబింబం. విమర్శనాత్మక ఆలోచన, సమస్య పరిష్కారం, వ్యక్తుల మధ్య సంబంధాలు, వ్యక్తిగత జీవిత నైపుణ్యాలను పెంపొందించడంపై దృష్టి సారించేది. శారీరక విద్యక్రీడలు, కుటుంబం, తోటివారితో సామాజిక సంబంధాలు బలోపేతం చేయడం ద్వారా సామాజిక శ్రేయస్సుకు తోడ్పడతాయి. సానుకూల సామాజిక దృక్పథాలు అభివృద్ధి చెందుతాయి. ఓటమిని కూడా తట్టుకొని నిలబడటానికి స్ఫూర్తిపొంది విజేతలుగా నిలుస్తారు. ఒత్తిడిలో సరైన నిర్ణయాలు తీసుకుంటారు. ఆత్మహత్యలు తగ్గుతాయి. ఆరోగ్యవంతమైన శరీరంలోని ఆరోగ్యవంతమైన మనసు ఉంటుంది. నైతిక విలువలు ఒక వ్యక్తికి మంచి చెడు అని తేడా గుర్తించడానికి సమాజంలోని వ్యక్తులందరూ జీవించడానికి అనుసరించాల్సిన ఆమోదయోగ్యమైన ప్రవర్తన నియమావళిని అందిస్తుంది. సమాజంలో ప్రబలుతున్న హింస, అవినీతి, అక్రమాలు, నిజాయితీపై విద్యార్థులకు అవగాహన కోసం, వాటికి ప్రభావితం కాకుండా విద్యార్థులను సిద్ధంచేస్తుంది. మానసిక సంఘర్షణతో కూడిన పరిస్థితుల్లో సరైన నిర్ణయాలు తీసుకునే సామర్థ్యాన్ని పెంచడంతో విద్యార్థులకు నైతిక విలువలు ఎంతో ఉపయోగపడతాయి. జీవన నైపుణ్యాలు రోజువారి సవాళ్లను మరింత సులభంగా అర్థంచేసుకోవడానికి విమర్శనాత్మక ఆలోచన, సమస్యా పరిష్కార, సామర్థ్యాలను ప్రోత్సహించేలా చేస్తాయి. వ్యక్తిత్వ వికాసానికి జీవన నైపుణ్యాలు దోహదపడతాయి. కంప్యూటర్ విద్యతో డేటా మేసేజ్ మేనేజ్మెంట్, కమ్యూనికేషన్ రీసెర్చ్ ప్రజెంటేషన్ వంటి పనులువేగంగా సమర్థవంతంగా చేయగలం. ప్రపంచవ్యాప్తంగా ఉన్న వ్యక్తులతో కమ్యూనికేషన్స్ సమాచారం మార్పిడి సులభతరం అవుతుంది. సాంకేతిక పరిజ్ఞానంలో నూతన ఒరవడులను అందుకోగలుగుతాము. విద్యార్థుల ఉల్లాసం కోసం మాత్రమే కాదు. శారీరక మానసిక వికాసంలో సహపాఠ్యాంశాలు ప్రముఖ పాత్ర పోషిస్తాయి. నాయకత్వం, ఆత్మవిశ్వాసం, సాంఘికరణం పెరుగుతుంది. పర్యావరణ పరిరక్షణ కోసం విద్యార్థులకు పర్యావరణాన్ని విద్య అవశ్యకత, పర్యావరణాన్ని మనం కాపాడుకోగలిగితే మానవాళిని ప్రకృతి కాపాడుతుంది. క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే సహపాఠ్యాంశాలు జీవన నైపుణ్యాలు బోధించడానికి ప్రాథమిక,సెకండరీ స్థాయిలో ఉపాధ్యాయులు లేకపోవడంవల్ల బోధన నామమాత్రంగా కొనసాగుతుంది. వ్యక్తిజీవితంలో అతి ముఖ్యమైన ఈ అంశాలు నేర్పడానికి పాఠ్యపుస్తకాలు రూపొందించి, విధిగా ఉపాధ్యాయ నియామకాలు చేయాలి. ప్రతి తరగతి ప్రగతి నివేదనలో ఈ అంశాలను చేర్చాలి. భావి భారత పౌరులను ఉత్తమపౌరులుగా తీర్చిదిద్దడానికి ఈసహపాఠ్యాంశాలు ఎంతో ఉపయోగపడతాయి. అందువల్ల వీటిపై ప్రత్యేక దృష్టి పెట్టి సహ పాఠ్యాంశాల బోధన జరిగేలా చర్యలు తీసుకుంటే సత్ఫలితాలు సాధించవచ్చు. వ్యక్తుల సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుంది. పాఠశాల స్థాయిలో సంగీతం, నాట్యం కలలు క్లబ్‌లు టాలెంట్‌షోలు,డ్రాయింగ్ కాంపిటీషన్లు డిబేట్లు, సెమినార్లు,కథలు,కవితలు, పాటలపై వర్క్‌షాప్‌లు ప్రదర్శనలు ఎగ్జిబిషన్లు,క్రీడా పోటీలు, కంప్యూటర్ పరిజ్ఞానం, యోగ, వ్యక్తిత్వ వికాస శిక్షణలు, క్షేత్రస్థాయి పర్యటనలు, విజ్ఞాన వినోదాన్ని పెంచడానికి విజ్ఞాన యాత్రలు వంటివి నిర్వహించడం వల్ల విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, శ్రమ విలువ, క్షేత్రస్థాయి అనుభవాలు, సమన్వయం క్రీడా స్ఫూర్తి సృజనాత్మకత, వినోదాత్మకత, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, పర్యావరణ పరిరక్షణలపై అవగాహన పెరిగి నవభారత నిర్మాణంలో క్రియాశీల పాత్ర పోషించగలరు. వ్యక్తిత్వవికాసానికి సహ పాఠ్యాంశాలు జీవన నైపుణ్యాలు ఎంతో ఉపయోగపడతాయి. పరిపూర్ణమైన వ్యక్తులుగా రూపొందాలంటే విద్యార్థి దశలోనే పాఠ్యాంశాలతో పాటు సహ పాఠ్యాంశాల బోధన, జీవన నైపుణ్యాల అభివృద్ధి తప్పనిసరిగా జరగాలి. ●

# జైలునుంచే కేజ్రీవాల్ పాలన షురూ



## తాగునీటి ఎద్దడికి చర్యలు తీసుకోవాలని ఆదేశాలు

**న్యూఢిల్లీ, మార్చి 24:** ఆమ్ ఆద్మీపార్టీ అధినేత, ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్ జైలునుంచే పాలన షురూచేసారు. జైలుకువెళ్లినా ఆయనే తమ ముఖ్యమంత్రి అని జైలునుంచి కూడా పాలన సాగిస్తారని ఆప్ మంత్రులు ప్రకటించిన క్రమంలో అనుకున్నట్లుగానే కేజ్రీవాల్ తన మొదటి ఆదేశాలను జైలునుంచే జారీచేసారు. మంచినీటి కొరత ఉన్న ప్రాంతాల్లోప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. నగర జలబోర్డుకు కొరతున్న ప్రాంతాలకు మంచినీటి ట్యాంకర్లను పంపించాలని, దేశ రాజధానిలో వేసవినీటి ఎద్దడి నివారణకు అనుగుణంగా చర్యలు చేపట్టాలని ఆయన ఆదేశాలు జారీచేసారు. ఈ ఉత్తర్వులను ఒక నోట్‌ద్వారా ఢిల్లీ జలమంత్రి అతిషికి పంపించారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ లాకప్‌లో ఉన్న కేజ్రీవాల్ తన సెల్‌నుంచే నేరుగా ఉత్తర్వులు జారీచేసారు. నీటికొరత ఉన్న ప్రాంతాల్లో తక్షణ చర్యలు తీసుకోవాలని మంత్రి అతిషికి ఆదేశాలిచ్చారని అవసరమనుకుంటే ఢిల్లీలెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనా సహకారం కూడా తీసుకోవాలని ఆయన సూచించారు. ఢిల్లీలోని కొన్ని ప్రాంతాల్లోప్రజలు తాగునీటికొరతను ఎదుర్కొంటున్నారని, మురుగునీటి సమస్యలు కూడా ఉన్నందున తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. తాను జైలులో ఉన్నందున ప్రజలకు ఇలాంటి సమస్యలు ఎదురుకాకూడదని ట్యాంకర్లు తక్షణమే ఆప్రాంతాలకు మంచినీటిని సరఫరాచేయాలని సరైన దిశా నిర్దేశంచేయాలని, ప్రజలకు తాగునీటి ఎద్దడి ఎదురుకాకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన తన ఆదేశాల్లో వెల్లడించారు. ఢిల్లీముఖ్యమంత్రి ముందురోజే ప్రతి ఒక్కరు సమాజంకోసం పనిచేయాలని, ఎవ్వరినీ ద్వేషించవద్దని, అధికారంలో ఉన్న బిజెపి నేతలు ప్రజాప్రతినిదులను కూడా దూషించవద్దని ఆయన కోరారు. ఈ సందేశాన్ని ఆయన సతీమణి సునీత కేజ్రీవాల్ విడియో ద్వారా చదివి వినిపించిన సంగతి తెలిసిందే.

**జైలు నిబంధనలేం చెపుతున్నాయి?**

ఢిల్లీతీహార్‌జైలు మాజీ అధికారి మాట్లాడుతూ వారానికి రెండుపర్యాయాలుమాత్రమే భేటీ కావచ్చని, అయితే ఈ వ్యవస్థవల్ల కేజ్రీవాల్‌కు విధినిర్వహణ కష్టం అవుతుందని చెప్పారు. అయితే కేజ్రీవాల్ హౌస్ అరెస్టులో ఉన్నట్లయితే ఇంటినుంచే పాలన వ్యవహారాలుచేసుకోవచ్చని అన్నారు. లెఫ్టినెంట్ గవర్నర్‌కు ఏదేని భవనాన్ని ఒక జైలుగా మార్చే అధికారం ఉందని, కేజ్రీవాల్‌ను అక్కడ ఉంచి హౌస్ అరెస్టుగా పరిగణించిన పక్షంలో ఢిల్లీప్రభుత్వం రోజువారి పాలన వ్యవహారాలుచూసుకోవచ్చున్నారు. ఢిల్లీ అడ్మినిస్ట్రేటర్ తనకు నచ్చిన భవనాన్ని జైలుగా ప్రకటించవచ్చని మాజీ న్యాయాధికారి సునీల్‌గుప్తా వెల్లడించారు. అయితే లెఫ్టినెంట్ గవర్నర్ సక్సేనాకు, ముఖ్యమంత్రి కేజ్రీవాల్ ఆప్ ప్రభుత్వానికి జరిగిన అంతర్యుద్ధం కారణంగా హౌస్ అరెస్టుకు ఎల్జీ సహకరించకపోవచ్చని కూడా ఆప్ నేతలు చెపుతున్నారు.

**సిఎం ఉత్తర్వులతో కన్నీటిపర్యంతం..అతిషి**

జలవనరులశాఖ నిర్వహిస్తున్న మంత్రి అతిషి ముఖ్యమంత్రి ఉత్తర్వులను చదువుతూ కన్నీటి పర్యంతం అయ్యారు. కేజ్రీవాల్ తనకు లేఖను పంపించి మార్గనిర్దేశనం చేసారని, ఆలేఖను చదవగానే తనకు ఏడుపు ఆగలేదని ఆమె పేర్కొన్నారు. ఇప్పటికీ ఎప్పటికీ తాను ఢిల్లీ ప్రజలకోసమే పనిచేస్తానని చెప్పిన మా ముఖ్యమంత్రి జైలులో ఉన్నప్పటికీ ఢిల్లీలోని రెండుకోట్లమంది జనాభాగురించే ఆలోచించారన్నారు. అరవింద్‌కేజ్రీవాల్‌ను మీరు అరెస్టుచేసి జైలులో పెట్టవచ్చని, ఆయనకు ఢిల్లీప్రజలపై ఉన్న ప్రేమాభిమానాలను మాత్రం అరెస్టుచేయలేరని బిజెపికి స్పష్టంచేసారు. ఆప్‌నేత జైలులో ఉన్నప్పటికీ పనులు ఎక్కడా ఆగవని అన్నారు. అరెస్టు అయిన తర్వాత కూడా ఢిల్లీప్రజలకోసమే కేజ్రీవాల్‌జీ తపిస్తున్నారన్నారు.



## మెసేజింగ్ యాప్ నుంచే
# మాస్కో దాడి కుట్ర అమలు

### ఇంటరాగేషన్‌లో నిందితులు వెల్లడి

**మాస్కో, మార్చి 24:** రష్యా రాజధాని మాస్కోలో జరిగిన దాడికి కేవలం ఓ మెసేజింగ్ యాప్ టెలిగ్రామ్ ద్వారానే కుట్రదారులు రూపం ఇచ్చినట్లు తెలుస్తోంది. నిందితులను బంధించినట్లు ఇప్పటికే రష్యా ప్రకటించింది. వారి ఇంటరాగేషన్ విడియోలను రష్యా అధికారిక టివి విడుదల చేసింది. తమకు డబ్బులు, ఆయుధాలు ఇచ్చిన వారెవరో తెలియదని వారు చెబుతున్నారు. దీనికి సంబంధించిన దృశ్యాలను జాతీయ టివి చానెళ్లు ప్రసారం చేశాయి. నలుగురు నిందితులు, వారు వాడిన కారును చూపాయి. వీరిని బ్రియాన్స్క్ పశ్చిమ ప్రాంతంలో ఖట్సున్ అనే గ్రామం వద్ద రష్యా ప్రత్యేక దళాలు అరెస్టు చేశాయి. రాత్రివేళ చిత్రీకరించిన ఈ దృశ్యాల్లో దళాలు ఓ వ్యక్తిని ప్రశ్నిస్తుండగా.. రష్యా యాసలో అతడు మాట్లాడుతున్నట్లు ఉన్నాయి. వీరంతా తజికిస్థాన్‌కు చెందిన వారని రష్యా ఎంపి ఒకరు పేర్కొన్నారు. కింద కూర్చొని ఉన్న ఓ నిందితుడు మాట్లాడుతూ.. 'డబ్బుల కోసమే ప్రజలపై కాల్పులు జరిపాను' అని చెబుతున్నట్లు స్పష్టంగా ఉంది. కొందరు 5 లక్షల రూబుళ్లను ఆఫర్ చేసినట్లు పేర్కొన్నాడు. అంతేకాదు.. వీటిల్లో సగం మొత్తం ఇప్పటికే స్వీకరించి ఓ బ్యాంక్ ఖాతాలో వేసినట్లు గుర్తించారు. తమను సంప్రదించి డీల్ కుదుర్చుకొని డబ్బు, ఆయుధాలు సరఫరా చేసిన వారు ఎవరో తెలియదని పేర్లు చెప్పలేదని.. కేవలం టెలిగ్రామ్ యాప్ నుంచి సంప్రదించినట్లు వెల్లడించారు. దాడి అనంతరం ఆయుధాలను రోడ్డు పక్కన పారేసినట్లు మరో దుండగుడు తెలిపాడు. ఇక నిందితులపై దళాలు దాడి చేస్తున్న విడియోలుకూడా బయటకు వచ్చాయి. తమ దళాలు ఎఫ్ఎస్‌బితో కలిసి నిందితులను అరెస్టు చేసినట్లు చెచెన్ నాయకుడు రంజాన్ కదిరోవ్ పేర్కొన్నాడు.

మాస్కోపై జరిగినదాడిలో ఇప్పటివరకు దాదాపు 133 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. మొత్తం 11 మంది అనుమానితులను అదుపులోకి తీసుకొన్నారు.ఈ దాడికి ఇస్లామిక్ స్టేట్ ఇప్పటికే బాధ్యత స్వీకరించింది. తాము మిషిన్‌గన్‌లు, బాంబులు, కత్తులతో ఈ ఘాతుకానికి పాల్పడినట్లు పేర్కొన్నది.



## వాయుసేన మాజీ చీఫ్
# బిజెపిలో చేరిక

**న్యూఢిల్లీ, మార్చి 24:** భారత వాయుసేన మాజీ అధిపతి ఆర్కెఎస్ భదౌరియా ఆదివారం భారతీయ జనతాపార్టీలోచేరారు. బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి వినోద్ తావ్‌డే ఆయన్ను సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. వాయుసేనలో బధౌరియా సేవలను ఆయన ప్రస్తుతించారు. సుదీర్ఘకాలం పాటు ఆయన వాయుసేనలో ఉన్నతస్థాయి సేవలందించారని, ఇపుడు రాజకీయాల్లోచేరి ప్రజలకు మరిన్ని సేవలందించేందుకు నిర్ణయించారని బిజెపి నేత పేర్కొన్నారు. సుమారు 40 ఏళ్లపాటు వైమానిక దళంలోపనిచేసిన భదౌరియా ప్రధానిమోడీ ప్రవేశపెట్టిన ఆత్మనిర్భర్‌భారత్‌కు కీలకంగా నిలిచారన్నారు. భదౌరియా ఉత్తరప్రదేశ్‌కు చెందినవారు. అయితే లోక్‌సభ ఎన్నికలకుగాను యుపిలోని కొన్ని స్థానాలకు ఇప్పటికీ బిజెపి అభ్యర్థులను ప్రకటించలేదు. భదౌరియాను కూడా ఈసారి ఎన్నికలకు పోటీచేయిస్తుందని రాజకీయంగా వినవస్తోంది.



## మోడీపై మూడోసారి పోటీకి
# అజయ్‌రాయ్ సిద్ధం!

**వారణాసి, మార్చి 24:** దేశవ్యాప్తంగా ప్రతిష్టాత్మక పోరు జరుగుతున్న లోక్‌సభ స్థానాల్లో ప్రధాని మోడీ పోటీచేస్తున్న వారణాసి ముందువరుసలో ఉంటుంది. ఇక్కడినుంచి పూర్వాంచల్‌లో బాహుబలినేతగా పేరుపొందిన అజయ్‌రాయ్‌ను కాంగ్రెస్ అభ్యర్థిగాప్రకటించింది. ఇందుకుగాను హస్తం పార్టీ భారీ కసరత్తునే చేసింది. గడచిన రెండు పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి ప్రధానిమోడీ చేతిలో ఆయన ఓడిపోయారు. హస్తం పార్టీ రాయ్‌నే నమ్ముకోడానికి ఆయన సామాజికవర్గం కూడా ఒక బలమైన కారణం. భూమిహార్ సామాజికవర్గానికి చెందిన ఆయన తూర్పు ఉత్తరప్రదేశ్‌లో చాలాచోట్ల ఓట్లను ప్రభావితం చేస్తారు. ఒకప్పుడు పూర్వాంచల్ ప్రాంతం కాంగ్రెస్‌కు బలమైన కోటగా నిలిచింది. ఇక్కడమోడీ ప్రవేశించడంతో ఆపార్టీ పునాదులు కదిలిపోయాయి. యుపి సిఎం యోగి ఆదిత్యనాథ్‌కూడా ఈప్రాంతంనుంచే అసెంబ్లీ బరిలోకి దిగారు. మరోవైపు మోడీని ఎదుర్కొనేక్రమంలో రాయ్‌ను మరింత బలోపేతంచేసేందుకు కొన్నాళ్లక్రితమే కాంగ్రెస్ చర్యలుచేపట్టింది. యుపి పిసిసి చీఫ్‌బ్రిజ్‌లాల్‌ఖబ్రీపై అసంతృప్తితో ఉన్న ప్రియాంక గాంధీ బృందం ఆయన్ను తప్పించి పిసిసి పగ్గాలను రాయ్‌చేతికిచ్చింది దీనితో పార్టీ క్షేత్రస్థాయి ఓటర్లకు మరింత దగ్గరయిందనినాయకులు అంచనావేసారు. భారత్ జోడో, న్యాయ్ యాత్రసమయంలో కూడా రాయ్‌పనితీరు ఆకట్టుకుంది. దీనితో ఈసారి కూడా మోడీపై పోరుకు రాయ్‌పేరునే కాంగ్రెస్ ఎంచుకుంది. సుదీర్ఘఅనుభవం రాయ్‌కు ఉంది. ఎబివిపి,సంఘ్ నుంచి రాజకీయప్రస్థానం మొదలు పెట్టిన రాయ్‌కు ఎన్నికలు కొత్తేమీ కాదు. గతంలో ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. వీటిలోఒకసారి ఇంటిపెండెంట్‌గా విజయం సాధించారు. వారణాసి లోక్‌సభనుంచి 2009లో సమాజ్‌వాదీపార్టీనుంచి 2014, 2019 ఎన్నికల్లో కాంగ్రెస్ తరపున పోటీచేసి ఓడిపోయారు. తాజాగా మోడీపై మూడోసారి పోటీకి సిద్ధం అయ్యారు.

# 16 సీట్లకు అభ్యర్థులను ప్రకటించిన బిఎస్పీ అధినేత్రి



## ఏడు సీట్లలో మైనార్టీలకు ప్రాధాన్యం

**లక్నో, మార్చి 24:** లోక్‌సభకు జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో బహుజన్‌సమాజ్ పార్టీ ఈసారి ఒంటరిగానే బరిలోకి దిగుతోంది. పార్టీపరంగా అధినేత్రి మాయావతి 16 మంది అభ్యర్థుల జాబితాను విడుదలచేసారు. ముస్లిం ఓటర్లు అధికంగా ఉన్న సెగ్మెంట్లలో ఏడుగురు అభ్యర్థులకు టికెట్లు ఇచ్చింది. పశ్చిమ యుపిలో ఎక్కువశాతం మైనార్టీ ఓటర్లే ఉన్నారు. మొత్తంప్రకటించిన 16 స్థానాల్లో ఏడు స్థానాల్లోముస్లిం ఓటర్లే అధికంగా ఉన్నారు. మొత్తం 16 మందిలో ఏడుగురి అదృష్టం మొదటిదశ పోలింగ్ ఏప్రిల్ 19వ తేదీ తెలుస్తుందని, ఐదుగురు భవిష్యత్తు ఏప్రిల్ 26వ తేదీ రెండో విడతపోలింగ్‌లోను,మూడో విడతగా మే 7వ తేదీజరిగే పోలింగ్‌లో ఇద్దరు, నాలుగోదశ మే 13వ తేదీ జరిగే ఎన్నికల్లో ఎస్సీ నియోజకవర్గ అభ్యర్థి షాజహాన్‌పూర్ బిఎస్పీ అభ్యర్థులు తమతమ అదృష్టాలను పరీక్షించుకుంటారు. గత ఎన్నికల్లో అఖిలేష్ యాదవ్ ఆధ్వర్యంలోని సమాజ్‌వాదిపార్టీతో పొత్తులు కుదుర్చుకున్న బిఎస్పీ ఈసారి స్పష్టమైనప్రకటనలు చేయలేదు. సిట్టింగ్ ఎంపిలపై వ్యతిరేకత ఉన్నందున సహరాన్‌పూర్ ఎంపి ఫజ్లుర్‌రెహామాన్‌స్థానంలో సమాజ్‌వాది మజీద్ ఆలీని పోటీకి దింపింది. కైరానాలో శ్రీపాల్‌సింగ్‌ను ఆనాడు ఎస్పీ పోటీకి దించింది. ఈసారి ముఝఫరానగర్ టికెట్‌ను దారాసింగ్‌ప్రజాపతిని పోటీకి దించింది. ఇక్కడ బిజెపినుంచి పోటీచేస్తున్న కేంద్ర మంత్రి సంజీవ్‌బల్యాన్‌కు దారాసింగ్ గట్టిపోటీ ఇవ్వనున్నారు.

బిజ్నోర్‌నుంచి విజేంద్రసింగ్; నగీనా ఎస్సీ స్థానంనుంచి సురేంద్రపాల్‌సింగ్, బులంద్‌షహర్‌కు సిట్టింగ్ ఎంపి గిరిష్‌చంద్రజాతవ్‌ను పోటీకి దించారు. మొరాదాబాద్‌నుంచి మహ్మద్ ఇర్ఫాన్ సైఫీకి బిఎస్పీ టికెట్ ఇచ్చింది. అలాగే ముస్లింఓటర్లు ఎక్కువ ఉన్న రామ్‌పూర్ నియోజకవర్గంలో బిఎస్పీ జీషన్‌ఖాన్‌ను పోటీకి దించుతోంది. ఈస్థానంలో ఇండియా కూటమి మిత్ర పక్షం సమాజ్‌వాది చీఫ్ అఖిలేష్ జైలులో ఉన్న ఆజమ్‌ఖాన్‌ను చర్చించిన తర్వాత సీటును ప్రకటిస్తారు.

సంభల్‌లో ఈసారి బీఎస్పీ షౌలత్ ఆలీని దించుతోంది. అమ్రోహాకు ముజాహిద్‌హుస్సేన్‌కు మాయావతి టికెట్ ఇచ్చారు. భాగ్‌పట్‌నుంచి ప్రవీణ్ బన్సాల్, గౌతమ్‌బుద్ధ్‌నగర్‌నుంచి రాజేంద్రసింగ్ సోలంకి, ఆవోన్లానుంచి అబిద్ ఆలీ, ఫిలిభిత్‌నుంచి ఆనిస్ అహ్మద్‌ఖాన్, షాజహాన్‌పూర్‌నుంచి దోదారామ్ వర్మలకు టికెట్లు ఇచ్చారు. తమ పార్టీ ఈ ఎన్నికల్లో మరే ఇతర పార్టీలతోను పొత్తులు పెట్టుకోదని, కనీసం అవగాహన కూడా ఉండదని, ఎన్నికల్లో పార్టీ సొంతంగాపోటీచేస్తుందని బిఎస్పీచీఫ్ ప్రకటించారు. అనుకున్నట్లుగానే ఆమె 16 మంది అభ్యర్థులను మైనార్టీ సీట్లను ఎక్కువ ప్రకటించారు.

# జెడియు 16 స్థానాలకు అభ్యర్థులు వెల్లడి

**పాట్నా, మార్చి 24:** బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ ఆధ్వర్యంలోని జనతాదళ్ యునైటెడ్ మొత్తం 16 లోక్‌సభ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. ఇద్దరు సిట్టింగ్ ఎంపిలకు ఈ సారి టికెట్లు ఇవ్వలేదు. పార్టీ జాతీయ ఉపాధ్యక్షుడు వశిష్ఠనారాయణ్‌సింగ్ ఇతర సీనియర్ నాయకుల సమక్షంలో జాబితాను విడుదలచేసారు. సీతామర్హి, సివాన్ స్థానాల్లో సిట్టింగ్‌లకు టికెట్లు ఇవ్వలేదు. ఈస్థానాల్లో సీతామర్హికి ఇపుడు కౌన్సిల్ ఛైర్మన్ దేవేష్‌చంద్ర ఠాకూర్, సివాన్‌స్థానంలో విజయలక్ష్మి కుష్వాహాలకు టికెట్లు లభించాయి. భర్త రమేష్‌సింగ్ కుష్వాహాతోకలిసి ఆమె పార్టీలో చేరారు. కుష్వాహ్ ఎన్డీయే మిత్రపక్షంగా ఉన్న ఆర్‌ఎల్‌ఎంపార్టీకి రాష్ట్ర అధ్యక్షుడుగా ఉన్నారు. ఈనెలలోనే ఆర్జేడికి రాజీనామాచేసి జెడియులో చేరిన నాయకులు లవ్లీ ఆనంద్‌కు కూడా టికెట్ లభించింది. ఆమె ఈసారి షియోహార్‌నుంచి పోటీచేస్తున్నారు. మొత్తం 16 స్థానాల్లో ఆరుగురు ఒబిసి, ఐదుగురు ఇబిసిలు, ఒకరు మహాదళిత్, ముస్లిం ఒకరు ముగ్గురు అగ్రవర్ణాలకు చెందిన అభ్యర్థులు ఈసారి బరిలో నిలిచారు. అభ్యర్థుల్లో ఇద్దరు మహిళలుకూడా ఉన్నారు. ఆరుస్థానాలు రిజర్వుకాగా పార్టీ కేవలం ఒకే స్థానంలో పోటీచేస్తోంది. గోపాల్ గంజ్‌లో సిట్టింగ్ ఎంపి అలోక్‌సుమన్ మళ్లీ పోటీచేస్తున్నారు. సిట్టింగ్ ఎంపిల్లో ముంగేర్‌నుంచి జెడియు అధ్యక్షుడు రాజీవ్‌రంజన్‌సింగ్ లలన్ సింగ్; నలందా ఎంపి కౌశలేంద్ర కుమార్‌లు మళ్లీపోటీచేస్తున్నారు. నలందానుంచే గతంలో ముఖ్యమంత్రి నితీష్‌కుమార్, జనతాపార్టీనుంచి ఆనాడు జార్జి ఫెర్నాండెజ్‌లు పోటీచేసారు.



పూర్ణియాలో ఎంపి సంతోష్‌కుమార్ కుష్వాహ్ కూడా హ్యాట్రిక్‌కోసం ప్రయత్నిస్తున్నారు. ఇక ఇతరత్రా జెడియు అభ్యర్థులు వాల్మీకి నగర్‌కు సునీల్‌కుమార్, ఝంఝహార్‌పూర్‌కు రామ్‌ప్రీత్ మండల్, సూపాల్‌నుంచి దిలేశ్వర్‌కామైత్, కటిహార్‌నుంచి దులాల్ చంద్ర గోస్వామి, మాధేపురనుంచి దినేశ్‌చంద్ర యాదవ్, భాగల్పూర్‌నుంచి అజయ్‌కుమార్‌మండల్, బంకానుంచి గిరిధారి యాదవ్, జెహనాబాద్‌ఱుంచి చంద్రేశ్వర్‌ప్రసాద్ చంద్రవంశిలు పోటీలో ఉన్నారు. వీరంతా ఈస్థానాలనుంచి ప్రస్తుతం ఎంపిలుగా కొనసాగుతున్నవారే కావడం గమనార్హం.

# లోక్‌సభ ఎన్నికల బరిలో వీరప్పన్‌కుమార్తె



## కృష్ణగిరినుంచి పోటీ

**చెన్నై, మార్చి 24:** గంధపు చెక్కల స్మగ్లర్ వీరప్పన్ కుమార్తె న్యాయవాది విద్యారాణి లోక్‌సభ ఎన్నికల్లో పోటీచేసేందుకు సిద్ధం అయింది. కొద్దిరోజులక్రితమే బిజెపికి రాజీనామాచేసిన విద్యారాణి తమిళనాడులోని కృష్ణగిరి నియోజకవర్గంనుంచి పోటీచేస్తున్నట్లు ప్రకటించారు. నామ్ తమిళర్‌కట్చి టికెట్‌పై పోటీచేయనున్నట్లు ఆమె చెప్పింది. ప్రజలకు సేవ చేయాలని తన తండ్రి భావించారని, కానీ ఆయన ఎంచుకున్న మార్గం సరైందికాదని విద్యారాణి తెలిపింది. ప్రజలకు సేవచేసేందుకు తాను రాజకీయాల్లోకి వస్తున్నట్లు వివరించారు. వృత్తిరీత్యా న్యాయవాదిగాపనిచేస్తున్న విద్యారాణి గిరిజనులు, దళితుల హక్కులకోసం పోరాడుతూ ఉద్యమకారిణిగా పేరుసాధించారు. విద్యారాణి జులై 2020లో బిజెపిలో చేరారు. రాష్ట్రయువజన విభాగానికి ఉపాధ్యక్షురాలిగాపనిచేసారు. ఈ క్రమంలో నటుడు దర్శకుడు సీమాన్ నేతృత్వంలోని ఎన్టీకేలో చేరేందుకు ఆమె బిజెపికి రాజీనామాచేసారు. విద్యారాణి మూడో తరగతి చదువుతున్న సమయంలో తమిళనాడు కర్ణాటక సరిహద్దుల్లోని గోపీనాథమ్‌గ్రామంలో తన తాతయ్య ఇంట్లో తండ్రి వీరప్పన్‌ను కలిసారు. తాను వీరప్పన్‌ను కలవడం అదే మొదటి, చివరిసారి అని విద్యారాణి గుర్తుచేసుకున్నారు. తమ పార్టీ ఎన్టీకే అధినేత సీమాన్ విధానాలకు ప్రజల్లో ఆదరణ పెరుగుతోంది.

# నడుచుకుంటూ వెళుతున్న యువతిపై కత్తితో దాడి

**న్యూఢిల్లీ, మార్చి 24:** దేశరాజధాని ఢిల్లీలో పట్టపగలు నడిరోడ్డుమీద దారుణం జరిగింది. వీధివెంట నడుచుకుంటూ వెళుతున్న యువతిపై ఒక దుండగుడు అకస్మాత్తుగా కత్తితో దాడికి పాల్పడ్డాడు. యువతిని రోడ్డుపక్కనున్న భవనం మెట్లపైకి తోసేసి కత్తితో ఇష్టమొచ్చినట్లుగా పొడిచాడు. ఇంతలో అటుగా స్కూటీపై వచ్చిన ఒకవ్యక్తి రోడ్డుపక్కన అపార్టుమెంట్‌లోనుంచి వచ్చిన మరో వ్యక్తి కలిసి ఆదుండగుడిని అడ్డగించారు. అనంతరం అక్కడినుంచి పారిపోతున్న దుండగుడిని మరికొందరు వ్యక్తులు పట్టుకుని పోలీసులకు అప్పగించారు.ఘటనపై పోలీసులు కేసునమోదుచేసి దర్యాప్తుప్రారంభించారు. నిందితుడు 22 ఏళ్ల అమన్‌గా గుర్తించారు. దాడిలో గాయపడినయువతి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నదని ఆమెకు ప్రాణాపాయం ఏమీ లేదని వైద్యులు చెప్పినట్లు పోలీసులు తెలిపారు. అయితే దాడికి గల కారణాలు తెలియాల్సి ఉంది. కాగా యువతిపై దుండగుడు కత్తితో దాడిచేస్తున్న దృశ్యాలు పరిసర వాసులు విడియోల్లో బంధించి వైరల్‌చేయడంతో పోలీసులకు నిందితుడి గుర్తింపు తేలిక అయింది.



# కారులో కాలినస్థితిలో మూడు మృతదేహాలు

## కర్ణాటకలో దారుణం

**బెంగళూరు, మార్చి 24:** నిధి ఉందని నమ్మించారు. ఖజానాలో దొరికిన నగలను బంగారం అని వంచించారు. చివరకు ముగ్గురిని దారుణంగా హత్య చేసి కారులోనే నిప్పుపెట్టారు. కర్ణాటకలోని తుమకూరు జిల్లాలో దారుణ ఘటన వెలుగుచూసింది. ఓ కారులో కాలిపోయిన స్థితిలో మూడు మృతదేహాలు కనిపించడం తీవ్ర కలకలం రేపింది. వెంటనే సమాచారం అందుకున్న పోలీసులు, దర్యాప్తు బృందాలు కీలకమైన ఆధారాలు సేకరించారు. చనిపోయిన వారు మంగళూరులోని బెల్తంగడి తాలూకాకు చెందిన వారిగా గుర్తించారు. త్వరలోనే దీని వెనుక ఉన్న ముఠాను ఛేదిస్తామని తుమకూరు పోలీసు సూపరింటెండెంట్ అశోక్ కెవి తెలిపారు. నిధిని విక్రయిస్తామనే సాకుతో నిందితులు ముగ్గురిని మోసగించి, హత్య చేసినట్లు పోలీ సులు అనుమానిస్తున్నారు. బాధితులను వేరే ప్రాంతంలో చంపి ఇక్కడికి తీసుకువచ్చి మృత దేహాలను తగలబెట్టారని భావిస్తున్నారు. నిధిలో దొరికిన బంగారు నగలను విక్రయిస్తామని నమ్మించిన దుండగులు వారిని హత్య చేసి డబ్బు, నగలను దోచుకున్నారు. వాహనంలోనే వారి మృతదేహాలకు నిప్పుపెట్టారు. ఈ ఘటనలో సుమారు ఆరుగురు వ్యక్తులు పాల్గొన్నట్లు తెలుస్తోంది.

# నైజీరియాలో భారీ కిడ్నాప్ కథ సుఖాంతం

## 300 మంది చిన్నారుల విడుదల

**అబుజా, మార్చి 24:** ఆఫ్రికా దేశమైన నైజీరియాలో దాదాపు 300 మంది విద్యార్థుల అపహరణ వ్యవహారం ఎట్టకేలకు సుఖాంతమైంది. రెండు వారాల తర్వాత కిడ్నాపర్లు వారిని సురక్షితంగా విడిచిపెట్టినట్లు అధికారులు వెల్లడించారు. భద్రతా ఏజెన్సీల సమన్వయం, వ్యూహరచనతో ఇది సాధ్యమైనట్లు స్థానిక గవర్నర్ తెలిపారు. పిల్లలను క్షేమంగా వెనక్కి తీసుకురావడంలో దేశాధ్యక్షుడు బోలా టినుబు చొరవ చూపారని పేర్కొన్నారు.

కడువా రాష్ట్రం కురిగా పట్టణంలో ఓ పాఠశాల నుంచి విద్యార్థులను ఈ నెల 7న సాయుధ వ్యక్తులు అపహరించుకుపోయారు. అడ్డుకునేందుకు యత్నించిన ఓ వ్యక్తిని కాల్చి చంపారు. విద్యార్థులను తమతోపాటు సమీప అడువుల్లోకి తీసుకుపోయారు. చిన్నారుల్లో 12 యేళ్లలోపు వారే 100మంది వరకుఉన్నారు. వారిని విడుదల చేసేందుకు రూ. 5కోట్లు ఇవ్వా లని.. లేనిపక్షంలో పిల్లల్ని చంపేస్తామని బెదిరించారు. నైజీరియాలో పిల్లల అపహరణ ఉదంతాలు గతంలోనూ ఉన్నా.. ఇంత భారీ సంఖ్యలో జరగడం కలకలం రేకెత్తించింది. ఒక్కపైసా చెల్లించకుండా విద్యార్థులను కాపాడే ప్రయత్నం చేస్తామని అధ్యక్షుడు టినుబు చెప్పారు. ఈ క్రమంలోనే వారు విడుదల కావడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. అయితే.. కిడ్నాపర్లకు డబ్బులు చెల్లించారా? లేదా? అన్న విషయం తెలియరాలేదు. ఇదిలా ఉండగా స్థానికంగా 2014 నుంచి ఇప్పటివరకు దాదాపు 1,400 మంది విద్యార్థులు కిడ్నాప్ అయ్యారు.

# యుపిలో విద్యుద్ఘాతంతో పేలిన ఫోన్



## నలుగురు చిన్నారులు మృతి

**లక్నో, మార్చి 24:** ఉత్తరప్రదేశ్‌లోని మీరట్‌లో ఘోరప్రమాదం జరిగింది. ఇక్కడి మోదిపురం జనతా కాలనీలోని ఓ ఇంటిలో షార్ట్ సర్క్యూట్ కారణంగా మొబైల్ ఫోన్ పేలి గదిలో మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో నలుగురు చిన్నారులు మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జనతా కాలనీలో నివాసం ఉంటున్న జానీ (41) కూలీ పనులు చేసుకుంటూ భార్య బబిత (37), నలుగురు పిల్లలు సారిక (10), నిహారిక (8), గోలు (6), కల్లు (5)లను పోషిస్తున్నాడు. శనివారం సాయంత్రం గదిలో పిల్లలు ఆడుకుంటూ, మొబైల్ ఛార్జర్‌ను ఎలక్ట్రికల్ బోర్డులో పెట్టారు. ఈ సమయంలో షార్ట్ సర్క్యూట్ సంభవించింది. మొబైల్ ఫోన్ ఒక్కసారిగా పేలి మంచానికి మంటలు అంటుకున్నాయి.

మంటలు చుట్టుముట్టడంతో చిన్నారులు కేకలు వేశారు. వెంటనే జానీ, బబితలు ఆ గదిలోకి వెళ్లి చిన్నారులను మంటల బారి నుంచి కాపాడారు. ఈ సమయంలో బబిత, జానీలు కూడా గాయపడ్డారు. జానీ ఇంట్లో నుంచి అరుపులు వినిపించడంతో ఇరుగుపొరుగు వారు అక్కడికి చేరుకున్నారు. వారు పోలీసులకు విషయాన్ని తెలియజేశారు. అక్కడికి చేరుకున్న పోలీసులు..బాధితులను ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ నలుగురు చిన్నారులు మృతి చెందారు. దంపతుల పరిస్థితి విషమంగా ఉంది. బబిత పరిస్థితి మరింత విషమంగా మారడంతో ఆమెను ఢిల్లీలోని ఎయిమ్స్ ఆస్పత్రికి తరలించారు.



విజయవాడ ఆర్టీసీ బస్‌స్టేషన్‌లో పోలీసులతో బిచ్చగాళ్లు,బ్లేడ్ బ్యాచ్‌దాడి,వాగ్వాదం

## విజయవాడ ఆర్టీసీ బస్‌స్టేషన్‌లో పోలీసులు,ఆర్టీసీ సిబ్బందిపై బ్లేడ్లతో యాచకుల దాడి, ఒకరికి గాయాలు

**విజయవాడ,మార్చి24, ప్రభాతవార్త:** విజయవాడ నగరంలోని పండిట్ నెహ్రూ బస్ స్టేషన్‌లో యాచకులు,వారితో పాటు బ్లేడ్ బ్యాచ్ వీరంగం సృష్టించారు.ఈ ఉదయం నాలుగుగంటల ప్రాంతంలో వీరు అక్కడి పోలీసులు,ఆర్టీసీ సిబ్బందిపై దాడి చేసారు. పోలీసు,ఆర్టీసీ వర్గాల ద్వారా లభించిన సమాచారాన్ని అనుసరించి బస్‌స్టేషన్‌లో ప్రయాణికుల వెయింట్ కూర్చీలు, బెంచీలను అక్రమించుకుని మద్యం సేవించిన యాచకులు,వారితో బ్లేడ్ బ్యాచ్ నిద్రించారు.ఈ విషయాన్ని గమనించిన ప్రయాణీకులు ఆర్టీసీ కంట్రోలు రూమ్‌లో ఫిర్యాదు చేసారు.దాంతో వారిని అక్కడి నుంచి పంపించేందుకు పోలీసులు,ఆర్టీసీ సిబ్బంది చర్యలకు ఉపక్రమించారు.వారిని నిద్ర నుంచి లేపడానికి ప్రయత్నించగా ఒక్క సారిగా వారు దాడికి దిగారు. వారికి తోడు ఆ సమీపంలో ఉన్న సుమారు 100 మందికిపైగా బ్లేడు బ్యాచ్ యాచకులు అక్కడికి దూసుకుని వచ్చారు.వారంతా పోలీసులు,ఆర్టీసీ సిబ్బందిపై బ్లేడ్లుతో దాడికి దిగడంతో పోలీసులు,ఆర్టీసీ సిబ్బంది పరుగులు పెట్టారు,ఈ ఘటనలో సాంబయ్య అనే ఆర్టీసీ అవుట్ సోర్సింగ్ ఉద్యోగికి గాయాలయ్యారు.ఈ ఘటనతో ప్రయాణికులు భయభ్రాంతులకు గురయ్యారు.ఆర్టీసీ బస్‌స్టేషన్ భయానక వాతావరణం నెలకుంది,అయితే సమాచారం అందుకున్న పోలీసు కంట్రోల్ రూమ్ సిబ్బంది ఆదేశాలతో భారీగా పోలీసు బలగాలు అక్కడి చేరుకున్నాయి.దాంతో నిందితులు పరారయ్యారు.వారిలో కొందరిని పోలీసులు పట్టుకున్నారు.గతంలో విజయవాడ రైల్వే స్టేషన్‌లో ఇదే పరిస్థితి ఉండేది,అయితే పోలీసులు తీవ్రస్థాయిలో కట్టడి చేయడంతో వారంతా ఆర్టీసీ బస్ స్టేషన్‌కు చేరారు.ఇక్కడ వారిని తరిమేసే ప్రయత్నం చేయడంతో ఏకంగా వారు పోలీసులపై దాడికి దిగినట్లు సమాచారం.

## పోలవరం ప్రాజెక్టును నాశనం చేసిన సిఎం

### తెలుగు మహిళ నాయకురాలు పాలడుగు వినీల ధ్వజం

**అమరావతి,మార్చి 24, ప్రభాతవార్త ప్రతినిధి:** జగన్ రెడ్డి అధికారంలోని వచ్చిననాటి నుంచి ఎపి జీవనాడి పోలవరం ప్రాజెక్టును నాశనం చేశారని తెలుగు మహిళ నాయకురాలు పాలడుగు వినీల పేర్కొన్నారు. ఆంధ్రుల కలలరాజధాని అమరావతిని ప్రశ్నార్థకం చేశారని ఆమె దుయ్యబట్టారు. మూడు రాజధానుల పేరుతో అమరావతిని చంపేశారని ధ్వజమెత్తారు.. రాజధానిపై పగబట్టి ఆనవాళ్లు చెరిపేశారని అన్నారు.. ప్రపంచంలో ఎక్కడా జరగని విధంగా అమరావతిలో దొంగతనాలు జరుగుతున్నాయని తెలిపారు. అమరావతిలో అరాచకాలను చూస్తూ జగన్ పాలన ఎలా ఉందో తెలుసుకోవచ్చని పేర్కొన్నారు. బాపట్ల ఎంపి నందిగం సురేష్ కనుసన్నల్లో మట్టి, కంకర తవ్వేస్తున్నారని తెలిపారు. సరస్వతి పవర్ ప్రాజెక్టుకుయుద్ధ ప్రాతిపదికన అనుమతుల తెచ్చుకున్నారే కానీ, అమరావతిని పట్టించుకున్నారా? అని నిలదీశారు. హైకోర్టుకు వెళ్లే మార్గంలో కనీసం రోడ్లు సరిగా వేయలేదని, రాత్రి సమయంలో లైట్లు లేవని అన్నారు. దీనిపై న్యాయవాదులు, ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోలేదని అన్నారు. తన సొంత పనుల కోసం మాత్రం ప్రజాధనం దుర్వినియోగం చేస్తూ కేవలం 9 కిమీ దూరానికి ఫ్లైట్లలో వెళుతున్న జగన్‌రెడ్డిని ఏమనాలి? అని ప్రశ్నించారు. మూడు రాజధానులు తెరపైకి 30 లూఠీలు, 60 కబ్జాలు చేశారన్నారు. ప్రపంచ స్థాయిలో ఎక్కడా జరగని విధంగా 53 రోజుల వ్యవధిలో 29వేల మంది రైతులు 34,600 ఎకరాల భూమి రూపాయి తీసుకోకుండా రాజధాని నిర్మాణానికి ఇచ్చారన్నారు. గతంలో చంద్రబాబు అంతర్జాతీయ ప్రమాణాలతో గ్రీన్‌ఫీల్డ్ సిటీగా మార్చారని అన్నారు. రాష్ట్రాన్ని కుల, మత, ప్రాంతాలుగా విభజించారని, అమరావతి పురుడు పోసుకుకుందని అన్నారు.. చంద్రబాబు చేతులమీదుగానే మళ్లీ 2024లో సిఎం హోదాలో చంద్రబాబు 'అమరావతి' పనులు పునఃప్రారంభిస్తున్నట్టు తెలిపారు.







దాతలకు దుర్గమ్మ చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

## దుర్గమ్మ ఆలయంలో సూర్యోపాసన

**ఇంద్రకీలాద్రి, మార్చి 24, ప్రభాతవార్త:** దుర్గమ్మ ఆలయంలో ఆదివారం సందర్భంగా సూర్యోపాసనను నిర్వహించారు. సూర్యనమస్కారాలు, ఆదిత్యహృదయం, అరుణ పారాయణలు చేసి ధూప, దీప నైవేద్యాలు సమర్పించారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు.

**నేడు గిరి ప్రదక్షణ:**నేడు మార్గశిరమాసం పౌర్ణమి సందర్భంగా దుర్గమ్మ ఆలయ గిరి ప్రదక్షణ నిర్వహిస్తున్నట్లు ఇఓ కెఎస్ రామారావు తెలిపారు. ఉదయం 5.55 గంటలకు గాలిగోపురం వద్ద వున్న శ్రీ కామథేను మాత ఆలయం వద్ద గిరి ప్రదక్షణ ప్రారంభమయ్యి, విద్యాధరపురం, కబేళా, పాలఫ్యాక్టరీ, చిట్టినగర్, బ్రాహ్మణ వీధి ద్వారా ఉదయం 9 గంటలకు మహామండపం వద్దకు చేరుకుంటారన్నారు. ఈ సందర్భంగా భక్తులు ఈ గిరి ప్రదక్షణలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులవ్వాలని ఇఓ పేర్కొన్నారు.

**నిత్యాన్నదానానికి విరాళం:** దుర్గమ్మ ఆలయంలో జరిగే నిత్యాన్నదాన పథకానికి విజయవాడకు చెందిన బూర్లే వెంకట శివనాగ చైతన్య రు.1,01,116లు, అలాగే దేవి మల్లేశ్వరి రు.1,01,116ల విరాళాన్ని ఆదివారం అందించారు. వారికి దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

## నాంపల్లి కోర్టు ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ ఆత్మహత్య

**హైదరాబాద్, మార్చి 24, ప్రభాతవార్త:** కుటుంబ కలహాలతో కోర్టు ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ఆదివారం ఆత్మహత్య చేసుకున్నారు. అంబర్‌పేట పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..అంబర్‌పేట బతుకమ్మకుంటలోని పోచమ్మ బస్తీలో శ్రీనిధి రెసిడెన్సీలో నివాసముండే మెజిస్ట్రేట్ మణికంఠ (36) ఇంట్లో సీలింగ్ ఫ్యాన్స్ ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఘట్‌కేసర్ మండలం ముత్తువెల్లి గ్రామానికి చెందిన మణికంఠ నాంపల్లి కోర్టులో స్పెషల్ ఫర్ ఎక్సైజ్ కేసెస్ సంబంధించి ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్‌గా పనిచేస్తున్నారు. మణికంఠ ఏడు సంవత్సరాల క్రితం మహబూబ్‌నగర్ జిల్లా భూత్పుర్ మండల కేంద్రానికి చెందిన లలితతో వివాహం కాగా, రెండు సంవత్సరాల నుంచి భార్యభర్తల మధ్య మనస్పర్థలు వచ్చినట్లు పోలీసులు తెలిపారు. ఈ వివాదాలతో కొంతకాలం నుంచి మణికంఠ భార్య లలిత పుట్టింట్లోనే ఉంటోంది. లలితతో జరిగిన మనస్పర్థలు కారణంగానే మణికంఠ ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## ఎంపి సంతోష్‌కుమార్‌పై భూకబ్జా కేసు

### ఫేక్ డాక్యుమెంట్లతో ఆరోపణ

### బిఆర్ఎస్ ఎంపిపై నవయుగ కంపెనీ ఫిర్యాదు

**హైదరాబాద్, మార్చి 23, ప్రభాతవార్త:** లోక్‌సభ ఎన్నికల ముందు బిఆర్ఎస్ పార్టీకు వరుసగా దెబ్బలు తగులుతున్నాయి. ఇప్పటికే లిక్కర్ స్కామ్‌లో కవిత అరెస్టు కాగా, తాజాగా బిఆర్ఎస్ నేత, ఎంపి జోగినపల్లి సంతోష్‌కుమార్‌పై కేసు నమోదైంది. బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్‌లో ఆయనపై పోలీసు కేసు ఫైల్ అయ్యింది. బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 14లో నకిలీ డాక్యుమెంట్స్, ఫ్యాబ్రికేటెడ్ డోర్ నెంబర్ల సృష్టించి ల్యాండ్ కబ్జాకు యత్నించినట్లు బాధితులు ఆరోపిస్తున్నారు. ఫోర్జరీ డాక్యుమెంట్లతో భూమి కబ్జా చేశారని నవయుగ కంపెనీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు జోగినపల్లి సంతోష్ కుమార్‌తో పాటు లింగారెడ్డి శ్రీధర్ అనే మరో వ్యక్తిపై ఎఫ్ఐఆర్ నమోదైంది. సర్వే నంబర్ 129/54లో 1350 చదరపు గజాల స్థలాన్ని నవయుగ సంస్థ కొనుగోలు చేయగా నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి స్థలం కబ్జాకు ప్రయత్నాలు చేస్తున్నారని ఈనెల 21న కంపెనీ ప్రతినిధి చింతా మాధవ్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో సంతోష్‌కుమార్‌పై 420, 468, 471, 447, 120, ఆర్/డబ్ల్యు 34 ఐపిసి కింద కేసు నమోదు చేసినట్లు తెలుస్తోంది.

**రాజకీయ దుర్దేశంతోనే కేసు నమోదు: సంతోష్**

తనపై చేసిన భూకబ్జా ఆరోపణలు అవాస్తవమని జోగినపల్లి సంతోష్‌కుమార్ అన్నారు. 'షేక్‌పేటలోని సర్వే నెంబర్ 129/54లో ఉన్న 904 చదరపు గజాల ఇంటి స్థలం 2016లో పూర్తి చట్టబద్ధంగా కొనుగోలు చేశాను. రూ.3కోట్ల 81 లక్షల 50వేలు చెల్లించి, సేల్ డీడ్ ద్వారా రిజిస్ట్రేషన్ శాఖ ఆధ్వర్యంలో కొనుగోలు చేశాను. ఫోర్జరీ అనే మాటకు తావులేదు. అది వాస్తవం కాదు. ఎనిమిది సంవత్సరాలుగా ఎలాంటి న్యాయ వివాదం తలెత్తలేదు. నన్ను ఎవరూ సంప్రదించలేదు. నేను కొనుగోలు చేసిన తర్వాత ఆ భూమిలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టలేదు. శ్యాంసుందర్, అంతకన్నా ముందు వాళ్లు చేపట్టిన నిర్మాణాలే కొనసాగుతున్నాయి.ఒకవేళ ఏమైనా న్యాయపరమైన అంశాలు ఉంటే ముందుగా నాకు లీగల్ నోటీసు ఇవ్వాలి. వివరణ అడగాలి. కానీ అలాంటివేమీ లేకుండా నేరుగా ఫోర్జరీ చేశామని ఫిర్యాదు చేశారు. ఇది కేవలం రాజకీయ దురుద్దేశంతో నమోదు చేసిన కేసు' అని ఆయన వివరణ ఇచ్చారు.

# పంట నష్టంపై సర్వే ప్రారంభం

### నివేదిక ఆధారంగా తెలంగాణ రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ

**హైదరాబాద్, మార్చి 24, ప్రభాతవార్త:** తెలంగాణలో ఇటీవల కురిసిన అకాల వర్షాలు, వడగండ్ల వానలు, ఈదురు గాలులతో దెబ్బతిన్న పంట నష్టాలపై వ్యవసాయశాఖ పరిశీలన చేపట్టింది. రాష్ట్రంలోని 10 జిల్లాల్లో జరిగిన పంట నష్టాలపై క్షేత్ర స్థాయిలో ఆ శాఖ అధికారులు సర్వే చేస్తున్నారు. ప్రధానంగా పంటలు దెబ్బతిన్న సిరిసిల్ల, సిద్దిపేట్, మెదక్, కరీంనగర్, నిర్మల్, మంచిర్యాల, నిజామాబాద్, కామారెడ్డి, ఆదిలాబాద్ జిల్లాల్లో అధికారుల బృందం పర్యటించి ఏ మేరకు, ఏ ఏ పంటలకు నష్టం వాటిల్లిందనే దానిపై అధ్యయనం చేస్తున్నారు. కాగా అకాల వర్షాల కారణంగా తెలంగాణలో 57 వేల ఎకరాల్లో వివిధ పంటలు దెబ్బతిన్నట్లు ఇప్పటికే అధికారులు ప్రాథమిక స్థాయిలో అంచనా వేశారు.వీటిలో 38 వేల ఎకరాల్లో వరి, మొక్కజొన్న, మిర్చి, జొన్న, శనగ ఉండగా, మరో 19 వేల ఎకరాల్లో ఉద్యాన పంట అయిన మామిడి, సపోటా, కూరగాయలు తదితర తోటలకు నష్టం వాటిల్లింది. రాష్ట్రంలోని నిజామాబాద్, కామారెడ్డి, నిర్మల్, కరీంనగర్, మెదక్, సిరిసిల్ల, సంగారెడ్డి తదితర జిల్లాల్లో ఈ పంట నష్టం సంభవించినట్లు వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులు ప్రాథమికంగా లెక్కలు వేశారు. ఆయా జిల్లాల్లో ఒక మోస్తరు నుండి భారీ వానలతో పాటు, వడగండ్లు, ఈదురు గాలులు వీచడంతో పంటలు చేతికొచ్చే దశలో పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. వరి కంకులు నేలవాలగా కొన్ని చోట్ల కోతకు సిద్ధంగా ఉన్న గింజలు రాలిపోయాయి. వడగండ్ల వానలు, ఈదురు గాలులతో మామిడి కాయలు రాలిపోగా, అక్కడక్కడా చెట్లు విరిగి పడ్డాయి. ఈ నేపథ్యంలో తాజాగా వాస్తవంగా దెబ్బతిన్న పంటల వివరాలను సేకరించేందుకు వ్యవసాయ శాఖ అధికారులు సర్వే చేపట్టారు. తదుపరి వీరు ఇచ్చే నివేదిక ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం పంట నష్టపోయిన రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీని ఇవ్వనుంది.

# భారత్‌లో విలీనం అయ్యేందుకే పిఒకె ప్రజల డిమాండ్

### లడక్ సైనిక స్థావరం హోలీ వేడుకల్లో రక్షణమంత్రి రాజ్‌నాథ్



**లేహ్(లడక్), మార్చి 24:** భారత్‌లో విలీనం కావాలని పాక్ ఆక్రమిత కాశ్మీర్‌ప్రజలనుంచే డిమాండ్లు అధికంగా వస్తున్నాయని భారత రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ అన్నారు. పీఓకే ప్రజలు భారత్‌లో విలీనం అవుతారన్న విశ్వాసం తనకు ఉందన్నారు. కాశ్మీర్‌పై పాక్‌ప్రధాని ఇటీవలచేసిన వ్యాఖ్యల నేపథ్యంలో మీడియా ప్రశ్నలకు ఆయన స్పందించారు. కాశ్మీర్‌ను వాళ్ల ఎప్పుడైనా స్వాధీనంచేసుకోగలరా? పాక్ ఆక్రమిత కాశ్మీర్‌గురించి వాళ్ల ఆందోళన చెందాలి. అక్కడ దాడిచేసి ఆక్రమించుకునే అవసరం మనకు ఉండదని ఏడాదిన్నర క్రితమే చెప్పానన్నారు. ఎందుకంటే అక్కడ పరిస్థితులు మారుతున్నాయని, భారత్‌లో విలీనం కావాలని పాక్ ఆక్రమిత కాశ్మీర్‌ప్రజలే స్వయంగా డిమాండ్‌చేస్తున్నారని రాజ్‌నాథ్ పేర్కొన్నారు. పీఓకేకు సంబంధించి ప్రభుత్వం ఏదైనా ప్రణాళిక రూపొందించారా అన్న ప్రశ్నకు స్పందిస్తూ ఇంతకంటే ఎక్కువ చెప్పలేనని చెప్పకూడదని అన్నారు. ఏదేశంపైనా మనం దాడిచేయమని, ప్రపంచంలో ఏదేశంపైనా దాడిచేయడం ఇతర దేశాలనుంచి అంగుళం భూమిని కూడా ఆక్రమించుకునే లక్షణాలు భారత్‌కు లేవనిరాజ్‌నాథ్ అన్నారు. కానీ ఎవరైనా మనపై దాడిచేస్తే వాళ్లను మాత్రం వదిలేసే ప్రసక్తే లేదని పిఒకే విషయం పరంగా గతంలో ఇప్పుడూ కూడా అది మనదేననిమరోసారి స్పష్టంచేస్తున్నట్లు రక్షణమంత్రి చెప్పారు. భారత్‌లో విలీనం అవుతుందనే విశ్వాసం మాకుందన్నారు. హోలీ సందర్భంగా లడక్‌లోని లేహ్ సైనికస్థావరాన్ని రాజ్‌నాథ్‌సింగ్ సందర్శించారు. జవాన్లు ఇతర సీనియర్ సిబ్బందితో రక్షణమంత్రి ముచ్చటించారు. ఢిల్లీ మనదేశ రాజధాని అని ముంబయి మన ఆర్థికరాజధాని అని వీటిమాదిరిగానే లడక్ మన శౌర్యానికి రాజధాని అని అన్నారు. హోలీపండుగకోసం ఇక్కడికి రావడం తన జీవితంలోని అత్యంత సంతోషకరమైన క్షణాల్లో ఒకటని ఆనందం వ్యక్తంచేసారు.

## ప్రముఖ కవి అందెశ్రీని సత్కరించిన టిఎస్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 24:** రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణ గీత రచయిత అందెశ్రీ దంపతులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దంపతులు జూబ్లీహిల్స్‌లోని తమ నివాసంలో సన్మానించారు. ఆదివారం అందెశ్రీ దంపతులు సిఎం నివాసానికి వచ్చారు. ముఖ్యమంత్రి ఇరువురితో సమావేశమై యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. తర్వాత ముఖ్యమంత్రి దంపతులు ఆందెశ్రీ దంపతులను సన్మానించారు. అలాగే మరో సినీ గేయ రచయిత సుద్దాల అశోక్‌తేజ కూడా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిశారు. అశోక్‌తేజతో పాటు ఉస్తాద్ బిస్మిల్లాఖాన్ అవార్డు గ్రహీతలు అయిన అందె భాస్కర్(డప్పు వాయిద్యం),పేరిణీ నృత్య కళాకారులు పేరిణ రాజ్‌కుమార్ నాయక్‌లు కూడా ముఖ్యమంత్రిని మర్యాద పూర్వకంగా కలిశారు. అవార్డు గ్రహీతలను ముఖ్యమంత్రి రేవంత్ సన్మానించి అభినందించారు. ఈ సుద్దాల అశోక్‌తేజ తాను రచించిన పుస్తకాలు, అందె భాస్కర్ డప్పును ముఖ్యమంత్రికి బహూకరించారు.



ఆదివారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన అందెశ్రీ దంపతులను సన్మానించిన దృశ్యం

## తెలంగాణ రాష్ట్రంలో కొత్తవారికి ఛాన్స్.. కాంగ్రెస్‌లో 'తరం మార్పు'

### రేవంత్‌రెడ్డిది మాస్టర్‌మైండ్

### ఇదే పార్టీ విజయానికి సోపానం

### పార్టీ సీనియర్ నేత

### జైరాం రమేశ్ ఆసక్తికర వ్యాఖ్యలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 24:** కాంగ్రెస్‌లో ఎప్పటి నుంచో ఎదురుచూస్తున్న 'తరం మార్పు' ఇప్పుడు కనిపి స్తోందని, అందుకు తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డే ఉదాహరణ అని కాంగ్రెస్ సీనియర్ నేత, ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ అన్నారు. రేవంత్‌రెడ్డిది మాస్టర్ మైండ్ అని, ఇదే పార్టీ విజయా నికి సోపామన్నారు. కాంగ్రెస్‌లోకి కొత్తవారు వస్తున్నారని, వారిని రంగంలో నిలపడమే రాష్ట్రంలో కాంగ్రెస్ విజయానికి కారణ మన్నారు. రాజస్థాన్, మధ్యప్రదేశ్‌లోనూ తరం మార్పిడి మొదలైం దన్నారు. మిగిలిన రాష్ట్రాలు కూడా దీన్ని అనుసరిస్తాయ న్నారు. పార్టీ 70 యేళ్ల వ్యక్తుల నుంచి 50 ఏళ్ల వ్యక్తుల తరానికి వెళ్తోందన్నారు. పార్టీలోని అనుభవజ్ఞులకు కొత్త తరానికి మధ్య సమన్వయం అవసరమన్నారు. బిజెపికి ఇలాంటి సమస్యలు లేవని, ఆ పార్టీ ఇంకా చాలా రాష్ట్రాలలో ప్రారంభంలోనే ఉంద న్నారు. కాంగ్రెస్‌ను తీసి పారేయడం అంత సులభం కాదన్నారు. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పనిచేస్తుందన్నారు. పార్టీ మనుగడ కోసమే ఎన్నికల్లో పోటీ చేస్తుందని అందరూ భావించారని, కానీ తెలంగాణలో గెలిచి చూపించామన్నారు.

# ముదురుతున్న ఎస్‌ఐబి ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం

### మాజీమంత్రి, ఎంపి ప్రమేయం మేరకే ఈ దందా

### రేవంత్‌రెడ్డి సహా బిజెపి నేతలు, సెలబ్రిటీల ఫోన్‌లను

### ప్రణీత్‌రావు బృందం యేడాదిపైగా ట్యాపింగ్ : పోలీసులకు ఆధారాలు

### ప్రభాకర్‌రావు, రాధాకిషన్‌రావు, శ్రవణ్‌ల కోసం

### అమెరికా రాయబార కార్యాలయానికి సర్కారు లేఖ?

**హైదరాబాద్, మార్చి 24, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన ఎస్ఐబి ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం మరింత ముదురుతోంది. అప్పటి మంత్రితో పాటు ఓ ఎంపి ప్రమేయం మేరకు నాటి ప్రతిపక్ష నేత రేవంత్ రెడ్డి ఆయన సన్నిహితులు సహా బిజెపి నాయకులు, సెలబ్రటీల ఫోన్‌లను ప్రణీత్‌రావు బృందం ఏడాదికి పైగా ట్యాపింగ్ చేసినట్లు పశ్చిమ మండల పోలీసులకు కచ్చితమైన ఆధారాలు లభించాయని తెలిసింది. ఈ దందా నాటి ఎస్ఐబి బాస్ ప్రభాకర్ రావు ఆదేశాల మేరకు జరిగిందని పోలీ సులకు సాక్ష్యాలు లభించినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎస్ఐబి మాజీ బాస్ ప్రభాకర్‌రావుతో పాటు సిటీ టాస్క్‌ఫోర్స్ డిసిపిగా పనిచేసిన రాధాకిషన్ రావు, మీడియా అధినేత శ్రవణ్‌ల పేర్లను కూడా ఎఫ్ఐఆర్‌లో చేరుస్తూ పశ్చిమ మండల పోలీసులు నిర్ణయం తీసుకున్నారు. ఈ కేసులో మొదట ఎస్ఐబి మాజీ డిఎస్‌పి దుగ్యాల ప్రణీత్‌రావు అరెస్టవగా శనివారం రాత్రి సిటీ సెక్యూరిటీ వింగ్ అదనపు డిసిపి తిరుపతన్న, భూపాలపల్లి జిల్లా అదనపు ఎస్‌పి భుజంగరావులను అరెస్టు చేశారు. ఇదే కేసులో మరో రెండు మూడు రోజుల్లో ఇంకొందరు అరెస్టయ్యే అవకాశాలున్నాయని తెలిసింది. మరోవైపు అమెరికాలో వున్న ప్రభాకర్‌రావు, రాధాకి షన్ రావు, శ్రవణ్‌లను వెంటనే వెనక్కు రప్పించేందుకు లుకవుట్ నోటీసులు జారీచేయగా దీనిపై అమెరికా రాయబార కార్యాలయానికి లేఖ రాసేందుకు సర్కారు నిర్ణయించినట్లు తెలిసింది. కాగా ఇదే కేసులో మాజీ మంత్రి, ఎంపిల ప్రమేయంపై ఆధారాలు లభించడంతో వారికి ఉచ్చు బిగిస్తున్న పోలీసులు వీరిద్దరి పేర్లు కూడా ఎఫ్ఐఆర్ లో చేర్చేందుకు నిర్ణయించినట్లు తెలిసింది. పోలీసు శాఖలో పెనుదుమారం రేపిన ఎస్ఐబి ఫోన్ ట్యాపింగ్ ఉదంతం రాష్ట్రంలో రాజకీయ ప్రకంపనలు రేపుతున్నాయి. గత బిఆర్ఎస్ పాలనలో ప్రతిపక్ష నేతల ఫోన్‌లను పోలీసు శాఖ ట్యాపింగ్ చేస్తోందని అప్పటి ప్రతిపక్ష నేత ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహా మరికొందరు నాయకులు ఆరోపించడం తెలిసిందే. దీనిని అ ప్పట్లో మంత్రులుగా వున్న నేతలతో పాటు పోలీసు అధికారులు సైతం ఖండించారు. అయితే గత డిసెంబర్‌లో వెలువడిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తరువాత ఎస్ఐ బిలో రట్టయిన గోల్‌మాల్ వ్యవహారం ఇదంతా నిజమని తేలింది. ఎస్ఐబిలో కాల్ డేటా, హార్డ్ డిస్క్‌ల విధ్వంసం రెండు నెలల ఆలస్యంగా మార్చి మొదటి వారంలో వెలుగు చూడడం తెలిసిందే. దీనిపై మొదట అప్పట్లో ఎస్ఐబి డిఎస్‌పిగా వున్న ప్రణీత్‌రావుపై వేటు వేసి ఆయనను అరెస్టు చేసి కస్టడీలోకి తీసుకుని విచారించగా సంచ లన విషయాలు వెలుగుచూడసాగాయి. మొదట ఈ కేసును సాదాసీదాగానే విచారణాధికారులు భావించారు. అయితే ప్రణీత్‌రావు వెల్లడించిన విషయాలు పోలీసు అధికా రులను షాక్‌కు గురిచేశాయి. అతను ఇచ్చిన సమాచారం మేరకు సిటీ సెక్యూరిటీ వింగ్ అదనపు డిసిపి తిరుపతన్న, భూపాలపల్లి జిల్లా అదనపు ఎస్‌పి భుజంగరావులను పశ్చిమ మండల పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించగా మరిన్ని విషయాలు వెలుగు చూశాయి. ఈ ఇద్దరు అధికారులు ప్రణీత్‌రావుతో కలిసి ఏడాదికి పైగా అప్ప ట్లో ప్రతిపక్ష నేతగా వున్న రేవంత్ రెడ్డి, ఆయన సన్నిహితులతో పాటు కొందరు బిజెపి నేతల ఫోన్‌లను నిబంధనలకు విరుద్ధంగా ట్యాపింగ్ చేసినట్లు పోలీసులు గుర్తించారని తెలిసింది. దీని కారణంగానే రేవంత్ రెడ్డి సహా అప్పట్లో ప్రతిపక్ష నేతల కదలికలను గుర్తించి వారిని కట్టడి చేసేందుకు నాటి పాలకులు వ్యూహాలు రచించేవారని తెలిసింది.

ముఖ్యంగా అప్పట్లో జరిగిన ఉప ఎన్నికల సమయంలో బిజెపి నాయకుడి బంధువుల ఇంట్లో లభ్యమైన భారీ నగదు, కాంగ్రెస్ నేతల సన్నిహితుల వద్ద పట్టు బడ్డ డబ్బులకు ఫోన్ ట్యాపింగ్ కారణంగా పోలీసుల విచారణలో తేలిందని సమాచారం. రేవంత్ రెడ్డి ఆయన సన్నిహితులతో పాటు బిజెపి నేతల ఫోన్‌లను ట్యాపింగ్ చేసేందుకు వారి ఇళ్లకు సమీపంలోనే ప్రణీత్‌రావు బృందం ప్రత్యేకంగా ఒక కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకుని అక్రమంగా ఈ దందా సాగించినట్లు పోలీసులు గుర్తించి నట్లు తెలిసింది. మావోయిస్టు నేతలతో పాటు సంఘ విద్రోహకుల ఫోన్‌లను, హక్కుల సంఘాల నేతల ఫోన్‌లను మాత్రమే పోలీసులు ట్యాపింగ్ చేస్తుంటారు. ఎస్ఐబిలో తాజాగా వెలుగుచూసిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం ఇందుకు పూర్తిగా భిన్నంగా జరగడం పోలీసు శాఖలో తీవ్ర కలకలం రేపింది.

**ఎఫ్ఐఆర్‌లో ప్రభాకర్‌రావుసహా మరో ఇద్దరి పేర్లు**

ఇదిలావుండగా ఎస్ఐబిలో వెలుగుచూసిన ఫోన్ ట్యాపింగ్ దందా అంతా అప్పట్లో మంత్రిగా వున్న ఓ నాయకుడితో పాటు మరో ఎంపి సూచనల మేరకే జరిగిందని పోలీసుల విచారణలో తేలిందని సమాచారం. రాష్ట్రంలో ప్రతిపక్ష నేతల కదలికలను గుర్తించి వారిని కట్టడి చేసి, ఎన్నికల్లో విజయం సాధించేందుకు ఈ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారానికి మంత్రి, ఎంపి తెరలేపారని పోలీసుల విచారణలో తేలిందని సమాచారం. ఇందులో మీడియా అధినేత శ్రవణ్ పాత్ర కూడా వుందని, ఆయన సూచన ల మేరకే ఎవరి ఫోన్‌లను ట్యాపింగ్ చేయాలో ప్రణీత్‌రావు బృందం నిర్ణయించేదని పోలీసుల విచారణలో తేలిందని సమాచారం. ఇలా చేయడం నిబంధనలకు విరు ద్ధమని తెలిసినా నాటి ఎస్ఐబి బాస్ ప్రభాకర్‌రావు తన బృందం చేత ఈ చెత్తపనికి పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త
సోమవారం, 25 మార్చి, 2024



## వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరికలు


8లో

## టీడీపీలో చేరిన వైసీపీ శ్రేణులు


8లో

## ఎమ్మెల్యే అభ్యర్థులను ప్రకటించిన జనసేన


8లో

## మాడుగుల టీడీపీలో అసమ్మతి వెల్లువ

**హ్యాట్రిక్ దిశగా మాడుగుల వైఎస్సార్సీపీ అభ్యర్థి బూడి ముత్యాలనాయుడు**



అనకాపల్లి, మార్చి 24, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా మాడుగుల నియోజకవర్గం టీడీపీ అభ్యర్థిగా టీడీపీ అధిష్టానం పైలా ప్రసాదరావును ప్రకటించడంతో నియోజకవర్గం టీడీపీలో తీవ్రంగా అసమ్మతి వెల్లువెత్తుతు న్నాయి. అభ్యర్థిగా గవిరెడ్డి రామానాయుడుని ప్రక టించాలని కోరుతూ అభిమానులు కార్యకర్తలు ర్యాలీని నిర్వహించడం విదితమే నియోజక వర్గంలో టీడీపీ పైలా, గవిరెడ్డి, పివిజి వర్గాలుగా విడిపోవడంతో టీడీపీ గెలవడం కష్టమే అని భావి స్తున్నారు. దానికి తోడు టీడీపీ అధిష్టానం అభ్యర్థిగా స్థానికేతరుడు అయిన పైలాను ప్రకటించడంతో మరింతగా నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. కాబట్టి మరలా మాడుగులలో వైఎస్సార్సీపీ జెండా మిగతా 8లో

## సిరట్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమావేశం

**ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే అభ్యర్థి గుడివాడ అమర్నాథ్**


8లో

## తుమ్మపాలలో వైసీపీకి షాక్

**200 మంది జనసేనలో చేరిక..**


10లో

## లైసెన్స్‌లేని ఫైర్ ఆర్మ్స్ తుపాకీలు స్వాధీనం 10లో

## బండారుకు స్వల్ప అస్వస్థత



విశాఖ ఆసుపత్రిలో చేర్పించిన కుటుంబ సభ్యులు

8లో

## ముంబై నుంచి విశాఖకు ఇ-సిగరెట్లు

**ఇ-సిగరెట్లతో మత్తు కలిగించే నికోటిన్ - మీరా కలెక్షన్, డేజావు క్లాత్ షోరూంల్లో పోలీసుల దాడులు -సుమారు రూ.22 లక్షల విలువైన ఇ-సిగరెట్లు స్వాధీనం -ఇద్దరు అరెస్ట్**



10లో

## భీమిలి సీటు జనసేనకే కేటాయించాలి


8లో

# నేడే హోలి


8లో

## బీజేపీ అభ్యర్థులు వీరే



విశాఖపట్నం, మార్చి 24 ప్రభాతవార్త

రానున్న ఎన్నికల్లో పోటీచేసేందుకు లోక్‌సభ, శాసనసభ అభ్యర్థుల జాబితాను ఆదివారం బీజేపీ విదుదల చేసింది. టీడీపీ, జనసేనతో పొత్తులో భాగంగా భాజపాకు 6లోక్‌సభ, 10 అసెంబ్లీ స్థానాలు కేటాయించారు. ఈ నేపథ్యంలో ఆ పార్టీ తరుపున పోటీ చేసే ఎంపీ,ఎమ్మెల్యే అభ్యర్థులు అధిష్టానం ప్రకటించింది. లోక్‌సభకు అరుకు.. కొత్తపల్లి గీత, అనకాపల్లి ..సీఎం రమేష్‌కు అసెంబ్లీ కోసం విశాఖ ఉత్తరం పి.విష్ణుకుమార్‌రాజుకు ప్రకటించారు.

## పదవి అంటే అధికార పెత్తనం కాదు.. స్వచ్ఛమైన ప్రజాసేవ : అవంతి



8లో

## టీడీపీలో అసంతృప్తి మంటలు

**గవిరెడ్డికి టిక్కెట్ కేటాయించాలని నిరసనలు**


10లో

## రాజాధిరాజ వాహనంపై కళ్యాణ వెంకటేశ్వరుడు 11లో

## అధికారమే లక్ష్యంగా టీడీపీ, జనసేన పార్టీ శ్రేణులు కృషి చేయాలి


11లో

## బ్రాండిక్స్ ఇండియా అపెరల్ సిటీ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం



**ఆరోగ్య కార్యక్రమం కింద 250 మందికి పైగా పరీక్షలు**


8లో

## మంచిర్యాలలో వైభవ్ జ్యూయలర్స్ గొప్ప ప్రారంభం



8లో

## వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో పెరుగుతున్న చేరికలు

విశాఖపట్నం, మార్చి 24, ప్రభాతవార్త

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరికలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ఇందులో భాగంగా గాజువాక ప్రాంతానికి చెందిన పలువురు జనసేన పార్టీకి యువకులు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. మిందిలోని అమర్నాథ్ గృహంలో గాజువాక నియోజకవర్గం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అమర్నాథ్ సమక్షంలో పార్టీలో చేరారు. యువకుడు అమర్నాథ్ నాయకత్వంలో పనిచేయడానికి ఇష్టపడి పార్టీలో చేరామనీ కార్యకర్తలు చెప్పారు. పార్టీ విజయానికి కృషి చేస్తామని భోరోసా ఇచ్చారు.

## టిడిపిలో చేరుతున్న వైసీపీ శ్రేణులు

విశాఖపట్నం, మార్చి 24, ప్రభాతవార్త

నర్సీపట్నం రూరల్ మండలంలోని గురందోరపాలెం పంచాయితీ నుంచి ముమ్మిన అప్పారావు (విశాఖ డెయిరీ పాల సెక్రటరీ) ముమ్మిన రమేష్ వేపాడ అర్జున్ (మాజీ ఉపసర్పంచ్) వేపాడ అర్జున్ (మాజీ ఉపసర్పంచ్)వేపాడు చందు (వైసీపీ యూత్ లీడర్)తో పాటు మొత్తం 20కుటుంబాలు వైసీపీన వీడీ టిడిపిలో చేరాయి. టిడిపి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మాజీ మంత్రి అయ్యన్న పాత్రు డు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్, ఈ కార్యక్రమంలో లాలం శ్రీరంగస్వామి, సుకల రమణమ్మ బోలెం రాంప్రసాద్ ఈర్లె రాజబాబు చెట్టుపల్లి సర్పంచ్ సూరిబాబు పాల్గొన్నారు.

## మాడుగుల టీడీపీలో అసమ్మతి వెల్లువ

7వ పేజీ తరువాయి..

ఎగురవేయనున్నట్లు విశ్వసనీయ వర్గాల అంచనా ఏది ఏమైన మాడుగుల నియోజకవర్గం సమస్య టీడీపీ అధిష్టానానికి తలలో నాలుకగా మారింది. ఒకవైపు బూడి ముత్యాల నాయుడు చేసిన అభివృద్ధి పనులు వైసీపీకి అనుకూలంగా వుంది దానికితోడు టీడీపీ వెల్లువెత్తుతున్న అసమ్మతి సెగ వైసీపీకి మరింత అనుకూలంగా మారింది ఏది ఏమైనా ఎలా చూసుకున్నా వైసీపీ విజయం ఖాయమైనట్లు కనిపిస్తుంది. బూడి ముత్యాలనాయుడు హాట్రిక్ సాధించడం ఖాయం.

## బ్రాండిక్స్ ఇండియా అపెరల్ సిటీ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

విశాఖపట్నం, మార్చి 24, ప్రభాతవార్త

బ్రాండిక్స్ ఇండియా అపెరల్ సిటీ (బీఐఏసీ) తన ముఖ్యమైన సామాజిక ఆరోగ్య సంరక్షణ కార్యక్రమం ద్వారా నేడిక్కడ నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి 300మంది హాజరు కాగా 275మందికి కంటిచూపు పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఉచిత కంటి వైద్య శిబిరంలో 155కిఉచిత అద్దాలను అందించి మిగతా 83మందికి మందులు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా 30మందికి కేటరాక్ట్ సర్జరీ చేయించుకోవాల్సిందిగా వైద్యులు సూచించారు ఈకార్యక్రమంలో వచ్చినవారికి మజ్జిగ ఫలహారాలు భోజనం సదుపాయం కల్పించడం జరిగింది. ఈసందర్భంగా బ్రాండిక్స్ ఇండియా అపెరల్ సిటీ ఇండియా పార్ట్నర్ దొరస్వామి ఈ కార్యక్రమం గురించి మాట్లాడుతూ బ్రాండిక్స్ ఇండియా ముఖ్య మైన సామాజిక ఆరోగ్య సంరక్షణ కార్యక్రమం బ్రాండిక్స్ ఉచిత కంటి వైద్య శిబిరాల ద్వారా స్థానిక ప్రజల ఆరోగ్య సంరక్షణకు అండగా నిలవాలన్నదే ఈకార్యక్రమం లక్ష్యం అని అన్నారు.

## వైభవ్ జ్యూయలర్స్ ఇప్పుడు మన మంచిర్యాలలో...గొప్ప ప్రారంభం

విశాఖపట్నం, మార్చి 24, ప్రభాతవార్త

కోస్తా ఆంధ్రా తెలంగాణలో ప్రముఖ ప్రాధాన్యత కలిగి వినియోగదారుల ఆదరాభిమానలతో విశాఖ, గాజువాక, గోపాలపట్నం అనకాపల్లి, కాకినాడ, రాజమహేంద్రవరం, తుని పార్వతీపురం బొబ్బిలి శ్రీకాకుళం, విజయనగరం రాజాం దిల్షుక్నగర్ ఎ ఎస్ రావ్నగర్, హైదరాబాద్లలో మొత్తం 14బ్రాంచీ లతో వైభవ్ జ్యూయలర్స ప్రసిద్ధి పొందింది ఉత్తమ నాణ్యత మరియు అనువైన ధరలతో విభిన్న డిజైన్లలో బంగారు ఆభరణాలు వజ్రాభరణములు, ప్లాటినం, రత్నాలు వెండి ఆభరణములు, పూజా వస్తువులుతో అసంఖ్యాక ఆభరణాల శ్రేణి కలిగి, అసాధారణ అమ్మకాలతో కస్టమర్ల ఆమోదం పొందిన విషయం విదితమే ఆదివారం మంచిర్యాల శ్రీవెంకటేశ్వర థియోటర్ ఎదురుగా గంగారెడ్డి రోడ్లో వైభవ్ జ్యూయలర్ 15వ షోరూమ్ను విశిష్ట అతిథులు డా.విష్ణువర్ధనరావు సర్వోదయ నర్సింగ్ హోమ్ ప్రారంభించారు. తోగరు సుధాకర కెమిస్ట్ అండ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు,ఎండి వెంకటేశ్వర షాపింగ్ మాల్ నల్లా వెంకటనారాయణ జ్యోతిని వెలిగించారు ప్రధమ కొనుగోలు దారుడు గుర్రల శ్రీధర్, ఎమ్ డి అంజనీపుత్రు రియల్ ఎస్టేట్ ప్రైవేట్ లిమిటెడ్ వైభవ్ సంస్థల సి ఎమ్ డి భారతమల్లికా రత్నకుమారి గ్రంధి, సిఓఓ గొంట్ల రాఖాల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సింధూరి వెంకటేష్ అమరేంద్ర గ్రంధి, ఎండి వైభవ్ జ్యూయలర్స్ ఏటూరు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు. ఈసందర్భంగా విశిష్ట అతిధులు మాట్లాడు తూ కోస్తా ఆంధ్రా తెంగాణలో సుపరిచితమైన విస్తృతమైన శ్రేణి అద్భుతమైన మంచి డిజైన్స్ మంచి ప్రెస్తో 916 హాల్ మార్క్డ్ 22 క్యారెట్ల బంగారం ధరలో ఆభరణాలను ఇప్పుడు మంచిర్యాల చుట్టు ప్రక్కల ఉన్న వినియోగదారులకు అందించడం శుభపరిణామమని అభినందనీయమని ప్రశంసిం చారు. ఈసందర్భంగా భారత మల్లికా రత్న కుమారి మాట్లాడుతూ వినియోగదారులకు అద్భుత శ్రేణి షాపింగ్ అనుభవంతో పాటు విస్తృత శ్రేణిలో 916 హాల్మార్క్డ్ బంగారు ఆభరణాలు సర్టిఫైడ్ డైమండ్స్ ఫైన్ జ్యూయలరీ 925 స్వచ్ఛత కలిగి 100శాతం తిరిగి కొనుగోలు హామీ గల స్టెర్లింగ్ సిల్వర్ వస్తువులను సాధారణ వెండి వస్తువులు, జ్యూయలరీ అందించాలనే ఉద్దేశంతో నేడు తమ వైభవ్ జ్యూలరీ 15వ షోరూమ్ను మంచి డిజైన్ మంచి ప్రెస్తో మంచిర్యాలలో ప్రారంభించారు. ప్రారంభోత్సవ కానుకగా సాధారణ బంగారు ఆభరణములపై తరుగు కేవలం 9శాతం స్టోన్ స్టడెడ్ ఏంటిక్ జ్యూయలరీ పై గ్రాముకు రూ. 150 వరకు తగ్గింపు వివిఎస్ ఈఎఫ్ నాణ్యత గల డైమండ్స్ ప్రత్యేక ధర రూ. 60,000 క్యారెట్కు సాధారణ వెండి వస్తువులను తయారీ చార్జీలు లేకుండా తమ మంచిర్యాల షోరూమ్లో అందిస్తున్నా మని వినియోగదారులు తమ సేవలను వినియోగించుకోవాలని తెలిపారు. ఈసందర్భంగా జరిగిన మంచిర్యాల గురించి తెలుసుకుందా కాంటెస్ట్ డ్రాలో గెలుపొందిన 10మంది విజేతలు ఒక్కొక్కరికి 1(గ్రాము 22క్యారెట్ బంగారు కాయిన్)లను అందజేస్తారు అని తెలిపారు.

## భీమిలి సీటు జనసేనకే కేటాయించాలి

విశాఖపట్నం, మార్చి 24, ప్రభాతవార్త

భీమిలి సీటు జనసేనకే కేటాయించాలని ఆ పార్టీ భీమిలి నియోజకవర్గం కార్యదర్శి బసవ వెంకట కృష్ణయ్య కోరారు. ఈమేరకు ఆదివారం నగరంలోని డాబాగార్డెన్స్ విజెఎఫ్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జనసేన టీడీపీ, బీజేపీ ఉమ్మడి అభ్యర్థిగా భీమిలికి జనసేన పార్టీ ఇంచార్జి సందీప్ పంచకర్లను ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. ఈమేరకు తమ పార్టీ అధినేత పవన్కళ్యాణ్కి వినతి పత్రం పంపించామని తెలిపారు. భీమిలిలో 5ఏళ్ళుగా జనసేన పార్టీని బలో పేతం చేస్తూ ప్రజల్లోకి కష్టపడిన పంచకర్ల సందీప్ పార్టీ కోసం చాలా కష్టపడ్డారన్నారు అధికార పార్టీ చేసిన ప్రతి తప్పిదాన్ని తాము మొదటి నుండి ప్రశ్నిస్తూ ప్రజల్లో జనసేన పార్టీపై చైతన్యం తీసుకొచ్చా మని తెలిపారు. టీడీపీ బీజేపీ పార్టీలు ఈ సీటుపై పునరాలోచన చేయాలని కోరుతున్నామన్నారు. వేరేట్లుగా నియోజకవర్గంలో పనిచేసే వారిని కూటమి గుర్తించాలన్నారు. మాజీ మంత్రి గంటా శ్రీనివాస రావు టికెట్ ఇవ్వడంపై జనసేన నేతలు తాము విముఖతతో ఉన్నామన్నారు. సమావేశంలో భీమిలి నియోజకవర్గం జనసేన వార్డుల నాయకులు ఎస్ శంకర్రెడ్డి, పిరమిడ, బి రామకృష్ణ రాజు, ఎస్ శ్రీనివాస్ డి శివ, జనసేన నాయకులు, జనసైనికులు వీరమహిళలు పాల్గొన్నారు.

## సిరట్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ముఖ్య నాయకులు,కార్యకర్తలతో సమావేశం

విశాఖపట్నం, మార్చి 24, ప్రభాతవార్త

గాజువాక 72వ వార్డులో వార్డు అధ్యక్షుడు సిరట్ల శ్రీనివాస్ (వాసు) ఆధ్వర్యంలో వార్డు వైఎస్సార్ కార్యాలయంలో ముఖ్య నాయకులు, ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా గాజువాక సమన్వయకర్త గాజువాక ఎమ్మెల్యే అభ్యర్థి గుడివాడ అమర్నాథ్ పాల్గొన్నారు. ఈసందర్భంగా అమర్నాథ్ మాట్లాడుతూ జగన్మోహన్రెడ్డి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని సంక్షేమానికి పెద్దపీట వేసారని చెబుతూ గాజువాకలో కూడా శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి ఆధ్వర్యంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని సంక్షేమా నికి పెద్దపీట వేసారని చెబుతూ గాజువాకలో కూడా శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి ఆధ్వర్యంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యు లు చింతల పూడి వెంకటరామయ్య మాజీ శాసన సభ్యులు, తిప్పల గురుమూర్తి, ప్రధాన కార్యదర్శి తిప్పల దేవన్రెడ్డి వార్డులో ఉన్న వివిధ హోదాల్లో ఉన్న వైఎస్ఆర్సీపీ ముఖ్య నాయకులు, సచివాలయం కన్వీనర్లు మహిళా నాయకులు ముఖ్య నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బండారుకు స్వల్ప అస్వస్థత

విశాఖపట్నం, మార్చి 24, ప్రభాతవార్త

మాజీ మంత్రి టీడీపీ సీనియర్ నేత బండారు సత్యనారాయణ మూర్తి ఆదివారం స్వల్పఅస్వస్థతకు గురయ్యారు. ఆయన్ను నగరంలోని ఆయుష్మాన్భవ ఆసుపత్రికి కుటుంబ సభ్యులు తరలించారు. బండారుకు హైబీపీ వచ్చిందని ఈసీజీలో కూడా స్వల్ప మార్పులున్నాయని చికిత్స చేసిన వైద్యులు చెబుతున్నారు. విశ్రాంతి తీసుకుంటే సరిపోతుందని తెలిసింది ఇదిలా ఉంటే బండారు సత్యనారాయణ మూర్తి వచ్చే ఎన్నికల్లో పెందుర్తి ఎమ్మెల్యే టికెట్ ఆశించారు. అయితే పొత్తులో భాగంగా అక్కడ మాజీ ఎమ్మెల్యే పంచకర్ల రమేష్బాబు జనసేన తరఫున బరిలో దింపాల్సి వచ్చింది. ఈక్రమంలో బండారు కొన్నాళ్లుగా ఆందోళన చెందుతూ వచ్చారు. ఆయన తీవ్ర ఒత్తిడికి గురయ్యారని బండారు అనుచరులు చెబుతున్నారు.

## ఎన్నికల అభ్యర్థులను ప్రకటించిన జనసేన

విశాఖపట్నం, మార్చి 24 ప్రభాతవార్త

జనసేన పార్టీ 18 నియోజకవర్గాలకు అభ్యర్థులను ఆదివారం అధికారకంగా ప్రకటించింది. బీజేపీ, టీడీపీ పొత్తులో భాగంగా ఆ పార్టీకి 21 అసెంబ్లీ, రెండు లోక్సభ స్థానాలను కేటాయించారు. అసెంబ్లీకి అనకాపల్లి కొణతాల రామకృష్ణ, యలమంచిలి నియోజకవర్గానికి సుందరపు విజయకుమార్ను పెందుర్తి నియోజకవర్గానికి పంచకర్ల రమేష్బాబును నియమిస్తున్నట్లు జనసేన పార్టీ అధికారకంగా ప్రకటించిం ది. దక్షిణ నియోజకవర్గం అభ్యర్థిని పెండింగ్లో పెట్టారు.

## నేడే హోలీ..

విశాఖపట్నం, మార్చి 24 ప్రభాతవార్త

మనదేశంలో కులమత బేధం లేకుండా అందరు ఆనందంగా జరుపుకొనే పండుగలలో హోలీకూడా ఒకటి..హోలీ అంటే అందరికి సరదా... హోలీ పండుగకు చాలా ప్రత్యేకత ఉంది. ఊరు వాడలు హోలీ సంబరాల కోసం నేడు అందరూ సిద్ధం అవుతున్నారు. హోలిని రకరకాల రంగులతో జరుపుకోవడం అందరు చేసే ఉంటారు. హోలీ పండుగ గురించి అనేక కథలు ప్రచారంలో ఉన్నాయి. ప్రతి ఏడాది ఈ పండుగను ఫాల్గుణ శుద్ధ పౌర్ణమిరోజు జరుపుకుంటారు. పురాణాలలో ఈ పండుగ గురించి అనేక కథలు కూడా ఉన్నాయి.

### హోలి ఏం చెప్తుందంటే....

హోలీ చేసుకోవడం అంటే రంగులు చల్లుకొని ఆనందంగా గడపడం కాదు జీవితాన్ని రంగులమయం చేసుకోవడం. ఒకరితో ఒకరు కలిసి సంతోషంగా బతుకును పంచుకోవడం. ఇంద్రధనస్సులో ఏడురంగులు ఎలా కలిసి ఉంటాయో అలా ఐక్యమత్యంతో కలిసి ఉండాలన్న సందేశం ఇస్తుంది ఈ పండుగ.

### కామదహనం....

పార్వతీదేవి తన తండ్రి చేస్తున్న యజ్ఞానికి వెళ్లి అవమానానికి గురవుతుంది.ఆ బాధతో ఆదే యజ్ఞంలో పడి ఆత్మహత్య చేసుకుంటుంది. భార్య మరణాన్ని తట్టుకోలేక శివుడు కాళభైరవుడిని సృష్టిస్తాడు. అతడు దక్షయజ్ఞాన్ని నాశినం చేస్తాడు.భార్య వియోగాన్ని తట్టుకోలేని శివుడు ఘోరతపస్సు చేస్తుంటాడు దాంతో రాక్షసులకు ఎదురులేకుండా పోతుంది. వాళ్ల ఆగడాలకు భయపడిన దేవతలు శివుడి తపస్సుకు భంగం కలిగించాలనుకుంటారు. మన్మధుడితో అతడిపై పూలబాణాలు వేయిస్తారు. ఆ బాణాల వల్ల తన తపస్సుకు భంగం కలగడంతో శివుడు కోపంతో మూడవ కన్ను తెరచి మన్మధుడ్ని బూడిదచేస్తాడు. మన్మధుడి భార్య రతీదేవీ ప్రార్థించడంతో ఆమెకు మాత్రమే కనపేలా వరం ఇస్తాడు. అందుకే హోలీ ముందురోజు మంటలు వేసి కాముడి పున్నమి చేస్తారు.

### ప్రహ్లోదుడు...

హిరణ్యకశివుడు, శివుడి గురించి తపస్సు చేసి పగలు, రాత్రి ఇంటి లోపల ఇంటి బయట భూమిపైన ఆకాశంలో మనుషుల చేత జంతువుల వల్ల ఆస్త్రశస్త్రాలతో చావు లేకుండా వరాన్ని పొందుతాడు. అతడి కుమారుడు ప్రహ్లోదుడు విష్ణుభక్తుడు. ఎంత చెప్పినా విష్ణువును ఆరాధించడం మానడు, దాంతో కొడుకును చంపడానికి అనేక సార్లు ప్రయత్నిస్తాడు హిరణకశివుడు, కానీ కుదరదు. తన సోదరి హోలిక ఒడిలోకూర్చోబెట్టి మంటల్లో ప్రహ్లోదుడిని తగలబెడతాడు. అయితే విష్ణుమాయ వల్ల ప్రహ్లోదుడు మంటల్లోంచి కాలకుండా బయటపడితే హోలిక చనిపోతుంది. హోలిక గుర్తుగా హోలీ చేస్తారని ప్రచారంలో ఉంది.

### హోలిక .....

కృతయుగంలో రఘునాధుడనే రాజు ఉండేవాడు. అతడు సూర్యవంశానికి చెందినవాడు. అతడి పాలనలో ప్రజలు సుఖసంతోషాలతో జీవించేవాళ్లు, అయితే హోలిక అనే రాక్షసి పసిపిల్లలను బాధపెడుతూ ఉండేది. ప్రజలందరూ రఘునాధుడికి ఈ విషయం చెప్పి కాపాడమని అడుగుతారు. అప్పుడు అక్కడే ఉన్న నారదుడు హోలికను పూజించమని అలా పూజిస్తే పిల్లల్ని ఏమీ చేయదని చెప్పాడు. అప్పటి నుంచి పాల్గులు పూర్ణిమరోజు హోలికను పూజించడం అక్కడి ప్రజలు మొదలు పెట్టారు. అయితే కాలక్రమంలో పగలు రాత్రుళ్ల మాత్రమే హోలికను పూజించాలన్న ఆనవాయితీ ఏర్పడింది. ఆలా హోలిక పూజ వాడుకలోకి వచ్చిందని చెప్పారు.

### రాధ కృష్ణుడు.....

హోలి పండుగకు సంబంధించిన మరో కథ రాధా కష్ణులది. కృష్ణుడు తన శరీరం రంగుకు రాధ రంగుకుతేడా ఉందని తల్లి దేవకీని అడుతుతాడు దేవకి నువ్వు రాధ ముఖానికి రంగు పుయ్యి అని చెప్పుంది. కృష్ణుడు రాధ ముఖానికి రంగు పూయాలని నిర్ణయింకుంటారు. బృందావనంలో రాధ, గోపికలు,కృష్ణుడు ఒకరిపై మరొకరు రంగులు చల్లుకుంటూ హోలీ ఆడినట్లు పురాణాల్లో ఉంది.

### ఆరోగ్యం ...

హోలీ రోజు రంగులు చల్లుకొని ఆ నీళ్లతో తడిసి ముద్దవుతారు. అవన్నీ పోవాలంటే పరిశు భ్రం గాస్నానం చేయాల్సిందే. అందుకే హోలీ శరీర శుద్ధికి సంబంధించిన పండుగ.వీధుల్లో తిరుగుతూ ఒకరిపై ఒకరిపై ఒకరు సరదాగా సంతోషంగా రంగునీళ్లు పోసుకుంటారు. ఉత్సాహంగా అందరూ ఒకచోటచేరి హోలీ జరుపుకుంటారు. హోలీ ఆడటం వల్ల మానసిక శారీరక వ్యాయామం లభిస్తుంది. ఈ పండుగతో చలికాలం వెళ్లిపోయి. ఎండాకాలం మొదలవుతుంది. ఉష్ణోగ్రతల్లో వచ్చే మార్పునుచర్మం తట్టుకోవడానికి అవసరమైన ఔషదాన్ని ఈ రంగులు ఇస్తాయి.

## పదవి అంటే అధికార పెత్తనం కాదు -స్వచ్ఛమైన ప్రజాసేవ

### భీమిలిలో చేసి చూపి నిరూపించిన మొట్టమొదటి నాయకుడు : భీమిలి ఎమ్మెల్యే అభ్యర్థి ముత్తంశెట్టి

విశాఖపట్నం, మార్చి 24, ప్రభాతవార్త

అవంతి రాజకీయ బాట ఎప్పుడూ ప్రజా హితమే ప్రజాశ్రేయస్సే అంటూ ప్రజలు కోసం వారికి మంచి చేయడానికి ఆహర్నిశలు శ్రమిస్తామనే లక్ష్యంతో 7వ రోజు కూడా గెలుపే లక్ష్యంగా ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్న ముత్తంశెట్టి శ్రీనివాసరావు భీమిలిలో ఎవరు పోటీ చేసినా ప్రత్యర్థి ఎవరైనా సరే మేమంతా ఓటు వేసేది ఫ్యాన్ గుర్తుపై గెలిపించేది నిరంతరం ప్రజా సేవకుడైన ముత్తంశెట్టి నే అంటూ తమ మనసులో ఉన్న మాటను సందోషంతో బయట పెట్టిన సేవా నగర్ దేవి నగర్ ప్రాంతవాసులు 7వ రోజు ఎన్నికలు ప్రచారంలో భాగంగా భీమిలి నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాసరావు కార్పొరేటర్ ప్రియాంక ముఖ్య అతిధులుగా వార్డు ప్రెసిడెంట్ బొట్టా అప్పలరాజు, ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచార కార్యక్రమం 6వ వార్డు సేవా నగర్దేవా నగర్ ఘనంగా నిర్వహించడం జరిగింది. ప్రచార కార్యక్రమంకి విచ్చేసిన ముత్తంశెట్టి శ్రీనివాసరావు, 6వ వార్డు నాయకులు ఘనంగా సాదర స్వాగతం పలకడం జరిగింది. ఈ 5ఏళ్లలో వైసీపీ ప్రభుత్వంలో జగనన్న పాలనపై మీ అభిప్రాయం తెలుపమని ప్రజలను ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఇచ్చిన మాట ప్రకారం మాట తప్పకుండా మడం తిప్పకుండా ఆసరా తమ ఖాతాల్లో జమ చేసినందుకు సంతోషంతో ప్రజలు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డిని భీమిలి ఎమ్మెల్యేగా మిమ్మల్ని అఖండ మెజారిటీతో గెలిపించకుంటామని జై జగన్ జై అవంతి అంటూ నినాదాలతో హోరెత్తించి మళ్ళీ జగనన్నే రావాలి భీమిలిలో మీరే కావాలి అప్పడే మా బ్రతుకులు మారాలి అంటూ హర్షం వ్యక్తం చేసారు. ప్రచారంలో భాగంగా 6వ వార్డు కార్పొరేటర్ డా.ముత్తంశెట్టి ప్రియాంక మాట్లాడుతూ గత ప్రభుత్వాలు పాలనలో ఏ పథకం కావాలన్నా కాళ్లు అరిగేలా ప్రభుత్వ అధికారులు కార్యాలయాలు చుట్టూ తిరిగే పరిస్థితి మార్చి కులం మతం ప్రాంతం పార్టీ చూడకుండా పైసా లంచం లేకుండా వివక్ష చూపకుండా మీ గడప దగ్గరకు ప్రతీ పథకం వాలంటీర్లు ద్వారా అందించిన సంక్షేమ పాలన మీకు మళ్ళీ కావాలి అంటే రాబోయే ఎన్నికల్లో భీమిలిలో ఫ్యాన్ గుర్తుపై ఓటేసి అవంతిని విశాఖ ఎంపీగా బొత్సా ఝాన్సిని అఖండ మెజారిటీతో గెలిపించాలని ఓటును అర్థించారు. ఈకార్యక్రమంను ఉద్దేశించి మాట్లాడుతూ జగనన్న పాలన జనరంజకం గా ఉందని ఆయన పాలనకు ప్రజలు జేజేలు పలుకుతున్నారని దానికి ప్రధాన కారణం మేనిఫెస్టో హామీల్లో 99.5శాతం అమలు చేసి నిబద్ధత చాటుకున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి అని అందించే ఈ సంక్షేమ పథకాలు కూడా అర్హతే ప్రామాణికంగా పారదర్శకంగా సంతృప్తి చాటుకున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి అని అందించే ఆ సంక్షేమ పథకాలు కూడా అర్హతే ప్రామాణికంగా పారదర్శకంగా సంతృప్తి స్థాయిలో అందించడం ఆయన ధ్యేయం అని ఆయన ఈ నాలుగున్నర ఏళ్ళలో 99.5 శాతం అర్హత ఉన్న ప్రతీఒక్కరికీ పథకాలు అందించిన జగనన్న కు సంతృప్తి లేదు ఇంకా పథకం అందని ఒక్కరైనా ఉన్నారేమో అనే ఆలోచనతో జగనన్న సురక్ష, జగనన్న ఎందుకు కావాలి జగనన్నే భవిష్యత్తు అనే నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి గడపగడపకు వెళ్లి ప్రజలు సమస్యలు తెలుసుకుని తక్షణ పరిష్కారం చేయడం జరిగిందని జగనన్న పాలనలో డిబిటీ నాన్ డిబిటీ రూపంలో పేదలకు రూ.5కోట్లు 80లక్షల కోట్ల మేర పాలనను వికేంద్రీకరణ ద్వారా ఇంటి గుమ్మం వద్దకే సేవలన్నీ అందిస్తూ సామాజిక న్యాయానికి పెద్దపీట వేసి విప్లవాత్మక సంస్కరణలుతో ప్రగతి పథంలో ప్రతీ గ్రామంలో వార్డులలో సుపరిపాలనతో అగ్రభాగాన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని నిలబెట్టిన గొప్ప నాయకులు జగనన్న అన్ని ఆయన పాలన కోసం మనం చెప్పుకోవడం విదితమే అయిన ఆయన పాలనను పక్క రాష్ట్రాల ముఖ్యమంత్రులు సైతం అనుసరించేలా చేసారని, దేశ ప్రధాని మంత్రి మోదీ సైతం మెచ్చు కోవడం జరిగింది. అని, ప్రజలకు మంచి చేయడానికి కావల్సింది పెద్ద వయసు అనుభవం కాదు పెద్ద మనసు ఉండాలని అది జగనన్నకు ఉందని తండ్రి సంపాదించిన ఆస్తులకు వారసులు ఉన్న ఈరోజుల్లో తండ్రి ప్రజా పాలన ఆశయాలకు అనుగుణంగా సేవా వారసత్వం పునతిపుచ్చుకున్న గొప్ప నాయకుడు జగనన్న అని కరోనా సమయంలో కూడా ఇచ్చిన మాటకు కట్టుబడి పథకాలు అందించారని మహిళలు సాధికారికతతో మహిళలకు పెద్దపీట వేసారని రాబోయే ఎన్నికల్లో మీరంతా ఆయన పక్షాణ నిలబడి ఫ్యాన్ గుర్తు పై ఓటేసి ఆయన్ని గెలిపించాలని జగనన్న ముఖ్యమంత్రి అవ్వాలి అంటే భీమిలిలో నన్ను ఎమ్మెల్యేగా గెలిపించాలని మరో ఓటు మన విశాఖ జిల్లా ఎంపి అభ్యర్థి బొత్సా ఝాన్సిని అఖండ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.ఈ ప్రచార కార్యక్రమంలో 6వ వార్డు కార్పొరేటర్ డా.ముత్తంశెట్టి ప్రియాంక భీమిలి నియోజకవర్గం వైసీపీ నాయకులు శ్రావణ్కుమార్, 6వ వార్డు వైసీపీ శ్రేణులు ఆయా ఆయా పదవుల్లో ఉన్నవారు సచివాలయం కన్వీనర్లు గృహసారధులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ట్యాంకర్ను ఢీకొన్న ద్విచక్ర వాహనం

### లా కాలేజీ సమీపంలో ఘటన.. యువకుడు మృతి

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)




ట్యాంకర్ను ఢీకొన్న ద్విచక్ర వాహనం ఢీకొన్న ఘటనలో ఓ యువకుడు మృతి చెందాడు. ఈ ఘటన పీఎంపాలెం న్యాయ కళాశాల కూడలికి జరిగింది. సాయిప్రియ లే అవుట్కు చెందిన కొండల జస్వంత్(22) జిమ్ ట్రైనర్గా పని చేస్తున్నాడు. ఈ మేరకు ఆదివారం తెల్లవారు జామున 4.30గం.కు ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తూ ట్యాంకర్ను ఢీకొన్నాడు. ఈ ఘటనలో జస్వంత్ తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పిఎంపాలెం ట్రాఫిక్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొన్నారు. మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం కేజీహెచ్ మార్చురీకి తరలించారు. ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు.

## పెను ప్రకంపనలు రేపుతున్న డ్రగ్స్ వ్యవహారం

### మూలపేటలో నాలుగు రోజులుగా నిలిచిపోయిన బస్సులో కీలక డాక్యుమెంట్లు..?-బస్సును సీబీఐకి ఎందుకు అప్పగించలేదు..! -డ్రగ్స్ కేసులో అనేక అనుమానాలు.. -కీలకంగా మారనున్న నార్కోటిక్ ల్యాబ్ సర్టిఫికేట్

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



రాష్ట్ర వ్యాప్తంగా పెను ప్రకంపనలు రేపుతున్న డ్రగ్స్ వ్యవహారంపై పూర్తి వివరాలను సీబీఐ ఎఫ్ఐఆర్ పాటు ఓ నివేదిక రూపంలో పొందుపరిచింది. సంధ్య ఆక్వా చిరునామాతో బ్రెజిల్ నుంచి విశాఖ చేరిన ఇన్యాక్టివ్ డ్రైడ్ ఈస్ట్ నుంచి 49 నమూనాల్ని పరీక్షించగా 48 నమూనాల్లో కొకైన్, మెథక్వలోన్ వంటి మాదక ద్రవ్యాలున్నట్లు తేలింది. అంతర్జాతీయ డ్రగ్స్ స్మగ్లింగ్ రాకెట్ను ఛేదించేందుకు సీబీఐ 55 గంటల సుదీర్ఘ ఆపరేషన్ ను కొనసాగించిన సంగతి తెలిసిందే. డ్రగ్స్ విషయమై ఇంటర్పోల్ నుంచి ఢిల్లీలోని సీబీఐ ప్రధాన కార్యాలయానికి మెయిల్ రావడం ఆ తర్వాత సీబీఐ ఎస్పీ గౌరవి మిట్టల్ నేతృత్వంలో ప్రత్యేక బృందం రంగంలోకి దిగి దాడులు నిర్వహించిన భారీ ఎత్తున డ్రగ్స్ పట్టుకోవడం తెలిసిందే. ఆ తర్వాత నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో నుంచి తీసుకొచ్చిన 'నార్కోటిక్ డ్రగ్స్ డిటెక్షన్' కిట్ ద్వారా అధికారులు పరీక్షలు నిర్వహించారు. మరో రెండు రోజుల్లో నివేదిక వస్తుందని సీబీఐ అంచనా వేస్తుంది. ప్రస్తుతం డ్రగ్ కంటైనర్ కేసులో నార్కోటిక్స్ ల్యాబ్ సర్టిఫికెట్ కీలకంగా మారింది.ఇదిలా ఉండగా సంధ్య ఆక్వా పరిశ్రమల్లో సిబిఐ దాడులు నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ మేరకు కొత్త మూలపేట ఎస్ఈజెడ్ కాలనీలో సంధ్య ఆక్వాకు చెందిన బస్సు కొన్ని రోజులుగా నిలిపివేసి ఉండడం గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. బస్సు ఉన్న ప్రదేశానికి చేరుకున్న పోలీసులు తనిఖీలు చేపట్టారు. బస్సులో ఫైల్స్, కొన్ని పరికరాలు ఉన్నట్లు తెలిపారు. అయితే ఆ ఫైల్స్ దేనికి సంబంధించినవి అనే దానిపై ఆరా తీస్తున్నట్లు సమాచారం. సీబీఐ అధికారులు తనిఖీలకు వచ్చిన సమయంలో విలువైన డాక్యుమెంట్లు, హార్డ్ డిస్క్లు కంపెనీ ప్రతినిధులు బయటకు పంపించే ప్రయత్నం చేసినట్లు సమాచారం. ఉద్యోగులను తరలించే బస్సులో డాక్యుమెంట్లను పోలీసులు కనుగొన్నారు. నాలుగురోజులుగా మూలపేట ఒక కాలనీలో సంధ్య ఆక్వా యాజమాన్యం బస్సును ఉంచింది. సీబీఐ అధికారులు తనిఖీలకు వచ్చిన సమయంలో డాక్యుమెంట్స్ ఎక్కడికి తరలిస్తున్నట్లు అనే విషయంపై పోలీసులు ఆరా తీస్తున్నారు. ఐస్ బ్రేక్ డౌన్ కారణమని కంపెనీ ప్రతినిధులు చెప్తున్నారు. అసలు తనిఖీల సమయంలో విలువైన డాక్యుమెంట్లు, పెన్ డ్రైవ్లు, హార్డ్ డిస్కు ఎక్కడికి తరలిస్తున్నారనే దానిపై ఆరా తీస్తున్నారు. బస్సును సీబీఐ అధికారులకు అప్పగిస్తామని చెప్పిన పోలీసులు అలా చేయకుండా ఆ బస్సును తిరిగి సంధ్య ఆక్వా సంస్థ ప్రతినిదులకు అప్పగించినట్టు తెలుస్తుంది.

## పరీక్షకని వెళ్లి ఇంటర్ విద్యార్థిని అదృశ్యం

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

పరీక్షకని వెళ్లిన ఇంటర్ విద్యార్థిని అదృశ్యమైనట్టు కంచరపాలెం పోలీసులకు ఫిర్యాదు అందింది. ఆదివారం పోలీసులు అందించిన సమాచారం మేరకు కైలాసపురం కస్తూరి నగర్లో నివాసముంటున్న లూధర్ లత(17) ఇంటర్ రెండవ సంవత్సరం సోఫియా కళాశాలలో చదువుతుంది. ప్రస్తుతం ఇంటర్మీడియట్ పరీక్షలు జరుగుతున్న సందర్భంగా ఈ నెల 20న ఇంటర్ పరీక్షలకని ఇంటి నుండి బయట కు వెళ్ళింది. ఆరోజు పరీక్ష రాసిన లత తిరిగి ఇంటికి చేరలేదు. దీంతో ఆమె కోసం చుట్టుపక్కల ప్రాంతాల్లో బంధువులు ఇళ్ల వద్ద వెతికిన ఫలితం లేకపోవడంతో కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు. సీఐ ఎస్ భాస్కరరావు నేతృత్వంలో కంచరపాలెం అదనపు ఎస్సై నాగ పాపారావు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## ఉచిత హోమియో, డెంటల్ వైద్య శిబిరం

అనకాపల్లి, మార్చి 24, ప్రభాతవార్త



రోటరీ క్లబ్ అనకాపల్లి వారి అభయ్ ఆధ్వర్యంలో ప్రతీ ఆదివారం ఉచిత హోమియో, డెంటల్ వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరుగుతుందని, పరీక్షలతోపాటు అవసరమైన వారందరికీ ఉచితంగా మందులు కూడా అందజేయడం జరుగుతుందని రోటరీ క్లబ్ అధ్యక్షులు పీజే నాయుడు, రోటరీ గవర్నర్ బుద్ధరమణాజీ అన్నారు. ఈ మేరకు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత మెడికల్ క్యాంపును పట్టణంలో న్యూకాలనీలోగల రోటరీ కళ్యాణమండపంలో ఆదివారం ప్రారంభించారు. ఇక నుంచి ప్రతీ ఆదివారం ఇక్కడ హోమియో వైద్యులు డా.విల్లూరి జోగినాయుడు, డా.కృష్ణమూర్తి, డెంటల్ వైద్యులు డా.సంజన ఆధ్వర్యంలో ఉచితంగా వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రతీ ఒక్కరూ వినియో గించుకోవాలని క్లబ్ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ సెక్రటరీ ఆదారి రామకృష్ణ, ట్రెజరర్ రాపేటి నారాయణరావు, సానా త్రినాధ్, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## డా.ఎస్.ప్రశాంతికి ప్రశంసా పత్రం

పీఎం పాలెం, మార్చి 24, ప్రభాతవార్త




ఉత్తమ టీబీ మెడికల్ ఆఫీసర్గా మధురవాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా.ఎస్.ప్రశాంతికి జిల్లా అధికారులు జగదీశ్వరరావు, జిల్లా క్షయ నివారణ అధికారి డా.పూర్ణేంద్రబాబు చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందజేస్తున్నారు.

## సార్వత్రిక ఎన్నికల్లో బిజెపికి పరాజయం తప్పదు

### ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ అరెస్ట్ అక్రమం

పాడేరు, మార్చి24, ప్రభాతవార్త



రానున్న సార్వత్రిక ఎన్నికలలో ఇండియా కూటమిలో ఉన్న ఆమ్ ఆద్మి పార్టీ చేతులలో బీజేపీ పార్టీకు పరాజయం తప్పదనీ ఆమ్ ఆద్మీ పార్టీ పాడేరు నియోజకవర్గ ఇన్చార్జి సోనాయి గంగరాజు, పాడేరు డిగ్రీ కాలేజ్ ఆమ్ ఆద్మీ పార్టీ మహిళ విభాగం విద్యార్థి సంఘం నాయకురాలు కుర్ర లక్ష్మి సంయుక్తంగా ఒక ప్రకటనలో అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ నెల 21న ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్కి అరెస్టు చేయడం చాలా దుర్మార్గమని రాబోయే ఎన్నికలలో 400 ఎంపీ స్థానాలను అడ్డుగోలుగా గెలవాలని ఇండియా కూటమిలో ఉన్న బలమైన పార్టీలను ఓడించతానికి బిజెపి ప్రయత్నిస్తుందన్నారు. ఇన్నాళ్లు లేని అవనీతిని ముఖ్యమంత్రి క్రేజీ వాల్ మీద, అతి పెద్ద పార్టీ అయినా కాంగ్రెస్ పార్టీ వారి పార్టీ నిధులను కేంద్ర శాఖ ఐటీ శాఖ వారిచే వారి బ్యాంకు ఖాతాలను బ్లాక్ చేయించి ప్రపంచంలోనే విశ్వగురు అనే పేరుగాంచిన మోడీ ఎత్తులను ఇండియా కూటమి చిత్తు చేస్తుందన్నారు. మోడీ దేశంలో ఎలక్ట్రోల్ డోనర్ బాండ్లు కేంద్ర ఐటి శాఖ, కేంద్ర ఈడి శాఖ వారిచే ప్రతిపక్షాలపై దుర్మార్గమైన చర్యలను వీడనాడి ధర్మపాలన చేయాలని ఆయన హెచ్చరించారు.

## నోటి శుభ్రతతోనే ఆరోగ్యం : మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డా.హేమలత

పాడేరు, మార్చి 24, ప్రభాతవార్త




నోటి భద్రతతోనే ఆరోగ్య భద్రత సాధ్యమని, నోటి ఆరోగ్యంపై తగిన జాగ్రత్తలు తీసుకోకుంటే పలు అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డా. హేమలత అన్నారు. అల్లూరి జిల్లా కేంద్రం పాడేరులోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఓరల్ వరల్డ్ డే సందర్భంగా డెంటల్ సర్జన్ హ్యాపీ క్రిస్టియన్ రాజు ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమంతో పాటు ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక సుంద్రుపుట్టు ఎంపిపి పాఠశాలలో మెడికల్ క్యాంపు నిర్వహించారు. వందమంది చిన్నారులతో పాటు పాఠశాల సిబ్బందికి ఉచితంగా దంత పరీక్షలు చేశారు. చిన్నారులకు మందులు, టూత్ బ్రష్, టూత్ పేస్ట్, టంగ్ క్లీనర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరికి నోటి ఆరోగ్యం చాలా అవసరమన్నారు. ప్రతిరోజు గోరువెచ్చటి నీటితో పుక్కిలించాలని, ఉదయం, రాత్రి దంతాలను శుభ్రం చేసుకోవాలని తెలిపారు. దంతాల ఎముకలు ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తూ పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కాలేజ్ సూపరిండెంట్ డాక్టర్ విశ్వమిత్ర, డిఎం అండ్ హెచ్ఓ డా.జమాల్ భాషా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ ఆప్టో మెట్రి దినోత్సవం

పీఎం పాలెం, మార్చి 24,ప్రభాతవార్త



నాణ్యమైన కంటి సేవల్లో పేరుగాంచిన నాయుడుతోటలోని శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి ప్రపంచ ఆప్టోమెట్రి దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంది. స్కూల్ ఆఫ్ ఆప్టో మెట్రి విద్యార్థులు అనేక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా రామకృష్ణ బీచ్లో ఒక ర్యాలీని నిర్వహించి కంటి వైద్యంపై అవగాహన కల్పించే ఒక దృశ్య రూపాన్ని ప్రదర్శించారు. ఈ సందర్భంగా పోస్టర్, క్విజ్ పోటీలను నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు ప్రొ.పి.కృష్ణప్రసాద్, ప్రిన్సిపల్ స్కూల్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, డా.నస్రీన్, శిరీష, సుపర్ణ బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ట్రస్టీలు ఆత్మకూరి విజయ్కుమార్, కృష్ణకుమార్, కె.రాధాకృష్ణన్, జిఎం విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. కె.బంగార్రాజు, వి.రమేష్, డిప్యూటీ జీఎం తదితరులు పాల్గొన్నారు. స్కూల్ ఆఫ్ ఆప్టో మెట్రి ఇన్చార్జి భువనకళ్యాణి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

## పోలమాంబ అమ్మవారి ఉత్సవాలకు సన్నాహాలు



అరిలోవ, మార్చి 24, ప్రభాతవార్త

స్థానిక 9వ వార్డు సంజయ్‌గాంధీ కాలనీ ప్రజల ఆరాధ్య దైవం శ్రీ పోలమాంబ అమ్మవారి జాతర మహోత్సవాలకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సన్నాహాలు చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆలయ కమిటీ సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త మాట్లాడుతూ ఏప్రిల్ 19 నుంచి 23 వరకు అమ్మవారి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తామన్నారు. 23న మంగళవారం అమ్మవారి పండుగతో ముగిస్తుందని తెలిపారు. ఆలయ అధ్యక్షుడు ఒమ్మి రాజు మాట్లాడుతూ పండగఉత్సవాలకు కమిటీలను ఏర్పాటు చేసి భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యదర్శి కెల్లి తాతారావు, కోశాధికారి కంచుమూర్తి శ్రీనివాసరావు, కమిటీ సభ్యులు సేనాపతి వెంకటేష్, ఎర్ర సంతోష్, మహేష్, అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మట్టలోత్సవం

జగదాంబ, మార్చి 24, ప్రభాతవార్త



యేసుప్రభువు వారి యెరుషలేము జయ ప్రవేశానికి గుర్తుగా నగరంలోని రామ్ నగర్‌లో గల యెరూషలయిమ్ బాప్టిస్టు చర్చి వ్యవస్థాపకుడు,పాస్టర్,రెవరెండ్,డాక్టర్ స్మిత్ ఎఫ్రాయిమ్, ప్రెట్టి ఎల్లాయిస్ ఆధ్వర్యంలో ఆదివారం తెల్లవారుజామున చర్చి సభ్యులు పూలతో అలంకరించిన ఈతమట్టలు చేతబట్టుకుని హోసన్నా, హోసన్నా అంటు రామ్‌నగర్‌లో గల చర్చి నుంచి బయల్దేరి సెవెన్‌హిల్స్, స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా, జైల్‌రోడ్డు,వాల్తేరు సెమెట్రీ మీదుగా భారీ ర్యాలిని నిర్వహించారు. ఈ సందర్భంగా బైబిల్లో లిఖించబడినట్లుగా యేసుప్రభువు యెరూషలేము జయప్రవేశానికి సూచనగా ఈ ర్యాలిని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాస్టర్ డేనీ,ప్రెట్టిఎఫ్రాయిమ్‌సంఘు సభ్యులు,చిన్నారులుపాటలు పాడుతూ,దేవుని స్తుతిస్తు పూలతో అలంకరించిన ఈతమట్టలతో ర్యాలీలో పాల్గొన్నారు. ప్రతి ఏటా ఇదేమాదిరిగా యెరూషాలాయిమ్ బాప్టిస్టుచర్చి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్టు పాస్టర్ స్మిత్ ఎఫ్రాయిమ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గెర్సమ్, కరుణరతన్, డేనీరతన్,, డాక్టర్ షెర్లీ సంఘు సభ్యులు అధిక సంఖ్యలోపాల్గొన్నారు.



## పిల్లలో చర్యవ్యాధులపై గీతం జిమ్సర్‌లో సిఎమ్ఇ

విశాఖపట్నం, మార్చి 24, ప్రభాతవార్త




చిన్న పిల్లలలో కనిపించే చర్య వ్యాధులు వాటికి గల కారణాలు చికిత్సా విధానాలపై రాష్ట్రంలోని పి జి వైద్య విద్యార్థులకు గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ ఆఫ్ సైన్సెస్ అండ్ రీసెర్చి (జిమ్‌సర్) డి వి ఎల్ విభాగం ఆధ్వర్యంలో ఆదివారం నిరంతర వైద్య విద్య తరగతులు నిర్వహించారు. వివిధ వైద్య కళాశాలలు నుంచి 250మంది పిజి వైద్య విద్యార్థులు దీనికి హాజరయ్యారు జిమ్సర్ ప్రో వైస్ ఛాన్సలర్ డాక్టర్ బి గీతాంజలి డీన్ డాక్టర్ ఎస్ పి రావు హాజరై వైద్యులకు దిశా నిర్ధేశం చేశారు. జిమ్‌సర్ డివిఎల్ విభాగం అధిపతి డాక్టర్ బి వి ఆర్ రామచంద్ర మాట్లాడుతూ 12నుంచి 14 సంవత్సరాల మధ్య వయస్సు గల చిన్న పిల్లలో సంభవించే చర్యవ్యాధులపై వైద్య విద్యార్థులకు అవగాహన కల్పించారు. దేశంలోని ప్రముఖ చర్మ వ్యాధుల చికిత్సా నిపుణులు హాజరై వివిధ అంశాలను వివరించారు. కార్యక్రమానికి డాక్టర్ రాహూల్ రాయ్, డాక్టర్ కె హరిత , డాక్టర్ ఫర్జానా సంధాన సంధాన కర్తలుగా వ్యవహరించారు.

## నేడు 28 భాషల్లో ఎంటిఆర్ త్రినాధరావు సినీసంగీత విభావరి



జగదాంబ, మార్చి 24, ప్రభాతవార్త

మొట్టమొదటిసారిగా మన విశాఖనగరంలో అఖండ భారత్ 28 అధికారిక భాషల్లో పాటల కార్యక్రమాన్ని ఎంటిఆర్ సాంగ్స్ సాంస్కృతిక సంగీతసంస్థ ఆధ్వర్యంలో సంస్థ నిర్వాహకుడు, ప్రముఖ గాయకుడు ఎంటిఆర్ త్రినాధరావు స్వరాలాపనలో ఈనెల 25వ తేదీ సాయంత్రం ద్వారకానగర్ పౌరగ్రంధాలయంలో 5.30 నిమిషాలకు సినీ సంగీత విభావరి కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు గాయకుడు ఎంటిఆర్ త్రినాధరావు తెలిపారు. గాయకుడు త్రినాధరావు 500 భాషల్లో పాడే ప్రపంచగాయకుడిగా పేరుతెచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలోఅధికారిక భాషలైన శ్రీలంక, సింహాలభాష, మాల్దీవులు, దివేహిభాష, బంగ్లాదేశ్, బెంగాలీ, భూటాన్-జింగ్కా, పాకిస్తాన్ ఉర్దూ, ఆఫ్ఘానిస్తాన్ దరి, మియన్మార్, బర్మీస్, నేపాల్-నేపాలి,భారతదేశం హిందీ, అసస్సామీ, బోడో, బెంగాలీ, డోగ్రి,గుజరాతి, కన్నడ, కాశ్మీరి, కొంకని, మైథిలి, మలయాళం, మనిపూరి, మరాఠీ,ఒడియ,పంజాబి,తమిళం, తెలుగు, ఉర్దూ తదితర భాషల్లో పాటలు ఆలపిస్తానని ఎంటిఆర్ త్రినాధరావు తెలిపారు.ఈ కార్యక్రమానికి సంగీతాభిమానులంతా విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## అవార్డు మొత్తాన్ని పాఠశాల అభివృద్ధికి ఇచ్చేసిన 'చైతన్యస్రవంతి'

### డాక్టర్ షిరీన్ రెహ్మాన్ వెల్లడి

విశాఖపట్నం, మార్చి 24, ప్రభాతవార్త





తమ సంస్థకు వచ్చిన అవార్డు మొత్తాన్ని ఓ పాఠశాల అభివృద్ధి కోసం వితరణగా ఇచ్చేసి చైతన్య స్రవతి స్వచ్చంద సంస్థ అందరి మననలు పొందింది. విశాఖ ఏజెన్సీలోని జి.మాడుగుల మండలం ఎం.సంగం పాఠశాలలో హెచ్‌ఎంగా పనిచేస్తున్నలకే సూరిబాబు సహకారంతో ఒ గొప్పపనికి చైతన్యస్రవంతి సంస్థ పూనుకుండిది. వివరాలను ఆ సంస్థ అధ్యక్షురాలు డాక్టర్ షిరీణ్ రెహ్మాన ఆదివారం డాబాగార్డెన్స్ విజెఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో వివరించారు. మాచిబాబు అనే గిరిజన యువకుడు గీతంలో ఇంజనీరింగ్‌పూర్తిచేసి, డిఎడ్‌లో శిక్షణ పొందాడని, ఆయన స్వస్థలం ఎం.సంగంలో 2006లో టీచర్‌గా చేరి ఇప్పుడు హెచ్‌ఎంగా ఆయన పిల్లల్లో, ప్రజల్లో చైతన్యం తీసుకువసుతన్నారని డాక్టర్ షీరీన్ రెహ్మాన్ తెలిపారు.ఆయన కృషితో విదా ్యర్థుల సంఖ్య పది నుంచి 36మందికి చేరుకుందని, అయితే పాఠశాలరేకుల షెడ్‌లో మాత్రమే నడుస్తుందని, బెంచీలు కూడా తక్కువగాఉన్నాయన్నారు. ఈ విషయం తెల్సుకుని అమెరికాలో ఉన్న తన స్నేహితులు స్పందించి చేయూతనిచ్చారని, వరికి సూరిబాబు ధన్యవాదాలు తెలిపారు.

### అవార్డుగా వచ్చిన రూ. 65వేలు అందజేత

తమకు భావరాజు సర్వేశ్వరరావు, వెంకటరతనం ట్రస్ట్ తరుపున అవార్డుగా వచ్చిన రూ.50వేల నగదుకు అదనంగా మరో రూ.15వేలు కలిపి మొత్తం 65 వేల మొత్తాన్ని 13 బెంచీల కొనుగోలు నిమిత్తం డాక్టర్ షిరీన్ రెహ్మాన్ సూరిబాబుకు అందచేసారు.అమెరికాలోని సమీర్ సూచన మేరకే ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. అధేవిధంగా ఎయు హైస్కూల్లో చదువుకున్న జస్వంత్, రవి అనే వారు రోబోటిక్ పోటీల్లో ప్రతిభ కనబర్చడంతో వారికికూడా ఆమె చెరో రూ.2వేలు నగదు పురస్కారాన్ని డాక్టర్ షిరీన్‌రెహ్మాన్ అందచేసారు.భావరాజు సర్వేశ్వరరావు,వెంకటరత్నంట్రస్టు అవార్డు పొందినందుకు డాక్టర్ షిరీన్ రెహ్మాన్ చైతన్యస్రవంతి సభ్యులు విజయ,రుకియాభాను ఘనంగా సన్మానించారు.

## వైద్యరంగ సామాజిక సేవకుడు ఎంజెజి రాజుకు గౌరవ డాక్టరేట్

జగదాంబ, మార్చి 24, ప్రభాతవార్త



సామాజిక సేవకుడు మింది జేమ్స్‌గిడియన్ రాజ్ (ఎంజెజి రాజు)కు సెయింట్‌పాల్ థియోలాజికల్ కాలేజీ గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేసింది. ద్వారకా నగర్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో కాలేజీ డైరెక్టర్ కెవియన్‌పాల పాలకమండలి సభ్యులుచేతుల మీదుగా సంప్రదాయ వస్త్రాలు ధరింపచేసి గౌరవ డాక్టరేట్‌ను ప్రదానంచేసారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ పాల్ మాట్లాడుతూ ఎంజెజి రాజు ఎంతో మందికి వైద్యరంగంలో ఇతోధికంగా సేవలందిస్తు, సరైన మార్గంలో సూచనలిస్తుండడం, వైద్యపరంగా సహకరిస్తున్నందుకు ఎంతో మందికి మేలుచేసారని విని ఈ గౌరవ డాక్టరేట్‌కు ఎంపిక చేసామని అన్నారు.ఈ డాక్టరేట్ స్ఫూర్తితో పేద, బడుగు,బలహీనవర్గాల వారికి మరింత చేరువవుతూ ఎనలేని కృషిచేయాలని ఆకాంక్షిస్తున్నామని అన్నారు. గౌరవ డాక్టరేట్ గ్రహీత ఎంజెజి రాజు మాట్లాడుతూ తన సేవలను గుర్తించి సెయింట్ పాల్ థియోలాజికల్ కాలేజీ తనకు గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేయడం సంతోషంగా ఉందనా న్నరు. ఈ స్ఫూర్తితో భవిష్యత్‌లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి సమాజానికి మరింత చేరువవుతానని ఎంజెజి రాజు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు అభినందనలు తెలిపారు.

## నేడు ఓగిపాలెం గ్రామ శివాలయంలో విగ్రహాల ప్రతిష్ఠల కార్యక్రమాలు

రాజవొమ్మంగి, మార్చి 24, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం వాతంగి పంచాయతీ ఓగిపాలెం గ్రామసమీపంలో గల కాలువ ప్రక్కనే కొలువుదీరిన ఓంకారేశ్వర సమేత నాగేశ్వరీదేవి ఆలయంలో ఉన్న పాత విగ్రహాలను తొలగించి సోమవారం ఉదయం నూతనంగా శివపార్వతులు, గణపతి, నంది విగ్రహాలు ప్రతిష్టల కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు గ్రామస్థులు తెలిపారు. గణపతిపూజ, పుణ్యాహవచనం, కంకణధారణ, వాస్తుపూజ, నవగ్రహపూజ, మండపారాధన పూజలను చేయడం జరుగుతుందని ఈమని సత్యనారాయణ, ఈమని నరసింహమూర్తి, చెంబోలు రామకృష్ణలు తెలిపారు. భక్తులు అందరూ పాల్గొనాలని స్థానికులు కోరుతున్నారు.

# ఫిషింగ్ హార్బర్‌లో పర్యటించిన ఉమ్మడి అభ్యర్థి వంశీకృష్ణయాదవ్





విశాఖపట్నం, మార్చి 24, ప్రభాతవార్త

ఫిషింగ్ హార్బర్ లో పర్యటించిన టీడీపీ జనసేన ఉమ్మడి అభ్యర్థి వంశీకృష్ణయాదవ్ జరగబోయే ఎన్నికలలో దక్షిణ నియోజకవర్గం నుంచి శాసనసభ స్థానానికి తెలుగుదేశం పార్టీ జనసేన బిజేపీ ఉమ్మడి అభ్యర్థి గా పోటీ చేస్తున్న వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ ఆదివారం ఫిషింగ్ హార్బర్‌లో పర్యటించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మత ్య్సకారుల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకోవడం జరిగిందని అన్నారు. వారి స్థితిగతలును ప్రస్తుత పరిస్థితులను తెలుసుకున్నానని అన్నారు. మత్స్యకారులతో నాకు చాలా అనుబంధం ఉందని అన్నారు. వారి జీవన స్థితిగతులు తెలిసిన నన్ను వాటి పరిష్కారానికి కృషి చేసేందుకు దక్షిణ నియోజకవర్గం నుంచి శాసనసభ్యుడిగా గెలిపించాలని కోరారు. దక్షిణ నియోజకవర్గం జనసేన ఇన్చార్జి శివ ప్రసాదరెడ్డి, జనసేన నాయకులు రమేష్ హరి గరికిన సూర్య అరుణ్ తెలుగు యువత జిల్లా అధ్యక్షుడు వలిశెట్టి తాతాజీ టీడీపీ పార్లమెంటు జాయింట్ సెక్రటరీ 37వ వార్డు యూత్ అధ్యక్షుడు బంగారు శివ 37కోరాడ చిన్నారావు, 30వ వార్డు టిడిపి అధ్యక్షుడు డొకర రమణ బిజెపీ 38వ వార్డు అధ్యక్షుడు వాసుపల్లి రామారావు పాల్గొన్నారు

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న బొత్స ఝాన్సీ, కెకె రాజు





విశాఖపట్నం, మార్చి 24, ప్రభాతవార్త

జీవీఎంసీ 42వ వార్డు పరిధి రైల్వే న్యూ కాలని మసీదు లైన్‌లో స్థానిక ముస్లిం సోదరులకు ఇచ్చిన ఇఫ్తార్ విందులో ముఖ్య అతిధిగా వైయస్ఆర్ సీపీ విశాఖ పార్లమెంట్ అభ్యర్థి బొత్స ఝాన్సీలక్ష్మీ విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కె కె రాజు పాల్గొన్నారు. ఈమేరకు ఆదివారం సాయంత్రం ఏర్పాటుచేసిన ఇఫ్తార్లో ముస్లిం లకు వివిధ రకాల ఆహార పదార్థాలను వారి చేతుల మీదుగా అందజేశారు. రంజాన్ ఉపవాస దీక్షలు పురస్కరించుకొని ముస్లిం సోదరులతో ఇఫ్తార్ విందులో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విజయానికి సహకారం అందించాలని ఈ సందర్భంగా బొత్స ఝాన్సీ, ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కె కె రాజు కోరారు. ఇఫ్తార్ విందులో చుట్టూ ప్రకల మసీద్‌ల నుంచి పెద్ద సంఖ్యలో ముస్లింలు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఎస్ ఏ రెహామాన్ ఎన్నికల పరిశీలకులు బాణాల శ్రీనివాసరావు, హెచ్ ఐ ఫారుకి కార్పొరేటర్లు ఆళ్ల లీలావతి, శ్రీనివాసరావు బర్కత్ అలి కె వి ఎన్ శశికళ, కె అనిల్ కుమార్ రాజు కోఆప్షన్ సభ్యులు షరీఫ్, ఆళ్ల శివ గణేష్, కె వి బాబా, బిలాల్ కప్ఫర్ అహ్మద్ లంకా భాస్కర్ , బులుసు జగదీష్ కె పి రత్నాకర్ దుప్పలపూడి శ్రీనివాసరావు, హాబీబ్ షేఖ్, బాబ్జి, రియాజ్, జుప్రూళ్ల బొడ్డేటి గంగా మహేష్, సంతోష్, 42వ వార్డు సీనియర్ నాయకులు మహిళలు ముస్లిం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# నవ్వులపాలవుతున్న నర్సీపట్నం ఎమ్మెల్యే గణేష్

### వైసీపీ ఎమ్మెల్యే జీర్ణించుకోలేక పిచ్చి చేష్టలు -వైసీపీని వీడుతున్న కార్యకర్తలు, నాయకులు





విశాఖపట్నం, మార్చి 24, ప్రభాతవార్త

రోజురోజుకి నవ్వులపాలవుతున్న నర్సీపట్నం ఎమె ్మల్యే గణేష్ , ఈనేపథ్యంలో మొన్న బొడ్డేపల్లిలో హరికృష్ణ అనే వ్యక్తిని తన తండ్రి భీమా డబ్బులు వచ్చాయని ఆ డబ్బులు ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేస్తామని చెప్పి నర్సీపట్నం ఎమ్మెలే ్య క్యాంప్ ఆఫీసుకు తీసుకెళ్లి వైసీపీ కండువా వేశారు. అని తెలిపారు. అది మరవకముందే ఆదివారం మాకవరపాలెం మండలం, రాచపల్లి పంచాయితీ శివారు కొత్తపాలెం గ్రామానికి చెందిన వైసీపీ కార్యకర్తలను ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసుకు పిలిపించి వైసీపీ కండువాలు వేసి కామెడీ రాజకీయం చేస్తున్నారని తెలిపారు.వైసీపీ ని వీడి వందలాది మంది వైసీపీ నాయకులు, కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలో చేరికలను వైసీపీ ఎమ్మెల్యే జీర్ణించుకోలేక పిచ్చి చేష్టలు చేస్తున్నారని ఆరోపించారు. ఆదివారం ఎమ్మెల్యే గణష్ ఆధ్వర్యంలో వైసిపి కండువాలు వేసుకున్న వాళ్ళందరూ గత ఏడాదే 2023 సంవత్సరంలో కొత్తపాలెం గ్రామంలో ఫెక్సీలు పెట్టి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలపడం గమనార్హం.

## పోలీస్ చెక్‌పోస్ట్ తనిఖీ చేసిన జిల్లా అదనపు ఎస్పీ బి.విజయభాస్కర్

అనకాపల్లి, మార్చి 24, ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా పరవాడ మండలంలో ఏర్పాటుచేసిన ఎన్నికలకు సంబంధించి దేశపాత్రుని పాలెం వద్ద ఉన్న పోలీస్ చెక్‌పోస్ట్‌ను జిల్లా అధనపు ఎస్పీ ఆకస్మికంగా తనిఖీచేసి, విధుల్లో ఉన్న జిల్లా పోలీస్ సిబ్బంది, కేంద్ర పోలీస్ దళాలు,సంయుక్తంగా వాహన తనిఖీలు నిర్వహించి, అక్రమ రవాణా అరికట్టేందుకు డబ్బు,మద్యం,నాటుసారా,గంజాయి,ఉచిత కానుకలు పంపిణిని నిరోధించేందుకు పటిష్ఠ తనిఖీలు నిర్వహించాలన్నారు.అదనపు ఎస్పీ వెంట పరవాడ ఇన్‌స్పెక్టర్ బాలసూర్యారావు పాల్గొన్నారు.

## అలరించిన 'రసరాగ మాధురి' సినీ సంగీత విభావరి

జగదాంబ, మార్చి 24, ప్రభాతవార్త




రసరాగ మాధురి సాంస్కృతిక సంగీతసంస్థ ఆద్వర్యంలో 'ఏ దోసితి హమ్‌నహీ తోడెంగే' పేరిట అల్లూరి విజ్ఞాన కేంద్రంలో గాయకుడు, సంస్థ వ్యవస్థాప కుడు ఎం.ఎస్. మాధవ్ నిర్వహించిన హిందీ, తెలుగు సినీ సంగీత విభావరి ఆద్యంతం సంగీత ప్రియులను అలరిం చింది.ఈ కార్యక్రమాన్ని ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవిరాజ శేఖర్, కొణతాల రాజు జ్యోతివెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ప్రభాకర్,ఎంఎస్ మాధవ్, కడలివీరా స్వామి,సిహెచ్‌వి సత్యనారాయణలతో సహగాయనీ మణులు పలు చిత్రాల్లోని పాటలను మధురంగా ఆలపించి ప్రేక్షకుల మన్ననలు అందుకున్నారు.ఎమ్మెస్ మాధవ్,సిహెచ్‌వి సత్యనారాయణ, కె.వీరా స్వామి,వి.ప్రభాకర్,గాయనీమణులు జ్యోతి, సాత్విక, కంద్పరాధ, సత్యశ్రీ, హిందీ, తెలుగు చలనచిత్రా ల్లోని పాటలను ఆలపించారు.అనంతరం వి.ప్రభాకర్‌కి ఆధ్యాత్మిక సేవా పురస్కారం, పివిఎస్‌వి ప్రసాద్‌కి సాంస్కృతిక సేవా పురస్కారం, మంజులకి సామాజిక సేవ పురస్కారంను ముఖ్యఅతిధిగా విచ్చేసిన విశాఖ జిల్లాకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు చింతపల్లిరాంబాబుచేతుల మీదుగా పురస్కారాలు అందచేసారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ ఆధ్యాత్మి కవేత్త ఎంవిరాజశేఖర్, ఫణిస్వామి, భయ్యాశ్రీనివాస్,చీరాల ఉషా తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి దర్శనానికి బారులు తీరిన భక్తులు

పాడేరు,మార్చి24,ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్యదేవత,మన్య ప్రజల ఇలవేల్పు పాడేరు శ్రీమోద కొండమ్మ అమ్మవారిని దర్శిం చుకోవడానికి వివిద ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో రావడంతో ఆలయం లోపట బయట భక్తులతో కిటకిట లాడింది. అమ్మవారి దర్శనానికి భక్తులు క్యూలైనులో వెళ్లి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశిస్సులు పొందారు. అమ్మవారిని దర్శించుకోవడానికి వచ్చిన భక్తులకుంటలయ కమిటీ ఉచితంగా ప్రసాదాన్ని పంపిణీ చేసారు.

## తెలంగాణా బంద్‌కు మావోయిస్టుల పిలుపు

### సరిహద్దుల్లో పోలీసుల హై అలెర్ట్ భద్రాచలం -చింతూరు మధ్య వాహనాల దారి మళ్ళింపు

చింతూరు డిశంబర్ 24ప్రభాతవార్త



ఈనెల 19న కోళ్ళమర్క అటవి ప్రాంతంలో జరిగిన బూటకపు ఎన్‌కౌంటర్ కు నిరసనగా మావోయిస్టులు ఆదివారం తెలంగాణా బందుకు పిలుపు నిచ్చారు. మావోయిస్టు బంద్ నేపధ్యంలో సరిహద్దు ప్రాంతాల్లోని అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలో పోలీసులు హై అలర్ట్ ప్రకటించ టంతో పాటు వాహనాల తనిఖిని చేపట్టారు.చింతూరు నుండి భద్రాచలం వైపు వెళ్ళే అన్ని వాహనాలను కూనవరం మీదుగా దారిమళ్ళించారు.చింతూరు మండలం చట్టి-కూనవరం రహదారి వద్ద ఏడుగురాళ్ళపల్లి వైపు వెళ్ళె రహదారిని మూసివేసి వాహనాలను కూనవరం వైపు నుండి భద్రాచలం వైపు మళ్ళిస్తున్నారు.ఎటపాక మండలం నెల్లిపాక వద్ద చింతూరు వైపు రహదారిని మూసివేసి వాహనాలను నెల్లిపాక నుండి కూనవరం మీదుగా చింతూరు వైపు మళ్ళిస్తున్నారు.ఉదయం నుంచే పోలీసులు వాహనాల తనిఖిని చేపట్టి అనుమానిత వాహనాలను క్షుణ్ణంగా తనిఖిచేయటంతో పాటు అనుమానితుల ప్రశ్నిస్తున్నారు.చింతూరు యస్.ఐ.శ్రీనివాస్ ఆధ్వర్యంలో చట్టి జంక్షన్ వద్ద పోలీసులు వాహనాలను తనిఖి చేపట్టారు.

## ఘనంగా హోలీకా దహన్..

విశాఖపట్నం, మార్చి 24 ప్రభాతవార్త



హోలీ పౌర్ణమి సందర్భంగా ముందురోజు సాయంత్రం హోలీ మంటలు వేస్తారు. ఇందులో ఆవుపిడలు తదితర పదార్థాలతో హోలికా కోసం ఈ మంటలో వేసి మహిళలు మంటచుట్టూ తిరుగుతారు.కృతయుగంలో రఘునాధుడనే రాజు ఉండేవాడు. అతడు సూర్యవంశానికి చెందినవాడు. అతడి పాలనలో ప్రజలు సుఖసంతోషాలతో జీవించేవాళ్ళు, అయితే హోలిక అనే రాక్షసి పసిపిల్లలను బాధపెడుతూ ఉండేది. ప్రజలందరూ రఘునాధుడికి ఈ విషయం చెప్పి కాపాడమని అడుగుతారు. అప్పుడు అక్కడే ఉన్న నారదుడు హోలికను పూజించమని అలా పూజిస్తే పిల్లల్ని ఏమీ చేయదని చెప్పాడు. అప్పటి నుంచి పాల్గులు పూర్ణిమరోజు హోలికను పూజించడం అక్కడి ప్రజలు మొదలు పెట్టారు. అయితే కాలక్రమంలో పగలు రాత్రుళ్ల మాత్రమే హోలికను పూజించాలన్న ఆనవాయితీ ఏర్పడింది. ఆలా హోలిక పూజ వాడుకలోకి వచ్చిందని చెప్పారు.

## ఎంకెఆర్ కళాశాలలో ఘనంగా నన్నయ్య విగ్రహావిష్కరణ

జగదాంబ, మార్చి 24, ప్రభాతవార్త

తెలుగుభాషకు సారస్వత స్థాయి కల్పించిన ఘనత మహాకవి నన్నయకే దక్కుతుందని పద్మభూష్ ఆచార్య యార్లగడ్డ లక్ష్మిప్రసాద్ అన్నారు. వెయ్యి సంవతసరాల క్రితమే తెలుగు భాషకునన్నయ్య సాహితీ గౌరవాన్ని కల్పించారన్నారు. బాపట్ల జిల్లాఖాజీపాలెంలోని కెవిఆర్,కెవిఆర్,ఎంకెఆర్, కళాశాల 43వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం ళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఆదికవి నన్నయ్య విగ్రహావిష్కరణ కార్యక్రమానికి యార్లగడ్డ ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ సందర ్భంగా ఆయన మాట్లాఉతూ తెలుగు పద్య సౌందర్యాన్ని తొలుత ప్రపంచానికి చాటింది నన్నయ్య మాత్రమేనన్నారు. సంస్కృతీ పదాలతోపాటు దేశీయ పదాలను సైతం పద్యంలో అంతర్భాగం చేసేఅక్షరాన్ని నన్నయ్య రమ్యంగా మార్చారన్నారు. రాజమండ్రి ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాయం తదుపరి ఆంధ్రప్రదేశ్‌లో ఆంధ్రప్రదేశ్‌లో నన్నయ్య విగ్రహావిష్కరణకు బాపట్లజిలా వేదిక కావటం గొప్ప విషయమన్నారు. కార్యక్రమంలో కళాశాల అధ్యక్షులు డాక్టర్‌ఎంనరసరాజు, సెక్రటరీకరస్పాండెంట్ ఎం.శ్రీనివాసకుమార్, ప్రిన్సిపల్ సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీలో చేరిన 20 వైసీపీ కుటుంబాలు



నర్సీపట్నం, మార్చి 24, ప్రభాతవార్త

నర్సీపట్నం మండలం గురందొరపాలెం గ్రామానికి చెందిన 20 వైసీపీ కుటుంబాలు ఆదివారం టీడీపీలో చేరాయి. ఈ సందర్భంగా మాజీ మంత్రి, టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి చింతకాయల అయ్యన్నపాత్రుడు వీరికి పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. అనంతరం అయ్యన్న మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో పార్టీ విజయానికి అందరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్, నాయకులు పాల్గొన్నారు.

## ఉమెన్ వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో రజత పతకం సాధించిన గుడివాడ దేవి




నర్సీపట్నం, మార్చి 24, ప్రభాతవార్త

ఈనెల 18 నుండి 22 వరకు న్యూఢిల్లీలో జరిగిన ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ 87 కేజీల కేటగిరీ చెట్టుపల్లి జెడ్పీ హైస్కూల్ ఫీజికల్ డైరెక్టర్ గుడివాడ దేవి సిల్వర్ మెడల్ (రజత పతకం) సాధించారు. ఈ సందర్భంగా నింజాస్ అకాడమీ బోర్డు ఆఫ్ డైరెక్టర్స్ వెలగా నారాయణరావు, సుతాపల్లి బ్రదర్స్ శ్రావణ్, శ్రీకాంత్, ఉమెన్ డైరెక్టర్స్ సైకాలజిస్ట్ సుమ, పివిఎన్. నాగజ్యోతి అభినందించారు. శాప్ కోచ్ అబ్బు మాట్లాడుతూ ఈమె వెయిట్ లిఫ్టింగ్ పవర్ లిఫ్టింగ్లో సీనియర్ నేషనల్ ఆల్ ఇండియా యూనివర్సిటీలో కూడా అనేక పతకాలు సాధించిందని, ఎంతో మంది విద్యార్థులకు సమ్మర్ క్యాంప్ వెయిట్ లిఫ్టింగ్లో శిక్షణ ఇస్తున్నారని తెలిపారు.

## వాహనాలు తనిఖీ... 2లక్షల సీజ్



నక్కపల్లి, మార్చి 24, ప్రభాతవార్త

మండలంలోని వేంపాడు చెక్ పోస్ట్ వద్ద ఎన్నికలు నేపథ్యంలో వాహనాలు తనిఖీల్లో రెండు లక్షల రూపాయలు ఉన్నట్లు గుర్తించిన పోలీసులు ఎటువంటి పత్రాలు లేకపోవడంతో నగదును సీజ్ చేశారు. ఆదివారం ఉదయం 9గం.ల సమయంలో పాయకరావుపేట మండలం నుండి వడ్డది వైపు వెళుతున్న ఏపి 28బిఎక్స్ 0024 నెంబరు గల కారు ప్రయాణం చేస్తున్న గాజువాక కణిత రోడ్డుకు చెందిన గంగుమల్ల బాల ప్రమోద ఎటువంటి డాకుమెంట్స్ లేకుండా రూ.2లక్షలు నగదును కారులో ఉంచడంతో సీఐ అంబటి విజయకుమార్ ఆధ్వర్యంలో ఎస్సై గఫూర్, సిబ్బంది నగదును స్వాధీనపరచుకొని సీజు చేసి కేసు నమోదు చేశారు.

## అనితమ్మను సత్కరించిన మత్స్యకార నాయకులు..



నక్కపల్లి, మార్చి 24, ప్రభాతవార్త

రాష్ట్ర తెలుగు మహిళ అధ్యక్షురాలు పాయక రావుపేట నియోజకవర్గం తెలుగుదేశం, జన సేన, బిజెపి, ఉమ్మడి శాసనసభ అభ్యర్థి వంగలపూడి అనితను నక్కపల్లి మండలం రాజయ్యపేట, బోయపాడు గ్రామాల తెలుగు దేశం పార్టీ మత్స్యకార నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ ఘనంగా మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ నాయకత్వంలో సత్కరించారు. పిక్కి గంగరాజు, జనసేన నాయకులు పిక్కి బుజ్జి, సత్తయ్య, శివాజీ మడత రాంబాబు, కోదండ రావు, అప్పలరాజులు ఉన్నారు.

## ఉపమాక వెంకన్న స్వామిని దర్శించుకున్న వంగలపూడి అనిత





నక్కపల్లి, మార్చి 24, ప్రభాతవార్త

కలియుగ ఉపమాక వెంకటేశ్వర స్వామిని పాయకరావుపేట నియోజకవర్గం టిడిపి అభ్యర్థి రాష్ట్ర తెలుగు మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత తన పుట్టినరోజు సందర్భంగా దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు గోత్రనామాలతో పూజా కార్యక్రమాలను నిర్వహించి ప్రసాదం అందజేశారు. ఆమెతోపాటు పార్టీ నాయకులు ఉపమాక వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఉపమాకలో మండల పార్టీ అధ్యక్షులు కొప్పి శెట్టి వెంకటేష్, ఆధ్వర్యంలో మాజీ జడ్పీటిసి కొప్పిశెట్టి కొండబాబు, బుజ్జిల నాయకత్వంలో అనితమ్మను సత్కరించి వెంకన్న చిత్రపటాన్ని అందజేశారు. అనితమ్మ నాయకత్వం వర్ధిల్లాలంటూ నినాదాలు చేశారు.

## అట్టహాసంగా అనితమ్మ జన్మదిన వేడుకలు

### -తరలి వచ్చిన పార్టీ శ్రేణులు... అనితమ్మకు ఘన సత్కారం..



నక్కపల్లి, మార్చి 24, ప్రభాతవార్త

టిడిపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పాయక రావుపేట టిడిపి అభ్యర్థి వంగలపూడి అనిత జన్మదిన వేడుకలు పాయకరావుపేట నియో జకవర్గంలో పార్టీ శ్రేణులు కార్యకర్తలు నాయకులు ఆదివారం అనితమ్మ ఇంటి ప్రాంగణంలో హట్టహాసంగా నిర్వహించారు. అనితమ్మకు శుభాకాంక్షలు తెలుపుతూ అనితమ్మ నాయకత్వం వర్ధిల్లాలని నినాదాలు చేశారు. ఈ మేరకు పార్టీ నాయకులు అనితమ్మను గజమాలతో సత్కరించారు. అనితకు శుభాకాంక్షలు తెలిపిన వారిలో జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ తోట నగేష్ తోపాటు ఇందుకూరి సుధారాజు, జిల్లా పార్టీ అధ్యక్షులు బుద్ద నాగ జగదీశ్వరరావు, పార్టీ ప్రధాన కార్యదర్శి లాలం కాసినాయుడు, పార్టీ జిల్లా, మండల నాయకులు కొప్పిశెట్టి వెంకటేష్, జానకి శ్రీను, అమలకంటి అబ్బద్దం, పెద్దిరెడ్డి చిట్టిబాబు, కురం దాసు నూకరాజు, కొప్పిశెట్టి కొండబాబు, కొప్పిశెట్టి బుజ్జి, కల్లేపల్లి చిన్న అప్పలరాజు (బాబ్జీ రాజు) గింజాల లక్ష్మణరావు, వైబోయిన వెంకటరమణ, గుర్రం రామకృష్ణ, దేవర సత్యనారాయణ, వెలియం శేరి, కాశీ విశ్వనాథ్, గోసల చినతాతారావు, కందుల వెంకటేశ్వరరావు, కక్కురాల సురేష్, ఏదిడ సత్యనారాయణ, వెలగా శ్రీనివాసరావు క్రిరీ చందు, ఆకేటి శాంతి, ఎస్.రాయవరం మండల మహిళా అధ్యక్షురాలు కొమ్మిరెడ్డి నాగలక్ష్మి, పిక్కి గంగరాజు, కోదండ రావు, సత్తయ్య, అల్లాడ తాతారావు, అయినంపూడి అప్పలరాజు, పల్లా రాంబాబు తదితరులు ఉన్నారు.

## అనితమ్మను కలిసిన పుట్టా సుధాకర్..



నక్కపల్లి, మార్చి 24, ప్రభాతవార్త

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొరుప్రోలు మాజీ సర్పంచ్ పుట్టా సుధాకర్ టిడిపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పాయకరావుపేట నియోజకవర్గం టిడిపి అభ్యర్థి వంగలపూడి అనితను శనివారం రాత్రి మర్యాదపూర్వ కంగా కలిశారు. ఈ సందర్భంగా సుధాకర్ పార్టీలో చేరికపై అనిత అమ్మతో మాట్లాడారు. సుధాకర్‌తో పాటు పలువురు అనుచరులు పార్టీలో చేరేందుకు సిద్ధమవుతున్నట్లు తెలిసింది. అనితమ్మ నాయకత్వంలో పనిచేయడం ఎంత సంతోషం కలిగిస్తుందని సుధాకర్ అన్నట్లు తెలిసింది. సుధాకర్‌తో పాటు ఇందుకూరి రవిరాజు ఉన్నారు.

## పోలవరం ప్రాజెక్ట్ నిర్వాసితులను ఆదుకోవడంలో ప్రభుత్వాలు విఫలం

### సిపిఎం జిల్లా నేత సత్యనారాయణ



వి.ఆర్.పురం, మార్చి 24, ప్రభాతవార్త

పోలవరం ప్రాజెక్ట్ నిర్వాసితులను ఆదుకోవ డంలో కేంద్రంలో అధికారంలో ఉన్న, నరేంద్ర మోదీ నేతృత్వంలోని బీజేపీ సర్కార్, రాష్ట్రంలో అధికారంలో ఉన్న జగన్మోహన్ రెడ్డి సారథ్యంలోని వైసిపి సర్కార్లు రెండు విఫలమయ్యాయని, సిపిఎం జిల్లా నాయకులు పూనెం సత్యనారాయణ ఆరోపించారు. ఆదివారం సిపిఎం నాయకుల బృందం పోలవరం ప్రాజెక్ట్ ముంపు గ్రామమైన శ్రీరామగిరి గ్రామంలో పర్యటించింది. ఈ సందర్భంగా గ్రామస్తులు సిపిఎం నేతలతో ఏకరువు పెట్టారు. పోలవరం ప్రాజెక్ట్ ముంపు 41.15 కాంటూరు పరిధిలోకి వచ్చే గ్రామాలలో ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ పంపిణీ ఇంకా పెండింగ్‌లో ఉందని, తమ గ్రామంలో ఇంకా చాలా మందికి ప్యాకేజీ అందలేదని వారు వాపోయారు. దీనిపై స్పందించిన సత్యనారాయణ, పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం కోసం సర్వం త్యాగం చేసిన నిర్వాసితులను నిర్లక్ష్యం చేసిన కేంద్రంలోని బీజెపి, రాష్ట్రంలోని వైసిపి పార్టీలకు వచ్చే ఎన్నికల్లో తమ ఓటు ఆయుధంతో బుద్ధి చెప్పాలని సత్యనారాయణ నిర్వాసిత ప్రజలకు పిలుపు నిచ్చారు. గతంలో భూపరిహారం 1 లక్ష 15 వేలు ఇచ్చిన భూములకు తాము అధికారంలోకి వస్తే 5 లక్షలు ఇస్తానని హామీ ఇచ్చి వైసిపి ప్రభుత్వం మాట తప్పిందని విమర్శించారు. అదేవిధంగా ఆర్ అండ్ ఆర్ 6లక్షల 36 వేలు ఇచ్చిన వారికి మిగతా పరిహారం హామీ ఇచ్చి మాట నిలబెట్టుకోవడంలో వైకాపా ప్రభుత్వం విఫలం చెందిందని అన్నారు. సమావేశంలో నాయకులు పులి సంతోష్ కుమార్, గుండెపూడి లక్ష్మణరావు, పంకు సత్తిబాబు, తాతబాబు రెడ్డి, కమ్మిచిన్ని సత్యనారాయణ, కాంతారావు, పులి ధర్మరాజు, ఎన్.చంద్రరావు, పులి చంద్రారావు, టి.నాగేశ్వరరావు, ధారోగు బాబూరావు, సోడి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## హెూలీ క్రాస్ చర్చి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



గాజువాక, మార్చి 24,ప్రభాతవార్త

పాత గాజువాక హెూలీ క్రాస్ చర్చి ఆధ్వ ర్యంలో రక్తదాన శిబిరం కార్యక్రమం జరిగింది. రోమన్ క్యాథలిక్ (ఆర్‌సిఎం) గాజువాక చర్చ్ విచారణ కర్త ఫాదర్ అర్జీ ప్రకాష్ మాట్లాడుతూ, హెూలీ క్రాస్ చర్చ్ రాణి కోమ్మల ఆదివారం, మట్టల పండగ పుష్కరించుకొని సేవక రూపం ఏసు క్రీస్తు ప్రభువు నామమున రక్తదాన శిబిరం ద్వారా సేకరించిన రక్తం ఆపదలోఉన్న వారికి ఆపరేషన్లో ప్రాణదాతగా యూత్ నిలవాలి అని తెలిపారు. క్రీస్తు తనను తాను రిక్తుని చేసుకొని సేవక రూపం దాల్చి మానవ మాతృడుగా జన్మించెను అని అన్నారు. భక్తి శ్రద్ధలతో ఏసు నామము స్తుతిస్తూ ప్రార్థనలు, దేవాల యం ఆవరణలో కొబ్బరి మట్టలు పట్టుకొని ప్రదర్శనగా తిరిగారు. గొలగాని సిద్దు సిద్ధార్థ, రాజేష్‌తో సహ యాభై ముగ్గురు యూత్ కుర్రాళ్ల ద్వారా బ్లడ్ డొనేషన్ చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో చర్చ్ పెద్దలు మటకన్యలు, మరియదళ సభ్యులు, యూత్ కమిటీ, విచారణ కర్తలు, భక్తులు పాల్గొన్నారు.

## ప్రజలు కూటమి వెంటే



గాజువాక, మార్చి 24,ప్రభాతవార్త

జనసేన బీజేపీ తెదేపా వెంటే కూటమి ఉందని, కూటమి విజయం తథ్యం అని గాజువాక నియోజక వర్గ టిడిపి బిజెపి జనసేన ఉమ్మడి అభ్యర్థి పల్లా శ్రీనివాస్ రావు అన్నారు. ఆదివారం నియోజవర్గంలో విస్తృతంగా పర్యటిస్తూ పలువురు ప్రముఖుల్ని కలుసుకుంటూ తన విజయానికి సహకరించ వలసిందిగా కోరారు. జనసేన, బిజెపి, నాయకులతోపాటు వివిధ కులాలకు చెందిన పెద్దలను కలవడం జరుగు తున్నది. పల్లా వెంట నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## ప్రజాసమస్యలపై అధికార, ప్రతిపక్షాలు విఫలం



అనకాపల్లి, మార్చి 24 , ప్రభాతవార్త

ప్రజా సమస్యల పరిష్కారంలో అధికార, ప్రతిపక్ష పార్టీలు విఫలం అయ్యాయని జై భారత్ పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ కనిశెట్టి సురేష్ బాబు అన్నారు. ఆదివారం స్థానిక విజయ్ కుమార్ హాలు (కోడుగంటి గోవిందరావు భవనం) నందు పార్టీ అనకాపల్లి అసెంబ్లీ కన్వీనర్ కాండ్రేగుల చక్రధర్ అధ్యక్షతన ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి అసెంబ్లీ నియోజకవర్గ పార్టీ కో-ఆర్డినేటర్ కనిశెట్టి సురేష్‌బాబు మాట్లాడుతూ ప్రస్తుత అధికార ప్రతిపక్ష పార్టీలు అటు రాష్ట్ర ప్రయోజనాలు కాపాడటంలోనూ స్థానిక నాయకులు స్థానికంగా ఉన్న సుదీర్ఘ సమస్యలు పరిష్కరించడంలోనూ తీవ్ర వైఫల్యం చెందారని తెలిపారు, మన అనకాపల్లి జిల్లాలో ఉన్న జిల్లా స్థాయి హాస్పిటల్ అయిన ఎన్టీఆర్ వైద్యాలయంను ప్రస్తుత అధికార ప్రతిపక్ష పార్టీల నేతల నిర్వాకం వల్ల రిఫరల్ ఆసుపత్రిగా మారిపోయిందని అన్నారు. అలాగే అనకాపల్లి గ్రామీణ ప్రజానీకానికి ఎంతగానో ఉపకరించేటటువంటి ఆర్ఈసీఎస్ సంస్థను ఏపీఈపీడీసీఎల్లో విలీనం చేసారని అన్నారు. అలాగే ప్రస్తుత అధికార ప్రతిపక్ష పార్టీల వైఖరి మూలంగానే అనకాపల్లి నియోజకవర్గంతో పాటు చుట్టుపక్కల పలు మండలాలకు ప్రత్యక్ష పరోక్ష ఉపాధిని కల్పించేటటువంటి కల్పతరువు వంటిది అనకాపల్లి వి.వి.రమణ సహకార చక్కెర కర్మాగారమును మూతపడేటట్టు చేసి నిరుద్యోగాన్ని పెంపొందించారని విమర్శించారు. అలాగే ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఉత్తరాంధ్ర జై భారత్ పార్టీ కన్వీనర్ కింజరపు జయదేవ్ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల తర్వాత ఈ రాష్ట్రంలో ప్రధాన భూమిక పోషించేది వివి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో నడిచేటటువంటి జై భారత్ పార్టీ మాత్రమేనని, మిగిలిన పార్టీలన్నీ యధావిధిగా ఎవరు పనుల్లోకి వాళ్ళు వెళ్లిపోవటం జరుగుతుందని జోష్యం చెప్పారు. రాబోయే రోజుల్లో ప్రజా సమస్యల మీద మాట్లాడేది పోట్లాడేది ఒక జై భారత్ పార్టీ మాత్రమేనని ప్రజలందరూ నీతిగా నిజాయితీగా నిబద్ధతతో చేసేటటువంటి రాజకీయమైనా జై భారత్ పార్టీకి మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి పార్లమెంట్ కోఆర్డినేటర్ ఆడారి శరత్ చంద్ర, సామాజిక న్యాయవాది శేఖర్ మంత్రుల సాయి వెంకట లక్ష్మణ్, నాగేశ్వరరావు, పార్టీ కార్యకర్తలు పెద్ద స్థాయిలో పాల్గొన్నారు. సమావేశంలో సామాజిక కార్యకర్తలు జై భారత్ పార్టీలో చేరారు. జయదేవ్ వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.

## క్షయ వ్యాధి పట్ల అప్రమత్తత అవసరం

### జిల్లా క్షయ నివారణాధికారి డా.ఎంవిఎస్ బాలాజీ




అనకాపల్లి, మార్చి 24, ప్రభాతవార్త

క్షయ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తతతో ఉండాలని జిల్లా క్షయ నివారణ అధికారి డా.ఎం.వి.ఎస్ బాలాజీ పిలుపునిచ్చారు. ఆదివారం ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా ఆయన అధ్యక్షతన డిఎల్ఓ ఆఫీసులో అవగాహన సదస్సు జరిగింది. డా.బాలాజీ మాట్లాడుతూ చికిత్సతో క్షయ వ్యాధి పూర్తిగా నివారించ వచ్చని చెప్పారు. వారం రోజులు పైబడి దగ్గుతో బాధపడుతున్న వారు కెల్ల పరీక్ష చేయించుకోవాలన్నారు. డాక్టర్ సలహా మేరకు మందులు వాడితే పూర్తిగా నయమవుతుందన్నారు. అనంతరం ఆరోగ్య సిబ్బంది, నర్సింగ్ విద్యార్థులతో కలిసి ఎన్టీఆర్ స్టేడియం వరకు ర్యాలీ నిర్వహించారు. మనం టీబిని అంతం చేయగలం, టీబి ఓడిపోతుంది దేశం గెలుస్తుంది టీబి అంతం మనందరి పంతం అనే నినాదాలతో సాగింది. తరువాత సిబ్బందికి ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డిఎల్ఓ ఆఫీస్‌లో వైద్య సిబ్బందికి, టీబిఛాంపియన్స్‌కి, బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సి వైద్యులు, సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా అమ్మవారి శత జయంతి ఉత్సవాలు



అనకాపల్లి, మార్చి 24, ప్రభాతవార్త

పట్టణంలో ప్రసిద్ధి చెందిన శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం ఆధ్వర్యంలో అమ్మవారి ప్రతిష్ఠా శత జయంతి ఉత్సవాలు ఆదివారం ఘనంగా జరిగాయి. నగర సంకీర్తన, గోపూజ, ప్రదక్షిణలు, అమ్మవారి మూల విరాట్‌కు పంచామృత అభిషేకం, నవకలశ స్నపనము, కార్యక్రమము, నీరాజన మంత్ర పుష్పములు, తీర్థ ప్రసాదములు ఘనంగా జరిగాయి. ప్రవచనాలు, దుర్గారావు బృందంచే ఎం.ఎస్.రామారావు సుందరాకాండ పారా యణం భక్తులు ఎంతగానో ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో. ప్రతిష్ట శత జయంతి ఉత్సవాల చైర్మన్ కోరుకొండ బుచ్చిరాజు, కో-చైర్మన్ డా.గ్రంధి శేషుకుమార్, ఆలయ అధ్యక్షులు బిళ్ళపాటి కృష్ణ కుమార్, కార్యదర్శి కొరుఫోలు జగదీశ్వరరావు, కోశాధికారి శ్రీధరాల సోమరాజు, ఉత్సవ కమిటీ చైర్మన్ వుప్పల శ్రీనివాసరావు, ఆలయ కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మాడుగుల దేశంలో మళ్లీ అసంతృప్తి మంటలు

### గవిరెడ్డికి టిక్కెట్ కేటాయించాలంటూ నిరశనలు

విశాఖపట్నం, మార్చి 24, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లాలో కీలకమైన మాడుగుల నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీలో షరా మామూలుగా వర్గపోరు జరుగుతుంది. ఈ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీలో మూడు వర్గాలు ఉన్న విషయం తెలిసిందే. వీరి మధ్య ఆధిపత్య పోరుతో ఎపుడూ పార్టీ అధినేత చంద్రబాబుకు తలనొప్పే. అనేకసార్లు మందలించినా ప్రయోజనం లేకపోయింది. ఎన్నికల ముందు బలవంతంగా ఈ నాయకులను ఒకటిగా చేశారు. మాలో ఎవరికీ టిక్కెట్ వచ్చినా ఐక్యతగా ఉంటామంటూ వీరంతా చిలుక పలుకులు కూడా పలికారు. తర్వాత టిక్కెట్ కోసం ఎవరి ప్రయత్నాలు వారు చేసుకున్నారు. ఎట్టకేలకు పైల ప్రసాదరావుకు అదృష్టం వరించింది. ఎవరూ కిమ్మనలేదు. ఇపుడు గవిరెడ్డి వర్గీయులు తమ నాయకునికి టిక్కెట్ ఇవ్వాలంటూ నిరశనలు చేపట్టారు. వాస్తవానికి ఆదినుండి తెలుగు దేశం పార్టీ బలోపేతానికి గవిరెడ్డి గట్టిగానే కృషి చేశారు. ఆయనకే టిక్కెట్ దక్కుతుందని ఆయన వర్గీయులు ఆశతో ఉన్నారు. ఇపుడు గవిరెడ్డి వర్గీయులు చేపడుతున్న నిరశనలతో మళ్ళీ అధిష్టానంకు తలనొప్పి తప్పేట్టు లేదు. వాస్తవానికి తెలుగు దేశం పార్టీకి ఇపుడు జనసేన, బీజేపీ మద్దతు కూడా ఉంది. అంతా ఐక్యతగా పోరాడాల్సిన సమయంలో దేశం పార్టీలో చెలరేగుతున్న అసంతృప్తి జ్వాలలు ఏ మలుపు తిరుగుతాయో చూడాలి.



టిడిపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పాయకరావుపేట టిడిపి అభ్యర్థి వంగలపూడి అనిత జన్మదిన వేడుకల్లో జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివదత్తు జనసేన పార్టీ కార్యకర్తలతో కలిసి అనితమ్మను ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన దృశ్యం (నక్కపల్లి, ప్రభాతవార్త)

## నియోజకవర్గ పరిశీలకునికి ఘన స్వాగతం



అనకాపల్లి, మార్చి 24, ప్రభాతవార్త

అనకాపల్లి రింగ్ రోడ్డు లోగల వైస్సార్సీపీ కార్యాలయం లో ఆదివారం అనకాపల్లి నియోజకవర్గ పరిశీలకుడు శరగడం చిన అప్పలనాయుడుకు ఘన స్వాగతం లభించింది. అనకాపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్‌కుమార్ స్వయంగా శరగడం చిన్నప్పల నాయుడుని సాధారంగా ఆహ్వానించి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అనకా పల్లి మండల పార్టీ అధ్యక్షులు పెద్దిశెట్టి గోవింద, గంగుపాం నాగేశ్వరావు, మలసాల కుమార్ రాజా, అనకాపల్లి మండల యువజన అధ్యక్షులు పల్లేల సాయి కిరణ్, బాధపు హరికృష్ణ పాల్గొన్నారు.

## తుమ్మపాలలో వైసిపికి షాక్.. 200 మంది జనసేనలో చేరిక

అనకాపల్లి, మార్చి 24, ప్రభాతవార్త

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. మేజర్ పంచాయితీ అయినా తుమ్మపాల గ్రామంలో 200 మంది యువకులు వైసీపీకి రాజీనామా చేసి జనసేన తీర్థం పుచ్చుకున్నారు. యువ నాయకుడు బొడ్డపాటి రామ్‌కుమార్ ఆధ్వర్యంలో వీరంతా మాజీ మంత్రి అనకాపల్లి జనసేన టిడిపి బిజెపి ఉమ్మడి అభ్యర్థి కొణతాల రామకృష్ణ సమక్షంలో చేరారు వీరికి రామకృష్ణ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీకి పనిచేయాలని పవన్ కళ్యాణ్, చంద్రబాబు నాయకత్వంలో జనసేన పార్టీ అనకా పల్లిలో గెలవడం ఖాయం అని అన్నారు. నియోజకవర్గంలో యువత జనసేన వైపు అండగా నిలవడం హర్షణీయమన్నారు. ప్రస్తుత వైసిపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ప్రజల నుండి వస్తున్న స్పందన రాబోయే మార్పులకు సంకేతం అన్నారు. అలాగే మాజీ శాసనసభ్యులు పీలా గోవింద సత్యనారాయణ మాట్లాడుతూ కష్టపడిన కార్యకర్తలకు తగిన గుర్తింపు ఉంటుందని చెప్పారు. అనంతరం ఆ ప్రాంతంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనూహ్య స్పందన లభించింది. రామ్‌కుమార్‌కు తుమ్మపాలలో మంచి ఫాలోయింగ్ ఉన్న నాయకుడిగా గుర్తింపు ఉంది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కర్రి బాబి పెద్దఎత్తున నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ముంబై నుంచి విశాఖకు ఇ-సిగరెట్లు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

దేశ వ్యాప్తంగా ఇ-సిగరెట్‌లను కేంద్రం నిషేధించింది. స్కూలుకు వెళ్ళే పిల్లలు నుంచి కాలేజికి వెళ్లే యువకుల వరకూ అందరూ ఇ-సిగరెట్లను వాడటంతో కేంద్రం దీనిపై నిషేధాన్ని విధించింది. ఎవరైనా అమ్మితే చట్ట పరంగా చర్యలు తీసుకునే ఆర్డినెన్స్ తీసుకువచ్చింది. వ్యాపారస్తులు ఇ-సిగరెట్‌లను వెంటనే పోలీసులకు అప్పగించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదేశించాయి. ఈ నేపథ్యంలో విశాఖ నగరంలో గుట్టు చప్పుడు కాకుండా ఇ-సిగరెట్‌లను అమ్ముతుండడంతో పోలీసులు దాడులు నిర్వహించారు. వీటికి సంబంధించిన వివరాలని ఆదివారం పోలీస్ సమావేశ మందిరంలో ఏర్పాటరు చేసిన మీడియా సమా వేశంలో జాయింట్ సీపీ ఫకీరప్ప తెలిపారు. మీరా కలెక్షన్, దేజావు క్లాత్ షోరూమ్‌లలో అక్రమంగా ఇ-సిగరెట్లు అమ్ముతున్నట్టు సమాచారం అందుకున్న త్రీటౌన్ పోలీసులు ఆదివారం దాడులు నిర్వహించారు. ఈ మేరకు సుమారు రూ.22 లక్షల విలువ గల ఇ-సిగరెట్లను గుర్తించారు. ఈ కేసులో ఇద్దరిని అరెస్ట్ చేశారు. 2019లో ఈ సిగరెట్లు బ్యాన్ చెయ్యడం జరిగిందాని జాయింట్ సీపీ వెల్లడించారు. ఈ సిగరెట్ లలో నికోటిన్ ఉంటుందనీ, ఇది మత్తు కలిగిస్తుందన్నారు. ముంబై నుంచి ఈ సిగరెట్లు ఇక్కడికి వచ్చి నట్టు గుర్తించామన్నారు. ముంబైలో ఈ కేసులో ప్రధాన నిందితుడు వెంటిలేటర్‌పై ఉన్నాడని తెలిపారు.

## వరికుప్పల దగ్ధం.. 90వేలు ఆస్తి నష్టం



గొలుగొండ, మార్చి 24, ప్రభాతవార్త

మండలంలో పాత కృష్ణాదేవి పేట సమీపంలో ఉన్న బంగారయ్య పేట వద్ద రెండు వరికుప్పలు దగ్ధమ య్యాయి. సుమారు 90వేలు ఆస్తి నష్టం జరిగినట్లు రైతులు కొంప శ్రీను, లావరాజు తెలిపారు. మూడు ఎకరాల విస్తీర్ణంలో వరిసాగు చేసి కోత కోసి కుప్ప లు వేసామని ఆదివారం ఉదయం అకస్మాత్తుగా చెలరేగిన మంటల్లో పూర్తిగా కాలిపోయే అని మీరు తెలిపారు. చేతికి వచ్చిన పంట బొగ్గుపాలు కావడంతో రైతులు కన్నీటి పర్వతమయ్యారు. మంటలు అంటుకున్న వెంటనే అగ్నిమాపక కేంద్రానికి సమాచారం ఇచ్చామని వాహనం వచ్చేసరికి కుప్పలు కాలిపోయాయని జరిగిన నష్టంపై అధికారులు అంచనా వేసి న్యాయం చేయాలని రైతులు కోరుతున్నారు.

## వైసీపీలో చేరిన 100 టీడీపీ కుటుంబాలు



నర్సీపట్నం, మార్చి 24, ప్రభాతవార్త

నర్సీపట్నం మండలంలోని చెట్టుపల్లి, అమలా పురం పంచాయితీ ఉప్పరగూడెం, మాకవర పాలెం మండలం కొత్తపాలెం గ్రామాలకు చెందిన సుమారు 100 టీడీపీ కుటుంబాలు ఆదివారం వైసీపీలో చేరాయి. ఈ సందర్భంగా వారందరికీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో నర్సీపట్నం అసెంబ్లీ నియోజకవర్గంలో వైసీపీ గెలుపు ఖాయమన్నారు. పార్టీ కోసం పనిచేసే ప్రతి ఒక్కరికి తాను తగిన గుర్తింపు ఇస్తానని హామీ ఇచ్చారు. మరో 40 గ్రామాల నుంచి పెద్దఎత్తున టిడిపి శ్రేణులు వైసిపిలో చేరనున్నాయని వెల్లడించారు. నర్సీపట్నం మండల పార్టీ అధ్యక్షుడు సుర్ల సత్యనారాయణ, మాకవర పాలెం ఎంపిపి రుత్తల సత్యనారాయణ, మాకవరపాలెం మండల పార్టీ అధ్యక్షుడు రుత్తల వాసు, అమలా పురం సర్పంచ్ శెట్టి శ్రీను, నర్సీపట్నం మున్సిపల్ వైస్ చైర్మన్ కోనేటి రామకృష్ణ, టౌన్ అధ్యక్షులు ఏకా శివ, జగనన్న సచివాలయాల కన్వీనర్ తమరాన శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## లైసెన్స్ లేని ఫైర్ ఆర్మ్స్ తుపాకీలు స్వాధీనం

### శ్రీ కృష్ణ ట్రావెల్ ఆఫీస్‌లో పోలీసుల తనిఖీలు -ఏడాది క్రితం జార్ఖండ్‌కు చెందిన వ్యక్తి బ్యాగు నుండి పడిపోయిన తుపాకీలు -తుపాకీలను అక్రమంగా దాచి ఉంచిన వ్యక్తి అరెస్ట్ -రివాల్వరు, పిస్తోల్, బుల్లెట్స్ స్వాధీనం




విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త

విశాఖ నగరంలో ఓ వ్యక్తి అక్రమంగా లైసెన్స్ లేని తుపాకీలు కలిగి ఉన్నట్టు పోలీ సులకు సమాచారం అందింది. ఈ మేరకు పోలీస్ కమిషనర్ రవిశంకర్ ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్, త్రీ టౌన్ పోలీసులు సంయుక్తంగా ఓ ట్రావెల్ కార్యాలయంలో తనిఖీలు నిర్వహించారు. దీంతో తుపాకులను గుర్తించారు. వీటికి సంబంధించిన వివరాలను పోలీస్ సమావేశ మందిరంలో ఆదివారం సాయంత్రం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జాయింట్ సీపీ ఫకీరప్ప తెలిపారు. శివాజీపాలెం, శ్రీకృష్ణ ట్రావెల్స్ ఆఫీస్‌కు చెందిన వేములకొండ శివ నాగరాజు(41) వద్ద అక్రమంగా తుపాకీలు కలిగిఉన్నట్టు సమాచారం అందుకున్న పోలీసులు ఆదివారం సదరు కార్యాలయంలో తనిఖీలు చేపట్టారు. ఈ మేరకు వేములకొండ శివ నాగరాజు వద్ద ఒక రివాల్వర్, ఒక పిస్టల్, రెండు బుల్లెట్స్, ఎంటీ కేస్, ఒక యాపిల్ ఐ ఫోన్‌ను స్వాధీనం చేసుకొన్నారు. ఈ మేరకు వేములకొండ శివరామరాజును పోలీసులు ప్రశ్నించగా పలు అంశాలు వెలుగులోకి వచ్చాయి. ఏడాది క్రితం శ్రీకృష్ణ ట్రావెల్స్ వద్ద రెడ్బస్ నందు కునాల్ శ్రీవత్సవ అను వ్యక్తి విశాఖపట్నం నుంచి బెంగళూరు వెళ్ళటకు రెడ్బస్ నందు టికెట్ బుక్ చేసుకున్నాడు. అయితే ఆ వ్యక్తి అరగంట నుంచి ట్రావెల్స్ వద్ద అటు ఇటు తిరుగుతుండగా అనుమానంతో పిలిచి తన బ్యాగును చెక్ చేయాలి అని శివ నాగరాజు అడిగాడు. వెంటనే కునాల్ శ్రీవత్సవ తడబడి అక్కడ నుంచి పారిపోవుటకు ప్రయత్నించగా అలా ప్రయత్నించే సమయంలో తన బ్యాగ్ నుండీ ఒక ప్యాకెట్ క్రింద పడిపోయింది. ఆ ప్యాకెట్‌ను కూడా వదిలేసి కునాల్ శ్రీవత్సవ పారిపోగా, వేములకొండ శివ నాగరాజు, ఆ ప్యాకెట్ను తనిఖీ చేసి అందులో రివాల్వరు, పిస్తోల్, బుల్లెట్స్ కలిగి ఉన్నట్లు గుర్తించాడు. సాయంత్రం వరకు చూసి ఆ తుపాకీలను తన ట్రావెల్స్ ఆఫీసులో ఎవ్వరికి తెలియకుండా దాచి ఉంచినట్టు పోలీసుల వద్ద అంగీకరించాడు. అక్రమంగా వేములకొండ శివనాగరాజు తుపాకులను దాచి ఉంచడం భారతీయ ఆయుధ చట్ట ప్రకారం నేరం కావడంతో అతనిని అరెస్ట్ చేసినట్టు జాయింట్ సీపీ తెలిపారు. ఇదిలా ఉండగా తుపాకీలు శ్రీకృష్ణ ట్రావెల్స్, రామాటాకీస్ వద్ద వదిలి పారిపోయిన కునాల్ శ్రీవత్సవ గురించి గారంపు చర్యలు చేపట్టారు.

## గడపకు వైసీపీ ప్రచారం



అనకాపల్లి, మార్చి 24, ప్రభాతవార్త

వైసీపీ అభ్యర్థి మలసాల భరత్‌కు మద్దతుగా నరసిం గరావుపేట పాత బర్మా కాలనీలో జి.వి.ఎంసి 82 వార్డు కార్పొరేటర్ మందపాటి సునీత, అనకాపల్లి పట్టణ వైఎస్ఆర్సిపి అధ్యక్షులు జానకిరామరాజు ఆధ్వర్యంలో గడపగడపకు ప్రచారం కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి నియోజకవర్గ సమన్వయకర్త మలసాల భరత్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా భరత్ కుమార్, ఆయన సతీమణి నివేదితలకు ఇక్కడి ప్రజల నుంచి అపూర్వ స్పందన లభించింది. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ఒక అవకాశం ఇవ్వాలని ఈ సంద ర్భంగా ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి జాజుల రమేష్, గంగుపాం నాగేశ్వరరావు, కుండల రామకృష్ణ, జిల్లా వాణిజ్య విభాగ అధ్యక్షులు కడిమిశెట్టి సతీష్, ఎన్టీఆర్ హాస్పిటల్ డైరెక్టర్ మున్నూరు శ్రీనివాసరావు, పార్టీ నాయకులు, పట్టణ ప్రధాన కార్యదర్శి అల్లు త్రినాథ్, పట్టణ కార్యదర్శి గైపూరి రాజు, నూకాంబిక దేవస్థానం డైరెక్టర్లు ఆడారి శ్రీనివాసరావు, కొండూరు రవీంద్ర, ఉగ్గిన శ్రీని వాసరావు, జిల్లా యువజన విభాగ కార్యదర్శి కోన ఉమా, యువజన విభాగ అధ్యక్షుడు ఉగ్గిన అప్పారావు, ఈతలపాక శివ, కోట హరిప్రసాద్, మాజీ కౌన్సిలర్స్ నడిశేట్టీ మధు, సోమదుల హేమ, ఎస్.జగన్ మోహన్, పలక వాసు, జిల్లా యువజన విభాగం కార్యదర్శి పిల్లా నరసింహారాజు, కూంద్రపు సత్తిబాబు, రాజాన శ్రీను, సింగంపల్లి నాగరాజు, ఈతలపాక మంగరాజు, చింతా రాంజీ, ఖాతా ముఖేష్, సతీష్ రెడ్డి, కాపరపు దివాకర్, సతీష్ రెడ్డి, భాషా, గుండా రమేష్ గుప్తా, మొగలపల్లి సుబ్బారావు, కే త్రినాథ్, మూర్తి, డి.వి.వి.పి రాజు, పిల్లల శివ అప్పారావు, ఉమ్మిని పైడిరాజు, చింతలపూడి వాసు, పూడి సూరిబాబు, ఎన్.సతీష్, పేరూరు కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# అగ్నిబాధితురాలికి దాతల సాయం!



### నిత్యావసర సరుకులు, నగదు అందజేత

కొయ్యూరు, మార్చి24, ప్రభాతవార్త

మండలంలోని కొయ్యూరులో జరిగిన అగ్నిప్రమాదంలో పూరిల్లుకాలిపోయి సర్వంకోల్పోయిన గ్రామానికిచెందిన బాధితురాలు గార సూర్యకాంతానికి దాతలు సాయమందించారు. తహశీల్దార్ రాజేశ్వర్రావు, ఆర్ఎస్‌డిటి దుమంతిసత్యనారాయణ, ఇతర రెవెన్యూసిబ్బంది గ్రామానికివెళ్లి అగ్నిప్రమాదం జరిగిన వివరాలను అడిగితెలుసుకుని, బియ్యం, కూరగాయలు తోపాటు కొంతనగదు సాయంగా అందించారు. అలాగే ప్రభుత్వం ద్వారా తగుసాయం అందేలా తనవంతు కృషిచేస్తానని తహశీల్దార్ రాజేశ్వర్రావు హామీఇచ్చారు. వీరితోపాటు విఆర్వోపండయ్య, విఆర్ఎలు సాలిమ్, ప్రకాష్, గ్రామస్థులు మొయిరిరమేష్, పొగడాల అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

### అగ్ని బాధితురాలికి వైసిపి నేతల చేయూత

కాగా బాధితురాలు సూర్యకాంతంను పరామర్శించిన గ్రామానికిచెందిన వైసిపికుటుంబసభ్యులు ఎంపిటిసి కూనిశెట్టి మల్లిఖార్జున్‌రావు, నేతలు సూరెడ్డి నర్సింహమూర్తి, సురబోయిన సత్యారావు, లాలంశేఖర్, దుమంతి నాగేశ్వర్రావు, గాదెరాజు, సాలెపురెడ్డి రమణ, పూజారిమోహన్, నేబులుసతీష్,ఒకదండదేముడు తదితరులు పరామర్శించి రూ.5వేల ఆర్థికసాయమందించారు. ఈ కార్యక్రమంలో దోమాడపెద్ద, వజ్రపురమణ, వెంకటరావు, మొల్లాసింహాచలం, వంజరిపండు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మికి 'ఎమ్మెల్సీ' ఆఫర్?

### పాడేరు బస్సుయాత్రలో ప్రకటించనున్న సిఎం జగన్



కొయ్యూరు, మార్చి24, ప్రభాతవార్త

ప్రస్తుతం అల్లూరిజిల్లా వైసిపిఅధ్యక్షు రాలుగా ఉన్న ప్రస్తుత ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మికి రానున్నసార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో టికెట్‌వరించని కారణంగా ఆమెకు సిఎంజగన్ ఎమ్మెల్సీ ఆఫర్ ఇచ్చినట్టు తెలుస్తోంది. ఎమ్మెల్యేభాగ్యలక్ష్మికి రానున్న సార్వత్రిక ఎన్నికల్లోనూ పాడేరునుండి వైసిపిఅభ్యర్థిగా పోటీచేసే అవకాశం ఉంటుందని అంతాభావించారు. అయితే పాడేరు టికెట్‌ను విశ్వేశ్వర్రాజుకు కేటాయించిన పార్టీఅధిస్టానం, ఎమ్మెల్యేభాగ్యలక్ష్మిని అరకుపార్లమెంటు సమన్వయకర్తగా తొలుతనియమించింది. దీనితో ఆమెను ఎంపిగా చూడబోతున్నామని అంతా అనుకున్నారు. అయితే అనూహ్యపరిణామాలమధ్య సామాజికసమీకరణాల నేపథ్యంలో చివరినిమిషంలో అరకు ఎంపిటికెట్ 'భాగ్య'o కూడా భాగ్యలక్ష్మికి కలగలేదు. అరకుకుచెందిన చెట్టి తనూజారాణిని అరకుఎంపి టికెట్ వరించింది. దీనితో టికెట్ దక్కక ఎమ్మెల్యేభాగ్యలక్ష్మి తీవ్రనిరాశకు గురైనట్టు ప్రచారం సాగింది. ఈ నేపథ్యంలో ఇటీవల సిఎంజగన్‌నుండి పిలుపురావడంతో ఎమ్మెల్యేభాగ్యలక్ష్మి, ఆమెభర్త డా.నర్సింగరావు, కొయ్యూరుఎంపిపి బడుగురమేష్ హుటాహుటిన సిఎంజగన్ దగ్గరకువెళ్లగా, పార్టీగెలుపుదృష్ట్యా సామాజికసమీకరణాల కారణంగా టికెట్ల కేటాయింపులో చేర్పులు,మార్పులు చేయాల్సి వచ్చిందని, పార్టీశ్రేయస్సుకై పరిస్థితి అర్థంచేసుకుని, పార్టీగెలుపుకు కృషిచేయాలని భాగ్యలక్ష్మిని సిఎంజగన్ వారించడమేకాకుండా, ఎమ్మెల్సీగా అవకాశం కల్పిస్తానంటూ హామీఇచ్చినట్టు తెలుస్తోంది. ఈమేరకు త్వరలో పాడేరులో నిర్వహించనున్న బస్సుయాత్రలో ఈ విషయమై సిఎంజగన్ బహిరంగప్రకటన చేయనున్నట్టు తెలుస్తోంది.

# టెలీకమ్యూనికేషన్ అడ్వయిజరీ కమిటి సభ్యుడుగా 'అరిమెల'



కొయ్యూరు, మార్చి24, ప్రభాతవార్త

ఉమ్మడి విశాఖపట్నం జిల్లాటెలికమ్యూనికేషన్ అడ్వయిజరీ కమిటి సభ్యుడుగా బిజెపి గిరిజనమోర్చా జిల్లాఅధ్యక్షులు అరిమెలరాజు నియమితులయ్యారు. దివంగతబిజెపినేత లోకులగాంధీ అనుచరుడుగా పార్టీలో గుర్తింపు పొందిన అరిమెలరాజు మండలస్థాయిలో వివిధ పార్టీపదవులు నిర్వహించి, ప్రస్తుతం బిజెపి గిరిజనమోర్చా జిల్లాఅధ్యక్షులుగా పనిచేస్తున్నారు. పార్టీకార్యక్రమాల్లో చురుగ్గాపాల్గొనే అరిమెలరాజుకు ఉమ్మడి విశాఖజిల్లా టెలికమ్యూనికేషన్ అడ్వయిజరీకమిటి సభ్యుడుగా నియమించడంపట్ల పలువురు హర్షం వ్యక్తంచేస్తున్నారు. తనను గుర్తించి, అడ్వయిజరీకమిటి సభ్యుడుగా పార్టీఅధ్యక్షురాలు దగ్గుబాటిపురందేశ్వరి, మాజీఅధ్యక్షులు సోమువీర్రాజు, రాష్ట్రగిరిజనమోర్చా అధ్యక్షులు కురుసా ఉమామహేశ్వర్రావు, బిజెపిజిల్లా అధ్యక్షులు పాంగిరాజారావు, బిజెపి పాడేరుఅసెంబ్లీ కన్వీనర్ కూడాకృష్ణారావులకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్టు అరిమెలరాజు తెలిపారు.

# నామకరణోత్సవం..'ధాన్యశ్రేయస్క'రం..!

### అరకు ఎంపి గొడ్డేటి మాధవి ఇంట సందడే సందడి



కొయ్యూరు, మార్చి24, ప్రభాతవార్త

అరకుఎంపి గొడ్డేటిమాధవి గృహంలో ఆదివారం నామకరణోత్సవ సందడి సాగింది. శుభముహూర్తాన నామకరణం గావించడం ఎంతోశ్రేయస్కరం అనిభావించిన ఎంపి మాధవి,శివప్రసాద్ దంపతులు తమ కుమార్తెకు వేదపండితుల నడుమ 'ధాన్యశ్రేయస్క' అని నామకరణం చేసారు. ఈ నామకరణోత్సవం సందర్భంగా మండలంలోని శరభన్నపాలెంలోని ఎంపిమాధవి,శివప్రసాద్ దంపతుల గృహం అతిథులతో సందడిసందడిగా కనిపించింది. కాగా అరకుఎంపి గొడ్డేటిమాధవి,శివప్రసాద్ దంపతుల కుమార్తెకు ఇటీవల స్వయానా సిఎంజగన్ పేరును పెట్టిన విషయం విధితమే. ఈ పేరునే సోమవారం బంధువులనడుమ పండితులచేత తొలిసారి పలికించడంద్వారా నామకరణోత్సవాన్ని వేడుకగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు బంధువులు, అభిమానులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల సమ్మేళనం..!

### 35 ఏళ్ల అనంతరం కలుసుకున్న 10వ తరగతి పూర్వ విద్యార్థులు

కూనవరం, మార్చి 24, ప్రభాతవార్త



అలనాటి తీపి గుర్తులు.. కొంటె అల్లరి చేష్టలు.. ఒకరినొకరు ఆలింగనాలు.. .పెనవేసుకుంటూ పూర్వ విద్యార్థులంతా ఒక్కసారిగా కలుసుకున్నారు. గత స్మృతులను నెమరువేసుకున్నారు. ఈ పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి కూనవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వేదికగా నిలిచింది. కూనవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థులు 35 ఏళ్ళ అనంతరం ఆదివారం ఒక్కసారిగా కలుసుకున్నారు.పాఠశాలలో 1988-89లో పదవ తరగతి బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు అంతా ఒకే చోటికి చేరారు. ముందుగా వారు కూనవరంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. తాము విద్యనభ్యసించిన పాఠశాలలో అలనాటి పరిస్థితులను, ప్రస్తుత తీరు తెన్నులను గుర్తు చేసుకున్నారు. అప్పటి ఉపాధ్యాయులు, సహ విద్యార్థులతో కలిసి గడిపిన రోజులను ఒకరికి ఒకరు విశ్లేషించుకుంటూ ఆనందం ముచ్చటించుకున్నారు. ప్రస్తుతం బిజీబిజీగా గడుపుతున్న జీవన విధానంలో ఎలాగైనా అంతా ఒకచోటికి కలుసుకోవాలని వారంతా భావించారు. ఆదివారం టూర్ ప్లాన్ చేసుకుని పాఠశాలకు విచ్చేశారు. అనంతరం పూర్వ విద్యార్థులంతా కలిసి చింతూరు మండలంలోని పొల్లూరు జలపాతం, ఫోర్ బై జలాశయంతో పాటు పుష్ప సినిమా చిత్రీకరణ ప్రదేశాలను తిలకించి ఆనందంగా ఉల్లాసంగా గడిపారు. కలిసిన వారిలో పూర్వ విద్యార్థులు షౌకత్, పారి శ్రీనివాసరావు, నందికొండ హరిప్రసాద్, నోముల శ్రీను, నాగబాబు, శ్రీదేవి, కుమారి, పద్మ, మాధవి, మురళీ, రామకృష్ణ, పాల్గొన్నారు.

# ఆరు నాటు తుపాకులను స్వచ్ఛందంగా పోలీసులకు అందజేత

రాజవొమ్మంగి, మార్చి 24, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం జెడ్డంగి పోలీస్‌స్టేషన్ పరిధిలో గల ఒకిర్తి, వంచంగి గ్రామాలనుండి ఆరు నాటు తుపాకులను స్వచ్ఛందంగా పోలీసులకు అప్పగించినట్లు అడ్డతీగల రాజవొమ్మంగి పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సన్యాసినాయుడు తెలిపారు. జెడ్డంగి పోలీస్‌స్టేషన్‌లో ఎస్.ఐ టి.రఘునాథరావు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో సిఐ మాట్లాడుతూ నాటు తుపాకులు కాని, లైసెన్స్ లేని తుపాకులను స్వచ్ఛందంగా అప్పగించాలంటూ జిల్లా ఎస్పీ తుహిన్‌సిన్హా, రంపచోడవరం అడిషనల్ ఎస్పీ జగదీష్ అడహళ్లి ఆదేశాలతో కోరడంపై స్వచ్ఛందంగా మండలంలో 14 నాటు తుపాకులను అప్పగించారని అన్నారు. మండలంలో ఇంకా ఎవరైనా తుపాకులు ఉంటే స్వచ్ఛందంగా అప్పగించాలని లేని యెడల తుపాకులు ఉన్నట్లు రుజువైతే భారతీయ ఆయుధాల చట్టం ప్రకారం కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలను తీసుకుంటామన్నారు. జెడ్డంగి పోలీస్‌స్టేషన్ పరిధిలో 23 ఎన్నికల పోలింగ్ కేంద్రాలను తనిఖీలను నిర్వహించినట్లు సిఐ తెలిపారు. ఈకార్యక్రమంలో సిఐ సన్యాసినాయుడు, ఎస్ఐ టి.రఘునాథరావు, హెడ్‌కానిస్టేబుల్ సుబ్బారావు, కానిస్టేబుల్ సురేష్, ప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు.

# ఎన్నికల నేపథ్యంలో విస్తృతంగా వాహనాలు, కల్వర్టుల తనిఖీలు



రాజవొమ్మంగి, మార్చి 24, ప్రభాతవార్త

ఎన్నికల నేపద్యంలో అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం జెడ్డంగి పోలీస్‌స్టేషన్ పరిధిలో ఉర్లాకులపాడు గ్రామం వద్ద ఎస్ఐ టి.రఘునాథరావు ఆద్వర్యంలో పోలీసులు విస్రృతంగా వాహన తనిఖీలను నిర్వహించారు. ప్రతీ ఒక్క వాహనదారుడు తమవాహనానికి సంబందించిన రికార్డులను వెంట ఉండాలన్నారు. ప్రయాణ సమయంలో నగదు వెంట ఉంటే దానికి సంబందించిన రికార్డులు వెంట ఉండాలన్నారు. జెడ్డంగి గ్రామం నుండి వట్టిగడ్డ గ్రామల మద్య జాతీయ రహదారి మద్యలో ఉన్న కల్వర్టులను ఎస్ఐ టి.రఘునాధరావు పర్యవేక్షణలో పోలీసులు తనిఖీలను చేసారు. ఈకార్యక్రమంలో ఎస్ఐ టి.రఘునాధరావు, రాజ్‌కుమార్, ఎపియస్‌పి సిబ్బంది విధులను నిర్వహించారు.

# ఘనంగా మట్టల ఆదివారం పండుగలు

రాజవొమ్మంగి, మార్చి 24, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలంలో ఆదివారం ఘనంగా మట్టల ఆదివారం పండుగను ఘనంగా చేసుకున్నారు. బోర్నగూడెం, జెడ్డంగి, అమీనాబాద్, వాతంగిల్లో గల లూథరన్ చర్చి వద్ధ పాస్టర్ ప్రవీణ్ ప్రత్యేక ప్రార్ధనలను చేసారు. అనంతరం ఈతమట్టలను పువ్వులతో అలంకరించి వాటితో గ్రామమంతా ఊరేగటం జరిగింది. యేసుక్రీస్తు జరుసలేం జయప్రవేశం సందర్భంగా ఈమట్టల ఆదివారం జరుపుకుంటామని పాస్టర్ ప్రవీణ్ అన్నారు. యెరుసలేం మందిరాన్ని పవిత్రపర్చుటకు గాడిదను ఎక్కి వెళ్తుండగా ప్రజలు దారిపొడవునా బట్టలు, కొమ్మలు పర్చుతూ మట్టలను పట్టుకుని యూదల రాజు జయహో, జయహో హోసన్నా, జయము అంటూ యేసుక్రీస్తును చూసి నినాదాలు చేసారన్నారు. మట్టల ఆదివారంను పరమ పవిత్రంగా చేసుకోవడం జరుగుతుందన్నారు. ఈపండుగకు సంఘస్థులు పాల్గొన్నారు.

# కూనవరంలో మంచినీటి ఎద్దడిని నివారించాలి



### మండల సిపిఎం కమిటీ డిమాండ్

కూనవరం, మార్చి 24, ప్రభాతవార్త

జీవనదులైన గోదావరి శబరి సంగమ స్థలమైన మేజర్ పంచాయతీ కూనవరంలో ఈ వేసవిలో ప్రజలు మంచినీటి ఎద్దడిని ఎదుర్కొంటున్నారు. నీటి ఎద్దడిని దృష్టిలో పెట్టుకుని ఆదివారం రోజున సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల పరిషత్ ఉపాధ్యక్షుడు కొమరం పెంటయ్య మాట్లాడుతూ స్థానిక పంచాయతీ పరిధిలోని గ్రామాలైన కూనవరం, టేకులబోరు గ్రామ ప్రజలు నీటి ఎద్దడిని తీవ్రంగా ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రతీరోజూ కొళాయిల ద్వారా ఇవ్వాల్సిన మంచినీరు రెండురోజుల కొకసారి నీటి సరఫరా చేస్తున్నారు. టేకులబోరు గ్రామస్థులు నదుల నుండి వాహనాలపై ఎవరికి వారు తెచ్చుకుంటున్నారని అన్నారు. శుభకార్యాలు జరిగే రోజులలో మంచినీటి ఎద్దడిని ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. మండల వ్యాప్తంగా గ్రామాల్లో ప్రజలు నీటి ఎద్దడిని ఎదుర్కొంటున్నారని అధికారులు స్పందించి నీటి ఎద్దడిని పరిష్కరించాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి పాయం సీతారామయ్య, జిల్లా కమిటీ సభ్యులు మేకల నాగేశ్వరరావు, ఎంపిటిసి, జయసుధ, సర్పంచ్‌లు బొగ్గా వెంకమ్మ, శంకర్ మండల కమిటీ సభ్యులు శ్రీనివాసరావు, సత్యనారాయణ, బాబు, బూరయ్య తదితరులు పాల్గొన్నారు.

# శ్రీమోదకొండమ్మ జాతర మహోత్సవాలకు చందాలు వసూళ్ల ప్రారంభం

పాడేరు,మార్చి24,ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్యదేవత,మన్య ప్రజల ఇలవేల్పు పాడేరు శ్రీమోద కొండమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు మే 19,20, 21 తేదీల్లో నిర్వహించిన సంగతి తెలిసిందే.ఈ ఉత్సవాలు అత్యంత వైభవంగా ఘనంగా నిర్వహించడానికి అన్నివర్గాల నుంచి ఉత్సవ కమిటీ చందాలు వసూలు చేసే కార్యక్రమాన్ని ఆదివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా పాడేరు పట్టణం శివాలయం వీధిలో చందాలు అడిగే కార్యక్రమాన్ని పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారి ఆలయం కమిటీ ప్రధానకార్యదర్శి కొట్టగుల్లి సింహాచలంనాయుడు పర్యవేక్షణలో ఉత్సవ కమిటీ చైర్మన్‌కొట్టగుల్లి రామారావు,యాదగిరి శ్రీను,ఉత్సవ కమిటీ బాలన్న ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# అరకు పార్లమెంట్ ఎన్డీఏ అభ్యర్థిగా కొత్తపల్లి గీత పేరు ఖరారు

### అరకు మాజీ ఎంపి కొత్తపల్లి గీత అభ్యర్థత్వంపైనే బిజెపి అధిష్టానం మొగ్గు

పాడేరు,మార్చి24,ప్రభాతవార్త

అరకు పార్లమెంట్ నియోజకవర్గం ఎన్డీఏ ఎంపి అభ్యర్థిగా కొత్తపల్లి గీత పేరును భారతీయ జనతా పార్టీ అధిష్టాణం ఖరారు చేస్తూ ప్రకటించారు.తెలుగుదేశం,బిజెపి,జనసేన పార్టీల కూటమి పొత్తుల్లో భాగంగా అరకు పార్లమెంట్ స్థానాన్ని బిజెపికి,అలాగే పాడేరు అసెంబ్లీ స్థానాన్ని బిజెపికి కేటాయించారు.అయితే ఎంపి,ఎమ్మెల్యే అభ్యర్థులను ప్రకటించడంతో తెలుగుదేశం పార్టీ,జనసేన పార్టీలు ముందున్నా బిజెపి ఎంపి అభ్యర్థులను, ఎమ్మెల్యే అభ్యర్థులను బిజెపి ప్రకటించడంలో తీవ్ర జాప్యం జరిగిందనే చెప్పాలి.అభ్యర్థుల ఎంపికలో పలుమార్లు బిజెపి అధిష్టాణం చర్చలు జరుపుతూ వస్తూ ఉంది.అయితే ఎట్టికేలకు రాష్ట్రంలో పోటీ చేయనున్న బిజెపి పార్లమెంట్ అభ్యర్థులను,అసెంబ్లీ అభ్యర్థులను బిజెపి అదిష్టాణం ప్రకటించింది.అరకు పార్లమెంట్ ఎన్డీఏ అభ్యర్థిగా అరకు మాజీ ఎంపి కొత్తపల్లి గీత,పాడేరు అసెంబ్లీ అభ్యర్థిగా కురుసా ఉమా మహేశ్వరరావులను బిజెపి అధిష్టాణం ప్రకటించడంతో ఈ రెండు నియోజక వర్గాల్లో టిడిపి,బిజెపి,జనసేన పార్టీల్లో నెలకొని ఉన్న ఉత్కంఠకు తెరపడినట్టయింది.బిజెపి ఎంపి అభ్యర్థి కొత్తపల్లి గీత కు అరకు పార్లమెంట్ నియోజకవర్గాల్లో పట్టు ఉన్న నాయకురాలు.2014 ఎన్నికల్లో వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ తరుపున అరకు పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేసి సుమారు 92 వేల ఓట్లు మెజార్టీతో అరకు ఎంపిగా కొత్తపల్లి గీత విజయం సాధించారు.2018 సంవత్సరంలో జనజాగృతి పార్టీ ఏర్పాటుచేసి ఆ పార్టీని బిజెపి జాతీయ అధ్యక్షులు నడ్డా,ప్రధాని నరేంద్రమోడీ సమక్షంలో కొత్తపల్లి గీత బిజెపిలో చేరి జనజాగృతి పార్టీని బిజెపిలో విలీనం చేసారు.అయితే 2019 ఎన్నికల్లో ఎంపి గీత ఎక్కడ నుంచి పోటీ చేయలేదు.బిజెపిలో చేరిన నాటి నుంచి గీత మళ్లీ అరకు పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేయాలనే పట్టుదలతో ఉంటూ బిజెపి అగ్ర నాయకత్వంతో టచ్‌లో ఉంటూ అరకు ఎంపి టిక్కెట్ కోసం అప్పటి నుంచే ప్రయత్నాలు చేస్తూ రావడమే కాకుండా అరకు పార్లమెంట్ పరిధిలో ఉన్న ఏడు నియోజకవర్గాల్లో పర్యాటనలు చేస్తూ పార్టీ శ్రేణులతో కలిసి సమావేశాలు ఏర్పాటు చేయడం వంటి కార్యక్రమాలు చేపడుతూ అందరితో సఖ్యతగా ఉంటూ వస్తున్నారు.ఈ సారి సార్వత్రిక ఎన్నికల్లో అరకు బిజెపి టిక్కెట్ సాధించాలనే పట్టుదలతో కొత్తపల్లి గీత తనదైన శైలీలో ప్రయత్నాలుచేస్తూ వచ్చారు. రాష్ట్రంలో తెలుగుదేశం,జనసేన,బిజెపి కూటమిగా ఏర్పడటంతో ఎన్డీఏ ఉమ్మడి అభ్యర్థిగా తన పేరును ఖరారు చేయాలంటూ బిజెపి అధిష్టాణం వద్ద ,కేంద్ర కమిటీకి బిజెపి రాష్ట్ర కమిటీ ద్వారా సిఫార్సు చేయించుకున్నారు. ప్రస్తుతం నెలకొని ఉన్న రాజకీయ సమీకరణలతో అరకు పార్లమెంట్ అభ్యర్థి కొత్తపల్లి గీత అయితేనే సమర్ధవంతమైన అభ్యర్థి అంటూ అరకు ఎంపి గెలుపు కూడా సాధ్యంగా ఉంటుందని ఎన్డీఏ కూటమి నిర్ణయానికి వచ్చి అరకు మాజీ ఎంపి కొత్తపల్లి గీత అభ్యర్థిగా ప్రకటించినట్టు తెలుస్తోంది.అంతేకాకుండా అరకు పార్లమెంట్ పరిధిలో ఉన్న ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో గెలుపు గుర్రాలకే టిక్కెట్లు వచ్చేలా గీత ప్రయత్నాలు చేసారని దీంతో అమె సూచించిన టిడిపి,జనసేన అభ్యర్థులకే టిక్కెట్లు కేటాయించినట్టు తెలుస్తోంది.

### అరకు పార్లమెంట్ ఎన్డీఏ అభ్యర్థి బయోడేటా వివరాలు:-

| | | |
|---|---|---|
| **పేరు** | : | కొత్తపల్లి గీత, |
| **స్వగ్రామం** | : | తిమ్మాపురం,తూర్పుగోదావరిజిల్లా, |
| **తల్లిదండ్రులు** | : | కొత్తపల్లి జాకబ్,లిజ్జమ్మ, |
| **భర్త** | : | పిఆర్‌కె రావు, |
| **విద్యార్హతలు** | : | బ్యాచలర్ ఆఫ్ ఎడ్యూకేషన్,విశాఖ,మాస్టర్ ఆఫ్ ఆర్ట్‌పిజికల్‌పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ మరియు సోషాలజీ,ఆంధ్రాయూనివర్సిటీ, |
| **కెరీర్** | : | ట్రైబల్ హెల్త్ యాక్షన్ సోసైటీ,గీతాస్ జనరల్ ఎన్వీల్‌మెంట్ ఎడ్యూకేషన్,బ్యాంక్ మేనేజర్,తూర్పుగోదావరి, విశాఖ,శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లో గిరిజనులకు విద్యాప్రమాణాలు కోసం పలు కార్యక్రమాలు,ఉచిత వైద్యశిబిరాలు,మందులు ఉచితంగా పంపిణీ కార్యక్రమాలు,అరకు ఎంపిగా పలు కేంద్ర ప్రభుత్వ కమిటీల్లో నియామకాలతో ఆయా కమిటీల్లో యాక్టీవ్‌గా ఉండటం,2014 నుంచి 2017 వరకూఅరకుకాఫీ ప్రమోటింగ్ చేస్తూ ఆర్గానిక్ కాఫీ సాగులో అరకు కాఫీకి గోల్డ్ మెడల్ సాదించడం,ప్రస్తుతం బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షురాలుగా కొత్తపల్లి గీత పదవిలో కొనసాగుతున్నారు. వికసిత్, సంకల్ప యాత్ర అవగాహన సదస్సులు నిర్వహించారు. స్వచ్ఛభారత్ చైతన్య కార్యక్రమాలు, దీంతో ప్రధాని మోడీ సైతం గీత సేవలను ప్రశంసించడం ఇలా పలు కార్యక్రమాలు చేస్తూ మాజీ ఎంపి గీత బిజెపి అగ్రనాయకులతో పరిచయాలు ఏర్పడ్డాయి. ఈ సార్వత్రిక ఎన్నికలను బిజెపి ఎన్డీఏ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో అరకు ఎన్డీఏ అభ్యర్థిగా కొత్తపల్లి గీతను ఎంపిక చేసినట్టు తెలుస్తోంది.అరకు ఎంపి అభ్యర్థిగా గీత పేరు ఖరారు చేయడంతో ఎన్నికల బరిలో దిగేందుకు గీత ఏర్పాట్లు చేసుకుంటున్నారు. |



# రాజాధిరాజ వాహనంపై కళ్యాణ వేంకటేశ్వరుడు



నక్కపల్లి, మార్చి 24, ప్రభాతవార్త

మండలంలోని ఉపమాక క్షేత్రంలో స్వామివారి వార్షిక కళ్యాణోత్సవాల్లో భాగంగా ఆదివారం సాయంత్రం రాజాధిరాజ వాహనంపై స్వామి వారి తిరువీధి సేవ, తోట ఉత్సవం జరిగింది. ఆలయానికి 2కి.మీ దూరంలో సీహెచ్‌ఎల్ పురం వద్ద వున్న స్వామివారి తోటకు రాజాధిరాజ వాహనంపై స్వామివారిని అలంకరించి తీసుకెళ్లారు. అక్కడ వున్న రాతి కల్యాణ మండపంపై పూజా కార్యక్రమాలు చేసి ప్రసాదాలు పంపిణీ చేశారు. తదుపరి రాత్రి మాడవీధుల్లో తిరువీధి సేవ జరిగింది. ఆదివారం కూడా ఉపమాక వెంకన్న ఆలయాన్ని రికార్డు స్థాయిలో భక్తులు దర్శించుకున్నారు. ఆలయంలో వున్న క్యూ లైన్లన్నీ భక్తులతో నిండిపోయాయి. ఉత్సవాల్లో భాగంగా శనివారం రాత్రి నిర్వహిం చిన పండిత సభ (సదస్యం) విశేషంగా అలరించింది. తోట ఉత్సవంలో భాగంగా ఆలయ ప్రధానార్చకులు గొట్టుముక్కల ప్రసాదాచార్యులు, అర్చకులు సంకర్షణపల్లి కృష్ణమాచార్యులు, పీసపాటి శేషాచార్యులు, భాగవతం సాయి గోపాలాచార్యులు, నందూరి రాజగోపాలాచార్యులు పూజా కార్యక్రమాలు చేశారు.



# చూడలని వుందా!!

### తరబూ జలపాతం -ఎక్కడ ఈ అందాల జలపాతం -ఆంధ్రాఒడిస్సా సరిహద్దు బోర్డర్లో



మోతుగూడెం, మార్చి 24, ప్రభాతవార్త

ప్రకృతిలో ఎన్నెన్నో అందాలు అందులో జలపాతాలు అంటే ఇష్టపడని వారెవరూ!! వాటి శోయాగాల అందం ఎత్తైన బండరాళ్ళ మధ్య జలజల జారే నీటి పరవళ్లు సవ్వడులు. జాలువారే నిటి శబ్దాలు వినశొంపుహోరులు లయలు, పాలపొంగు నురగల్లా కనిపించే నల్లరాళ్ల మద్య తెల్లని సోయగాల దృశ్యం. చూస్తుంటే మన మనస్సును హాయిగొలిపే పులకరింప చేస్తుందిలే. ఆ జలపాతంలో జలకాలాడాలని అనిపిస్తుంది. సెల్ఫీలతో వివిధ రకాల భంగిమల ఫోజులతో ఫొటోలు దిగాలని అనిపిస్తుంది. పచ్చని దట్టమైన రకరకాల భారీ వృక్షాలు వాటి మధ్య పక్షుల కిలకిల రావాలతో వింతైన శ్రావ్య శబ్ధాల గానలతో అద్భుతంగా వుంది. అక్కడకి వెళితే భలె వుంటుందిలే! ప్రకృతి ప్రేమికుల ఆనందం అంతా ఇంతగా వర్ణించలేనందగా సంబరపడుతుంటారు సుమా!! ఈ మధ్య ప్రీ వెడ్ షూటింగ్లు ట్రెండ్ బాగా నడుస్తుంది. తెలుగు ఇరు రాష్ట్రాల నుండి ఫోటో గ్రాఫర్లు వరంగల్ ఖమ్మం నకెరికల్ ఇటు విశాఖ భిమవరం తదితర సుదూర ప్రాంతాల నుండి నవదంపుతులతో ఆ పరిసరాలు పర్యటకంగా కూడా బిజీగా మారిపోతుంది. ఇక్కడ వెడ్డింగ్ షూట్లతో చిత్రరూపమై ప్రపంచానికి పరిచయం చేస్తున్నాయి. ఇంతకి ఈ జలపాతం ఎక్కడ వుందనే కధ మీ ఆత్రుత!! అల్లూరి సీతారామ రాజు జిల్లా సీలేరుకి సరిహద్దు ఒడిస్సా బొర్డర్లో వుంది. సీలేరు నుండి సుమారుగా 50 కిలోమీటర్లు అలాగే మోతుగూడెం నుండి 110 కిలమీటర్ల దూరంలో వుంది. దీన్నే తరబూ జలపాతం అని పిలుస్తున్నారు. చూడలని వుంటే ఈ గ్రామాల్లో రిసార్ట్‌లు వున్నాయి. ఇక్కడ స్టే చేసి అక్కడ నుండి మీ ప్రయాణం అలా అలా సాగించ వచ్చా మరి ఓ సారి అలా చూసోద్దామా!!



# అధికారమే లక్ష్యంగా టిడిపి జనసేన పార్టీ శ్రేణులు కృషి చేయాలి : చింతకాయల విజయ్

గొలుగొండ, మార్చి 24, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ఇంటికి సాగనంపేందుకు టిడిపి జనసేన పార్టీ శ్రేణులు కృషి చేయాలని రాష్ట్ర టిడిపి ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ పిలుపునిచ్చారు. శంఖారావం కార్యక్రమంలో భాగంగా పాత కృష్ణాదేవి పేట పంచాయతీలో నిర్వహించిన సమావేశాల్లో మాట్లాడుతూ అధికారమే లక్ష్యంగా పాటుపడాలన్నారు. ఇంతటి దౌర్భాగ్యమైన పాలనను ప్రజలు ఎప్పుడు చూసి ఉండరని అభివృద్ధి సంక్షేమానికి పట్టం కట్టేందుకు ప్రజల సిద్ధంగా ఉన్నారని అన్నారు. అన్ని రంగాల్లోని రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశారని, అభివృద్ధి అయితే కానరాకుండా పోయిందని, అప్పులు అయితే కొండలా పెరిగాయని విజయ్ అన్నారు. తెలుగుదేశం పార్టీతో జతకట్టిన జనసైనికులు కూడా కలిసికట్టుగా కృషిచేసి ప్రభుత్వం ఏర్పాటుకు పాటుపడాలన్నారు. ఇంటింటికి వెళ్లి మద్దతు ఇవ్వాలంటూ ప్రజలను అర్జించారు. కోటమదే విజయం అని చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన వెంటనే సుస్థిరమైన పాలనతో పాటు అభివృద్ధి సంక్షేమం కూడా పరుగులు పెట్టిస్తారని అన్నారు. బీసీలకు ఇచ్చిన మాట ప్రకారం 50 ఏళ్లకే రూ.4వేలు పెన్షన్ ఎప్పటిలాగే, అన్ని వర్గాలకు ఒకటో తారీఖున పెన్షన్ ఇచ్చే బాధ్యత ప్రభుత్వానిదే అన్నారు. వైసిపి ప్రభుత్వంలో దోపిడీతోపాటు బెదిరింపు రాజకీయాలు, అక్రమ అరెస్టులు అధికమై ప్రశ్నించే గొంతుకుపై కత్తి పెట్టే విధంగా పాలన ఉందన్నారు. మండల పార్టీ అధ్యక్షులు అడిగర్ల అప్పలనాయుడు, జనసేన మండల పార్టీ అధ్యక్షుడు గండెం దొరబాబు, స్థానిక నాయకులు, చోద్యం సర్పంచ్ ఆలపరెడ్డి గోపాలకృష్ణ, సీనియర్ నాయకులు చిటికెల సాంబమూర్తితో పాటు స్థానిక పార్టీ నాయకులతోపాటు ముఖ్య నాయకులు, ఆయా గ్రామాల కార్యకర్తలు పాల్గొన్నారు.

# మనసు దోచుకునే అందమైన వైజాగ్ బీచ్‌లు

విశాఖపట్నం, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న అందమైన నగరం విశాఖపట్నం, ఈ నగరానికి వాణిజ్యపరంగానే కాక పర్యాటకంగానూ ప్రత్యేక స్థానం ఉంది. సెలవు రోజులను సరదాగా గడిపేందుకు ఇది సరైన గమ్యస్థానం. రాష్ట్ర నలుమూలల నుంచే కాకుండా దేవ, విదేశీ టూరిస్టులు కూడా ఏటా అధిక సంఖ్యలో విశాఖ సందర్శనకు వస్తూ ఉంటారు. విశాఖ నగరాన్ని వైజాగ్ అని కూడా పిలుస్తారు. విశాలమైన సాగరతీరం, ఎత్తైన కొండలు, ఉద్యాన వనాలు, నోరూరించే ఆహారపదార్థాలు,షాపింగ్, నైట్ లైఫ్ ఇలా పర్యాటకులకు దొరకనిదంటూ ఏదీ ఉండదు. విశాఖపట్నం వచ్చి ఇక్కడి ప్రముఖ బీచ్‌లను సందర్శించకపోతే మీరు చాలా మిస్ అయిన వారు అవుతారు. తెల్లవారు జామున వాకింగ్ మొదలుకొని సాయంత్రం వేళ సేద తీరే వరకూ సందర్శించాల్సినవి అనేక బీచ్‌లు ఇక్కడ ఉన్నాయి. ఇవి వినోదాన్ని పంచడంతోపాటు మీలో కొత్త ఉత్సాహాన్ని నింపుతాయి. కాబట్టి ఆలస్యం లేకుండా ఆ బీచ్ ప్రదేశాలు ఏమిటీ? ఎక్కడ ఉన్నాయి? అనే వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం.

### ఆర్.కె.బీచ్ .... అందమైన, సుందరమైన బీచ్...

రామకృష్ణ మఠం ఈ బీచ్‌కు సమీపంలో ఉండడం వలన రామకృష్ణ బీచ్ అనే పేరు వచ్చింది. దీనిని ఆర్.కె.బీచ్ అని కూడా పిలుస్తారు. నగరానికి వచ్చే పర్యాటకులు మొట్ట మొదట ఆకర్షించే బీచ్ ఇదే. దీనిని సందర్శించిన తరువాతే పర్యాటకులు విశాఖలో తమ ట్రిప్ మొదలుపెడుతుంటారు. సాయంత్రం వేళ జనసందోహాలతో ఈ బీచ్ కోలాహలంగా ఉంటుంది. నగరంలో బాగా అభివృద్ధి చెందిన బీచ్‌లలో ఇది ఒకటి. ప్రముఖ హోటళ్లు, రెస్టారెంట్లతో పాటు పార్కులు, మ్యూజియంలు, వంటి అనేక పర్యాటక ఆకర్షణలు ఇక్కడ ఉంటాయి. పొడవైన ఈ బీచ్ రోడ్డులో సైకిల్ రైడ్ చేసే వీలుంది. మొబైల్ యాప్ ద్వారా ఈ సైకిళ్లకు కొంత రుసుము చెల్లించి రైడ్‌కు వెళ్లవచ్చు. తొలిసారి సందర్శించే వారికి ఫ్రీ రైడ్ కూడా ఉంటుంది. బీచ్ దృశ్యాలను చూస్తూ రాత్రి బస చేయాలనుకునే పర్యాటకుల కోసం బీచ్ రోడ్డులో అనేక హోటళ్లు అందుబాటులో ఉన్నాయి.

### అందాలకు నిలయం ... రుషికొండ బీచ్....

ఆర్.కె.బీచ్ నుంచి 11.5 కి.మీ. దూరంలో రుషికొండ బీచ్ ఉంటుంది. నగరానికి కాస్త దూరంగా పచ్చదనం మధ్య లేతనీలి రంగులో కనిపించే ఈ బీచ్ దృశ్యాలు పర్యాటకులను కట్టిపడేస్తాయి. పారా గ్లైడింగ్ స్పీడ్ బోట్ రైడింగ్‌తో పాటు అనేక వాటర్ స్పోర్ట్స్ ఇక్కడ టూరిస్టులకు అందుబాటులో ఉంటాయి. స్నేహితులు లేదా ఫ్యామిలీతో కలిసి ఇక్కడ సరదాగా సమయాన్ని గడపవచ్చు. విదేశీ పర్యాటకుల తాకిడి కూడా ఇక్కడ ఎక్కువగా ఉంటుంది. టూరిస్టులు బస చేసేందుకు వీలుగా అనేక కాటేజీలు, హోటళ్లు అందుబాటులో ఉంటాయి. సాయంత్రం వేళ రుషికొండలో ప్రకృతి దృశ్యాలు ఎంతో రమణీయంగా అనిపిస్తాయి.

### యారాడ బీచ్... యమ అదుర్స్...

ఆర్.కె.బీచ్ నుంచి 22 కి.మీ దూరంలో యారాడ బీచ్ ఉంటుంది. విశాఖ పర్యటనకు వచ్చే టూరిస్టులు తప్పక చూడవల్సిన బీచ్‌లలో ఇది ఒకటి. విశాఖ నుంచి యారాడ మధ్య ప్రయాణం పర్యాటకులకు ఎంతో ప్రత్యేకంగా ఉంటుంది. ఇక్కడికి చేరుకోవాలంటే యారాడ కొండ ఎక్కి దిగాల్సి ఉంటుంది. ఈ ఘాట్ రోడ్డు ప్రయాణం, అక్కడి నుంచి కనిపించే సాగర తీర దృశ్యాలు ఎంతో మనోహరంగా ఉంటాయి. ఇక్కడ పర్యాటకులకు నచ్చిన ఆహార పదార్థాలు చాలా తక్కువగా లభిస్తాయి. కాబట్టి కావాల్సిన స్నాక్స్, భోజనం మంచి నీటిని మీ వెంట తీసుకెళ్లడం మంచిది. మీ ప్రియమైన వారితో ఏకాంతంగా గడిపేందుకు యారాడ ఎన్నో సుందర దృశ్యాలను ఆవిష్కరిస్తుంది.

### భీమిలీ బీచ్ అంటే నే బే ఆఫ్ బెంగాల్...

ఆర్.కె.బీచ్ నుంచి భీమిలీ బీచ్ రోడ్డు గుండా 27. కి.మీ ప్రయాణించి ఇక్కడికి చేరుకోవాలి. బే ఆఫ్ బెంగాల్‌లో గొస్తనీ నది కలిసే దృశ్యాలు భీమునిపట్నం బీచ్‌లో పర్యాటకులను ఎంతో ఆకట్టుకుంటాయి. చారిత్రక నేపథ్యంలో ఉన్న భీమిలీలో ఎన్నో పర్యాటక ఆకర్షణలు ఉన్నాయి. 17వ శతాబ్ధం నాటి కోటలు, సమాధులు డచ్ కాలం నాటి వైభవాన్ని కళ్లకు కడతాయి. ఇక్కడి పావురాల కొండపై బౌద్ధమత ఆనవాళ్లతో పాటు లైట్ హౌస్ సందర్శన ఎంతో ప్రత్యేకంగా ఉంటాయి. మత్స్యకారుల జీవన విధానాన్ని అతి దగ్గరగా ఇక్కడ చూడవచ్చు.

### షూటింగ్‌లకు నిలయం ... గంగవరం బీచ్ ...

ఆర్.కె.బీచ్ నుంచి గాజువాక వయా సింధియా మార్గంలో 28 కి.మీ దూరంలో గంగవరం బీచ్ ఉంటుంది. దీనికి సమీపంలో ఉండే పోర్టు ప్రాంతం నగరంలో ఎంతో ప్రసిద్ధి చెందింది. దర్శకులు, టీవీ సీరియళ్లు, సినిమా షూటింగ్‌లకు గంగవరం బీచ్‌కు ప్రాధాన్యత ఇస్తుంటారు. ఆకట్టుకునే ప్రకృతి దృశ్యాలు, కొబ్బరి చెట్లు, తాటిచెట్లు, మధ్య స్నేహితులతో కలిసి సరదాగా ఇక్కడ సమయాన్ని గడపవచ్చు.

emptу file:Layout 1 1/1/02 6:43 AM Page 1



# పాత్రల జిడ్డు దూరం చేయాలంటే..



వంటలు రుచిగా ఉండాలని ఉప్పు, కారాలు, నూనెలు కాస్త ఎక్కువగానే దట్టిస్తాం. అందుకే వేపుళ్లు, డీప్‌ఫ్రైలు చేసినప్పుడు గిన్నెలు, కడాయిలు జిడ్డు పట్టేస్తుంటాయి. అలాగే చాలా రోజులు పాత్రలు వాడకపోయినా ఇలా జరుగుతుంది.
ఈ చిట్కాలతో జిడ్డుని దూరం చేయొచ్చు.

**వెనిగర్ :** వంటపాత్రల జిడ్డును తొలగించడంలో వెనిగర్ సహజక్లెన్సర్‌గా ఉపయోగపడుతుంది. వెనిగర్‌నీ, నీటినీ సమాన పరిమాణాల్లో తీసుకుని ఒక స్ప్రేబాటిల్‌లో వేసి జిడ్డుపాత్రలపై స్ప్రే చేయాలి. కాసేపాగి స్క్రబ్బర్‌తో రుద్దితే.. జిడ్డు మాయం.

**నిమ్మరసం :** జిడ్డు ఎక్కువ ఉన్న పాత్రలపై నిమ్మరసం లేదా నిమ్మ చెక్కల పేస్టుని రాయాలి. పది నిమిషాలాగి మెత్తని పీచు, బ్రష్‌తో రుద్ది కడిగితే చక్కగా శుభ్రం అవుతాయి. నిమ్మలోని ఆమ్ల గుణాలు జిడ్డుని తొలగించంలో సాయపడతాయి.



**వేడినీళ్లు :** ఒక పెద్ద తొట్టెలో వేడినీటిని తీసుకుని దానిలో కొద్దిగా సోప్ లిక్విడ్ వేయాలి. దానిలో జిడ్డు పేరుకుపోయిన పాత్రలను వేసి ఇరవై నిమిషాలు ఉంచేయండి. వేడినీళ్లు జిడ్డుని వదిలిస్తాయి.

**. బియ్యం కడుగు :** ఒక టబ్‌లో బియ్యం కడిగిన నీళ్లు పోసి.. దానిలో రెండు స్పూన్ల బేకింగ్‌సోడా, చెక్క నిమ్మరసం పిండాలి. దానిలో మురికిగా ఉన్న పాత్రలను పదినిమిషాలు ఉంచాలి. తర్వాత వేడినీటితో శుభ్రం చేసుకోవాలి. చన్నీళ్లు వాడతే జిడ్డు ఇంకా బలపడుతుంది.

**. బేకింగ్ సోడా :** జిడ్డు పాత్రలపై వంటసోడా చల్లి.. కాసేపయ్యాక బ్రష్ లేదా స్పాంజ్‌తో రుద్ది కడిగితే పాత్రలు తళతళా మెరుస్తాయి. □

## చెలి చిట్కా

1. సాంబారు రుచిగావుండాలంటే సాంబారు కెర్లుతున్నప్పుడు కొన్ని నిమ్మరసం బొట్లు వేయాండి. మంచి రుచిగా వస్తుది. 2. ప్రతివేపుడు కూరలలోను కొబ్బరికోరు వేసుకొంటే మంచి రుచి వస్తుంది.

# సంప్రదాయ వసంత కేళి



భారతీయులు ఎంతో ఆనందంగా సాంప్రదాయ బద్ధంగా జరుపుకొనే పండుగలలో హోలీ ఒకటి. ఇది ప్రతి సంవత్సరం ఫిబ్రవరి లేక మార్చి నెలలో హిందూ క్యాలెండర్ ప్రకారం ఫాల్గుణ మాసంలో వచ్చే పౌర్ణమి నాడు జరుపు కొనే పండుగ. దీనికి మరోపేరు కూడకలదు వసంత పౌర్ణిమ, మరియు ఫాల్గుణ పౌర్ణిమ అని కూడ పిలుస్తారు.

ఈ పండుగ రోజు కుటుంబ సభ్యులందరూ బంధుమిత్రులు కలిసి ఒకేచోట చేరి సంతోషంగా రంగులు చల్లుకుంటూ ఆనందంగా జరుపుకొంటారు. ఈ పండగరోజు ముందు రాత్రి హోలికా దహనాన్ని చేస్తారు. హోలికామంటని వేసి ఇంటిలోని పాత సామాన్లని అందులో వేసి అంటిస్తారు. దానితో వారి వారి ఇంటిలో ఉన్న దరిద్రాన్ని పోయి ఐశ్వర్యం వస్తుందని ఉత్తర భారత ప్రజల నమ్మకం, అక్కడ ప్రజలు మగవారు విచిత్ర ధారణలో తయారవుతారు. ఒకరి నొకరు స్వీట్స్, భాగ్‌ని పంచి పెట్టుకోవడం ఆనవాయితిగా వస్తోంది.

ఉత్తరభారత్‌లో 'బర్సానా' పట్టణంలో 'లాల్‌మార్‌హోలీ' వేడుకలు జరుపుకొంటారు. ఇక్కడ మహిళలు మగవారిని కర్రలతో కొడుతూ పాటలు పాడుతూ వారిని రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తారు. బర్సానా రాధ స్వస్థలం. హిరణ్య కశిపుడు చెల్లెలు హోలికి, ప్రహ్లాదుడుని మంటలలో వేసి అంటించాలని మంటలో వేసి అందులో ప్రహ్లాదుణ్ణి పడవేసింది. ప్రహ్లాదుడు విష్ణు భక్తుడు కాబట్టి తిరిగి బయటకి వచ్చిన రోజు మాఘపౌర్ణిమినాడు కాబట్టి ఆరోజు నుంచి హోలీ పౌర్ణమిగా పరిగణలోకి వచ్చింది.

భాగవత పురాణప్రాకారం రాధాకృష్ణుల దైవిక ప్రేమకు చిహ్నంగా హోలి పండుగ పుట్టుక జరిగినట్లు చెబుతారు. పదహారు రోజులు పాటు ఆడుకొనే పండుగ హోలీ రంగులతో, పువ్వులతో ఆడ, మగ పిల్లలు అందరూ కలసి ఆడుకొనేది హోలీ.

శివ పురాణం ప్రకారం పార్వతీదేవి ప్రేమదేవుడైన కాముడిని సహాయం కోరడం వలన శివుడిపై మన్మధ బాణం విసురుతాడు శివుడికోపోసద్రికుడై కాముడి పై మూడో కన్న తెరుస్తాడు దానితో కాముడు భస్మం అవుతాడు. రతీదేవి కోరికపై కాముడికి దైవిక రూపానిస్తాడు ఫాల్గుణ పౌర్ణిమి ఘడియల్లో అందుకే ముందురోజు హోలీ మంటలో కాముడు భస్మం



అయి పౌర్ణమి నాడు తిరిగి వచ్చాడు కాబట్టి హోలీ పండుగ అయ్యింది. ఆరోజు ఎవరు ఎవరు ఎంత రంగులు ఆడుకొన్నా ఎవరిని ఏమి అనరు. కాని తెలియని వారిమీద రంగులు జల్లడం మంచిదికాదు. మీమీ పరిధిలో ఉంటూ పండుగని పండుగలాగే చూసుకొని హోలీ ఆడుకోవాలి. రంగులలో కెమికల్స్ లేనివి చూసుకొని వాడుకోవాలి. కెమికెల్స్ ఉన్న హోలీ రంగులు చర్మరోగాలు రావడానికి కారణం అవుతాయి. కళ్ళకి కళ్ళ జోళ్ళు పెట్టుకొని హోలీ ఆడితే మంచిది. తగిన జాగ్రత్తలు తీసుకొంటూ పిల్లలు పెద్ద వాళ్ళ సలహాలని అనుసరిస్తూ వారి పర్యవేక్షణలో హోలీ పండుగని చేసుకోవాలని కోరుతూ అందర్కి హోలీ పండుగ శుభాకాంక్షలు.

- అన్నపూర్ణ పేరి

# వాకింగ్‌లో పొరపాట్లు..



కొత్త ఏడాదిలో వ్యాయామం చేయాలి అన్న నియమం పెట్టుకున్నారా? మనలో చాలామంది ఎంపిక నడకే కదా! శరీరమంతటికీ చక్కని ఎక్సర్‌సైజ్. అయితే ఈ పొరపాట్లు చేయొద్దు మరి.

- నడకే కదా అని ఏవో ఒక చెప్పులు పర్లేదు అనుకోవద్దు. సౌకర్యంగా ఉండే బూట్లను ఎంచుకోండి. లేదంటే కాళ్ల నొప్పులు వేదిస్తాయి. అంతేకాదు. ఈ ప్రభావం మడమలు, మోకాలి కీళ్లపైనా పడుతుంది. అంటే లాభం లేకపోగా నష్టమన్నమాట.
- ఎలా నడుస్తున్నారు? దాన్ని కూడా చూసుకోవాలి. లేదంటే వెన్నునొప్పి వంటివి బాధిస్తాయి. ముందుకు వంగకుండా శరీరం, తల నిటారుగ ఉండాలి. చేతులను పట్టినట్లుగా ఉంచక కదిలిస్తూ మీ నడక సాగాలి.
- వేగంగా నడిస్తేనే ప్రయోజనం అనుకోకండి. అందుకోసమని పెద్ద పెద్ద అడుగులు వేస్తూ వెళితే కీళ్లు, నడుము నొప్పులొస్తాయి. మరీ నెమ్మదిగా కాకుండా మీకు సౌకర్యంగా ఉన్నంత వేగంలో నడిస్తే చాలు. ఒకేసారి ఎక్కువ దూరాలనూ ఎంచుకోవద్దు. కావాలనుకుంటే క్రమంగా పెంచుకుంటే సరిపోతుంది.
- వ్యాయామాలకు ముందు వార్మప్‌లు చేస్తా కదా! ఇది నడకకీ వర్తిస్తుంది. వాకింగ్‌కి ముందు చిన్నపాటి స్ట్రెచ్‌లు చేయండి. ఇది శరీరాన్ని సిద్ధం చేయడమే కాదు. నొప్పులు వంటివి దరిచేరకుండానూ కాపాడుతుంది. అలాగే వెంట నీళ్లసీసాని మరవొద్దు. మధ్యమధ్యలో కొన్ని నీళ్లని తాగితే నడక పూర్తయ్యాక నీరసం వంటివి దరిచేరకుండా ఉంటాయి. □

# టోనర్ తగినదేనా ?

స్కిన్ కేర్ రొటీన్‌లో ఇది ఉండా ల్సిందే. అంటూ టోనర్ గురించి చాలామంది తారలు చెబుతోంటే విన్నా కదూ! లోతుగా శుభ్రం చేయడమే కాదు..చర్మ ఆరోగ్యాన్నీ సంరక్షిస్తుంది.అందుకే దీనికీ ప్రాధాన్యం అయితే..తగినది ఎందుకుంటేనే లాభాలు ఎక్కువ. ★ మీది పొడి చర్మమైతే.. తేమను అందించే రకాలను ఎంచుకోవాలి. వీరు పెప్టైడ్స్, రోజ్‌హిప్ సీడ్ ఆయిల్, జొజోబా ఆయిల్, డైమెథికాన్, గ్లైకాలిక్ యాసిడ్ రకరాలను ఎంచుకోవాలి.★ జిడ్డు చర్మం ఉన్నవారు తాజాదనాన్ని కలిగించే వాటికే ఓటెయాలి. అందుకని ఆల్కహాల్ ఉన్నవి ఎంచుకుంటే చర్మానికి హాని చేస్తాయి. కాబట్టి.. వీరికిసాలిసలిక్ యాసిడ్, విచ్ హాజిల్, ఆల్ఫాహైడ్రాక్సీ యాసిడ్‌లు ఉన్నవి మేలు. ఎ సున్నితత్వమైతే.. కలబంద, చామంతి గుణాలున్నవి ఎంచుకోవాలి. ఇవి చర్మని శాంత పరిచి అలర్జీలు, ఎరుపెక్కడం వంటివి రాకుండా కాపాడ తాయి. ★అయితే.. చర్మతత్వమేదైనా నీటి ఆధారిత రకాలనే ఎంచుకోవాలి. □

# కొన్ని ఉత్పత్తులు లేకపోయినా..

సాధారణంగా మేకప్ అనగానే వివిధ రకాల సౌందర్య ఉత్పత్తులు మన దగ్గర ఉండాల్సిందే అని భావిస్తారు కొంతమంది. అయితే ఈ అభిప్రాయం అంత సరైనది కాదంటున్నారు నిపుణులు. కొన్ని రకల ఉత్పత్తులు లేకపోయినా సౌందర్య పోషణలో వచ్చే లోటేమీ ఉండదంటున్నారు.

★ మేకప్ వేసుకునే క్రమంలో ప్రైమర్, కన్సీలర్, బ్లష్, హైలైటర్. ఇలా చాలా ఉత్పత్తులు వినియోగిస్తుంటారు. అయితే వీటన్నింటికి బదులుగా కాస్త ప్రైమర్ రాసుకొని సాధారణ టాల్కమ్ పౌడర్ వేసుకున్నా మంచి లుక్‌ని సొంతం చేసుకోవచ్చంటున్నారు నిపుణులు.

★ వెంటనే ఉపయోగించే విధంగా ఫేస్‌మాస్కుల్ని కొంతమంది బయటి నుంచి కొనుగోలు చేస్తారు. నిజానికి వాటి కంటే ఎవరి చర్మతత్వాలకు అనుగుణంగా వారు వీటిని ఇంట్లోనే తయారుచేసుకోవడం వల్ల చర్మనికి హాని కలగదు. ఖర్చూ కలిసోస్తుంది.



★ బరువు తగ్గినవారు. బాలింతలకు చర్మంపై స్ట్రెచ్‌మార్క్స్ రావడం సహజమే! అయితే ఇందుకోసం యాంటీ-స్ట్రెచ్‌మార్క్స్ క్రీమ్ కొనాల్సిన అవసరం లేదు. దానికి బదులు కొకోవా బటర్, పెట్రోలియం జెల్లీ, మాయిశ్చరైజర్.. వంటి సహజసిద్ధమైన ప్రత్యామ్నాయాలు వంటివీ సమాన ఫలితాల్నిస్తాయంటున్నారు నిపుణులు.



★. కంటికి కాటుకే అందం.. కాబట్టి అదొక్కటి కిట్‌లో ఉంచుకుంటే సరిపోతుంది. ఇక మరీ అత్యవసరం కాకపోతే ఐషాడో, ఐలైనర్, ఐబ్రో ఉత్పత్తులు.. వంటివన్నీ కొనకపోవడమే మంచిది. తద్వారా వాటిలోని రసాయనాల ప్రభావం కంటిపై పడకుండా జాగ్రత్తపడచ్చు. దాంతోపాటు ఖర్చూ తగ్గించుకోవచ్చు.

★ వేలకు వేలు పోసి హెయిర్ మాస్కులు, హెయిర్ క్రీమ్, హెయిర్ వ్యాక్స్, హెయిర్ జెల్, హెయిర్ స్ప్రే.. వంటివి కొన్నాల్సిన అవసరమే లేదు. వాటికి బదులుగా జుట్టు తత్వానికి సరిపడే నాణ్యమైన షాంపూ, కండిషనర్ ఉంటే సరిపోతుంది. ఇక కేశాలకు తేమనందించడానికి కొబ్బరి నూనె, ఇంట్లో తయారు చేసుకునే హెయిర్ మాస్కులు.. ఉండనే ఉన్నాయి. అయితే ఒక్క విషయం.. మీ అవసరాలకు అనుగుణంగా ఏ మేకప్ ఉత్పత్తి ఎంచుకున్నా.. అది నాణ్యమైనదైతేనే ఎలాంటి దుష్ప్ర భావాలు తలెత్తకుండా అందాన్ని సంరక్షించుకోవచ్చు. ఈ క్రమంలో మీకేమైనా సందేహాలున్నా, సలహాలు కావాలన్నా నిపుణుల్ని అడగడానికి మొనకాడకండి. అలాగే మీ మేకప్ కిట్‌లో ఉన్న వస్తువుల ఎక్స్‌పరీ తేదీని ఎప్పటికప్పుడు చెక్ చేసుకొని వాటిని మార్చుకోవడం మర్చిపోవద్దు. □

# మీ మధ్య డబ్బు సమస్యలా..

వైవాహిక జీవితంలో చికాకులు తలెత్తడానికి కారణం.. డబ్బు సమస్యలు కూడా. ఆ కారణంగా మీ బంధం విచ్చిన్నం కాకూడదంటే ఈ సూత్రాలను తప్పక పాటించాలంటారు నిపుణులు..

ఏ ఇంట్లో అయినా సరే. రాబడిని బట్టే ఖర్చులు ఉండాలి. లేదంటే ఆర్థిక క్రమశిక్షణ లోపించి బడుదొడుకులు తప్పకపోవచ్చు. ఇద్దరూ కలిసి కూర్చుని కుటుంబ అవసరాలను నిర్ణయించుకోండి. ఈ క్రమంలో ఇద్దరూ వేర్వేరు అభిప్రాయాలతో ఉండొచ్చు. కొన్ని సార్లు మీకు అవసరమనిపించింది మీ వారికి అనవసరంగా తోచొచ్చు. అలాగని వాదులాడుకోకండి. ఓపిగ్గా ఎదుటి వారికి నచ్చచెప్పండి. అర్థం చేసుకుంటారు. దేనికైనా పట్టూ విడుపూ ఉండాలన్న విషయాన్ని మాత్రం మరిచిపోవద్దు.

**క్రమశిక్షణ కావాలి:** ... మంచి జీవితం గడపాలన్నా, సమాజంలో మనుగడ సాధించాలన్నా డబ్బు కావాలి. అలాగని విచ్చలవిడిగా ఖర్చు చేయడం లేదంటే ప్రతి చిన్న విషయంలనూ పిసినారితనం చూపించడం వంటివి వద్దు. చాలా సందర్భాల్లో ఇవే వాదులాటకు కారణమవుతాయి. చిన్న మొత్తాలను పొదుపు చేయడం, అనవసర ఖర్చులను తగ్గించుకోవడం, ఉన్నదానిలో సంతోషంగా ఉండటానికిప్రయత్నించడం వంటివి మీ భవిష్యత్తునే కాదు, మీ బంధాన్నీ సంతోషంగా ఉంచుతాయి.



**నమోదు చేయాల్సిందే :** ఇద్దరూ ఉద్యోగులైతే.. ఖాతాలో నెల జీతం జమ అయిన రోజు నుంచి తీసిన ప్రతి రూపాయి లెక్క రాయండి. అదనపు ఖర్చుల వివరాలను ప్రత్యేకంగా నమోదు చేయండి ఈ పద్ధతి వల్ల డబ్బు ఎక్కడ వృథాఅవుతోందో అర్థమవుతుంది. చెల్లింపులకు సంబంధించిన రసీదులు, ఈ ఎమ్ఐలూ, బీమా పాలీలు, క్రెడిట్ కార్డు బిల్లులు, బ్యాంక్ స్టేట్‌మెంట్లు వంటివన్నీ దగ్గర ఉంచుకోండి. లేదంటే మీ ఖర్చుల్ని లెక్కేయడానికి, మీ పొదుపు వివరాలను పొందుపరచడానికీ ఇప్పుడు ఎన్నో స్మార్ట్ యాప్‌లూ ఉన్నాయి. వాటిల్లో లాగిన్ అయితే సరి సులువుగా మీ లావాదేవీలు పట్టు చిక్కుతాయి. భవిష్యత్తు మీద భయంతో గొడవలు పడే పరిస్థితీ ఎదురుకాదు.

**సంతోషాలూ ఉండాలి. ...** అలాగని సరదాలు కోల్పోవాల్సిన అవసరం లేదు. దానికీ కొత్త బడ్జెట్ పెట్టుకోండి. అలాగే అనుకోని అపదలూ ముంచుకురావచ్చు. ఇలాంటి వాటి కోసం కొంత సొమ్ముని ప్రతి నెల పక్కన పెట్టండి. □

# జీవుడు, దేవుడు ఒకరేనన్న భావన ..



ఆలోచనారహిత స్థితిని సాధిస్తే ఆత్మజ్ఞానం సిద్ధించినట్లే అన్నాడో ఆధ్యాత్మికవేత్త. అంత సులభం కాదు మరి. అందుకెంతో సాధన అవసరం. కోపతాపాలు శరీరంతోపాటు మనసునూ ప్రభావితం చేస్తాయి. కోపం, కామం విశ్వామిత్రుణ్ణి సైతం సాధనలో ఆటంకపరిచాయి. వందల సంవత్సరాల కఠోర తపస్సు నిరుపయోగమైంది. తీవ్ర తపస్సు వల్ల లోకానికి ముప్పు వాటిల్లుతుందని వశిష్టుడు వచ్చి చెబితే అప్పుడు తపస్సు విరమించాడు. విజయగర్వితుడయ్యాడు. తర్వాత నిజానిజాలు గ్రహించి తనకన్నా అతడే గప్పవాడని తెలుసుకున్నాడు. ఎదుటివారి

సాధనాలు సదా ప్రశాంతంగా ఉండేందుకు ప్రయత్నిస్తారు. ఇతరులు ఏమైనా ఇబ్బంది కలిగించినా సహనం చూపి ఔదార్యాన్నీ, ఔన్నత్యాన్నీ చాటుకుంటారు. ముఖ్యంగా ఈర్ష్య, ద్వేషాలు మనిషిని దిగజారుస్తాయి. ఉద్వేగ స్థితిలో మనసు మాట విన్నామంటే పిల్లవాడు చెప్పిన సలహా పండితుడు పాటించినట్లుంటుంది. 18 క్షణాల పాటు

సంపద, పదవి, గౌరవాలు చూస్తే ఈర్ష్య కలుగుతుంటుంది. రాజసూయ యాగంతో పాండవులకు లభించిన సంపదలు, గౌరవాలు చూసి అసూయ చెందిన దుర్యోధనుడు వైరానికి దిగడంతో కురుక్షేత్రసంగ్రామం సంభవించింది. వినాశనానికి దారితీసే అసూయను తృప్తితో, అశాంతి కలిగించే ద్వేషాన్ని ప్రేమతో జయించాలి. ప్రేమ శత్రువులను కూడా మిత్రులుగా మారుస్తుంది.

సుఖాలకు ఆనందం, దుఃఖాలకు విచారం సాధకుడికి కూడదు. అవి అంటని ద్వంద్వాతీత స్థితి వస్తేనే సాధకుడి ప్రయాణం గాడిలో పడినట్లవుతుంది. అలాగే పుట్టుకను మరణం వెంటాడు తుందనే ఆలోచన భయాన్ని కలిగిస్తుంది. అది సహజమని అర్థంచేసుకుని ఆధ్యాత్మికంగా పురోగమిస్తే ప్రేమ, సహనం, కరుణ, శాంతి లభిస్తాయి. జీవుడు, దేవుడు ఒకరేనన్న భావన ఏర్పడాలి. ఆ అద్వైతంలోంచి సర్వవ్యాపకత్వం వస్తుంది. అక్కడే ఆత్మజ్ఞాన అంకురం మొలకెత్తుతుంది. ఆదే సాధనలో మహావృక్షమై భగవంతుడి దగ్గరకు చేరుస్తుంది. □

ఆధ్యాత్మికం

# బయటి ఆహారంపై ఆధారపడుతున్నారా?


ఒంటరిగా ఉంటూ ఉద్యోగం చేసే అమ్మాయిలు వంటరాదనో లేదా వండుకునే తీరిక లేదనో..

తరచూ బయట దొరికే ఆహారంపై ఆధారపడుతుంటారు. ఇవి ఎక్కువగా జంక్, నూనె పదార్థాలు కావడం వల్ల అజీర్తి అధికబరువు వంటి వాటితో పాటు గొంతు, కడుపులో చికాకులూ తలెత్తుతాయి. అలాకాకూడదంటే.. నూనె సంబంధిత పదార్థాలు ఎక్కువగా తింటే వెంటనే గోరువెచ్చని నీళ్లను తాగండి. ఇవి జీర్ణప్రక్రియను వేగవంతం చేస్తాయి. గ్రీన్‌టీని తాగండి. ఇందులో ఫ్లేవనాయిడ్లు జీర్ణవ్యవస్థ సక్రమంగా పనిచేసేలా చేస్తాయి. వ ఆయిల్ ఫుడ్ తిన్న వెంటనే చల్లటి పదార్థాలు తింటే కడుపు, కాలేయం, పేగులపై ఒత్తిడి పెంచుతాయి. దీంతో తిన్న ఆహారం అరగడానికి ఎక్కువ సమయం పడుతుంది. వ. కొవ్వు పదార్థాలున్న ఆహారం తీసుకుంటే. ఆ తర్వాత కనీసం అరగంటైనా తప్పక నడవండి. అప్పుడే ఒంట్లో అదనపు కొవ్వులు పేరుకోకుండా ఉంటాయి. జీర్ణ క్రియా సక్రమంగా జరుగుతుంది. ఫలితంగా బరవూ తగ్గొచ్చు. వ. ఆయిల్ ఎక్కువగా ఉన్న ఫుడ్ తీసుకున్నాక ఒక వెల్లుల్లిని తింటే మంచిది. ఇందులో అలిసిన్ పుష్కలంగా ఉంటుంది. ఇది గుండె సంబంధిత సమస్యలను నివారించడమే కాదు, రక్తంలో కొలెస్ట్రాల్ స్థాయిలను కూడా తగ్గిస్తుంది. □



# రుచికరమైన మిఠాయిలు

కొత్త సంవత్సరం అంటేనే మిఠాయిల కదా! మీరూ మిఠాయిలు చేస్తుంటే.. ఈ చిట్కాలని కాస్త చూసేయండి.



**పాలు కలిపి :** క్యారెట్ హల్వా చేస్తున్నారా? అయితే క్యారెట్ తురుమని ముందుగా నేతిలో వేయించి తర్వాత పాలల్లో ఉడికించండి. చివరిగా చక్కెర వేసి చిక్కబడే వరకు కలుపుతూ ఉంటే, మృదువుగా ఉండే రుచకరమైన క్యారెట్ హల్వా తయారవుతుంది.

**పాలపొడితో:** చిక్కగా కాగిన పాలల్లో సమపాళ్లలో పాలపొడి కలిపి తగినంత చక్కెర పొడి వేసి చల్లారిస్తే చాలు, కావాల్సిన ఆకారంలో రుచికరమైన పాలపొడి స్వీటు సిద్ధం. పెద్దగా సమయం లేనప్పుడు ఈ స్వీటు చేసుకోవచ్చు.

**రుచి పెంచేద్దాం :** గులాబ్‌జామూన్ తయారీలో కోవాతో పాటు కాస్తంత తురిమిన పనీర్‌ను కూడా జోడించండి. ఈ జామూన్ల రుచి బ్రహ్మాండంగా ఉంటుంది.

**కొబ్బరితో :** నేతిలో కొబ్బరి వేయించి తగినంత పంచదార కలిపి చల్లారాక కొద్దిగా మిల్క్‌మెయిడ్ వేసైఇ లడ్డూలు చుట్టేయండి, బలే రుచిగా ఉంటుందీ కొబ్బరి లడ్డూ.

**వీటిని పాటిస్తే :** చక్కెరకు బదులుగా ఖర్జూరం, ఎండుద్రాక్ష, తేనె వాడుకోవచ్చు.సహజమైన చక్కెర్లు అందుతాయి. అలాగే మైదాతో చేసే స్వీట్ల తయారీలో గోధుమపిండిని కలిపి చూడండి. రుచీ పెరుగుతుంది. ఆరోగ్య సమస్యలూ ఉండవు. □

## మరో ఛాన్స్ ఇవ్వండి...!



విజయనగరం అర్బన్, మార్చి 24 ప్రభాతవార్త

ఎమ్మెల్యేగా తనకు మరో ఛాన్స్ ఇవ్వాలని, తాను గెలిస్తే నగరాన్ని సుందరవనంగా తీర్చి దిద్దుతానని డిప్యూటీ స్పీకర్, విజయనగరం ఎమ్మెల్యే కోలగట్ల వీరభద్రస్వామి పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన ఆదివారం నగరంలోని 6,7వ డివిజన్ల పరిధిలోని పలు ప్రాంతాల్లో పర్యటించారు. ఇంటింటా ప్రచారం నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం చేసిన సంక్షేమం, అభివృద్ధి చూసి తనకు ఓటు వెయ్యాలని కోరారు. గతంలో ఈ ప్రాంతాన్ని వేధించిన నీటి సమస్యపై తాను ప్రత్యేక దృష్టి సారించానన్నారు. సమస్యను పరిష్కరించి స్థానికుల దాహార్తిని తీర్చానన్నారు. అలాగే, పలు డివిజన్లలో అభివృద్ధి చేసి చూపించానన్నారు. నగరాన్ని కార్పొరేషన్ స్థాయికి తీసుకెళ్ళానని ఆయన పేర్కొన్నారు. నగరంలోని ప్రధాన కూడళ్ళలో అభివృద్ధి పనులు చేపట్టడమే కాకుండా ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ఏర్పాటు చేశామన్నారు. రహదారులను విస్తరించి నగర ప్రజలకు రాకపోకల్లో ఎలాంటి ఇబ్బంది కలుగకుండా చూశామన్నారు. తనను గెలిపించినట్లయితే ప్రజలకు మరింత మంచి చేస్తానని ఆయన పేర్కొన్నారు. జోనల్ ఇన్‌చార్జుల బొద్దాన అప్పారావు, 6వ డివిజన్ కార్పొరేటర్ ఆల్తి సత్యకుమారితో పాటు వైసీపీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## టీడీపీలో చేరికలు...!

విజయనగరం అర్బన్, మార్చి 24 ప్రభాతవార్త



విజయనగరం మండలం గుండాలపేట సర్పంచి కంది జగదీశ్వరి, గ్రామ వైసీపీ అధ్యక్షుడు కంది మహేష్ పలువురు వార్డు మెంబర్లు, సుమారు యాభై కుటుంబాలు తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నాయి. ఆదివారం జిల్లా కేంద్రంలోని అశోక్ బంగ్లాలో వీరంతా టీడీపీ కండువా కప్పుకున్నారు..పార్టీలో చేరిన వారందర్నీ టీడీపీ విజయనగరం అభ్యర్థిని అదితి గజపతి రాజు సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ టీడీపీ అధికారంలోకి రాగానే పలు సంక్షేమ పథకాలు అమలు చేసేందుకు రూపకల్పన చేశారన్నారు. వైసీపీ ప్రభుత్వంలో అన్నీ అరాచకలేనని విమర్శించారు. అభివృద్ధి అనేది లేనేలేదని ఆక్షేపించారు. నిరుద్యోగ యువత ఉపాధి అవకాశాలు లేక చెడు వ్యసనాలకు లోనై బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని, దీనికి కారణం వైసీపీ ప్రభుత్వమేనని ఆరోపించారు. చంద్రబాబు పరిపాలనలో మహిళలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి డ్వాక్రా సంఘాల వంటివి ఏర్పాటు చేసి ఆర్థిక సాధికారత చేకూర్చారని అదితి ఈ సందర్భంగా గుర్తు చేశారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇవన్నీ మాయమైపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీలో చేరిన వారంతా చంద్రబాబును సీఎం చేసేందుకు కృషి చేయాలని సూచించారు. పార్టీ నాయకులు బొద్దల నరసింగరావ, గంటా పోలినాయుడు, కంది సాయి జగ్గారావు తదితర నాయకులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## తోటపల్లి కాలువలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం



కురుపాం, మార్చి 24 ప్రభాతవార్త

జియ్యమ్మవలస మండలం ఇటిక గదబవలస సమీపంలో గల తోటపల్లి కుడి కాలువలో ఆదివారం గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం కొట్టుకువచ్చినట్లు ఎస్ఐ అవినాష్ తెలిపారు. మృతుని వయసు 30 నుండి 35 సంవత్సరాల మధ్య ఉంటుందని ఆయన తెలిపారు. వ్యక్తి వివ రాలను తెలిసిన వారు 9121109479 నంబ రుకు తెలియజేయాలని ఆయన సూచించారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## కురుపాంలో ఘనంగా మట్టాలాది వేడుకలు

కురుపాం, మార్చి 24 ప్రభాతవార్త



కురుపాంలో మట్టాలాది వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. దీనిని పురస్కరించుకుని ఈత రెమ్మలు చేతిలో పట్టుకుని ఏసుక్రీస్తు గీతాలు ఆలపిస్తూ లూథరన్ చర్చి నుంచి బయలుదేరి వైరిచర్ల కాలనీ, మెయిన్ రోడ్డు, పోలీస్ స్టేషన్ వీధి, శివన్నపేట,ప్యాలస్ రోడ్డు మీదుగా ర్యాలీ నిర్వహించారు. లూథరన్ చర్చి సండే స్కూల్ పిల్లలు,యవ్వనస్తులు, స్త్రీల సమాజం వారు ఈ కార్యక్రమంలో పాస్టర రెవ..పి.జీవన్ కుమార్ ప్రకాష్, సంఘం పెద్దలు డి.జాన్, డి.రాజా రత్నం, కోట సుందర సుదర్శన్, డి.ప్రదీప్, డి.జయకుమార్, డి.మజ్జిబాబుతదితరులు పాల్గొన్నారు.

## కళామతల్లి ముద్దుబిడ్డ రామచంద్రుడు అవార్డులు, రివార్డులు ఆయన సొంతం



గరివిడి, మార్చి 24 ప్రభాతవార్త

రంగస్థలంపై ఆయన నటన ప్రేక్షకులను పరవశింపజేస్తుంది. పౌరాణిక పాత్రల్లో ఆయన లీనమై నటించే తీరు కళాభిమానులను ముగ్ధులను చేస్తుంది. కళామతల్ల ఒడిలో ఒదిగిపోయే నటించే దృశ్యాలు ప్రేక్షకులను రంజింపజేస్తాయి.పౌరాణిక పాత్రల్లో తన గాత్రంతో పద్యాలు వల్లించే తీరు రసజ్ఞులైన ప్రేక్షకులకు వీనుల విందుచేస్తుంది. నారదుడు, నకులుడు, నక్షత్ర కుని పాత్రల్లో ఆయన నటిస్తే అవార్డు రావాల్సిందే. ప్రేక్షకుల జేజేలు, కళాభిమానుల కరతాళ ధ్వనుల మధ్య ఆయన నటన సాగే తీరు ఎందరి మదినో నిలిచేది.మరెందరి హృదయాల్లో సుస్థిర స్థానాన్ని నిలుపుకునేది. కళామతల్లి ముద్దు బిడ్డ గా ఎదిగి వేల సంఖ్యలో నాటకాలు ప్రదర్శించిన గరివిడికి చెందిన దొంకాడ రామచంద్రరావు కి నటనే సర్వస్వము. నారదుడు, నకులుడు నక్షత్రక, రాముడు,ఈశ్వరుడుపాత్రల్లో రామచంద్రరావు లీనమై నటించి వందలాది అవార్డులు , లెక్కలేనన్ని రివార్డులుపొంది గరివిడి ఘన కీర్తిని జాతీయ స్థాయిలో ఇనుమడింపజేసిన గొప్ప కళాకారుడు, రెవెన్యూ శాఖలో పనిచేస్తూ రిటైర్ అయిన దొంకాడకు వెస్ట్ బెంగాల్, ఒడిసా రాష్ట్ర ముఖ్యమ ంత్రిలతో సత్కారం పొందారు. అలాగే కేంద్ర మాజీ మంత్రి పూసపాటి అశోక్‌గజపతిరాజు,ధర్మాన ప్రసాదరావు, బొత్స ఝాన్సీలక్ష్మి, కింజరాపు రామ్మోహన నాయుడు తదితర ప్రముఖులు రామచంద్రుడికి ఘనంగా సత్కరించారు. పలు స్వచ్ఛంద సంస్థలు సత్కరించి పలు అవార్డులు బహూకరించారు. జాతీయ స్థాయిలో అనేన నాటక ప్రదర్శనలతో ఉత్తమ కళాకారునిగా ఖ్యాతి గడించిన రామచంద్రరావు ప్రతిభ అమోఘం.నటనకు తోడు, పద్యాలు వల్లించే తీరు ఆయన ప్రతిభకు తార్కాణంగా నిలుస్తుంది. వేల సంఖ్యలో సత్కారాలు,అవార్డులు,రివార్డులు అందుకున్న దొంకాడ కళామతల్లికి అందిస్తున్న సేవలు నిరుపమానం. కళామతల్లే సర్వస్వంగా భావించి కళనే నమ్ముని కళను బ్రతికించే క్రమంలో ముందుకు సాగుతున్న రామచంద్రుడు కి పలువురు అభినం దనలతో ముంచెత్తుతున్నారు. ఆయన కళా సేవలను కీర్తిస్తున్నారు.రామచంద్రుడు ఉత్తమ కళాకారుడు గా మరింత ఉన్నతంగా ఎదగాలని ఆశిద్దాం.మరెన్నో అవార్డులు సొంతం చేసుకోవాలని అభిలషిద్దాం.

## మొక్కజొన్న, అరటి పంట రైతులను ఆదుకోవాలి

### జనసేన నియోజక వర్గ సమన్వయకర్త విసినిగిరి

గరివిడి, మార్చి 24 ప్రభాతవార్త



చీపురుపల్లి నియోజకవర్గంలో ఇటీవల అకాల వర్షాలు, గాలులకు నేలకొరిగి అపార నష్టం వాటిల్లిన మొక్కజొన్న, అరటి పంటల రైతులను తక్షణమే ప్రభుత్వం ఆదుకోవాలని చీపురుపల్లి నియోజక వర్గ జనసేన సమన్వయ కర్త విసినిగిరి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన పంట నష్టం వాటిల్లిన పత్తికాయవలస తదితర గ్రామాలను సందర్శించారు. రైతు మీసాల సిమ్మినాయుడు కి చెందిన మూడు ఎకరాల అరటి పంట, కూనిబిలిల గొల్లకి చెందిన మొక్క జొన్న పంటకు నష్టం వాటిల్లింది.రైతులను పరామర్శించిన ఆయన పంట పొలాలను పరిశీలించారు. పంట నష్ట పోయిన రైతులకు ప్రభుత్వం ఆదుకోవాలని ఈ సందర్భంగా శ్రీనివాసరావు కోరారు. రైతులకు జనసేన అండగా ఉంటుందని అన్నారు. ఈయన వెంట జనసేన ప్రతినిధులు శంకర్, బాలి ప్రకాష్, బైరెడ్డి రామారావు, వందాన భానుమూర్తి, బిజెపి నాయకులు మీసాల హరికృష్ణ ఉన్నారు.

## ఇంటర్‌లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

కురుపాం, మార్చి 24 ప్రభాతవార్త

కురుపాంలోని ఎపి మోడల్ స్కూల్, జూనియర్ కళాశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి ఇంటర్మీడియేట్ (ఇంగ్లీషు మీడియం)లో ప్రవేశాలకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. పదో తరగతి మెరిట్ ,రిజర్వేషన్ల ప్రాతిపదికన సీట్ల కేటాయింపు జరుగుతుందని ఆయన తెలిపారు. ఒసి, బిసి, ఈడబ్ల్యుఎస్ విద్యార్థులు 200 రూపాయిలు, ఎస్‌సి ,ఎస్‌టి విద్యార్థులు 150 రూపాయిలు ఫీజు చెల్లించి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేయాలని సూచించారు. హెచ్‌టిటిపిఎస్//ఎపిఎంఎస్.ఎపిసిఎఫ్ఎస్ఎస్.ఇన్ వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేయాలని అన్నారు. వివరాలకు 9290452055,7674858698 నంబర్లకు సంప్రదించాలని సూచించారు.

## రోడ్డు బాగుచేసుకుందామంటే ఆటంకాలేంటి ?



### జగన్నాథపురం యువకుల ఆవేదన

మెంటాడ, మార్చి 24 ప్రభాతవార్త

మండలంలోని జగన్నాథపురం పంచాయితీకి ఆనుకుని ఉన్న రోడ్డును బాగుచేసుకుందామని ముందుకు వచ్చిన గ్రామస్తుల, యువకుల ప్రయత్నాలకు అధికారులు అడ్డుతగిలారు. దీంతో వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారుల తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. దీంతో కొద్ది సేపు అధికారులకు, యువకులకు మధ్య వాదోపవాదాలు జరిగాయి. రోడ్డు గోతులు పూడ్చేందుకు జగన్నాథపురం యువకులు సమాయత్తం అవుతున్న తరుణంలో విషయం తెలుసుకున్న విఆర్ఓ శ్రీనివాస్, ఆర్ఐ తదితరులు అక్కడకు చేరుకుని పనులను నిలుపుదల చేయాలని ,ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ఈ తరహా కార్యక్రమాలు తలపెట్టరాదని ఆంక్షలు విధించడంతో యువకులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే అదే సమయంలో ఆంధ్ర సబ్ ఇనెస్పెక్టర్ దేవి కూడా అక్కడకు చేరుకుని ఫిర్యాదులు వచ్చినందున పనిని నిలుపుదల చేయాలని ఆదేశించడంతో తప్పని సరి పరిస్థితుల్లో యువకులు పని ఆపి ఇంటిముఖం పట్టారు. ఈ సందర్భంగా యువకులు, ఆ గ్రామస్తులు మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా ఇక్కడో గ్రామం ఉందని అధికారులు గాని, ప్రజా ప్రతినిధులు గాని గుర్తించిన దాఖలాలు లేవని,తామంతా తాము బాగు చేసుకుందామన్నా తమకు అడ్డుపెడుతున్నారని ఆరోపించారు.తమ గ్రామానికి ఆనుకుని ఉన్న సాకివలస, పుల్లేటి వలస,గజ్జంగుడ్డువలస, మూలపాడు తదితర గ్రామాలకు చెందిన విద్యార్థులు పాఠశాలలకు కళాశాలలకు వెళ్లాలన్నా, ప్రజలు ఆసుపత్రిలకు వెళ్లాలన్నా తీవ్ర అవస్థలు పడుతున్నారని వారు పేర్కొన్నారు. నిత్యావసర సరుకులు తెచ్చుకునేందుకు సైతం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో తమ గ్రామానికి ఓట్లు కోసం వస్తున్న నాయకులు ఎన్నికల అయిన తర్వాత ముఖంచాటేస్తున్నారని వారు విమర్శించారు.

## యువత భవిష్యత్తు నాశనం చేస్తున్న డ్రగ్ మాఫియా



### మాజీ ఎంఎల్‌సి గుమ్మడి సంధ్యారాణి

సాలూరు, మార్చి 24 ప్రభాతవార్త

టిడిపి హయాంలో పెట్టుబడులు ఆకర్షణలో నం.1 స్థానం లో ఉన్న ఎపిని జగన్మోహనరెడ్డి గంజాయి , డ్రగ్ రవాణాలో నం.1 స్థానానికి అలాగే విశాఖను స్టేట్ కా ్యపిటల్‌గా మారుస్తానని చెప్పి డ్రగ్ క్యాపిటల్‌గా మార్చారని టిడిపి పోలిట్ బ్యూరో సభ్యురాలు, మాజీ ఎంఎల్‌సి గుమ్మడి సంధ్యారాణి విమర్శించారు. ఈమేరకు ఆమె ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. జగన్‌రెడ్డి దోపిడీని యువత ప్రశ్నించకుండా ఉండడం కోసం మత్తులో దించి గేమింగ్, క్యాసినో తో జాతిని నిర్వీర్యం చేస్తు తల్లిదండ్రులకు కడుపుకోత మిగిలిస్తున్నారని ఆమె ఆరోపించారు. సోషల్ మీడియాలో ఉద్దేశపూర్వకంగా తెలుగుదేశం పార్టీ కి ఆపాదించే కుట్ర చేస్తున్నారని తెలిపారు. ప్రాంతీయ పార్టీకి చెందిన ఎంపి విజయసాయిరెడ్డి బ్రెజిల్ దేశ అధ్యక్షుడికి శుభాకాంక్షలుచెప్పాల్సిన అవసరం ఏంటో నేడు బ్రెజిల్ నుంచి వచ్చిన డ్రగ్ కంటైనర్‌తో బట్టబయలైందని పేర్కొన్నారు.

## డ్రగ్ మాఫియా కోసమే విశాఖ రాజధాని

### సిఎం జగన్‌పై కూటమి అభ్యర్థి శ్రీనివాస్ విమర్శ

గజపతినగరం, మార్చి 24 ప్రభాతవార్త



సిఎం జగన్ రెడ్డి ఎపి రాజధానిగా చేస్తానన్న విశాఖను డ్రగ్ మాఫియా రాజధానిగా చేస్తున్నారని టిడిపి, జనసేన, బిజెపి కూటమి అభ్యర్థి కొండపల్లి శ్రీనివాస్ విమర్శించారు. బొండ పల్లిలో ఆదివారం నిర్వహిం చిన టిడిపి మండల స్థాయి సమావే శంలో ఆయన మాట్లాడారు. డ్రగ్స్,భూ కుంభ కోణాల కోసమే విశాఖను రాజధానిగా చేయాలని అనుకుంటున్నారని ఆయన ఆరోపి ంచారు. యువతను డ్రగ్స్ మత్తులో ముంచి రాష్ట్రాన్ని లూటీ చేసేందుకు జగన్‌రెడ్డి ప్రయత్నిస్తున్నారని శ్రీనివాస్ ఆరోపించారు. ప్రస్తుత పరిస్థితుల్లో జగన్ రెడ్డి అరాచకాలను అడ్డుకుని రాష్ట్రాన్ని కాపాడేందుకు టిడిపి, జనేసేన, బిజెపి కూటమి ప్రభుత్వం అవసరమని ఆయన స్పష్టంచేశారు. ఇందుకు ప్రతి ఒక్కరు ఐక్యతగా పనిచేయాల్సి ఉందని అన్నారు. కలిసి పనిచేద్దాం.. కలిసి గెలుద్దాం నినాదంతో ముందుకు వెళ్లాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటి ప్రతినిధి పడాల అరుణ, జనసేన పార్టీ నియోజక వర్గ సమన్వయ కర్త మర్రాపు సురేష్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు దేవర ఈశ్వరరావు,పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటు ఖాయం కూటమి అభ్యర్థి లోకం మాధవి

### పెదతాడివాడలో పండుగలా జనసేన,టిడిపిల్లో చేరికలు



నెల్లిమర్ల, మార్చి 24 ప్రభాతవార్త

నెల్లిమర్ల నియోజక వర్గం డెంకాడ మండ లంలోని పెద్దతాడి వాడ పంచాయి తీలో వైసిపి నుంచి జనసేన పార్టీలోనికిభారీ స్థాయి లో చేరికలు జరిగాయి. ఆ గ్రామంలో ఆదివారం ఈ కార్యక్రమం పెద్ద పండుగలా జరిగింది. వైసిపి కి చెందిన మాజీ ఎంపిటీసీ చింతపల్లి రామ్మూర్తితో పాటు చిన్న రామ్మూర్తి వారి అనుచరులతోకలిసి జనసేన పార్టీలో చేరారు. అలాగే చిరంజీవి రాజు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమం ఎంతో అట్టహాసంగా జరిగింది. వారికి జనసేన నాయకురాలు, కూటమి అభ్యర్థి లోకం మాధవి పార్టీ కండువాలు కప్పి ఆయా పార్టీలోనికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా టిడిపి మండల కమిటి అధ్యక్షుడు పల్లె భాస్కరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రెండు పార్టీల సీనియర్ నాయకులు ప్రసంగించారు. ఈ కార ్యక్రమంలో అభ్యర్థి లోకం మాదవి మాట్లాడుతూ పొరుగు రాష్ట్రాలన్నీ అభివృద్ధి దిశలో దూసుకుపోతుంటే మన రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయిందని అన్నారు. అభివృద్ధికి ,సంక్షేమానికి నోచుకోకుండా యువత భవిష్యత్తుని జగన్మోహనరెడ్డి కాలరాస్తున్నారని ఆమె ఆరోపించారు.స్తానిక ఎంఎల్ఎ బడ్డుకొండ అప్పలనాయుడు నియోజక వర్గంలో ఎలాంటి అభివృద్ధిని సాధించలేదని, ప్రజా సమస్యలపై దృష్టి సారించలేదని ఆమె విమర్శించారు. సెంటు భూమి కనిపించినా వదిలిపెట్టలేదని ఆమె ఆరోపించారు. రాష్ట్రంలో రాబోయే ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం ఏర్పాటవడం ఖాయమని అన్నారు. ఈ ఎన్నికల్లో అన్ని వర్గాలు సమిష్టి కృషితో తనను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా కార్యదర్శి ఐవిపి రాజు, ఇచ్ఛాపురం నియోజక వర్గ టిడిపి పరిశీలకుడు సువ్వాడ రవిశేఖర్, రాష్ట్ర కార్యదర్శి పతివాడ తమ్మినాయుడు,మండల కమిటి అధ్యక్షుడు పల్లె భాస్కరరావు,నెల్లిమర్ల మండల కమిటి అధ్యక్షుడు కడగల ఆనంద్‌కుమార్, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి పాణిరాజు,జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు,మండల ఉపాధ్యక్షుడు పడాల చిన్నారావు,జనసేన ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్ ఎస్‌సి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి పోతల రాజప్పన్న, నెల్లిమర్ల మండల తెలుగు యువత అధ్యక్షుడు నల్లం శ్రీనివాసరావు,కాకర్లపూడి శ్రీనివాసరాజు, చీకటి సుహాసిని, చిల్లా పద్మావతి, లక్ష్మిరాజ్,సర్పంచ్ పతివాడ శ్రీను, పైలా శంకర్,అట్టాడ ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి అధిష్టానం ద్రోహం చేసింది

### అభిమానులు కోరుకుంటే ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తా అభిమానుల ర్యాలీలో గొంప కృష్ణ

శృంగవరపుకోట, మార్చి 24 ప్రభాతవార్త



మీరు ఆదేశిస్తే తాను ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తానని కార్యకర్తలు, నాయకులు, అభిమా ను లను ఉద్దేశించి టిడిపి నాయకుడు గొంప కృష్ణ ప్రకటించారు.ఎస్.కోట టిడిపి ఎంఎల్ఎ టిక్కెట్ ను ఆశించి భంగపడిన కృష్ణ తన కార్యాలయం వద్ద నియోజక వర్గ టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో ఆదివారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి కృష్ణ మాట్లాడారు. నియోజక వగర ంలో టిడిపి పార్టీ పతనం సమయంలో తాను వచ్చి పార్టీని బ్రతికించానని ,పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేశానని తనకు పార్టీ టిక్కెట ఇస్తానని చెప్పి అదిష్టానం మోసం చేసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తాను ప్రజలకు సేవ చేసేందుకు వచ్చానని తనకు పదవులు, సంపాదన ముఖ్యం కాదని అన్నారు. గతంలో నియోజక వర్గంలో పదవిని అడ్డుపెట్టుకుని నానా రకాలుగా ఆస్తులు కూడబెట్టుకున్నారని, అలాంటి ఆశ తనకు లేదని అన్నారు. తాను నియోజక వర్గంలో గత రెండేళ్లగా ఎన్నోసేవా కార్యక్రమాలు నిర్వహించానని గుర్తు చేశారు. నిత్యం పార్టీ కోసం కష్టపడ్డానని తనకు టిక్కెట్ ఇస్తానని చెప్పి అధిష్టానం ద్రోహం చేసిందని అన్నారు.పార్టీ టిక్కెట్ ఇవ్వక పోయినా నియోజక వర్గ ప్రజల ఆశీస్సులు తనకు ఉన్నాయని ఇండిపెండెంట్‌గా పోటీ చేసేందుకు తాను సిద్దంగా ఉన్నాని ఆయన ప్రకటించారు.

# పార్వతీపురం మన్యం విజయనగరం వార్త

25 Glorious years

## నేటి నుంచి శ్రీరావాలమ్మ తల్లి తీర్థమహోత్సవం



వేపాడ, మార్చి 24 ప్రభాతవార్త

వేపాడ మండలం చినగుడిపాల గ్రామ పంచాయితీ శివారు బోజంకి వాని పాలెం గ్రామంలో నేటి నుంచి శ్రీరావాలమ్మ తల్లి తీర్థ మహోత్సవం నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు సర్పంచ్ బోజంకి రాము నాయుడు విలేకర్లకు చెప్పారు. సోమవారం శ్రీరావాలమ్మ తల్లి నవదుర్గల విగ్రహావిష్కరణలు,హోమాలు, ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అనంతరం భారీ అన్నసమారాధన కార్యక్రమంలో, పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అలాగే 26వ తేదీన గ్రామ దేవత తీర్థ మహోత్సవం సందర్భంగా జిల్లా స్థాయి గుర్రాల పరుగు పోటీలు ప్రదర్శన, అనంతరం డ్యాన్స్ బేబీ డ్యాన్స్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని పరిసర గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరై గ్రామ దేవత తీర్థ ప్రసాదాలు స్వీకరిస్తారని ఆయన కోరారు.

## కేన్సర్ బాధిత స్నేహితురాలికి ఆర్థిక వితరణ

ఇచ్ఛాపురం, మార్చి 24 ప్రభాతవార్త



తోటి స్నేహితురాలు కేన్సర్ వ్యాధితో బాధ పడుతుండడంతో విషయం తెలుసుకున్న 1986 ఏడవ తరగతి విద్యార్థుల బృందం ఆర్థిక సహాయం చేసింది. గొల్లవీధికి చెందిన డబ్బీరు పుణ్యావతి కేన్సర్ వ్యాధితో బాధ పడుతుం డడంతో వైద్య ఖర్చుల నిమిత్తం 20వేల రూపాయలు నగదును అందజేశారు.ఈ కార్యక్రమంలో గోపి, శ్రీను, వెంకటరమణ, యోగి, జయ, పాల్గొన్నారు.

## వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో మశాఖపురం అభివృద్ధి

ఇచ్ఛాపురం, మార్చి 24 ప్రభాతవార్త



వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో మశాఖ పురం అభివృద్ధి చెందిందని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. ఆమె గ్రామంలో పర్యటించి ఉపాధి హామీ కూలీ లతో మాట్లా డారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ ప్రభుత్వాన్ని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో రెడ్డిక కార్పోరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరెడ్డి, ఎంపీపీ బోర పుష్ప, జెడ్పీటీసీ ఉప్పాడ నారాయణమ్మ, చిట్టిబాబు, రాజశేఖర్‌రెడ్డి, పురుషోత్తం, మోహనరావు, చాట్ల తులసీదాస్‌రెడ్డి, నూకయ్య, కాళ్ల సత్యం, తిప ్పన నాగరాజు, కాళ్ల మనోజ్, సాడి గురుమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీతో మాదిగలది విడదీయరాని బంధం


### ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు నారాయణరావు మాదిగ



ఆముదాలవలస, మార్చి 24 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీతో మాదిగలది విడదీయరాని శాశ్వత బంధమని ఎమ్మార్పీ అధ్యక్షులు, మాజీ ఎంపీటీసీ లోపింటి నారాయణరావు మాదిగ అన్నారు. ఆదివారం గాజుల కొల్లివలసకు చెందిన 20 కుటుంబాలతో కూన రవికుమార్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదిగల అభివృద్ధికి మొదటి నుంచి నిలిచి పని చేసిన పార్టీ తెలుగుదేశం అన్నారు. నరేంద్రమోడీ నాయకత్వంలోని ఎన్డీఏకు తమ పూర్తి మద్ధతు ఉంటుందన్నారు. అందరం కలసికట్టుగా మద్ధతు తెలుపుతున్నామని, కూటమి ఉమ్మడి అభ్యర్థి కూన రవికుమార్ విజయపథం వైపు నడిపించేందుకు కృషి చేస్తామని వివరించారు. వారి నాయకత్వంలో ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతామని తెలిపారు. కొల్లివలసలో ఇంటింటా ప్రచారం చేస్తామని అలాగే ఉమ్మడిగా అన్ని గ్రామాల్లో ప్రచార కార్యక్రమానికి చేయి చేయి కలుపుదామని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు మెట్టక్కివలస, శ్రీహరిపురం, కొల్లివలస గ్రామాలకు చెందిన మాదిగలు పాల్గొన్నారు.

## కార్యకర్తల నిర్ణయమే ఫైనల్ : మాజీ ఎమ్మెల్యే కలమట



కొత్తూరు, మార్చి 24 ప్రభాతవార్త

పార్టీ కార్యకర్తలు, నేతలు కలమట కుటుంబ ఆత్మీయులు, శ్రేయోభిలాషులు నిర్ణయమే ఫైనల్ అంటూ పాతపట్నం మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణమూర్తి అన్నారు. పాతపట్నం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ టిక్కెట్ కేటాయింపుల్లో కలమట కుటుంబానికి జరిగిన పరిణామాలు అందరికీ తెల్సిందే. ఈ మేరకు ఆదివారం మండలంలోని వంశధార నదీతీర గ్రామమైన నివగాంలో జరిపిన నియోజకవర్గస్థాయి కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కలమట మాట్లాడుతూ వారం రోజుల్లో తెలుగుదేశం పార్టీ అధిష్టానం నిర్ణయం మార్చుకుని అభ్యర్థిని మార్చితే సరే లేదంటే స్వతంత్ర అభ్యర్థిగా బరిలో ఉంటానని సూచనప్రాయంగా అధిష్టానానికి తన మనసులోని మాటను మాజీ ఎమ్మెల్యే కలమట తెలియజేశారు. డబ్బు తప్ప మా వద్ద ఏమీ లేదని పార్టీ టిక్కెట్ తిరస్కరించారో చెప్పాలని జిల్లా నాయకత్వాన్ని ఆయన నిలదీశారు. ఒక కటుంబ అంతరగ్రత కుమ్ములాటల్లో మేము బలైపోయామని కలమట ఆవేదన వ్యక్తం చేశారు. ఉత్తరాంధ్రలో ఉన్న తూర్పుకాపు సామాజికవర్గానికి చెందిన నాయకులంటే తెదేపా అధిష్టానికి ఎందుకంత చిన్న చూపు? అని పార్టీకోసం కష్టపడిన వ్యక్తికి గౌరవం ఇవ్వడంలో పార్టీ పొరపాటు చేసిందని, ఎవడో నియోజకవర్గానికి పరిచయం లేని ఒక 420 కేటుగాడు, సుమారు 25 ఏళ్లుగా శ్రీకాకుళం నియోజకవర్గంలో లేని వాడికి తెదేపా అభ్యర్థిగా ప్రకటించడం ఎంత వరకు సమంజసమో మీరే తెదేపా కార్యకర్తలకు చెప్పాలని అధిష్టానాన్ని జిల్లా నేతలను కలమట సూటిగా ప్రశ్నించారు. ఇచ్చిన టికెట్ వెనక్కి తీసుకుని తెదేపా అభ్యర్థిగా నన్ను ప్రకటిస్తే సరే సరి లేదంటే స్వతంత్ర అభ్యర్థిగా ఉండడంలో ఎట్టి పరిస్థితుల్లో వెనుకడుగు వేసే ప్రసక్తి లేదని తెగేసి చెబుతూ పాతపట్నం నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతో ఎమ్మెల్యేగా మరల అసెంబ్లీలో అడుగు పెడతానని ఈ సందర్భంగా కలమట తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ నలుమూలల నుంచి వేలాది మంది తెదేపా నేతలు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

emptpy file:Layout 1 1/1/02 7:01 AM Page 1



# ఫ్యామిలీ స్టార్ .. నుంచి లిరికల్ సాంగ్ రిలీజ్

స్టార్ హీరో విజయ్ దేవరకొండ నటిస్తున్న చిత్రం ఫ్యామిలీ స్టార్. ఈసినిమా నుంచి థర్డ్ సింగిల్ మధురము కదా.. రిలీజ్ డేట్‌నుఫిక్స్‌చేశారు.. సోమవారం లిరికల్ సాంగ్ రిలీజ్ చేయనున్నారు. ఈసందర్భంగా పోస్టర్‌ను మేకర్స్ విడుదల చేశారు.. ఆర్కిటెక్ట్‌గా విజయ్ దేవరకొండ తను వర్క్ చేస్తున్న బిల్డింగ్ దగ్గర మృణాల్ ఠాకూర్‌తో కలిసి కూర్చొని మాట్లాడుతున్న స్టిల్‌తో పోస్టర్‌ను



డిజైన్‌చేశారు.. ఈ సాంగ్ లవ్ సాంగ్‌గా ఉంటుందని తెలిపారు.. శ్రీమణి లిరిక్స్ అందించారు.. శ్రేయా ఘోషల్ ఆలపించారు.. విడుదలచేస్తున్న ఒక్కో పాటతో ఈచిత్రం మ్యూజికల్ బ్లాక్‌బస్టర్‌గా మారుతోంది... ట్రైలర్‌ను ఈనెల 28న విడుదల చేస్తున్నారు. ఈసినిమాను ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌లో స్టార్ ప్రొడ్యూసర్స్ దిల్‌రాజు, శిరీష్ నిర్మిస్తున్నారు.. పరశురామ్ పెట్ల ఈచిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు.. క్రియేటివ్ ప్రొడ్యూసర్‌గా వాసు వర్మ వ్యవహరిస్తున్నారు.. ఏప్రిల్ 5న ఈచిత్రం తెలుగు, తమిళ, హిందీ భాషల్లో థియేటర్లలో విడుదలకానుంది.

# నవన్‌చంద్ర ఇన్‌స్పెక్టర్ రిషి..కి కాజల్ అగర్వాల్ బెస్ట్ విషెస్

నవీన్‌చంద్ర ప్రధాన పాత్రలో నటిస్తున్న వెబ్‌సిరీస్ ఇన్‌స్పెక్టర్ రిషి... సునైన, కన్నా రవి, శ్రీకృష్ణయాదవ్ , మాలినీ జీవరత్నం , కుమార్ వేల్ ఇతర తారాగణం.. హారర్ క్రైమ్ కథతో ఈ వెబ్‌సిరీస్‌ను రూపొందించారు.. దర్శకుడు నందిని జెఎస్..మేక్ బిలీవ్ ప్రొడక్షన్స్‌పై సుఖ్‌దేవ్



లాహారి నిర్మించారు.. అమెజాన్ తమిళ్ ఒరిజినల్‌గా ఇన్‌స్పెక్టర్ రిషి. ఈనెల 29 నుంచి స్ట్రీమింగ్ కానుంది.. క్వీన్ కాజల్‌అగర్వాల్ , నవీన్‌చంద్ర సత్యభామ అనే సినిమాలో పెయిర్‌గా నటిస్తున్నారు.. ఈసినిమా సెట్‌లో ఇన్‌స్పెక్టర్ రిషి వెబ్‌సిరీస్ ట్రైలర్‌ను చూసి ఇంప్రెస్ అయ్యానని తెలిపారు. కాజల్ అగర్వాల్ ట్రైలర్‌ను సోషల్‌మీడియాలో విడుదలచేశారు.. ట్రైలర్ ఆసక్తికరంగా సాగింది.

# 'కంగువ' లాంటి సినిమాలో నటించటం అద్భుతంగా భావిస్తున్నా:

కంగువ లాంటి గొప్ప సినిమాలో నటించే అవకాశం దక్కటం అదృష్టంగా భావిస్తున్నానని స్టార్ హీరో సూర్య అన్నారు.. ఆయన నటించిన ఈ మూవీ త్వరలో ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.. కంగువ చిత్రాన్ని భారీపీరియాడిక్ యాక్షన్ ఫిల్మ్‌గా దర్శకుడు శివ రూపొందిస్తున్నారు.. దిశాపటానీ , బాబీ డియోల్ నటిస్తున్నారు.. స్టూడియో గ్రీన్, యూవీ క్రియేషన్స్ బ్యానర్లపై కెఇ జ్ఞానవేల్ రాజా, వంశీ ప్రమోద్‌లు నిర్మిస్తున్నారు.. పది భాషల్లో తెరకెక్కుతున్న కంగువ త్రీడీలో కూడా ప్రేక్షకుల ముందుకు రానుంది.. పలు అంతర్జాతీయ భాషల్లోనూ ఈసినిమాను రిలీజ్



చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. త్వరలో ఈసినిమా గ్రాండ్ రిలీజ్ డేట్‌ను మేకర్స్ ప్రకటించనున్నారు. తాజాగా ముంబైలోకంగువ గ్లింప్స్ ఈవెంట్ నిర్వహించారు.. హీరో సూర్యతోపాటు మూవీ టీంపాల్గొంది.. హీరో సూర్య మాట్లాడుతూ, గొప్ప సినిమాల్లో నటించే అవకాశం అదృష్టవశాత్తూ దక్కుతుందని తెలిఆరు.. మనకోరికను ఈ యూనివర్స్ విని అది జరిగేలా చేస్తుందని నమ్ముతాను అని అన్నారు. అది కంగువ విషయంలోనూ జరిగిందని తెలిపారు. ఈసినిమా షూటింగ్ ప్రారంభించినప్పటి నుంచి రోజురోజుకూ మూవీ మరింత బిగ్ ప్రాజెక్టుగా మారుతూ వచ్చిందన్నారు. అందుకు మా డైరెక్టర్ శివకు థాంక్స్ అని తెలిపారు. మేకర్స్‌కు ధన్యవాదాలు అని తెలిపారు.. కంగువకు 150 రోజులకు పైగా చేసిన షూట్‌లో ప్రతిరోజు ఆ ఎగ్జయట్‌మెంట్ ఎక్స్‌పీరియన్స్ చేశామన్నారు.. ఈసినిమాకు మాకెంతో స్పెషల్ అని అన్నారు.. మీ అందరికీ కంగువ నచ్చుతుందనే నమ్మకం ఉందన్నారు.




# ఆశిష్, వైష్ణవి చైతన్య...లవ్‌మీ..

ఆశిష్, వైష్ణవి చైతన్య హీరో, హీరోయిన్లుగా రాబోతున్న చిత్రం లవ్‌మీ..ఈచిత్రం ఏప్రిల్25న విడుదల కానుంది.. ప్రముఖ నటీనటులు ఆశిష్, వైష్ణవి హీరో హీరోయిన్లుగా శిరీష్ సమర్పణలో దిల్‌రాజు ప్రొడక్షన్స్ బ్యానర్‌పై హర్షిత్‌రెడ్డి, హన్షిత నాగ మల్లిడి నిర్మిస్తున్నారు. ఆస్కార్ విజేత



ఎంఎం కీరవాణి మాట్లాడారు. స్థానిక సాంకేతిక నిపుణులకు ఇదొక చక్కటి అవకాశం అని తెలిపారు. లవ్‌స్టోరీ సినిమాటిక్స్ ఎక్స్‌పీరియన్స్ అందిస్తుందని తెలిపారు. ఆస్కార్ విన్నర్ ఎంఎం కీరవాణి సంగీతం అందిస్తున్నారు.. ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా ఏప్రిల్25న విడుదలకు సన్నాహాలు చేస్తున్నారు.

# టాలీవుడ్‌లోకి బంగ్లాదేశీ నటి!

ఇర్ఫాన్‌ఖాన్‌కు జోడీగా నటించిన సూపర్‌హిట్ మూవీ హిందీ మీడియంలో నటించి ప్రశంసలు అందుకుంది పాక్‌నటి సభాకమర్. షారూక్ ఖాన్ సరనన రయీస్ సినిమాలో ప్రధాన పాత్రలోపోషించినప మహిరాఖాన్ బాలీవుడ్‌లో ఎంతో ఫేమస్ అయ్యింది.. ఉర్దూ పంజాబీ,హిందీ సినిమాల్లో నటించిన మీరా పాకిస్తానీ... మర్డర్3 చిత్రంలో ప్రధాన పాత్ర



పోషించిన సారా లోరెన్‌ను మర్చిపోలేరు.. పాకిస్తానీ నటి వీణా మాలిక్ పలు బాలీవుడ్ సినిమాల్లో నటించింది. అప్పట్లో తెలుగుసినిమాలోనూ ఈ బ్యూటీ నటించటంతో హైదరాబాద్‌లో ప్రమోషన్స్‌లోకన్పించింది.. అయితే ఒకబంగ్లాదేశ్ నటీమణుల్లో పాపులర్‌నటీమణి ఒరిమోని టాలీవుడ్‌ఓ అడుడుపెడుతోంది.. ఫీలు బక్షి అనే చినరతంలోబెంగాలీ నటుడు సోహం చక్రవర్తి-మధుమితా సర్కార్‌తో కలిసి నటిస్తోంది.. ఒరిమోని బంగ్లా సినిమాల్లో ఫేమస్.. ఆమె పాపులారిటీసంపాదించింది.

నాని మూవీ వర్క్స్, రామా క్రియేషన్స్ ఆధ్వర్యంలో విశ్వకార్తికేయ, ఆయుషి పటేల్ హీరో,హీరోయిన్లుగా నటిస్తున్న చిత్రం కలియుగం పట్టణంలో.. డిఫరెంట్ కాన్సెప్ట్‌తో రాబోతున్న ఈమూవీ కథ, డైలాగులు, స్క్రీన్‌ప్లే , దర్శకత్వం ఇలా అన్ని బాధ్యతలను రమాకాంత్‌రెడ్డి చూసుకున్నారు. డాక్టర్ కందుల చంద్ర ఓబుల్‌రెడ్డి , జి.మహేశ్వరరెడ్డి, కాటం రమేష్‌లు నిర్మిస్తున్నారు.. మార్చి 29న ఈచిత్రం రాబోతోంది.. మూవీ యూనిట్ ప్రమోషన్స్‌లోబిజీగా ఉంది.. ఈ క్రమంలో దర్శకుడు రమాకాంత్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు.

**కలియుగం..పట్టణంలో అంటే ఊరిపేరా? టైటిల్ జస్టిఫికేషన్ ఏంటి?**

ఊరుపేరుకాదు.. మనం కలియుగంలో ఉన్నాం.. కలియుగంలో మనుషులు ఎలా ఉన్నారు?.. ఏంటి అనే కథ ఇది.. ఓ పట్టణంలో అక్కడి మనుషుల గురించి చూపిస్తాం.

**టైటిల్ మస్కిటో కాయిల్స్, రెంచ్ ఉన్నాయి..కలియుగాన్ని ఏమన్నా రిపేర్ చేయబోతున్నారా?**

లేదండి.. వాటికి సినిమాలో కథకి లింక్ ఉంటుంది.. వాటితో స్టోరీ నడుస్తుంది.. అందుకే పెట్టాం.

**నంద్యాల బ్యాక్‌డ్రాప్‌లో తీసుకోవటానికి కారణం?**



నంద్యాల దగ్గర్లోనే నల్లమల ఫారెస్ట్ ఉంటుంది.. కథలో ఫారెస్ట్‌కి, ఔషధ మొక్కలకు లింక్ ఉంటుంది.. అందుకే నంద్యాలలో చేశాం.

ఈసినిమాలో సస్పెన్స్ థ్రిల్లర్‌తోపాటు ముఖ్యంగా మదర్ సెంటిమెంట్ ఉంటుంది.. దాంతోపాటు లవ్, యాక్షన్, ఒక మెసేజ్ కూడ ఉంటుంది.

## సస్పెన్స్ థ్రిల్లర్‌తో పాటు మదర్ సెంటిమెంట్

**హీరోని మెంటల్ హాస్పిటల్‌లో చూపించారు ట్రైలర్‌లో.. అసలు క్యారెక్టర్ ఏంటి?**

హీరో మెంటల్ హాస్పిటల్‌లో ఉన్న దగ్గర్నుంచే కథ మొదలవుతుంది.. దాన్ని తెరపై చూడాల్సిందే.

**అమ్మ సెంటిమెంట్‌తోపాటు నాన్న మీద కోపం కూడ ఈసినిమాలో ఉన్నట్టు ఉంది . ఎందుకని?**

బయట చాలామంది తండ్రులు సోషియో ఫోబియోతో ఉన్నారు.. నా కొడుకు ఇలా ఉండాలి.. ఇది చేయాలి.. సమాజం ఏం అంటుందో అనే ఆలోచిస్తారు..పిల్లల ఫీలింగ్స్ పట్టించుకోరు.. వాటికి తగ్గట్టు కథలో ఈ పాయింట్ కూడ ఉంటుంది.

**హీరోగా కార్తికేయనే ఎందుకు తీసుకున్నారు?... గతసినిమాలకు, ఈసినిమాకు విశ్వనటనలో మార్పు ఏమైనా ఉందా?**

ముందు ఒకటి రెండు సినిమాలు చేసిన కొంతమందిని హీరోలను అప్రోచ్ అయ్యాం... అయితే అందులోని ఇంటెన్స్ క్యారెక్టర్‌ని వాళ్లు చేయలేమన్నారు.. అపుడు విశ్వ ప్రొఫైల్ వచ్చింది.. స్టోరీ విన్నాక ధైర్యంగా చేస్తా...అనిచెప్పాడు.. నాకు కూడా అతనిలో ఆ కాన్ఫిడెన్స్ నచ్చింది.. గతసినిమాల్లో చాలా సాఫ్ట్‌గా కన్పిస్తాడు.. ఈసినిమా వాటికి పూర్తి భిన్నంగా ఉంటుంది.. ఈ సినిమా విశ్వ కెరీర్‌లో ఒక మార్క్‌గా ఉంటుంది.. ఈసినిమా తర్వాత కలియగం కార్తికేయ అని పిలుస్తారు.

**హీరోయిన్స్ గురించి చెప్పండి?**

సినిమాలో ఆయుష్ పటేల్ హీరోయిన్ కొత్తమ్మాయి... తెలుగమ్మాయి . గ్లామర్ పరంగాకాకఉండా సినిమాలో కీ రోల్ ప్లే చేస్తుంది.. ఇంకో హీరోయిన్ చిత్రశుక్ల కూడా ఉంది.. పోలీస్ రోల్‌లో కన్పిస్తుంది.

**నెక్స్ట్‌సినిమాలు ఏమైనా మొదలుపెడుతున్నారా?**

దీనికి సీక్వెల్ కలియగ నగరంలో.. అని తీస్తున్నాను.

# చైతన్యరావు 'తెప్ప సముద్రం'

చైతన్యరావు, అర్జున్ అంబటి హీరోలుగా, కిశోర్ దాత్రక్ హీరోయిన్‌గా రవిశంకర్ ప్రధాన పాత్రలోనటించినచిత్రం సముద్రం.. సతీష్ రాపోలు దర్శకత్వంలో బేబి వైష్ణవి సమర్పణలో శ్రీమణి ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై నీరుకంటేమంజులా రాఘవేందర్‌గౌడ్ నిర్మించారు.పిఆర్



సంగీత దర్శకుడు. సాంగ్ ఆద్యంతం కూడ ఎమోషనల్‌గా ఉందని తెలిపారు. నిర్మాత మాట్లాడుతూ, దర్శకుడు సతీష్ వేగ్నేశ చెప్పిన కథ ఎంతగానోన ఆకట్టుకుందని తెలిపారు.. కార్యక్రమంలో నిర్మాత రాఘవేందన్‌గౌడ్., దర్శకుడు సతీష్ రాపోలు తదితరులు మాట్లాడారు.

# ఇదొక కొత్త అనుభవం

రామ్‌మిర్యాల... ఆయన పాట వింటుంటే మన స్నేహితుడే పాడుతున్నట్టు ఉంటుంది.. మన మట్టి వాసనను గుర్తుతెచ్చేలా మన భావోద్వేగాలను స్పృశించేలా పాట పాడటం ఆయన నైజం.. సింగర్‌గా, మ్యూజిక్ డైరెక్టర్‌గా తనదైన గుర్తింపు తెచ్చుకున్నారు. ప్రేక్షకుల హృదయాల్లో మంచి స్థానం సంపాదించుకున్నారు. ప్రస్తుతం ఆయన అచ్చ తెలుగు వినోదాల విందుల ఆయ్.. చిత్రానికి సంగీతం అందిస్తున్నారు.. జీఏ2 పిక్చర్స్ బ్యానర్‌పై రూపొందుతోంది..,నేటివిటీ, ఫన్ ఎంటర్‌టైన్‌మెంట్ ఆయ్... ఎనర్జిటిక్ హీరో నార్నే నితిన్ నయన్ సారిక జంటగా నటిస్తున్నారు. కె.మణిపుత్ర ఈచిత్రంతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. టాలెంటెడ్ ప్రొడ్యూసర్స్ బన్నీ, విద్యా కొప్పినీడి ఈ ఫన్ ఎంటర్‌టైనర్‌ను నిర్మిస్తున్నారు.. ఈ సినిమా "వేసవిలో సందడిచేయ నుందని తెలిపారు. ఈనేపథ్యంలో సంగీత దర్శకుడు రామ్ మిర్యాల మీడియాతో మాట్లాడారు ఆయన మాటల్లోనే.,.ఆయ్ సినిమా కోసం బన్నీవాసు గారు పిలిచారు.. నా స్టైల్ ఆఫ్ మ్యూజిక్ ఒకలా ఉంటుంది.. ఆయనేమో నేటివిటీ ఫన్ ఎంటర్‌టైనర్ మూవీ చేస్తామని అన్నారుగా.. నాకేం సెట్ అవుదిలే నో చెప్పేద్దామని అనుకున్నా... కానీ అక్కడకు వెళ్లి కథ విన్నాక.. చాలా నచ్చింది.. గోదావరి బ్యాక్‌డ్రాప్‌లో సాగేసినిమా ఇది.. ఆసాంతం కామెడీతోపాటు చక్కటి లవ్‌స్టోరీ కూడ ఉంటుంది.. అన్నివర్గాల ప్రేక్షకులకు నచ్చేలా సినిమా ఉంటుంది.. ఇందులో రెంటుపాటలుచేశాను.. రీసెంట్‌గా సూఫియానా.. అనే మెలొడీసాంగ్ విడుదలైంది..



పాటకుమంచి స్పందన వచ్చింది..సంగీత దర్శకుడికి, చిత్ర దర్శకుడితో మంచి బంధం ఉండాలి.. అపుడే మంచి సంగీతం కుదురుతుంది. ఇది చాలా సందర్భాల్లో నిజమైంది.. ఇక ఆయ్ సినిమాలో మాఫియానా.. సాంగ్ ఇంత చక్కగా రావటానికికారణం... డైరెక్టర్ అంజి కె. మణిపుత్ర.. ఆయన నాకు సిట్యువేషన్స్ వివరించిన తీరుతో మంచి పాటలకు అందించగలిగాను.. సింగర్‌గా, మ్యూజిక్ డైరెక్టర్‌గా అన్ని రకాల పాటలనుచేయాలనేది నా కోరిక.. కొన్ని సందర్భాల్లో చేయగలమా? లేమా? అని అనుకునే అవకాశం ఉంటుంది.. అయితే ఇంతకు ముందుచెప్పినట్టు దర్శకుడితో ఉన్న బాండింగ్ కూడా

# శ్రీపురంలో పారిశుధ్య లోపం

## నిత్యం వీధిలో మురికి నీరు



సంతబొమ్మాళి, మార్చి 24 ప్రభాతవార్త

సముద్ర తీర ప్రాంతానికి అతి దగ్గరలో ఉన్న కొల్లిపాడు పంచాయతీలో కుగ్రామమైన శ్రీపురం గ్రామంలో మెయిన్‌రోడ్డుపై నిత్యం మురికినీరు దర్శనమిస్తోంది. ఎండ కాలంలో కూడా సిమెంట్ రోడ్డుపైకి మురికి నీరు చేరి బురద గుంటను తలపిస్తోంది. ఈ ప్రధాన వీధిలో ఉన్న వాళ్ల కొంత మంది రోడ్డుపైన అంట్లు శుభ్రపర్చడంతో మురికి నీరంతా రోడ్డుపై చేరి దోమలకు నిలయంగా మారుతోంది. జనగన్న స్వచ్ఛ సంకల్పంలో భాగంగా గ్రామాలు పారిశుధ్యం కోసం నిధులు కేటాయిస్తున్నా పంచాయతీ ప్రతినిధులు, అధికారులు ఈ రహదారిపై మురికిని అరికట్టలేకపోతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. కొల్లిపాడు నుంచి మలగాంకి వెళ్లాలంటే శ్రీపురం మీదుగా వెళ్లాల్సి ఉంది. దీంతో వాహన చోదకులు ఈ వీధి వెంబడి వెళ్లలేక ఇబ్బంది పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు, పంచాయతీ ప్రతినిధులు చొరవ తీసుకుని వీధిలో మురికి చేస్తున్న వారిపై చర్యలు చేపట్టి పారిశుధ్యం మెరుగుపర్చాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# కన్నులపండుగగా ఆరంభమైన శ్రీహనుమాన్ ఉత్సవాలు

సంతబొమ్మాళి, మార్చి 24 ప్రభాతవార్త



మండల కేంద్రం సంతబొమ్మాళిలో హనుమాన్ ఉత్సవాలు ఆదివారం కన్నుల పండుగగా ఆరంభమయ్యాయి. ఏటా మూడు రోజులు పాటు జరగనున్న ఉత్సవాలతో శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయంలో పండగ వాతావరణం నెలకొంది. మొదటి రోజు తెల్లవారు జామున సువర్చల సహిత ఆంజనేయస్వామిని పురవీధుల్లో తిరువీధి నిర్వహించారు. అనంతరం విఘ్నేశ్వరపూజ, కలశ స్థాపన కార్యక్రమం నిర్వహించారు. సంతబొమ్మాళికి చెందిన వేద పండితులచే హోమం, పూజ, అర్చనలు జరిగాయి. ఈ ఉత్సవాలు సందర్భంగా యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. మధ్యాహ్నం కోస్తా రణస్థలంకు చెందిన వెంకట చింతమ్మతల్లి బృందం ప్రదర్శించిన కోలాటం చూపరులను బాగా ఆకట్టుకుంది. సాయంత్రం వేదపండితులు చండీ హోమం, పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ ఉత్సవాలు సందర్భంగా గ్రామ పంచాయతీ పెద్దలు, హనుమాన్, గోదావరి పోలమ్మతల్లి సేవా కమిటీ సభ్యులు, ఆటో యూనియన్ సభ్యులు, స్థానిక పోలీసులు, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు జరగకుండా చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా నిర్వాహకులు రాత్రి వేళ పలు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

# సంకిలి ఇఐడి ప్యారి షుగర్‌లో చెరకు క్రషింగ్ పూర్తి

## సంస్థ అసోసియేట్ ఉపాధ్యక్షులు పట్టాభిరామిరెడ్డి వెల్లడి



రేగిడి, మార్చి 24 ప్రభాతవార్త

మండలం సంకిలి ఇఐడి ప్యారి షుగర్‌లో ఆదివారంతో చెరకు క్రషింగ్ పూర్తయినట్లు సంస్థ అసోసియేట్ ఉపాధ్యక్షులు పట్టాభిరామిరెడ్డి వెల్లడించారు. ఈ మేరకు కర్మాగార సమావేశ మందిరంలో విలేకర్లతో మాట్లాడుతూ 2023-24 ఆర్థిక సంవత్సరం చెరకు క్రషింగ్ నాలుగు లక్షల మెట్రిక్ టన్నులు లక్ష్యం కాగా, 3,92,750 లక్షల మెట్రిక్ టన్నులు పూర్తి చేసినట్లు వెల్లడించారు. గత ఏడాది 10.02 రికవరీ రాగా ఈ ఏడాది 9.09 రికవరీ వచ్చినట్లు తెలిపారు. ఈ సీజన్ అక్టోబర్ 31 ముందుగా క్రషింగ్ ప్రారంభించి ఈ నెల 24తో పూర్తి చేసామన్నారు. చెరకు క్రషింగ్ విజయవంతంగా ముగిసిందన్నారు. ఈ ఏడాదికి చెరకు క్రషింగ్‌కు సహకరించిన రైతులకు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. వాతావరణం, సాంకేతపరంగా ఇబ్బందులు ఎదుర్కొన్న లక్ష్యాలు పూర్తి చేశామన్నారు. ఈ ఏడాది చెరకు క్రషింగ్‌కు ప్రశాంతంగా అయినట్లు వెల్లడించారు. ప్రభుత్వం ఆదేశాల మేరకు బొబ్బిలి మున్సిపాలిటీ పరిధి లచ్చయ్యపేట షుగర్స్ మూసి వేయడంతో 9,709 మెట్రిక్ టన్నుల క్రషింగ్ ఆడామన్నారు. భీమసింగ్ షుగర్స్ నుంచి 6,632 మెట్రిక్ టన్నుల చెరకును ఆడినట్లు తెలిపారు. వచ్చే ఏడాది చెరకు క్రషింగ్‌కు 18,000 ఎకరాలు సాగులో ఉందన్నారు. నాలుగు అడుగుల సార్ల మధ్య దూరం 2500 ఎకరాలు సాగులో ఉన్నట్లు తెలిపారు. రైతులు మొక్కజొన్న, వరి వైపు దృష్టి సారించినట్లు తెలిపారు. గ్రామాల్లో చెరకు పంటలపై అవగాహన కల్పించి చెరకు సాగు పెంచేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. చెరకు సరఫరా చేసిన రైతులకు వెంటనే బిల్లులు చెల్లించామని తెలిపారు. ఈ ఏడాది చెరకు క్రషింగ్‌కు సహకరించిన రైతులకు, లారీ, ట్రాక్టర్ యజమానులకు కృతజ్ఞతలు తెలిపారు. వీరితో పాటు కేన్ జీఎం రాజేంద్రన్, హెచ్‌ఆర్ హెడ్ మేనేజర్ మురళీకృష్ణ, ఫైనాన్షియల్ ఏజీఎం శ్యాంకుమార్ ఉన్నారు.

# వైసీపీని సాగనంపేందుకు ప్రజలు సిద్ధం

## టీడీపీ జిల్లా పార్టీ అధ్యక్షుడు కూన రవికుమార్



ఆముదాలవలస, మార్చి 24 ప్రభాతవార్త

రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో వైకాపా ప్రభుత్వానికి సాగనంపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని టీడీపీ జిల్లాపార్టీ అధ్యక్షుడు కూన రవికుమార్ అన్నారు. ఆదివారం మెట్టిక్కివలస కుప్పులవారివీధి, అక్కివరం, పంతులుపేట తదితర వార్డుల్లో పర్యటించి సూపర్‌సిక్స్ పథకాలపై ఇంటింటికి వెళ్లి వివరించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో టీడీపీ విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వలసలు నివారణతో పాటు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కలుగుతాయని అన్నారు. వైకాపా ప్రభుత్వంలో రాష్ట్రంలో ఉన్న ప్రజలు చాలా ఇబ్బందులు పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. సంక్షేమ పథకాలు ముసుగులో అనేక అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని అన్నారు. రాష్ట్రంలో లేనిపోని హామీలిచ్చి అధికారం చేపట్టి ప్రజలను మోసం చేసిన వైకాపా ప్రభుత్వానికి ఓటు అనే ఆయుధంతో ఇంటికి పంపించాలని ఓటర్లకు పిలుపునిచ్చారు. వైకాపా ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత విద్యుత్ చార్జీలు, బస్ చార్జీలు, ఇంటి పన్ను, చెత్తపన్ను విధించిన ఘనత వైకాపాదేనని అన్నారు. రానున్నది బీజేపీ జనసేన, టీడీపీ కోట మీదేనని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ తమ్మినేని గీత, మాజీ వైస్ చైర్‌పర్సన్ కె.వి.రాజ్యలక్ష్మి, తమ్మినేని విద్యాసాగర్, సంపతిరావు మురళీధరరావు, తంగి గురయ్య, నూకరాజు, తమ్మినేని చంద్రశేఖర్, ఎన్ని శ్రీదేవి, బోయిన సునీత, రాడ విజయ్‌కుమార్, జనసేన నాయకులు పేరాడ రామ్మోహన్‌రావు, పైడి మురళీమోహనరావు, బిజెపి అధ్యక్షులు పేడాడ సూరపురాయుడు, గోందు రమణమూర్తి, రవి, మొదలవలస రమేష్, నాగళ్ల మురళి, లోపింటి నారాయణరావు, సోలాపూర్ భాస్కరరావు, కామిరెడ్డి నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యాత్మక గ్రామాల్లో పోలీసు కవాతు

జలుమూరు, మార్చి 24 ప్రభాతవార్త



సార్వత్రిక ఎన్నికల సందర్భంగా మండలంలోని సమస్యాత్మక గ్రామాలైన అందవరం, పర్లాం, అల్లాడపేట పంచాయతీ పరిధిలో ఎస్సై మధుసూధనరావు ఆధ్వర్యంలో పోలీస్ కవాతు నిర్వహించారు. ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎస్సై తెలిపారు.

# జగన్నాథపురంలో తెలుగుదేశం పార్టీ ఇంటింటికి ప్రచారం



సంతబొమ్మాళి, మార్చి 24 ప్రభాతవార్త

రాష్ట్ర తెదేపా అధ్యక్షులు, టెక్కలి శాసనసభ్యులు కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశాల మేరకు ఆదివారం సంతబొమ్మాళి మండలం తెదేపా నేతల ఆధ్వర్యంలో జగన్నాధపురం పంచాయతీలో గ్రామంలో వీధుల్లో ప్రతి కుటుంబాన్ని కలిసి తెదేపా అధికారంలోకి రాగానే అందించబోయే పథకాలను వారికి తెలియజేసి రాబోయే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి అచ్చెన్నాయుడును, ఎంపీ రామ్మోహన్‌నాయుడును అత్యధిక మెజార్టీతో గెలిపించమని కోరారు. ముందుగా అచ్చెన్నాయుడు జన్మదినం వస్తుండడంతో మండల టీం ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో మండల పంచాయతీ ముఖ్య నాయకులు, తెలుగు యువత, ఐటిడిపి, తెలుగు మహిళ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పురపాలక సంఘ అభివృద్ధి నిరోధకులు మామ అల్లుళ్లు : సువ్వారి గాంధీ



ఆముదాలవలస, మార్చి 24 ప్రభాతవార్త

మున్సిపాలిటీ అభివృద్ధి నిరోధకులు మామ అల్లుళ్లు అని స్వతంత్ర అభ్యర్థి సువ్వారి గాంధీ అన్నారు. ఆదివారం పురపాలక సంఘంలోని రెండో వార్డు పరిధిలోని కృష్ణాపురంలో ఇంటింట ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పురపాలక సంఘం పాలకవర్గం గడుడు ముగిసినప్పటికి గడచిన 5 సంవత్సరాల నుంచి ఎన్నికలు జరగనివ్వకుండా ఇరు పార్టీలకు చెందిన మామ అల్లుళ్ల అడ్డుకున్నారని దుయ్యబట్టారు. ఇద్దరు ఒక పథకం ప్రకారం పురపాలక సంఘం ఎన్నికలు జరగకుండా రాష్ట్ర ఉన్నత న్యాయ స్థానంలో పిల్ వేసి కాలం వెళ్లదీసి అడ్డుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపాలిటీ ప్రజలను అభివృద్ధికి దూరం చేసి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని అన్నారు. ఇప్పటికైనా ప్రజలందరూ వారి స్నేహబంధాన్ని గమనించి రానున్న ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ ఎన్నికల్లో తనను గెలిపిస్తే నియోజకవర్గ అభివృద్ధికై పాటు పడతానని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సువ్వారి అనిల్, వైకుంఠరావు, కూన గోపి, సాయికుమార్, సూర్యారావు, ప్రసాద్, అప్పలనాయుడు, పాపారావు, శ్రీను, నేతాజీ, రాజశేఖర్, చందు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి సీతారాంపురంలో డోల యాత్ర





సంతకవిటి, మార్చి 24 ప్రభాతవార్త

మండలంలో గుల్ల సీతారాంపురం గ్రామంలో సోమవారం నుంచి డోల యాత్ర ప్రారంభం కానుంది. ఈ యాత్ర పురాతన కాలం నుంచి బొబ్బిలి రాజులు ఇక్కడ పరిపాలించేవారు. వారి కాలంలో సీతారాముల గుడిని కట్టించడం జరిగింది. అప్పుడు నుంచి ఇక్కడ డోలయాత్ర రంగ రంగ వైభవంగా జరుగుతూ వస్తుంది. చుట్టుప్రక్కల గ్రామస్తులు పక్క మండలం నుంచి ఇక్కడికి దేవుని దర్శించుకోవడానికి వస్తుంటారు. పురాతన కోవెల కాబట్టి బాగా ప్రసిద్ధి చెందింది. మూడు రోజులు ఈ యాత్ర ఉంటుంది. రేపు మండపం దగ్గ మగ కాల్చడం అనేది ఇక్కడ ఆచారం. మూడు రోజుల పాటు సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయి.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి... ఇద్దరి పరిస్థితి విషమం





సంతకవిటి, మార్చి 24 ప్రభాతవార్త

మండలంలోని అక్కడపల్లి గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. శనివారం రాత్రి 9 గంటల సమయంలో కేర్ ఆసుపత్రి సమీపంలో రోడ్డు ప్రమాదం జరిగింది. అక్కడపల్లి గ్రామానికి చెందిన నారంశెట్టి భాస్కరరావు మునకలవలస నుంచి రాజాం వైపు వెళ్తుండగా ఎదురుగా వచ్చిన బైకు ఢీకొనడం జరిగింది. వాహనం ఢీకొనడంతో భాస్కరరావు (36) అక్కడికక్కడే మృతి చెందాడు. ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. మృతునికి భార్య నాగమణి, ఓ కుమారుడు ఉన్నారు. భాస్కరరావు మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. మృతుడికి పోస్టుమార్టం నిమిత్తం రాజాం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# పోటీ అవకాశాన్ని వదులుకున్న చౌదరి... సన్మానించిన సీనియర్లు

కాశీబుగ్గ, మార్చి 24 ప్రభాతవార్త



పలాస నియోజకవర్గం నుంచి కాంగ్రెస్‌పార్టీ తరపున పోటీ చేసే అవకాశం వచ్చినా కొర్ల హేమారావు చౌదరి, పీసీసీ మాజీ అధ్యక్షుడు దివంగత మజ్జి తులసీదాసు కుమారుడు మజ్జి త్రినాధ్‌బాబు పోటీ చేయడానికి ముందుకు రావడంతో హేమరావు చౌదరి మరో ఆలోచన లేకుండా వైఎస్ షర్మిల సమక్షంలో మజ్జి త్రినాధ్ బాబుకు టికెట్ కన్ఫర్మ్ చేయమని చెప్పడంతో షర్మిళ కూడా అభినందించారు. ఈ విషయాన్ని ఆదివారం టికెఆర్ కళ్యాణ మండపంలో జరిగిన మజ్జి కుటుంబ సభ్యుల ఆత్మీయ కలయిక పేరుతో జరిగిన సమావేశంలో వక్తలు చెబుతూ హేమారావు చౌదరిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చౌదరి మాట్లాడుతూ మజ్జి త్రినాధబాబుని గెలిపించుకోవల్సిన అవసరం మనందరిపైన ఉందని అన్నారు. ఈ సమావేశంలో పలాస నియోజకవర్గ పరిధిలోని మజ్జి తులసీదాసు, మజ్జి నారాయణరావు, మజ్జి శారద, అభిమానులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోటీలో మజ్జి తులసీదాసు కుమారుడు త్రినాధ్‌బాబు

కాశీబుగ్గ, మార్చి 24 ప్రభాతవార్త



పలాస నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ తరపున శాసనసభ బరిలో పీసీసీ మాజీ అధ్యక్షుడు దివంగత మజ్జి తులసీదాసు కుమారుడు మజ్జి త్రినాధ్‌బాబు పోటీ చేయడానికి అవకాశం వచ్చింది. ఈ అవకాశం రావడంతో వైఎస్ షర్మిల సమక్షంలో మజ్జి త్రినాధ్‌బాబుకు టికెట్ కన్ఫర్మ్ చేయడంతో ఆదివారం టికెఆర్ కళ్యాణ మండపంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ జీవితేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన మజ్జి కుటుంబ సభ్యుల ఆత్మీయ కలయిక పేరుతో జరిగిన సమావేశంలో వక్తలు కాంగ్రెస్ సీనియర్ కార్యకర్తలు పెద్దఎత్తున త్రినాధ్‌బాబుకి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ పీసీసీ మాజీ అధ్యక్షుడు దివంగత మజ్జి తులసీదాసుతో తమకు ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. మజ్జి త్రినాధబాబుని గెలిపించుకోవల్సిన అవసరం మనందరిపైనా ఉందని అన్నారు. ఈ సమావేశంలో పలాస నియోజకవర్గ పరిధిలోని మజ్జి తులసీదాస్, మజ్జి నారాయణరావు, మజ్జిశారద అభిమానులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త



# మద్యం దుకాణంతో ఇబ్బందులు

## బారులు తీరిన మందుబాబులు



బూర్జ, మార్చి 24 ప్రభాతవార్త

మండలంలోని కొల్లివలస జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన ప్రభుత్వ మద్యం దుకాణంలో ప్రయాణీకులు, స్థానిక ప్రజలు, మహిళలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. కొల్లివలస ప్రధాన రోడ్డులో ప్రభుత్వ మద్యం దుకాణం ఏర్పాటు చేయడంతో ప్రస్తుతం ఎన్నికల నోటిఫికేషన్ అమలులో ఉండడం వలన మద్యం సరఫరా తగ్గుతుందని ఆశించిన ప్రజలకు నిరాశ మిగిలింది. ఆముదాలవలస నియోజకవర్గంలో ప్రధాన పార్టీలతో పాటు మరో ముగ్గురు ఇండిపెండెంట్ అభ్యర్థులు పోటీలో ఉండడం వలన ప్రచారాలు ప్రారంభమయ్యాయి. దీంతో మందుబాబులు దుకాణం వద్ద బారులు తీరుతున్నారు. సాయంత్రం వేళ మద్యం దుకాణం వద్ద ఎదురుగా ఉన్న దుకాణాల ముందు మందుబాబులతో మరింత రద్దీ పెరిగిందని దీంతో అవస్థలు తప్పడం లేదని స్థానిక మహిళలు, విద్యార్థుల నుంచి విమర్శలు వినిపిస్తున్నాయి. ఎన్నికల వేళ మద్యం దుఖాణం గ్రామ కోడెల వద్ద ఉండడం వల్ల ప్రజలు తీవ్ర అవస్థలకు గురయ్యే అవకాశం ఉందని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కొల్లివలస జంక్షన్‌లో ఉన్న మద్యం దుకాణాన్ని మారుమూల దూర ప్రాంతానికి తరలించేందుకు చర్యలు తీసుకోవాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

# మామిడి కలయికను నిరాకరించిన కలమట కుటుంబం

కొత్తూరు, మార్చి 24 ప్రభాతవార్త



పాతపట్నం నియోజకవర్గం తెదేపా అభ్యర్థిగా ఇటీవల తెదేపా అధిష్టానం మామిడి గోవిందరావును ప్రకటించిన విషయం పాఠకులకు విధితమే. ఈ మేరకు ఆదివారం ఎంజీఆర్ పాతపట్నం మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణమూర్తిని గౌరవార్ధంగా కలవడానికి తన అనుచరులతో కలిసి మాతలలో ఉన్న స్వగృహానికి వెళ్లగా మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణ కుమారుడు సాగర్ ఎంజీఆర్‌ని కలిసి తన తండ్రికి పార్టీ అధిష్టానం అన్యాయం చేసిందని చెబుతూ ప్రస్తుతం కలవడం కుదరదని మర్యాదపూర్వకంగా సాగర్ తెలిపి నిరాకరించి వెనక్కి పంపించినట్లు తెలిసింది. అనంతరం తెదేపా అభ్యర్థి ఎంజీఆర్ కుంటిభద్ర గ్రామంలోని కొత్తూరు టీడీపీ సీనియర్ నాయకులు అగతముడి బైరాగినాయుడుని మర్యాదపూర్వకంగా కలిసి గౌరవార్ధం పుష్పగుచ్చం అందించి దుశ్శాలువ కప్పి రానున్న ఎన్నికల్లో తెదేపా అభ్యర్థిగా పోటీ చేస్తున్నట్లు తెలిపి అగతముడి ఆశీస్సులు పొందారు. అలాగే మదనాపురం గ్రామానికి చెందిన అగతముడి మాధవరావుని, ఆకుల తంపర సర్పంచ్ నాగళ్ల అప్పన్నని గౌరవార్ధంగా కలిసి ఆశీస్సులు అందించి విజయానికి సహకరించాలని ఎంజీఆర్ సూచనప్రాయంగా కోరారు. కార్యక్రమంలో టీడీపీ, బీజేపీ, జనసేన మిత్రపక్షాల ఉమ్మడి అభ్యర్థి మామిడి గోవిందరావు వెంట పలువురు తెదేపా నేతలు ఎంజీఆర్ సైన్యం, కార్యకర్తలు హాజరయ్యారు.

# ఎమ్మెల్యే రెడ్డి శాంతి ముమ్మర ప్రచారం



హిరమండలం, మార్చి 24 ప్రభాతవార్త

పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఆదివారం ఉదయం హిరమండలం మండలంలోని పెద్దగూడ పంచాయతీలోని గిరిజన గ్రామాలైన గేసరిగూడ, పెద్దగూడ, జొన్నోడుగూడ, బలద గూడ, పాంద్రమామ గూడ గిరిజన గ్రామాలను సందర్శించి ఆయా గ్రామాల గిరిజన ప్రజలతో కలిసి వైఎస్సార్ సీపీని గెలిపించాలని కోరారు. ఆదివారం సాయంత్రం మండలంలోని చొర్లంగి, తుంగ తంపర గ్రామాల్లో ఎమ్మెల్యే శాంతి రెండో కుమారుడు ఓంశ్రీకృష్ణ వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటా తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రంలో చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరించారు. ఎమ్మెల్యేగా తాను చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. మే నెలలో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో జెసిఎస్ మండల కన్వీనర్ ఎ.వి.సురేష్, వైస్ ఎంపీపీ వి.సావిత్రి చిన్నారావు, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ మీసాల రామకృష్ణ, గొడియా సుధీర్, మీసాల శంకర్, ధర్మాన ధనుంజయరావు, కె.రమేష్, సాధుబాబు, సచివాలయ కన్వీనర్లు, బూత్ ప్రెసిడెంట్‌లు, తదితర వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# స్వతంత్ర పోరాటంతో కలమట

పాతపట్నం, మార్చి 24 ప్రభాతవార్త



పాతపట్నం నియోజకవర్గం టీడీపీ టిక్కెట్ ఆశించి భంగపడ్డ మాజీ శాసనసభ్యులు, టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కలమట వెంకటరమణ అధిష్టానం టిక్కెట్ ఇవ్వకపోవడం, కనీసం రాష్ట్ర టీడీపీ నాయకులు, జిల్లా టీడీపీ నాయకులు, పార్లమెంట్ సభ్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు ఫోన్‌లోనైనా సంప్రదించకపోవడంతో టీడీపీ పార్టీ కలమట వర్గీయులు, అభిమానులు అసంతృప్తి జ్వాలలు ప్రతి ఒక్కరి నుంచి రేకెత్తడంతో కలమటకు ఇండిపెండెంట్‌గా పోటీ చేయాలని ఐదు మండలాల టీడీపీ అభిమానులు ఒత్తిడి కారణంగా ఆదివారం క్యాంపు కార్యాలయంలో బహిరంగ సమావేశం నిర్వహించి అభిమానుల అభిప్రాయ సేకరణ బహిరంగ సభ ద్వారా కలమట బహిర్గతం చేశారు. ఈ సభలో గత నాలుగున్నర సంవత్సరాలుగా టీడీపీ అన్ని కార్యక్రమాలు చేయించుకుని పార్టీని బలోపేతం చేసుకుని, నారా చంద్రబాబునాయుడు, నారా లోకేష్ కార్యక్రమాల్లో కూడా పాతపట్నం నెంబర్ వన్ స్థానమని కితాబిచ్చి కోట్లు రూపాయలు కొల్లగొట్టిన వ్యక్తికి టిక్కెట్ అమ్ముకున్నారని, కాపు సామాజిక వర్గం ఎదుగుదల చూడలేని జిల్లాలో ఇద్దరు నాయకులు ఎంజీఆర్‌కు టిక్కెట్ అమ్మారని పలువురు వక్తలు ప్రసంగంచ ఏశారు. ఎంజీఆర్‌కు ఓడించడమే ధ్యేయంగా కలమటకు గెలిపించడమే దీక్షగా ప్రతి ఒక్కరూ కంకణం కట్టి పని చేస్తామని కలమటకు గెలిపించి ఈ నియోజకవర్గం నుంచి బహుమతి అందజేస్తామని అన్నారు. 1978లో తన తండ్రి కలమట మోహనరావు ఇండిపెండెంట్ అభ్యర్థిగా నియోజకవర్గ ప్రజలు గెలిపించి చూపించారని, అదే పరిస్థితి 2024లో పునరావృతం అయ్యిందని అభిమానులకు, కార్యకర్తలకు ప్రతి గ్రామం ఇంటింటికి కలమట వెంకటరమణ తన తనయుడు కలమట సాగర్‌బాబు పర్యటించి ప్రజలతో మమేకమై ప్రజల ఆశీర్వాదం పొంది వారం రోజుల తర్వాత ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేసి తన నిర్ణయం తెలియజేస్తానని అన్నారు. అభిమానులారా ఎన్నికలకు సిద్ధం కండి రణరంగంలో యుద్ధమే తగ్గేదేలే కలమట ఉద్వేగభరితంగా ప్రసంగించారు.

# గిరిజన గ్రామాల్లో ఎమ్మెల్యే రెడ్డి శాంతి విస్తృత పర్యటనలు



కొత్తూరు, మార్చి 24 ప్రభాతవార్త

పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి మండలానికి చెందిన పెద్దగూడపంచాయతీ పరిధిలోని గిరిజన గ్రామాలు గేసరిగూడ, పెద్దగూడ, జొన్నోడుగూడ, బలదగూడ, పాంద్రమానుగూడ తదితర గిరిజన గ్రామాల్లో ఆదివారం స్థానిక ఎమ్మెల్యే రెడ్డి శాంతి విస్తృతంగా పర్యటించి ఆదివాసీల కుటుంబాలతో మమేకమయ్యారు. ఈ సందర్భంగా ఆమె ఆదివాసీలతో మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రి జగనన్నకు సంపూర్ణ మద్దతును తెలపాలని అలాగే ముఖ్యమంత్రి జగనన్నకు సంపూర్ణ మద్దతు తెలపాలని అలాగే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సంక్షేమ పాలనను వివరిస్తూ 2024 సార్వత్రిక ఎన్నికల్లో భారీ మెజార్టీతో ఆమెను గెలిపించాలని వారి కోరారు. కార్యక్రమంలో కొత్తూరు పిఎసిఎస్ అధ్యక్షులు చింతాడ సూర్యనారాయణ, కలమట రమేష్, బూర్లె శ్రీనివాసరావు, గండివలస ఆనందరావు, పెదకోట సాధుబాబు తదితరులు పాల్గొన్నారు.

25-3pg10.qxd:25-3pg10.qxd 1/1/02 5:53 AM Page 1



# సూపర్ సండేలో రాజస్థాన్ తొలి విక్టరీ

## లక్నోపై 20 పరుగుల తేడాతో రాజస్థాన్ రాయల్స్ విజయం



**హైదరాబాద్, మార్చి 24, ప్రభాతవార్త:** ఇండియన్ ప్రీమియర్ లీగ్-2024 సీజన్ 17లో నాలుగో మ్యాచ్‌లో లక్నో సూపర్ జెయింట్స్‌పై రాజస్థాన్ రాయల్స్ విజయం సాధించి సూపర్ సండేలో తొలి విక్టరీ నమోదు చేసింది. జైపూర్ వేదికగా మధ్య ఆదివారం లక్నోతో జరిగిన మ్యాచ్‌లో 20 పరుగుల తేడాతో రాజస్థాన్ జట్టు విజయాన్ని సొంతం చేసుకుంది. లక్నో బ్యాటర్లలో నికోలస్ పూరన్ 64 పరుగులు, కేఎల్ రాహుల్ 58 పరుగులు తప్ప ఎవరూ రాణించలేకపోయారు. వీరు అర్థ శతకాలు బాదినప్పటికీ లక్నో జట్టును గెలిపించ లేకపోయారు. దీంతో 5 వికెట్ల నష్టానికి 173 పరుగులతో లక్నో జట్టు సరిపెట్టుకోవాల్సి వచ్చింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న రాజస్థాన్ రాయల్స్ బ్యాటర్లు దంచారు.
ఫలితంగా నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 193 పరుగులు చేసింది. అయితే లక్ష్యాన్ని చేధించేందుకు లక్నో జట్టు కూడా పోటాపోటీగా ఆడినప్పటికీ గెలుపొంద లేకపోయింది. రాజస్థాన్ బౌలర్లలో ట్రెంట్ బౌల్ట్ 2, నంద్రీ బర్గర్, అశ్విన్, చాహల్, సందీప్ శర్మ ఒక్కో వికెట్ పడగొట్టారు. కాగా రాజస్థాన్ జట్టు ప్రారంభంలో ఫామ్‌లో ఉన్న జోస్ బట్లర్‌ను నవీన్ ఉల్ హక్ 13 పరుగుల వద్ద ఔట్ చేసి లక్నోకు బ్రేక్ ఇచ్చాడు. ఆ కాసేపటికే మెహ్సిన్ ఖాన్ ఓవర్లో యశస్వీ జైస్వాల్ (24) భారీ షాట్ ఆడబోయి కృనాల్ పాండ్యా చేతికి చిక్కాడు. అయితే ఆ తర్వాత కెప్టెన్ సంజూ శాంసన్, పరాగ్‌లు ఇన్నింగ్స్ నిర్మించే బాధ్యతను తీసుకున్నారు. వీళ్లిద్దరూ సిక్సర్లతో విరుచుకుపడుతూ స్కోరు బోర్డును 140 దాటించారు. శాంసన్ 51 బంతుల్లో 82 పరుగులు, 3 ఫోర్లు, 6 సిక్సర్లతో నాటౌట్‌గా హాఫ్ సెంచరీతో చెలరేగాడు. ఈ ఏడాది రంజీల్లో రఫ్ఫాడించిన రియన్ పరాగ్ 43 పరుగులతో విరుచుకుపడ్డాడు. హాఫ్ సెంచరీ ముందు పరాగ్ ఔటైనా, చివర్లో ధ్రువ్ జురెల్ 20 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. ధ్రువ్ అండతో శాంసన్ రాస్థాన్‌కు భారీ స్కోర్ అందించాడు. దాంతో రాజస్థాన్ నిర్ణీత ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 193 పరుగులు చేయగలిగింది. లక్నో బౌలర్లలో నవీన్ ఉల్ హక్ రెండు, మొహ్సిన్ ఖాన్ ఒక వికెట్ తీశారు.




## వరల్డ్ టేబుల్ టెన్నిస్‌లో సెమీస్‌కు శ్రీజ

**హైదరాబాద్, మార్చి 24, ప్రభాతవార్త:** ప్రపంచ టేబుల్ టెన్నిస్ (డబ్ల్యూటీటీ) ఫీడర్ సిరీస్‌లో తెలుగమ్మాయి ఆకుల శ్రీజ సెమీస్‌కు దూసుకెళ్లింది. లెబనాన్‌లో జరుగుతున్న ఈ టేబుల్ టెన్నిస్ ఉమెన్స్ సింగిల్స్ క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో శ్రీజ 3-2 (11-4, 3-11, 7-11, 11-8, 11-6) తేడాతో చైనీస్ తైపీ క్రీడాకారిణి లియు హ్సింగ్‌యిన్‌పై విజయం సాధించింది. ఒక దశలో 1-2తో వెనబడిన ఆమె వరుసగా ఆఖరి రెండు గేమ్‌లను నెగ్గి ప్రత్యర్థిని మట్టి కరిపించింది. అంతకు ముందు మూడో రౌండ్‌లో మరో భారత క్రీడాకారిణి అర్చనపై 1-3 తేడాతో శ్రీజ నెగ్గింది. అర్చనతో పాటు, దియా పరాగ్, కృత్వికా రాయ్ మూడో రౌండ్‌లో నిష్క్రమించారు. కాగా ఉమెన్స్ డబుల్స్‌లోనూ శ్రీజ తన సత్తాను మరోసారి చాటింది. దియా పరాగ్‌తో కలిసి ఫైనల్‌కు చేరకుంది. సెమీస్‌లో శ్రీజ జోడీ 3-1 (11-6, 12-10, 7-11, 11-8) తేడాతో సర్వినోజ్ జొరేష్ (కజకస్తాన్)పై గెలుపొందింది.

# ఓవరాక్షన్‌తో కోల్‌కతా స్టార్‌కు భారీ జరిమానా

### ఐపిఎల్-2024 నియమావళి ఉల్లంఘించిన తొలి ప్లేయర్‌గా రానా



**హైదరాబాద్, మార్చి 24, ప్రభాతవార్త:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) మ్యాచ్‌లో ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించి ఓవరాక్షన్ చేయడంతో కోల్‌కత్తా స్టార్ భారీ జరిమానాకు గురయ్యాడు. వివరాల్లోకి వెళితే సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన మ్యాచ్‌లో కీలకంగా వ్యవహరించి తమ కోల్‌కతా జట్టును గెలిపించుకోవడంలో హర్షిత్ రానా విజయం సాధించాడు. అయితే ఈ మ్యాచ్‌లో అతడు చేసిన ఓవరాక్షన్ కాస్తా బెడిసి కొట్టింది. రానా చివరి ఓవర్‌లో హైదరాబాద్‌కు 13 పరుగులు అవసరమైన సమయంలో కేవలం 8 పరుగులు మాత్రమే ఇచ్చి జట్టును గెలిపించాడు. కీలకంగా ఆడుతున్న క్లాసెన్‌తో పాటు, షహబాజ్ వికెట్లను పడగొట్టాడు. అంతకుముందు ఓపెనర్ మయాంక్ అగర్వాల్ ను 32 పరుగులకే ఔట్ చేశాడు. ఆరో ఓవర్ వేసిన రానా బౌలింగ్‌లో మయాంక్ భారీ షాట్‌కు యత్నించి రింకూ సింగ్ చేతికి చిక్కాడు. మొత్తంగా ఈ మ్యాచ్‌లో హర్షిత్ రానా 4 ఓవర్లలో 33 పరుగులు ఇచ్చి 3 వికెట్లు పడగొట్టాడు. అయితే వికెట్ తీసిన సంతోషంలో రానా బౌలింగ్ చేసిన మయాంక్ దగ్గరకు వెళ్లి మరీ కళ్లలోకి చూస్తూ ఫ్లయింగ్ కిస్ ఇస్తూ ఓవరాక్షన్ చేశాడు. అంతేకాకుండా క్లాసెన్‌తోనూ గొడవ పడ్డాడు. ప్రస్తుతం దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడం, నెటిజన్లు ఓవరాక్షన్ తగ్గించు బ్రో అంటూ తెగ కామెంట్లు పెడుతున్నారు. దీంతో ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించిన రానాకు ఇండియన్ ప్రీమియర్ లీగ్ నిర్వాహకులు భారీగా జరిమానా విధించారు. ఇండియన్ ప్రీమియర్ లీగ్ కోడ్ ఆఫ్ కండక్ట్ ప్రకారం ఈ జరిమానా విధించారు. హర్షిత్ రానా అతని మ్యాచ్ ఫీజులో 60 శాతం కోత పెట్టారు. మయాంక్ అగర్వాల్‌తో చేసిన చర్యకు మ్యాచ్ ఫీజులో 10 శాతం కట్ చేయగా, క్లాసెన్‌తో గొడవ కారణంగా మరో 50 శాతం తగ్గించారు. దీంతో ఇండియన్ ప్రీమియర్ లీగ్-2024లో ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించిన మొదటి ఆటగాడిగా హర్షిత్ రానా నిలిచాడు.

# చెన్నైలో ఐపిఎల్ ఫైనల్స్!

### రెండో షెడ్యూల్ సిద్ధం



**హైదరాబాద్, మార్చి 24, ప్రభాతవార్త:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2024, సీజను 17కు సంబంధించిన ఫైనల్స్ మ్యాచ్‌పై ఇప్పటికే సందిగ్ధత నెలకొంది. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు ఐపీఎల్ పూర్తి షెడ్యూలును ప్రకటించ లేదు. తొలి విడతగా ఈ నెల 22 నుండి ఏప్రిల్ 7వ తేదీ వరకూ జరిగే మ్యాచ్‌ల షెడ్యూల్‌ను మాత్రమే విడుదల చేసింది. ఇందులో 21 మ్యాచ్‌లకు సంబంధించిన వివరాలను వెల్లడించింది. తాజాగా ఇండియన్ ప్రీమియర్ లీగ్-రెండో విడత మ్యాచ్‌ల షెడ్యూల్‌ను సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. సార్వత్రిక ఎన్నికల తేదీలను పరిగణనలోకి తీసుకున్న భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు ఇండియన్ ప్రీమియర్ లీగ్‌కు సంబంధించి మిగిలిన మ్యాచ్‌ల రెండో విడత షెడ్యూల్‌ను ఖరారు చేసినట్లు తెలియవచ్చింది. ఈ నేపథ్యంలోనే ఇండియన్ ప్రీమియర్ లీగ్ ఫైనల్స్ మ్యాచ్ చెన్నైలో మే నెల 26వ తేదీన జరిపేందుకు భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు నిర్ణయించినట్లు సమాచారం. దేశంలోని అతి పెద్ద క్రికెట్ స్టేడియం అయిన అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియంలో ఒక క్వాలిఫైయర్, ఎలిమినేటర్ మ్యాచ్‌లకు ఆతిథ్యం ఇవ్వనున్నట్లు వెల్లడవుతోంది. మరో క్వాలిఫైయర్ మ్యాచ్ చెన్నూలో జరిపే అవకాశం ఉంది. త్వరలోనే అధికారికంగా ఈ రెండో విడత మ్యాచ్‌ల షెడ్యూల్‌ను విడుదల చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# ఏడుగురు సభ్యుల సెలెక్షన్ కమిటీ రద్దు

### పాక్ క్రికెట్ బోర్డు సంచలన నిర్ణయం




**హైదరాబాద్, మార్చి 24, ప్రభాతవార్త:** ప్రతిష్టాత్మక టీ 20 వరల్డ్ కప్ ముందు పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పిసిబి) సంచలన నిర్ణయం తీసుకుంది. ఏడుగురు సభ్యులతో కూడిన సెలక్షన్ కమిటీని ఆదివారం రద్దు చేసింది. ఈ మేరకు దీనికి సంబంధించి లాహోర్‌లో పాక్ క్రికెట్ బోర్డు ఛైర్మన్ మొహ్సిన్ నఖ్వీ, మాజీ చీఫ్ సెలక్టర్ వాహబ్ రియాజ్‌లు భేటీ అయ్యారు. అనంతరం ప్రస్తుతం కొనసాగుతున్న సెలక్షన్ కమిటీని రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. కొత్త కమిటీని త్వరలోనే ప్రకటిస్తామని పేర్కొన్నారు. కాగా ఈ మధ్యనే పాక్ క్రికెట్ బోరుడన ఏడుగురు సభ్యులతో సెలక్షన్ కమిటీని ఏర్పాటు చేసింది. అందులో మాజీ ఆటగాళ్లు అబ్దుల్ రజాక్, అసద్ షఫీక్, మహ్మద్ యూసుఫ్, వాహబ్ రియాజ్, కెప్టెన్, హెడ్ కోచ్, డేటా అనాలిస్ట్‌లకు చోటు దక్కింది. అయితే ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ సిరీస్‌లో పాక్ జట్టు చెత్త ఆటతో నిరాశపరిచింది. దాంతో సెలక్షన్ కమిటీపై వేటు వేయాలని క్రికెట్ బోర్డు నిర్ణయించుకుంది. మరోపక్క ఈ ఏడాది జూన్‌లో వెస్టిండీస్, అమెరికా గడ్డపై టీ 20 వరల్డ్ కప్ జరగనుంది. ఇందులో భాగంగా జూన్ 9వ తేదీన న్యూయార్క్‌లో భారత్, పాకిస్తాన్ జట్లు తలపడనున్నాయి.

# మార్కెట్లకు సెబి, ఆర్‌బిఐ సూచనలే కీలకం!

**ముంబై, మార్చి 24:** స్టాక్ మార్కెట్ అంటేనే ఒడు దుడుకులు సహజం. పెట్టుబడి పెట్టిన స్టాక్‌లకు సంబంధించి సెబి, ఆర్‌బిఐ, ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలకు సంబంధించి చిన్న వార్త వచ్చినా దానికి ప్రతికూలంగానో, అనుకూలంగానో మార్కెట్లు స్పందిస్తుంటాయి. ఒక్క రోజులోనే ఇన్వెస్టర్ల సంపద కొన్ని లక్షల కోట్ల రూపాయలు ఆవిరవుతుంది. మరోరోజు తిరిగి దీర్ఘకాల లక్ష్యాలతో మార్కెట్లో పెట్టుబడి పెడితే అధిక మొత్తంలో రాబడి అందుతుంది. చాలా మంది మొదట లాంగ్‌టర్మ్ కోసమనే మార్కెట్లో ఇన్వెస్ట్ చేస్తారు. కానీ ఇతర కారణాల వల్ల స్వల్పకాలంలోనే ఆ మొత్తాన్ని ఉపసంహారించుకుంటారు. దాంతో నష్టమే కలుగుతుంది. పెట్టుబడులు ఎప్పుడూ ఏదో ఒక ఆర్థిక లక్ష్యానికి అనుగుణంగా ఉండాలి. వాటిని సాధించే వరకూ ఇన్వెస్ట్ చేస్తూనే ఉండాలి. ఉంటూ ఎక్కువ రాబడినిచ్చే పథకాల్లో కొంత, సురక్షిత పథకాల్లో కొంత మొత్తం ఇన్వెస్ట్ చేయాలి. ఈక్విటీ ఆధారిత పెట్టుబడులే కాకుండా, పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్, నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్ల వంటి స్థిరాదాయ పథకాలనూ ఎంచుకోవాలి. మంచి యాజమాన్యం, పనితీరు బాగున్న సంస్థల షేర్లు పతనం సమయంలో అందుబాటు ధరలోకి వస్తాయి. ఇలాంటి వాటిని ఎంచుకొని, దీర్ఘకాలిక దృష్టితో పెట్టుబడులు పెట్టే ప్రయత్నం చేయాలి. మార్కెట్లు మళ్లీపెరుగుతున్నప్పుడు ఇవి మంచి లాభాలను పెంచే అవకాశం లేక పోలేదు.



గరిష్ట స్థాయికి చేరుతుంది. మార్కెట్‌లో నిత్యం పెరిగే స్టాక్‌లు ఉండవు. ఎంత మంది ఫండమెంటల్స్ ఉన్న కంపెనీ షేర్ అయినా సరే ఎప్పుడో ఒకప్పుడు పడిపోవాల్సిందే. మార్కెట్లు తిరిగి కోలుకున్నప్పుడు రాబడి ఆర్జించే అవకాశాలు కోల్పోతారు. పెరుగుతున్న ద్రవ్యోల్బణం, వడ్డీరేట్లు లాంటివి మీ దగ్గరున్న నగదు నిల్వల విలువను తగ్గిస్తాయి. పెట్టుబడుల రూపంలో ఉన్నప్పుడే మంచి ఫలితాలు రాబట్టుకోగలం. పెట్టుబడుల విలువ తగ్గిపోగానే ఆందోళన చెందడం కాదు. మీరు తెలుసుకుంటున్న సమాచారం ఎంత మేరకు సరైనదో చూసుకోండి. మార్కెట్లు పడిపోతున్నప్పుడు పెట్టుబడుల విలువ తగ్గడం సహజమే అనే వాస్తవాన్ని అంగీకరించాలి. అందుకు తగ్గటుగా ప్రణాళికలు వేసుకోవాలి. మధ్యలోనే వదిలేయొద్దు. మార్కెట్లో నష్టం రావడం సాధారణం. అలా అని తీవ్ర నష్టాల్లోకి వెళ్లే వరకు పెట్టుబడులను కొనసాగించకూడదు. ఫలానా నష్టం వరకు భరించేలా స్టాప్‌లాస్‌ను ఉంచుకోవాలి. నష్టభయాన్ని పరిమితం చేసుకునేందుకు ప్రయత్నించాలి. పెట్టుబడులు ఒకే చోట కాకుండా, పలు పథకాలకు కేటాయించాలి. నష్టభయం అధికంగా

# ఆరేళ్లలో 600 కిలోటన్నులకు సోలార్ వ్యర్థాలు

**ముంబై, మార్చి 24:** ప్రస్తుతం భారత్ పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తిపై ఎక్కువ దృష్టి పెట్టింది. దీని కోసం దేశంలో చాలా చోట్ల సోలార్ ప్రాజెక్టులను ఏర్పాటు చేస్తుంది. ఈ నేపథ్యంలో సోలార్ వ్యర్థాలు కూడా భారీగా పేరుకు పోతున్నాయి. ఇటీవల సిఇఇడబ్ల్యూ అధ్యయనం ప్రకారం 2030 నాటికి భారత దేశంలోని సౌర వ్యర్థాలు 600 కిలో టన్నులకు చేరుకో వచ్చని, ఇవి 720 ఒలింపిక్ సైజు స్విమ్మింగ్ పూల్‌లను నింప డానికి సమానమని ఆ నివేదికలో పేర్కొంది. ముఖ్యంగా ఈ వ్యర్థాలలో రాజస్థాన్, గుజరాత్, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు నుంచి 67 శాతం వస్తుంది. ప్రస్తుతం భారత్‌లో 66.7 జిబ్ల్యూ సామర్థ్యం కలిగిన ప్రాజెక్టులు ఇప్పటికే దాదాపు 100 కిలోటన్నుల వ్యర్థాలను ఉత్పత్తి చేయగా, ఇది 2030 నాటికి 340 కిలోటన్నులకు పెరుగుతుందని నివేదిక అభిప్రాయ పడింది. దీనిలో 10 కిలోల సిలికాన్, 12-18 టన్నుల వెండి, 16 టన్నుల కాడ్మియం ఉంటాయని తెలిపింది. సోలార్ వ్యర్థాలను రీసైక్లింగ్ చేయడం తగ్గితే 2050 నాటికి సౌర వ్యర్థాలు దాదాపు 19వేల కిలోటన్నులకు పెరిగే అవకాశం ఉందని నివేదిక అంచనా వేసింది. 2030 నాటికి భారతదేశం 292 గిగావాట్ల సౌర సామర్థ్యాన్ని సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ నేపథ్యంలో సోలార్ పివి వ్యర్థాల నిర్వహణ కీలకమైనదని సిఇఇడబ్ల్యూ పేర్కొంది. వ్యర్థాలను అరికట్టేందుకు భారత్ ఇప్పటికే అనేక చర్యలు తీసుకుంటోంది. గతంలో ఈ-వేస్ట్ మేనేజ్ మెంట్ రూల్స్ 2022ని జారీచేసింది. సోలార్ వ్యర్థాలను అరికట్టడం ద్వారా పునరుత్పాదక పర్యావరణ వ్యవస్థ మరింత అభివృద్ధి చెందుతుందని అధ్యయనం పేర్కొంటుంది.



# పసిడి రుణాలకు జాగ్రత్తలు అవసరం

**ముంబై, మార్చి 24:** ఎవరైన బ్యాంకు లేదా ఎన్‌బిఎఫ్‌సి నుంచి గోల్డ్ లోన్ తీసుకోవడానికి వెళ్లినప్పుడు, వారు చేసే మొదటి పని మీ బంగారం ధరను నిర్ణయించడం. ఆర్‌బిఐ నిబంధనల ప్రకారం, బ్యాంకులు, ఎన్‌బిఎఫ్‌సిలు బంగారం విలువలో 75 శాతం వరకు మాత్రమే రుణాలు ఇవ్వగలవు. రుణం ఇచ్చే సమయంలో ఐఐఎఫ్‌ఎల్ బంగారం ధరను తక్కువగా అంచనా వేసి, తక్కువ రుణం ఇచ్చినట్లు వెలుగులోకి వచ్చింది. వినియోగదారుడు రుణాన్ని తిరిగి చెల్లించలేకపోతే, ఆ బంగారాన్ని వేలం వేయడం ద్వారా కంపెనీ ఆ బంగారం వాస్తవ ధరను పొందింది. అందుకే గోల్డ్ లోన్ తీసుకునే ముందు, మీ బంగారం విలువను వేరే కంపెనీ దగ్గర కూడా అంచనా వేయించాలి. ఏదైనా ఫైనాన్స్ కంపెనీ మీ బంగారం విలువను తక్కువగా అంచనా వేస్తున్నట్లయితే ముందు మీరు అలెర్ట్ అవ్వండి. కంపెనీ ఉద్దేశాలు సరిగా లేవని అర్థం చేసుకోండి. మీరు అటు వంటి కంపెనీ నుంచి రుణం తీసుకుంటే, అది వడ్డీ, పెనాల్టీపరంగా మిమ్మల్ని మోసం చేసే ఛాన్స్ ఉంది. అయితే గోల్డ్‌లోన్ తీసుకునే ముందు ఈ విషయాలు తప్పకుండా తెలుసుకోవాలి.



## వాణిజ్యం

# బీమా సంస్థలకు ఐఆర్‌డిఎఐ ఎలక్ట్రానిక్ మార్కెట్ ప్లేస్

**న్యూఢిల్లీ, మార్చి 24:** యుపిఐ చెల్లింపుల విధానం దేశంలో విజయవంతం కావడంతో అంతర్జాతీయంగా గుర్తింపును పొందింది. చాలా దేశాలు ప్రశంసించడంతో పాటు దీనిని తాము కూడా స్వీకరించాము. అయితే దీనిని ప్రస్తుతం దేశంలోని ఇన్సూరెన్స్ కంపెనీలకు విస్తరించే పనిలో ఐఆర్‌డిఎఐ ఉంది. ఇన్సూరెన్స్ పాలసీని కొనుగోలు చేయడానికి వ్యక్తులు ప్రతి కంపెనీ వెబ్‌సైట్‌ను సందర్శించాలి లేదా వారి ఏజెంట్లను సంప్రదించాల్సి ఉంటుంది. అయితే రానున్న కాలంలో ఈ సమస్య పరిష్కారమవుతుందని తెలుస్తోంది. ఇన్సూరెన్స్ రెగ్యులేటర్ ఐఆర్‌డిఎఐ ఎలక్ట్రానిక్ మార్కెట్‌ప్లేస్‌ను ప్రారంభించేందుకు ఒఎన్‌డిసికి ఆమోదం తెలిపింది. బీమా సుగం అనేది అన్ని ఇన్సూరెన్స్ కంపెనీల గురించిన సమాచారం అందించే అగ్రిగేటర్ లాంటిది. బీమా కంపెనీలు ఈ మార్కెట్ స్థలాన్ని సొంతం చేసుకోవచ్చు. బీమా సుగం కంపెనీలు, ఉత్పత్తులు, పంపిణీదారులకు ప్లాట్‌ఫారమ్‌ను అందించడమే కాకుండా, కస్టమర్‌కు బీమా ఖాతా నంబర్ కూడా కేటాయించబడుతుంది. ఆ ఖాతా నంబర్ ద్వారా కస్టమర్లు ఒక కంపెనీ నుంచి మరో కంపెనీకి మారే అవకాశం ఉంటుంది. తాజా ప్రక్రియ ద్వారా దేశంలోని ఇన్సూరెన్స్ పరిశ్రమ సైతం యుపిఐ లాంటి దశగా ఇది నిరూపిస్తుందని బీమా సుగం గురించి ఐఆర్‌డిఎఐ చైర్మన్ అన్నారు. బీమా సుగం ప్లాట్‌ఫారమ్‌లో ఇన్సూరెన్స్ ఉత్పత్తుల కొనుగోలు చేయడం, విక్రయించడంతో పాటు, ఇక్కడినుంచే క్లెయిమ్ సౌకర్యాన్ని కూడా అందించగలరు. అలాగే ఆన్‌లైన్ పంపిణీదారులు కూడా ఈ ప్లాట్‌ఫారమ్‌లో భాగం కావచ్చు. ఐఆర్‌డిఎఐ విడుదల చేసిన ప్రకటన ప్రకారం, బీమా రంగంలోని వాటాదారులందరికీ ఈ మార్కెట్‌ను అందించనున్నట్లు వెల్లడైంది. కస్టమర్లు, బీమాదారులు, ఏజెంట్లు మొదలైన వారు ఒకే చోట అందుబాటులో ఉంటారు. దీంతో మొత్తం వ్యవస్థలో పారదర్శకత వస్తుందని తెలుస్తోంది.




# పెరుగుతున్న ఇళ్ల విక్రయాలు..

**ముంబై, మార్చి 24:** నగరంలో ఖరీదైన ఇళ్ల విక్రయాలు పెరుగుతున్నాయి. గత యేడాదితో పోలిస్తే ఈ యేడాది ఆరంభంలో వీటి రిజిస్ట్రేషన్లు మరింత పెరిగాయి. రూ.కోటి, అంత కంటే ఎక్కువ విలువైన గృహాల వాటా 2023లో 8శాతం ఉంటే, ఈ యేడాది ఆరంభంలోనే ఏకంగా 14శాతానికి పెరిగింది. స్థిరాస్తి ధరలు పెరగడమే ఇందుకు కారణమని మార్కెట్ వర్గాలు అంటున్నాయి. కోరుకున్న చోట కనీస సౌకర్యాలు కలిగిన గేటెడ్ కమ్యూనిటీలో రెండు పడక గదుల ఫ్లాట్ కొనుగోలు చేయాలంటే కోటి రూపాయలు ఉండాల్సిందే. ప్రస్తుతం నగరంలో సగటు చదరపు అడుగు ధర సుమారు రూ.5వేలు పలుకుతోంది. ఇది బేస్ ధర మాత్రమే. రెండు పడకల గదికి రూ.70 లక్షల వరకు అవుతుంది. కారు పార్కింగ్, క్లబ్ హౌస్ సభ్యత్వం, గ్యాస్, ఈవీ ఛార్జింగ్ పాయింట్ల వంటి మౌలిక వసతుల కోసం మరో పది లక్షల వరకు తీసుకుంటున్నారు. 5శాతం జిఎస్‌టి, రిజిస్ట్రేషన్, స్టాంప్‌డ్యూటీ, ట్రాన్స్‌ఫర్ ఛార్జీలు కలిపి మరో 10 లక్షల వరకు అవుతున్నాయి. రూ.కోటి పెడితే రెండు పడకల ఫ్లాట్ మాత్రమే వస్తోంది. మరింత విశాలంగా మూడు పడకల గది కావాలన్నా, పై అంతస్తుల్లో ఉండాలంటే ఫ్లోర్ రైజ్ ఛార్జీలు, తూర్పు, ఉత్తరం వైపు ఫ్లాట్ కావాలన్నా, చెరువు వైపు, గార్డెన్ వైపు ఉన్న బాల్కనీ కావాలన్నా అదనంగా డబ్బు చెల్లించాల్సిందే. వాటితో పాటూ మూడు పడకల ఫ్లాట్ కావాలంటే కోటిన్నర అవుతోంది. ఇదంతా ఐటి కారిడార్ బయటనే. ఐటి కారిడార్‌లో అయితే రెండు నుంచి రెండున్నర కోట్ల రూపాయలు వెచ్చించాల్సి వస్తోంది. ఈ కారణంగానే జనవరిలో కోటి అంత కంటే ఎక్కువ ఖరీదైన ఇళ్ల రిజిస్ట్రేషన్లు పెరిగాయి. వెయ్యి నుంచి రెండు వేల లోపు విస్తీర్ణం కలిగిన వాటి రిజిస్ట్రేషన్లు 71శాతం జరిగాయి.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.